11-04Pg1exHMNWJQEG:Layout 1 4/11/23 12:28 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
11-4-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 70, పేజీలు : 10+6 వెల : 6.50

కారు నంబరుకు రూ. 132 కోట్ల ధర! 13లో

అమృత్‌పాల్ సన్నిహితుడు పపల్ ప్రీత్‌సింగ్ అరెస్టు


ఎన్‌సిపి అధినేత పవార్


సిపిఐ అగ్రనేత డి. రాజా


టిఎంసి అధినేత్రి మమత

# 3 పార్టీలకు ఝలక్

## ఎన్‌సిపి, టిఎంసి, సిపిఐల జాతీయ హోదాను రద్దు చేసిన సిఇసి

### ఆమ్ ఆద్మీ పార్టీకి జాతీయ హోదా

### ఆరు పార్టీలకు రాష్ట్ర హోదా రద్దు

### బిఆర్‌ఎస్‌కు ఎపిలో రాష్ట్ర హోదా లేదు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** పార్లమెంటుకు జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనేక సమీకరణాలు హటాత్తుగా తెరపైకి వస్తున్నాయి. అందులోభాగంగానే సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటివరకూ జాతీయ పార్టీలుగా చెలామణి అయిన తృణమూల్‌కాంగ్రెస్, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీలకు జాతీయ హోదాను తొలగిస్తూ తన నిర్ణయాన్ని ప్రకటించింది. దీనితో కేంద్ర రాజకీయాల్లో క్రియాశీలకంగా మారుతున్న శరద్‌పవార్, బెంగాల్ టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీలకు ఒకవిధంగా ప్రతిష్టకు భంగం వాటిల్లినట్లే భావించాలి. అంతేకాకుండా కేంద్ర ఎన్నికలసంఘం ఇపుడు ఆమ్ ఆద్మీపార్టీకి జాతీయ హోదాను కల్పించింది. పంజాబ్, ఢిల్లీల్లో అధికారంలో ఉన్న ఆపార్టీ జాతీయ హోదాకు అవసరమైన అన్ని నిబంధనలు భర్తీచేసుకుంది. గతనెలలోనే ఎన్నికల సంఘం ఎన్‌సిపి, టిఎంసి, సిపిఐల వాదనలను విన్నది. ఇందుకు సంబంధించి గతంలోనే ఈపార్టీలకు నోటీసులు జారీచేయడంతో వారంతా తమతమ వాదనలు వినిపించారు. సార్వత్రిక ఎన్నికలవరకూ తమ పార్టీలకు జాతీయ హోదాను కొనసాగించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆపార్టీల న్యాయవిభాగాలు వాదనలు వినిపించాయి. ప్రస్తుత లోక్‌సభలో వాటి జయాపజయాల ఆధారంగానే వాటికి నోటీసులు జారీచేసామని చెపుతోంది. ఎన్నికల సంఘం నిబందనలప్రకారం ఎన్నికల చిహ్నాలు గుర్తింపు కేటాయింపుల ఉత్తర్వులు 1968 ప్రకారం లోక్‌సభ ఎన్నికల్లో ఏదేని రాష్ట్రంలో ఒక పార్టీకి ఆరుశాతం ఓట్లు లభిస్తేనే జాతీయ హోదా లభిస్తుంది. లేదా ఆపార్టీనుంచి గెలిచిన ఎంపిల్లో కనీసం ≫2



# కలవరపెడుతున్న కరోనా

### దేశంలో ఒక్కరోజులోనే ఆరువేల కేసులు

### విస్తరిస్తున్న కొత్త వేరియంట్లు

### మొదలైన మాక్ డ్రిల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** దేశంలో కొవిడ్ 19 కేసులు పెరుగుతుండటంతో ఆస్పత్రుల సంసిద్ధతను అంచనా వేయడానికి కేంద్ర ఆరోగ్యశాఖ దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహిస్తోంది. గత కొన్ని రోజులుగా కొత్త కేసులు, పాజిటివిటీ రేటు పెరుగుతుండటం కలవరపెడుతోంది. వైరస్ వ్యాప్తి కట్టడికి ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు మళ్లీ నిబంధనలను అమల్లోకి తెచ్చాయి. అటు కేంద్ర ప్రభుత్వంకూడా అప్రమత్తమైంది. కొవిడ్ బాధితులకు చికిత్స అందించే ఆసుపత్రుల్లో సౌకర్యాలపై సోమవారం, మంగళవారం రెండు రోజులపాటు మాక్‌డ్రిల్ నిర్వహిస్తోంది. కొవిడ్ 19 కట్టడికి ఆస్పత్రుల సంసిద్ధతను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం చేపట్టింది.

దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు సోమవారం మాక్‌డ్రిల్ మొదలుపెట్టగా, మంగళవారం కూడా ఈప్రక్రియ కొనసాగనుంది. ఆస్పత్రుల్లో పడకలసామర్థ్యం, ఐసోలేషన్, ఆక్సిజన్ వసతి ఉన్న బెడ్‌లు, వెంటిలేటర్, ఐసియు బెడ్‌ల ≫2

# ఇంటర్ దాకా అమ్మ ఒడి

## ● పాఠ్యాంశాల వారీగా టీచర్లకు ప్రత్యేక శిక్షణ ● ఒప్పంద ఉపాధ్యాయులకు వేసవిలో తర్ఫీదు ● 3 నుంచి 5 గ్రేడ్లు ప్రైమరీ విద్యార్థులకు టోఫెల్ పరీక్షలు, ఉత్తీర్ణులకు టోఫెల్ ప్రైమరీ సర్టిఫికెట్ : సిఎం జగన్



**విజయవాడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** బడిఈడు పిల్లలు కచ్చితంగా పాఠశాలలకు హాజరయ్యే దిశలో చర్యలు తీసుకోవాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు. స్కూళ్లకు వస్తున్న విద్యార్థులపై నిరంతరం ట్రాకింగ్ ఉండాలన్నారు. సచివాలయాల, వాలంటీర్ల వ్యవస్థతో క్షేత్రస్థాయిలో విద్యాశాఖ సమన్వయంలో ఉండన్నారు. దీన్ని మరింత సమర్ధవంతంగా వాడుకోవాలన్నారు. పిల్లలు పాఠశాలలకు రాని పక్షంలో కచ్చితంగా తల్లిదండ్రులకు సమాచారాన్ని అందిస్తున్నామన్నారు. అమ్మఒడి కార్యక్రమాన్ని ఇంటర్ విద్యవరకు అందజేస్తామన్నారు. సిఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖపై సమీక్షను నిర్వహించారు. వచ్చే సంవత్సరంలో విద్యాకానుక, పాఠ్యంశ ఉపాధ్యాయులు, 1998 డీఎస్సీ అభ్యర్థులకు వేసవిలో శిక్షణ తరగతులు, ఇంరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్‌పీ) ఏర్పాట్లు తదితరంశాలపై చర్చించారు. ఈ సమీక్షా సమావేశంలో సిఎం జగన్ మాట్లాడుతూ పిల్లలను కచ్చితంగా బడికి పంపే విధంగా అమ్మ ఒడిని వర్తింప చేస్తున్నామన్నారు. అమ్మఒడిని ఇంటర్ విద్యకు విస్తరిస్తున్న క్రమంలో ప్రతి విద్యార్థిని ట్రాక్ చేయాలన్నారు. అందుకే డ్రాప్ అవుట్ అనే ప్రశ్న ఉత్పన్నం కాకుండా అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిపై ఎప్పటికప్పుడు సమర్ధవంతమైన పర్యవేక్షణ జరగాలన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ఆరంభం నాటికి ప్రతి విద్యార్థి కానుకను అందించాలన్నారు. విద్యార్థులకు పంపిణీ చేయాల్సిన పుస్తకాల ముద్రణ ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. మే 15 నాటికి అన్ని రకాలుగా సిద్ధమవుతున్నాయని సమావేశంలో అధికారులకు సిఎం జగన్ తెలిపారు. ఈ తేది నాటికి పుస్తకాల ముద్రణ పూర్తి చేసి, సకాలంలో విద్యార్థులకు అందించే విధంగా ముందుకు సాగాలన్నారు.

ప్రతి పాఠశాలల్లోను ప్రాథమిక విద్యాస్థాయి నుంచే పిల్లలకు ప్రతి సబ్జెక్టులోను పట్టుకోసం ఈ విధానాన్ని తీసుకుని వచ్చామన్నారు. దీనివల్ల చక్కటి పునాది ఏర్పడుతుందన్నారు. పిల్లల్లో నైపుణ్యాలు మెరుగుపడతాయన్నారు. గతంలో పాఠ్యంశాల ఉపాధ్యాయులకు మంచి శిక్షణ ఇవ్వా లని సీఎం ఆదేశాల నేపథ్యంలో పాఠ్యంశాల టీచర్లకు ఐఐటి మద్రాస్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ కోర్సుల ఏర్పాటు సిఎం జగన్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో బోధనా పద్ధతుల్లో నైపుణ్యాలను పెంచేలా కోర్సు ఉంటుందన్నారు. వచ్చే రెండేళ్ల పాటు ఈ సర్టిఫికేట్ కోర్సు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. 1998 డీఎస్సీ అభ్యర్థులకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహించుతున్నట్లు వెల్లడించారు. పిల్లల సంఖ్యకు తగినట్లు సమీక్ష చేసుకుని వారి అవసరాలకు అనుగుణంగా టీచర్లను నియమించాలని సిఎం జగన్ ఆదేశించారు. పిల్లలకు ఎక్కడా కుడా ఉపాధ్యాయులు సరిపోలేదన్నారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫ్యానెల్స్ (ఐఎఫ్‌పీ) ఏర్పాట్లుపైన సిఎం జగన్ సమీ ≫2


వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ శివారెడ్డి

### వైఎస్సార్సీ నేత హత్యకేసు:

# 8 మంది అరెస్టు

### కొనసాగుతున్న దర్యాప్తు

**కమలాపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** వైఎస్సార్సీ నేత హత్య కేసులో 8 మందిని అరెస్టు చేసినట్లు కడప డిఎస్పీ బి.వెంకట శివారెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు కమలాపురం పట్టణం 20వ వార్డు పరిదిలోని తెలుగువీధిలో నివాసముంటున్న జయశంకర్ రెడ్డికి గిడ్డంగి వీధిలో నివాసం ఉంటున్న పల్లె రామసుబ్బారెడ్డి కుటుంబానికి అమ్మాయి ప్రేమ వివాహం విషయంలో మనస్పర్థలు ఉన్నాయి. పల్లె శేఖర్‌రెడ్డి కుమార్తెను మృతుడు కె.జయ శంకర్‌రెడ్డి కొడుకు ప్రేమ వివాహం చేసుకోవడంతో ఆ వివాహం ముద్దాయి పల్లె రామ సుబ్బారెడ్డి, శేఖర్‌రెడ్డి కుటుంబాలకు ఇష్టం లేకపోవడంతో పాటు ఈవిషయంలో మృతుడు తన కుమారున్ని ప్రోత్స ≫2

## ● రూ. 3 వేల కోట్లతో

# భావనపాడు పోర్టు


భావనపాడు పోర్టుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలిస్తున్న పరిశ్రమల మంత్రి అమర్నాథ్

### 19న సిఎం శంకుస్థాపన, పోర్ట్‌సిటీగా శ్రీకాకుళం ప్రాంతం

### రాష్ట్ర పరిశ్రమల మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మరొక చారిత్రాత్మక ఘట్టానికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అంకురార్పణ చేయబోతోంది వెనకబడిన ప్రాంతంగా ముద్రపడిన శ్రీకాకుళం జిల్లాకు మహర్ధశ పట్టనుంది చాలాకాలంగా ఉత్తరాంధ్ర ప్రజలు ఎదురుచూస్తున్న భావనపాడు పోర్టు నిర్మాణానికి సుముహూర్తం నిర్ణయమైంది. ఈనెల 19వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భావనపాడు పోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, మాజీ ఉపముఖ్య మంత్రి ధర్మాన కృష్ణదాసు, మారిటైన్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి తదితరులు సోమవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ సుమారు 3వేల కోట్ల రూపాయలతో 230 ఎకరాలలో పోర్టు నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. పోర్టు నిర్మాణానికి కావలసిన భూమిని సేకరించి సిద్ధంగా ఉంచామని తెలిపారు. రాష్ట్రంలో విశాఖ పట్నం పోర్ట్ తర్వాత భావనపాడు పోర్టుకు అంత ప్రాధాన్యత లభించనున్నదని చెప్పారు. రాష్ట్రంలో నాలుగు పోర్టుల నిర్మాణాన్ని ≫2

## 24-30 నెలల్లో

# భోగాపురం ఎయిర్‌పోర్టు

### మే 3న శంకుస్థాపన : మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న భోగాపురం అంతర్జాతీ విమానాశ్రయానికి మే నెల 3వ తేదీన శంకుస్థాపన చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించారని రాష్ట్ర ఐటీ పరిశ్రమల, మౌలిక వసతుల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. ఈ విమానాశ్రయ నిర్మాణం ద్వారా ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుందని మారిటైన్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అన్నారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణానకి సేకరించిన భూములను మంత్రి అమర్నాథ్ సోమవారం సందర్శించారు. ట్రంపెట్ రహదారి నిర్మాణం జరిగే ప్రదేశాన్ని ముఖ్యమంత్రి నిర్వహించే భారీ బహిరంగ సభ ప్రదేశాలను ఆయన పరిశీలించారు. జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలెవన్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో అంతకుముందు సన్‌రేరీసార్ట్‌లో సమావేశాన్ని నిర్వహించారు ఇప్పటివరకు జరిగిన భూ సేకరణ ప్రక్రియను తెలుసుకున్నారు.

శంకుస్థాపన ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లపై అధికారులు, నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మీడియాతో భోగాపురం, విమానాశ్రయ నిర్మణాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా భావిస్తోందని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రజల సుదీర్ఘ స్వప్నం నెరవేరే రోజు ఆసన్నమయ్యిందని అన్నారు. శంకుస్థాపన జరిపేందుకు అవసరమైన అన్ని రకాల లాంఛనాలను పూర్తి చేశామని చెప్పారు. సుమారు ≫2

# అమెరికాలో మళ్లీ కాల్పులు

### ఐదుగురు మృతి

**లూయిస్‌విల్లే, ఏప్రిల్ 10:** అమెరికాలోని కెంటకీ రాష్ట్రం లూయిస్‌విల్లేలో కాల్పుల ఘటన జరిగింది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందగా, 8మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో ఇద్దరు పోలీస్ అధికారులున్నారు. కాల్పులకు పాల్పడ్డ అనుమానితుడు కూడా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అతడు బ్యాంక్ మాజీ ఉద్యోగిగా తెలుస్తోంది. అయితే, ఐదుగురు మృతుల్లో ఇతడు కూడా ఒకడా..? అన్న దానిపై స్పష్టతలేదు. డౌన్‌టౌన్ ప్రాంతంలోని ఓల్డ్ నేషనల్ బ్యాంక్ వద్ద ఈ కాల్పుల ఘటన జరిగింది. ఓ దుండగుడు బ్యాంక్ వద్ద గుమికూడిన జనంపై విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడ్డట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పోలీస్ బృందాలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నాయి. పౌరులు ఎవరూ అక్కడికి రావొద్దని పోలీసులు సూచించారు.

## వైద్య పరిషత్‌లో

# అవినీతి తిమింగలం

### అక్రమాలు గుట్టురట్టు చేసిన సిసిఆర్ సంస్థ

### జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి ఎం.కృష్ణవేణిని వెంటనే సస్పెండ్ చేయాలి

**విజయవాడ, ఏప్రియల్ 10, ప్రభాతవార్త :** అనంత వైద్య విధాన పరిషత్‌లో అవినీతి తిమింగలం సాక్షాత్తు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి ఎం.కృష్ణవేణి జిల్లా డిసిహెచ్‌ఎస్‌లో తప్పుడు ధృవీకరణతో పదోన్నతి పొంది విధులు నిర్వహిస్తూ హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించి అక్రమ బదిలీలు చేయడం, రెండుసార్లు ఎన్నికలు కోడ్ ఉల్లఘించిన ఎం.కృష్ణవేణి, జూనియర్ అసిస్టెంట్ డైసీ విజయరాణీపై చర్యలు తీసుకోకపోవడంపై తదితర అక్రమాలపై గవర్నర్‌కు రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు సిసిఆర్ జాతీయ సంస్థ ఫిర్యాదు చేసింది. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ డిసిహెచ్ కార్యాలయంలో పలుమార్లు ఆర్‌టిఐ చట్టాన్ని నిర్వీర్యం చేయడంతో 40మంది ఉద్యోగులు డిసిహెచ్‌ఎస్ అధికారినిపై ఫిర్యాదు చేయడం, ప్రభుత్వ డిసిహెచ్‌ఎస్ కార్యాలయంలో మద్యం సేవిస్తూ జల్సా చేస్తున్న ఉద్యోగులు రామ్‌ప్రసాద్, పవన్‌పై నేటి వరకు చర్యలులేవు. ఇంత అవినీతికి పాల్పడిన ఎం.కృష్ణవేణిని సస్పెండ్ చేసి విచారణ జరిపించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.

రాష్ట్రంలో అనంతపురం జిల్లా నుండి వచ్చిన ఫిర్యాదుల కారణంగా అనంతపురం జిల్లా వైద్య విధాన పరిషత్‌లో కౌన్సిల్ ఫర్ సిటీజెన్స్ రైట్స్ (పౌర మానవ హక్కుల సంస్థ) 6 నెలలుగా జరిపిన ఆసుపత్రుల రికార్డుల తనిఖీలు మరియు సంస్థ ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ సర్వేలు మరియు విచారణలలో వెలుగులోకి వచ్చిన అవినీతి అక్రమాలు, నిధుల దుర్వినియోగానికి సంబంధించిన ఆధారాలతో సహా 200 పేజీల పూర్తి నివేదిక వివరాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌కు మరియు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి పంపడం జరిగింది. ఆదర్శంగాఉండాల్సిన అధికారి ఆర్‌టిఐ చట్టాన్ని పలుమార్లు ≫2


సోమవారం శింగనమల నియోజకవర్గంలో బిసిలతో నిర్వహించిన ముఖాముఖిలో లోకేష్

# ఆ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

### 10 నియోజకవర్గాల్లో బిసి భవనాలు: లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రంలో వైఎస్సార్సీ హయాంలో సిఎం జగన్ రద్దు చేసిన పథకాలన్నీ టిడిపి అధికారంలోకి వచ్చాక పునరుద్ధరిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ వెల్లడించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక 10 నియోజకవర్గాల్లో బిసి భవనాలు నిర్మిస్తాం, మొబైల్‌లో బటన్ నొక్కగానే ప్రభుత్వమే మీ ఇంటికి శాశ్విత బిసి కుల ధృవీకరణ పత్రాలు పంపించే ఏర్పాటు చేస్తామని ఆయన వెల్లడించారు. యువగళం పేరుతో యువనేత నారాలోకేష్ చేపట్టిన పాద యాత్ర 66 వ రోజు సోమవారం అనంత ≫2



సోమవారం న్యూఢిల్లీలో ప్రపంచ హోమియోపతి సదస్సులో పాల్గొన్న ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తదితరులు

# భావనపాడు పోర్టు

≫చేపడుతున్నామని ఇందులో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్‌తో ఒక పోర్టు నిర్మాణం జరుగుతుందని ఆయన చెప్పారు. భావనపాడు పోర్టు అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత రూపురేఖలు మారిపోతాయని ఆయన చెప్పారు. ఈ పోర్టు వలన శ్రీకాకుళం పోర్టు సిటీగా మారబోతుందని అని కూడా అమర్నాథ్ ఆకాంక్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఈ పోర్టుకు ఎటువంటి అనుమతులు రాకుండానే శంకుస్థాపన చేసిందని అయితే తమ ప్రభుత్వం ఈ పోర్టు నిర్మాణానికి కావలసిన అన్ని అనుమతులను సిద్ధం చేసిన తర్వాతే శంకుస్థాపన చేస్తోందని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ పోర్టుకు ఇచ్చిన నిర్వాసితులకు కూడా పూర్తి స్థాయిలో పరిహారం చెల్లిస్తున్నామని చెప్పారు. రామాయపట్నం పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేసి డిసెంబర్ నాటికి తొలి నౌకను ఆ పోర్టుకు తీసుకువచ్చే ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి అమర్నాథ్ వెల్లడించారు. భావనపాడులో పోర్టు నిర్మాణంతో ఈప్రాంతంలో రూపురేఖలుమారనున్నాయని రాష్ట్ర పోర్టుల నిర్మాణం త్వరితగతిన చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ వెల్లడించారు. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ పోర్ట్ కోసం అనేక పోరాటాలు చేసినట్లు చెప్పారు. భావనపాడు వద్ద పోర్టు నిర్మాణంతో శ్రీకాకుళం జిల్లాకు నాలుగు దశాబ్దాల వెనుకబాటు తొలగిపోతుందని చెప్పారు. ఈ ప్రాంతం ప్రజలు తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు ముందుగానే నిర్వాసితులకు ఉన్న సమస్యలను క్లియర్ చేస్తామన్నారు. మారిటైమ్ బోర్డు నిధులతో పోర్ట్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వల్లవన్ జిల్లా కలెక్టర్ శ్రీకేష్,జిల్లా ఎస్పీ జిఆర్ రాధిక, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి, డిసిసిబి అధ్యక్షులు కిమిడి రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టు

≫2,200 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమయ్యే ఈ ఎయిర్‌పోర్టుకు ఇప్పటికే దాదాపు 2,195 ఎకరాల భూసేకరణ పూర్తి అయ్యిందని మిగిలిన కొద్దిపాటి భూసేకరణ కూడా త్వరలో పూర్తి కానుందని తెలిపారు. ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పారు. శంకుస్థాపన అనంతరం 24 నుంచి 30 నెలల్లో విమానాశ్రయ నిర్మాణం పూర్తి అవుతుందని చెప్పారు ఈ సందర్భంగా భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ పర్యటనలో జెడప్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలెవన్, మారిటైమ్ బోర్డు చైర్మన్ కె వి రెడ్డి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, అర్‌డిఓ ఎం వి సూర్యకళ, తహశీల్దార్ కె శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ దాకా అమ్మ ఒడి

≫క్లలో ప్రవేశపెట్టాం. స్కూల్ పిల్లలకు టోఫెల్ సర్టిఫికెట్ పరీక్షలపై సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేశారు.3 నుంచి 5 గ్రేడ్ల ప్రైమరీ విద్యార్థులకు టోఫెల్ ప్రైమరీ,ఉత్తీర్ణులైన వారికి టోఫెల్ ప్రైమరీ సర్టిఫికెట్ ఇస్తామన్నారు,6 నుంచి 10 గ్రేడ్ల వారికి జూనియర్ టోఫెల్ పరీక్షలు ఉంటాయన్నారు.వీరికి జూనియర్ స్టాండర్డ్ టోఫెల్ పరీక్షలు ఏర్పాటు చేస్తామన్నారు. మొత్తం మూడు దశల్లో వీరికి టోఫెల్ పరీక్ష. ప్రైమరీ స్థాయిలో లిజనింగ్, రీడింగ్ నైపుణ్యాల పరీక్ష జరుగుతుందన్నారు.ప్రైమరీ స్థాయిలో లిజనింగ్, రీడింగ్ నైపుణ్యాల పరీక్ష జరిగిందన్నారు. జూనియర్ స్టాండర్డ్ స్థాయిలో లిజనింగ్, రీడింగ్, స్పీకింగ్ నైపుణ్యాల పరీక్ష ఉంటుందన్నారు.ఈ పరీక్షల కోసం విద్యార్థులను,టీచర్లను సన్నద్ధం చేసేలా ఇ-కంటెంట్ రూపొందించాలని సిఎం జగన్ ఆదేశించారు. విద్యార్థులకు ట్యాబులు పంపిణీ, వారి వినియోగిస్తున్న తీరుపై సిఎం జగన్ అధికారులు వివరించారు. ట్యాబులు ఎక్కడ మరమ్మత్తు వచ్చినా వెంటనే దానికి రిపేరు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.దీనికి సంబంధించి ఇప్పటికే ఎస్ఓపీ తయారు చేసామని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. ట్యాబులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చినా, వెంటనే ఫిర్యాదు చేయడానికి వీలుగా ఒక ఫిర్యాదు నంబరును స్కూల్లో ఉంచాలన్నారు. ఏ సమస్య వచ్చినా, రెండు మూడు రోజుల్లో పరిష్కరించి తిరిగి విద్యార్థులకు అప్పగిస్తున్నామని అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి టెన్త్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని అధికారులు వెల్లడించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడా ప్రశ్నా పత్రాల లీకేజీలకు ఆస్కారం లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. నో మొబైల్ జోన్స్‌గా పరీక్షా కేంద్రాలను మార్చామన్నారు. ఎవ్వరికీ కూడా మొబైల్ అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.ఈ చర్యలు కారణంగా టెన్త్ పరీక్షల సమస్యలు లేకుండా జరుగుతున్నాయన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లోను ఇలాంటి చర్యలే తీసుకున్నామన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు సీబీఎస్ఈ అఫిలియేషన్ పూర్తి స్థాయిలో చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 1000 ప్రభుత్వ పాఠశాలలు సీబీఎస్ఈ అఫిలియేట్ అయ్యాయన్నారు. మిగిలిన స్కూళ్లలో కూడా చేసేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రాధాన్యత క్రమంలో పనులు చేసుకుంటూ ముందుకు వెళ్లామని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. విద్యావ్యవస్థలో మనం తీసుకువచ్చిన సంస్కరణలు మంచి ఫలితాలను తీసుకువస్తున్నాయని సిఎం జగన్ అన్నారు.ఏం చేసి విద్యార్థులకు ఈ మార్పులు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయన్నారు.ప్రతి విద్యార్థి ఇంగ్లిష్ మాధ్యమంలో చదువుకుంటున్నారన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం వలనే దీనితో విప్లవాలకు అనుకూల మార్పులు కన్పిస్తాయని అభిప్రాయపడ్డారు.ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల్లో ఎంతో మార్పు వస్తుందన్నారు.ఈ సమీక్ష సమావేశంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విద్యాశాఖ ప్రభుత్వ సలహాదారుడు ఎ.సాంబశివారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యా కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్, ఇంటర్‌మీడియట్ విద్యా కమీషనర్ ఎంవీ శేషగిరిబాబు, పాఠశాల విద్యాశాఖ(మౌలిక వసతులు) కమీషనర ఎస్.సురేష్‌కుమార్, ఇంటర్ మీడియట్ విద్యా కమీషనర్ ఎంవీ శేషగిరిబాబు, పాఠశాల విద్యశాఖ(మౌలిక వసతులు) కమీషనర్ కాటమనేని భాస్కర్, ఎస్ఎస్ఏ ఎస్పీడీ బి.శ్రీనివాసులు, మిడ్‌డే మీల్స్ డైరెక్టర్ నిధి మీనా, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఎండి సీఎస్ దివాస్‌రెడ్డి, నాడు,నేడు టెక్నికల్ డైరెక్టర్ మనోహర్‌రెడ్డి, ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ బి.ప్రతాప్‌రెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

≫పురం జిల్లా శింగనమల నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. సోదనపల్లి శివారులో గొర్రెల పెంపకం దారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాదయాత్ర దారిలోనే ఎస్సీ కాలనీలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లపై పారుతున్న మురుగు నీటిని పరిశీలించి అధికారంలోకి రాగానే డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సలకం చెరువు బిసిలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో నిర్వహించి వారి ఇక్కట్లను తెలుసుకున్నారు. మంగళవారం ఉదయం తాడిపత్రి నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర ప్రవేశిస్తుంది. ఈ సందర్భంగా బిసిలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో నారా లోకేష్ మాట్లాడుతూ. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బిసిలందరినీ మోసగించిందని, బిసిలకు చెందాల్సిన సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత యాదవ కార్పోరేషన్ ఏర్పాటు చేసి సబ్సిడి రుణాలు ఇస్తామన్నారు.



సోమవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో బాలలకు అవార్డులు ప్రదానం చేసిన రాష్ట్రపతి ముర్ము

# కలవరపెడుతున్న కరోనా

≫వివరాలను ఈ మాక్‌డ్రిల్‌లో సేకరించనున్నారు. అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది, అంబులెన్స్‌ల వివరాలను తెలుసుకోనున్నారు. దీంతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలు, ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు, కిట్ల లభ్యత, పిపిఇ కిట్లు, ఆక్సీమీటర్‌లు, మాస్కులు, వెంటిలేటర్ల సంఖ్య వంటి కీలక అంశాలు గుర్తించి వైద్యారోగ్యశాఖకు నివేదిస్తారు. వీటన్నింటినీ పరిశీలించి వైరస్‌ను ఎదుర్కొనే సంసిద్ధతపై కేంద్ర వైద్యారోగ్యశాఖ అంచనా వేస్తుంది. హర్యానాలోని ఝజ్జర్ ఎయిమ్స్‌లో జరిగిన మాక్ డ్రిల్‌ను కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి మన్‌సుఖ్ మాండవీయ పరిశీలించారు.

**24 గంటల్లో 5880 కేసులు, 14 మరణాలు**

దేశంలో 24 గంటల్లో 5,880 కొత్త కేసులు నమోదయ్యాయి. రోజువారీ పాజిటివిటీ రేటు 6.91 శాతానికి చేరింది. వైరస్ కారణంగా ఆదివారం 14 మంది ప్రాణాలు కోల్పోయారు. ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌ల్లో నాలుగు చొప్పున మరణాలు నమోదవ్వగా, కేరళలో ఇద్దరు, గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, జమ్మూకశ్మీర్‌లో ఒక్కొక్కరు కరోనాతో ప్రాణాలు కోల్పోయినట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. అటు క్రియాశీల కేసుల సంఖ్య 35,199కి చేరింది. రికవరీ రేట్ 98.74 శాతంగా, మరణాల రేట్ 1.19 శాతంగా నమోదైంది. దేశంలో ఇప్పటివరకు కరోనా సోకినవారి సంఖ్య 4,41,96,318గా, మరణాల సంఖ్య 5,30,979గా నమోదైంది.

# అవినీతి తిమింగలం

≫ ఉల్లంఘించారు. రాష్ట్ర ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా 70 డిప్యుటేషన్స్ వేయడం, ఇందుకు సిడి ఆసుపత్రిలో పనిచేసే దుర్గామహేష్ అనే ఉద్యోగి దళారి వ్యవస్థను ప్రోత్సహించడం జరిగింది. అయిదు నెలల క్రితం రాజీనామా చేసిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో 50% వాటాతో ఒప్పందం కుదుర్చుకొని, వారికి జీతాలు వేసి ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేయడం, ఆసుపత్రుల నిధులు దుర్వినియోగం చేయడం, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి వాహనం తెలుపు బోర్డును పసుపు బోర్డుగా మార్చి మోటార్ వెహికల్ చట్టమును ఉల్లంఘించడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఆర్‌టిఐ తిరస్కరించిన వారిపై నేటి వరకు చర్యలు తీసుకోకుండా జిల్లా అధికారే విధుల్లో నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించడం జరుగుతోంది. ఆ క్రమంలో కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ బత్తిన శ్రీనివాసరావు మాట్లాడుతూ 8 నెలలో ఇంత పెద్ద ఎత్తున అవినీతి రాష్ట్రంలో ఎక్కడా జరగలేదన్నారు.

## కొత్త వేరియంట్‌పై పూర్తి అప్రమత్తంగా ఉండాలి: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** కోవిడ్ కొత్త వేరియంట్ వ్యాపిస్తుందన్న వైద్యుల సూచనల నేపథ్యంలో అన్ని రకాలుగా ఈ రోగ స్థితులను ఎదుర్కొనే దిశలో సిద్ధంగా ఉండాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఫ్యామిలీ డాక్టర్,విలేజీ క్లినిక్స్ వ్యవస్థను కోవిడ్ విస్తృతిని అడ్డుకో వడానికి, మంచి అందించే చేయడానికి ఉపయోగ పడుతుందన్నారు.

ఎపిలో ఒమిక్రాన్ సబ్‌వేరియంట్‌కు చెందిన ఎక్స్‌బీబీ1.16 (అర్క్యురస్) కోవిడ్ కేసులు నమోద వుతున్నట్లు వైద్యఆరోగ్యశాఖ గుర్తించింది.ఇవి తీవ్ర స్థాయిలో లేనప్పటికి ముందస్తుగానే నివృత్తి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశించారు.ఇందుకు అనుగుణంగా క్షేత్రస్థాయి నుంచి బోధనాస్పత్రుల వరకు వైద్యయంత్రాంగం అప్రమత్తంకావాలని ఆదేశించారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:10/04/23

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 561713
2nd Prize Rs.7000/- 83047
3rd Prize Rs.3500/-
07595 16601 32611 32690 60556
72269 75843 77456 86152 95426
4th Prize Rs.200/-
1558 2031 2721 3328 4938 5393 5427
6766 7541 8676
5th Prize Rs.100/-
0504 0624 1852 2107 3941 5074 5485
5514 7764 9035
6th Prize Rs.50/-
0066 1336 2630 4758 6142 7546 9064
0074 1402 2754 4761 6161 7568 9095
0090 1489 2813 4916 6328 7574 9115
0131 1526 2911 5017 6340 7655 9245
0211 1638 3110 5055 6343 7794 9518
0456 1795 3351 5208 6485 7886 9524
0479 1894 3487 5342 6513 8133 9526
0484 2135 3715 5454 6559 8375 9538
0528 2174 3728 5495 6686 8456 9553
0542 2194 4131 5765 6703 8740 9559
0661 2206 4210 5940 6767 8743
1024 2210 4396 6013 6873 8767
1086 2331 4445 6028 6878 8783
1216 2400 4552 6052 7033 8911
1290 2614 4571 6097 7275 8914

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 295139
2nd Prize Rs.7000/- 55224
3rd Prize Rs.3500/-
02628 06689 08081 09178 66063
66599 72210 86823 88442 94713
4th Prize Rs.200/-
0204 0953 1666 2868 2914 3068 5953
6893 8932 9055
5th Prize Rs.100/-
0558 3680 4438 4694 6681 6809 8175
8672 8947 9623
6th Prize Rs.50/-
0152 1749 3034 4202 5517 7089 9151
0417 1925 3142 4258 5587 7101 9235
0783 2042 3190 4260 5738 7211 9283
0825 2245 3220 4355 5931 7338 9366
0862 2337 3243 4447 6032 7529 9399
0904 2620 3389 4577 6041 7566 9466
0930 2740 3560 4592 6098 7655 9701
0981 2767 3566 4615 6167 7898 9883
0991 2786 3638 4683 6171 8087 9916
1276 2880 3672 4911 6178 8288 9986
1284 2887 3822 4965 6305 8764
1347 2958 3885 5294 6482 8792
1359 2959 3998 5344 6825 8980
1386 3021 4144 5379 6872 8996
1604 3024 4173 5396 6885 9107

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:10/04/23

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 352741
2nd Prize Rs.7000/- 21291
3rd Prize Rs.3500/-
05378 07148 09572 22456 38715
46338 46621 58497 67239 67812
4th Prize Rs.200/-
2666 2979 3168 4364 4964 5195 6599
7295 7456 9404
5th Prize Rs.100/-
1934 2257 2513 2555 3431 5950 6039
6699 9117 9948
6th Prize Rs.50/-
0050 1265 2158 3305 5665 7341 9063
0323 1274 2207 3377 5788 7408 9110
0401 1288 2266 3804 5898 7610 9144
0491 1338 2346 3900 6058 7745 9347
0492 1349 2370 3920 6186 7999 9399
0606 1398 2455 3952 6249 8080 9411
0750 1429 2535 4067 6291 8239 9753
0826 1461 2674 4621 6492 8438 9787
0827 1586 2743 4661 6627 8494 9951
0844 1635 2793 4906 6650 8631 9986
0901 1759 2883 5135 6667 8678
0962 1802 3076 5142 6711 8842
0981 1895 3200 5384 6753 8907
1036 1957 3230 5427 7136 8915
1061 1966 3268 5583 7244 9004

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 726294
2nd Prize Rs.7000/- 47603
3rd Prize Rs.3500/-
10886 20987 28712 33722 35001
40146 46219 68303 95763 97463
4th Prize Rs.200/-
0603 1077 1932 3376 4610 5222 6523
6751 8921 9075
5th Prize Rs.100/-
0622 1129 2068 2338 3596 4452 6564
7323 7527 7961
6th Prize Rs.50/-
0015 1119 2316 3625 5486 7267 8899
0031 1169 2339 3628 5489 7475 8934
0035 1253 2348 3866 5552 7619 9269
0103 1273 2427 4028 6000 7815 9351
0234 1459 2453 4255 6011 7834 9526
0262 1561 2687 4541 6154 7992 9746
0295 1570 2730 4567 6356 8020 9849
0337 1590 2952 4739 6549 8033 9924
0352 1666 3082 4830 6576 8191 9931
0527 1780 3128 4861 6665 8198 9965
0606 1808 3150 5105 6803 8328
0641 1825 3219 5201 6819 8483
0846 1915 3249 5237 6886 8572
0902 1976 3444 5256 6972 8745
0965 2277 3476 5376 7027 8830

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:10/04/23

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 625485
2nd Prize Rs.7000/- 72062
3rd Prize Rs.3500/-
02803 08769 22972 26173 62874
73337 93798 97381 98845 98970
4th Prize Rs.200/-
0134 2228 3925 4280 5696 6208 6626
8133 9025 9907
5th Prize Rs.100/-
0100 1073 1164 1530 1846 1948 2020
2900 3901 4184
6th Prize Rs.50/-
0064 1203 2723 3742 5150 6898 9180
0108 1274 2729 3771 5197 6914 9188
0613 1297 2733 3830 5406 7038 9377
0624 1364 2836 3947 5525 7143 9511
0676 1426 2890 4205 5609 7291 9553
0713 1450 2899 4335 5625 7445 9612
0780 1531 2902 4509 5833 7506 9675
0824 1697 3068 4612 6048 7681 9770
0834 1887 3135 4614 6050 7714 9909
0847 2156 3245 4690 6073 7723 9915
0875 2184 3262 4692 6273 8081
0882 2192 3271 4704 6352 8371
0889 2292 3450 4747 6472 8772
0997 2489 3586 4899 6858 8915
1059 2650 3685 5024 6864 9168

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.50000/- 116236
2nd Prize Rs.7000/- 72536
3rd Prize Rs.3500/-
05964 09505 34676 42695 62293
71031 72311 75772 82790 88238
4th Prize Rs.200/-
0074 0471 2237 3267 3295 4788 6982
7672 7923 9883
5th Prize Rs.100/-
0673 1286 1357 5708 5794 5935 7174
7927 8529 8715
6th Prize Rs.50/-
0261 1370 3010 4789 5919 7641 9094
0355 1751 3167 4802 6110 7765 9382
0625 1851 3302 4818 6215 7836 9455
0714 2097 3336 4842 6225 7933 9514
0798 2113 3490 4867 6284 8019 9640
0811 2169 3631 4872 6316 8151 9650
0812 2298 3672 5001 6435 8197 9738
0829 2425 3727 5072 6605 8337 9768
0833 2430 3742 5132 6992 8373 9891
1005 2503 3878 5289 7111 8436 9982
1008 2526 3891 5342 7167 8500
1079 2773 3900 5566 7296 8501
1134 2820 3915 5631 7355 8729
1282 2928 4171 5650 7404 8909
1368 2968 4292 5741 7484 9065

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:10/04/23

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 232153
2nd Prize Rs.7000/- 52021
3rd Prize Rs.3500/-
00403 05756 40248 48416 59183
60630 62914 76143 78168 91128
4th Prize Rs.200/-
2769 3940 4006 5134 6845 6850 7102
7366 8744 9477
5th Prize Rs.100/-
0105 1196 1254 1769 3861 6469 7777
8171 8306 8835
6th Prize Rs.50/-
0048 1462 2770 4071 6119 7683 9331
0090 1588 2773 4270 6214 7752 9437
0169 1642 2907 4410 6248 7754 9504
0218 1933 3052 4525 6358 7781 9610
0291 2083 3164 4605 6528 7878 9621
0326 2131 3322 4718 6663 7958 9673
0478 2142 3536 4721 6883 7993 9781
0485 2227 3785 4896 6896 8253 9838
0656 2261 3885 4940 6936 8277 9847
0857 2311 3892 4956 7088 8386 9850
0960 2362 3973 5050 7106 8458
0962 2464 3999 5185 7195 8554
1012 2496 4028 5458 7277 8861
1063 2623 4043 5543 7285 8940
1283 2636 4063 5622 7478 9147

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 647364
2nd Prize Rs.7000/- 90857
3rd Prize Rs.3500/-
12825 36123 39996 40078 41099
62691 74407 75275 88407 95825
4th Prize Rs.200/-
0072 1726 3160 4234 4710 5174 6821
7014 7260 9833
5th Prize Rs.100/-
0024 1447 1632 1711 3614 6807 7107
7519 7640 7915
6th Prize Rs.50/-
0014 1236 3286 4300 5277 7099 8041
0025 1445 3323 4521 5393 7113 8177
0179 1754 3344 4522 5445 7170 8322
0265 1868 3418 4534 5446 7283 8924
0365 1943 3428 4608 5454 7290 8976
0567 2274 3535 4622 5455 7298 9047
0599 2823 3581 4800 5660 7444 9163
0634 2936 3657 4897 5894 7611 9486
0656 2955 3808 4898 6071 7631 9814
0709 2959 3898 4912 6208 7758 9975
0711 3126 3955 4915 6280 7768
0729 3157 4104 4990 6287 7811
0740 3194 4135 5072 6720 7855
0770 3251 4162 5090 6902 7870
0999 3267 4285 5252 6908 7896

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:10/04/23

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 553253
2nd Prize Rs.7000/- 36406
3rd Prize Rs.3500/-
01145 09247 09314 15360 17574
20832 49300 52607 73147 78901
4th Prize Rs.200/-
0247 0287 2442 2798 2848 4149 5180
9157 9726 9973
5th Prize Rs.100/-
3118 3529 3687 5193 5724 6491 6542
6625 7368 7555
6th Prize Rs.50/-
0038 1373 3004 4500 6344 7627 9355
0046 1473 3228 4634 6435 7734 9362
0120 1479 3329 4671 6478 7755 9387
0252 1931 3476 4779 6485 7966 9485
0326 1941 3554 4809 6633 8124 9587
0529 1957 3604 4865 6685 8131 9696
0669 2072 3648 4866 6833 8241 9733
0794 2097 3774 5092 6998 8350 9806
0868 2154 4125 5160 7025 8432 9904
0992 2328 4236 5557 7079 8508 9989
1058 2433 4257 5564 7179 8663
1164 2679 4276 5664 7197 8753
1236 2691 4316 6069 7358 8754
1258 2812 4319 6180 7411 9050
1281 2989 4350 6328 7455 9235

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 765257
2nd Prize Rs.7000/- 62906
3rd Prize Rs.3500/-
05842 08612 12359 29784 33230
42038 43082 45566 76066 96600
4th Prize Rs.200/-
1272 1281 1466 2901 3110 5984 6933
7773 9501 9882
5th Prize Rs.100/-
0139 2022 2368 4163 4879 5660 5964
6637 8834 9288
6th Prize Rs.50/-
0259 1596 3886 4738 6097 7679 8838
0305 1833 3972 4770 6146 7681 8856
0390 2089 4058 4981 6277 7718 9076
0442 2347 4063 5063 6370 7881 9327
0620 2566 4076 5136 6512 7984 9487
0651 2588 4146 5185 6598 8016 9491
0706 2607 4183 5353 6653 8039 9705
0740 3298 4280 5380 6716 8056 9772
0802 3514 4302 5509 6827 8091 9808
0938 3530 4330 5552 6913 8142 9984
1174 3650 4392 5598 6992 8229
1222 3669 4398 5955 7472 8449
1429 3794 4513 5956 7488 8495
1563 3824 4570 5963 7644 8609
1570 3848 4699 6038 7653 8808

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:10/04/23

DAY - SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 237639
2nd Prize Rs.7000/- 61213
3rd Prize Rs.3500/-
15955 26388 26723 37147 48264
59419 61544 72840 83510 94544
4th Prize Rs.200/-
1891 2671 3059 5476 5748 7330 8046
8107 9218 9458
5th Prize Rs.100/-
1114 1358 1370 2323 2755 3157 3655
6695 7339 8021
6th Prize Rs.50/-
0015 1104 2623 4388 5680 6873 9096
0036 1247 2834 4572 5827 7122 9149
0074 1335 2880 4609 5868 7274 9300
0091 1496 2912 4773 5891 7353 9319
0242 1531 3013 4829 6006 7446 9452
0531 1724 3142 4856 6017 7466 9495
0668 1739 3374 5110 6040 7641 9537
0706 2196 3506 5175 6100 7886 9684
0771 2295 3659 5187 6204 7985 9712
0776 2400 3760 5223 6232 8084 9998
0830 2459 3917 5280 6598 8190
1023 2488 4191 5382 6638 8312
1078 2521 4284 5405 6669 8620
1087 2588 4318 5430 6809 8925
1089 2620 4334 5501 6868 9093

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 725971
2nd Prize Rs.7000/- 58145
3rd Prize Rs.3500/-
14449 25359 36504 47799 58622
69689 69962 71759 82699 93759
4th Prize Rs.200/-
3237 4024 5650 6110 7034 7536 7810
8041 8888 9597
5th Prize Rs.100/-
1744 3268 3835 6263 6591 6822 7106
7658 8909 9012
6th Prize Rs.50/-
0001 1309 3098 4621 6273 7780 9308
0063 1587 3371 4674 6320 7856 9311
0190 1968 3388 4798 6392 7861 9412
0198 2199 3420 4908 6446 7950 9471
0392 2313 3527 5048 6680 7957 9507
0450 2317 3696 5194 6720 7969 9512
0634 2548 3907 5201 6921 8083 9532
0653 2596 4108 5232 7069 8146 9753
0715 2785 4180 5432 7082 8644 9784
0801 2957 4200 5443 7097 8815 9839
0810 2984 4327 5535 7152 8858
0872 3004 4406 5623 7179 8877
0922 3020 4535 5814 7413 9201
1094 3045 4607 6133 7482 9246
1095 3054 4612 6152 7501 9298

# 8 మంది అరెస్టు

≫ హించి తమను అవమాన పరిచాడని కక్ష పెంచుకొని జయశంకర్‌రెడ్డిని హత్య చేయాలని పథకం ప్రకారం నెల 7వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో గంగవరం గ్రామ పంచాయతీ పొలాల్లో మూలగడ్డ సమీపంలో జయ శంకర్‌రెడ్డి, అతని కుమారుడు కలిసి తమ కొర్ర పొలానికి నీరు పారిస్తుండగా ముద్దాయిలు కాపు కాచి పథకం ప్రకారం దాడిచేసి ఇనుపరాడ్లతో తలపై శరీరంపై కొట్టి బలమైన రక్త గాయాలు కలుగ జేసి హత్య చేసిన విషయం విధితమే.

**కేసు దర్యాప్తు ముద్దాయిలు అరెస్ట్**

హత్య విషయమై మృతుడు జయశంకర్‌రెడ్డి 2వ కుమారుడు నవీన్ కల్యాణ్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కమలాపురం పోలీసు స్టేషన్‌లో ఎస్సై చిన్న పెద్దయ్య కేసు నమోదు చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు సీఐ సత్యబాబు కేసు దర్యాప్తు చేసి అందులో భాగంగా లభించిన సాక్షాధారాలను బట్టి శంకర్‌రెడ్డి హత్యలో వరుసగా పల్లె రామసుబ్బారెడ్డి, పల్లెశేఖర్‌రెడ్డి, పల్లె రవీంద్రారెడ్డి, నరేంద్రరెడ్డి, మహేష్, పల్లె వెంకట సుబ్బారెడ్డి, పుత్తా శ్రీనివాసులరెడ్డి, ముండ్ల శ్రీనివాసులు, రిజర్వర్, కాని వెంకటరమణ అలియాస్ చిన్నలపై కేసు దర్యాప్తులో భాగంగా కమలాపురం సీఐ సత్యబాబుకు రాబడిన సమాచారంపై తన సిబ్బందిపై 8 మంది ముద్దాయిలను కమలాపురం మండలం సంబటూరు గ్రామ సమీపంలో సోమవారం ఉదయం 8.30 గంటలకు అరెస్టు చేసి నేర ఒప్పుదలమేరకు వారి వద్దనుంచి హత్యకు ఉపయోగించిన 6 ఇనుప రాడ్లు, 2 మోటారు సైకిళ్లు, 6 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఈ హత్యలో ఇంకా ఇతరుల పాత్ర ఏమైనా ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. అరెస్టు కాబడిన పై ముద్దాయి లను రిమాండ్ నిమిత్తం కోర్సులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. త్వరితగతినర ముద్దాయిలను అరెస్టు చేసిన పోలీసులను ఎస్పీ, డీఎస్పీలు కమలాపురం సీఐ సత్యబాబు, ఎస్సై చిన్నపెద్దయ్య, సిబ్బందిని అభినందించారు.

**వారం - వర్జ్యం**

**11-4-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి
పంచమి ఉ.06-30; త.షష్ఠి తె.04-40
జ్యేష్ఠ మ.12-19; వర్జ్యం లేదు
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

# 3 పార్టీలకు ఝలక్

≫నలుగురు మళ్లీ ఆపార్టీ తరపున ఎన్నిక కావాల్సి ఉంటుంది. లేదా సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం సీట్లలో రెండుశాతం గెలుచుకున్న పార్టీలకు మాత్రమే జాతీయ హోదా లభిస్తుంది. అలాగే కనీసం నాలుగు రాష్ట్రాల్లో ఆపార్టీకి గుర్తింపు ఉన్న పార్టీగా కొనసాగి ఉండాలని నిబంధనలు చెపుతున్నాయి. 2014 ఎన్నికలతరహాలో కాకుండా ఈసారి ఎన్నికలసంఘం కఠినంగా వ్యవహరించాలని చూస్తోంది. రాజకీయ పార్టీలు తమ హోదాను కొనసాగించాలని నిర్ణయిస్తే అందుకు తగిన నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి. ప్రస్తుతం జాతీయ హోదా కలిగిన ఎనిమిది పార్టీలు ఇకపై ఐదు పార్టీలకు తగ్గుతాయి. ఇప్పటివరకూ కాంగ్రెస్, బిజెపి, సిపిఎం, సిపిఐ, బిఎస్‌పి, ఎన్‌సిపి, ఎఐటిసి పార్టీలకు జాతీయ హోదా ఉంది. తాజాగా మణిపూర్‌మేఘాలయ, నాగాలాండ్‌లో గుర్తింపుపొందిన నేషనల్‌పీపుల్స్ పార్టీకి జాతీయ హోదా లభించింది. ఇపుడు టిఎంసి, ఎన్‌సిపి, సిపిఐ మాయావతి బిఎస్‌పి పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీచేసి వాటి వివరణ ఇవ్వాలనికోరింది. అయితే ఆపార్టీలనుంచి వచ్చిన విజ్ఞప్తులమేరకు ఎన్నికల సంఘం నిబంధనలు కూడా సవరించింది. ఒక్క ఎన్నిక ఆధారంగా జాతీయ హోదా కాకుండా రెండు ఎన్నికల్లో ఆపార్టీకి వచ్చి, ఓట్లశాతం ఆధారంగా జాతీయ హోదా నిర్ణయించేటట్లు సవరించింది. ఈసారి కేవలం బిఎస్‌పి ఒక్కటే ఎన్నికలసంఘం నుంచి బయటపడింది. ఇతర రాష్ట్రాల్లోకూడా బిఎస్‌పి అభ్యర్థులు పోటీచేసి గెలిచారు. మరికొన్ని రాష్ట్రాల్లో ఆపార్టీ ఇతర పార్టీలమద్దతుతో గెలిచింది.మిగిలిన మూడు పార్టీలు మరోసారి ఇపుడు జాతీయ హోదాను కోల్పోతున్నాయి. ఎన్‌సిపి ఈశాన్యప్రాంతంలో పేలవంగా ఓట్లశాతం రాబట్టింది. తృణమూల్ కాంగ్రెస్‌కు కూడా ఇతరరాష్ట్రాల్లో అంతగా ఓట్లశాతం లభించలేదు. అభ్యర్థులుసైతం గెలవలేదు. జాతీయ పార్టీహోదా ఉన్న పార్టీకి ఒకే గుర్తుతో అన్ని రాష్ట్రాల్లోపోటీచేసేందుకు వెసులుబాటు ఉంటుంది. న్యూఢిల్లీలోపార్టీ కార్యాలయంతోపాటు జాతీయ స్థాయిలో ప్రచారానికికూడా అనుమతులు లభిస్తాయి. ఇపుడు ఈ మూడు పార్టీల జాతీయ హోదాకు బ్రేక్‌పడుతుండటంతో శరద్‌పవార్, తృణమూల్‌కాంగ్రెస్, సిపిఐలు తమతమ ఓటుబ్యాంకును పటిష్టంచేసుకోవాల్సిన ఆవశ్యకతను సూచిస్తోంది. కాగా ఎన్నిసవాళ్లు సమస్యలు ఎదురయినా అన్నింటినీ ఎదుర్కొంటూ జాతీయ హోదాను ఆమ్ ఆద్మీపార్టీ కొనసాగిస్తోంది. అన్ని రాష్ట్రాల్లోను అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సమాయత్తం అవుతోంది. త్వరలో జరిగే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆమ్ ఆద్మీ అభ్యర్థులను పోటీకి దించుతోంది. కర్ణాటకలోని 224 స్థానాల్లోను తమ పార్టీ పోటీచేస్తుందని ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ప్రకటించారు.

**ఆరుపార్టీలకు రాష్ట్రహోదా రద్దు**

మూడు పార్టీలకు జాతీయ హోదానురద్దుచేసిన కేంద్ర ఎన్నికల సంఘం మరో ఆరు పార్టీలకు రాష్ట్రహోదాను కూడా రద్దుచేసింది. వీటిలో తెలంగాణనుంచి ఆవిర్భవించిన భారత రాష్ట్రసమితి (బిఆర్ఎస్)కు ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రహోదాను తిరస్కరించింది. అలాగే ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రీయ లోక్‌దళ్, మణిపూర్‌లో పిడిఎ, పుదుచ్చేరిలో పిఎంకె, పశ్చిమబెంగాల్‌లో ఆర్ఎస్‌పి, మిజోరంలో ఎంపిసి పార్టీలకు రాష్ట్రహోదాను రద్దుచేస్తున్నట్లుప్రకటించింది. ఈ తాజా కార్యాచరణతో ఇపుడు దేశంలో జాతీయ పార్టీలు ఆరుకే పరిమితం అయ్యాయి. బిజెపి, కాంగ్రెస్, సిపిఐ, బిఎస్‌పి, ఎన్‌పిపి, ఆప్‌లుగా ఉన్నాయి. అయితే ఎన్‌సిపి, తృణమూల్‌కాంగ్రెస్ పార్టీలను మేఘాలయ, నాగాలాండ్‌లలో రాష్ట్రపార్టీలుగా గురిస్తున్నట్లుప్రకటించింది ఇటీవలి అసెంబ్లీఎన్నికల్లో ఆపార్టీలు గణనీయంగా ఓట్లశాతం సాధించినట్లు వెల్లడించింది. లోక్‌జనశక్తిపార్టీ (రామ్‌విలాస్)కు నాగాలాండ్‌లో రాష్ట్రపార్టీ హోదా కల్పించింది. మేఘాలయలో వాయిస్ ఆఫ్‌ది పీపుల్‌పార్టీకి, టిప్రామోతా పార్టీకి త్రిపురలోను రాష్ట్రపార్టీ హోదానుకల్పించింది.

**వార్తాఫలం**

**మేషం:** ఆర్థికంగా బాగుంటుంది. కుటుంబంతో ఉత్సాహంగా గడుపుతారు.

**వృషభం:** ఉద్యోగులకు పదోన్నతి. పనులు నిర్విఘ్నంగా పూర్తవుతాయి.

**మిథునం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కర్కాటకం:** గృహ సౌఖ్యం. శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు.

**సింహం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**కన్య:** వృథా సంచారం చేస్తారు. అదనపు ఆదాయానికై అన్వేషిస్తారు.

**తుల:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. స్వల్ప అనారోగ్య సమస్యలుంటాయి.

**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వ్యాపారులకు యథాతథం.

**ధనుస్సు:** వ్యాపారులకు సమస్యలుంటాయి. చర్చలు ఫలించే సూచనలున్నాయి.

**మకరం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. శుభ వార్తలు వింటారు.

**కుంభం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. సంతాన ప్రాప్తి.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. ముఖ్యమైన సమస్యలు పరిష్కారమవుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# శ్రీవారి లడ్డూప్రసాదం నాణ్యతపై ప్రత్యేక దృష్టి!

## మరింత రుచిగా తయారీ



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యమంగళరూపాన్ని దర్శించుకున్న తరువాత భక్తులు అంతే పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదాల నాణ్యతపై తిరుమల తిరుపతి దేవస్థానం మరింత దృష్టి సారించనుంది. అనాదికాలం నుంచి తిరుమల లడ్డూప్రసాదాన్ని దిట్టం ప్రకారం ఆలయ పోటు కార్మికులు తయారుచేస్తున్నారు. యాలకులు, కలకండ, జీడిపప్పు, ఎండుద్రాక్ష, పచ్చకర్పూరం కుంకుమపువ్వు, చక్కెర మిశ్రమంతో పాటు పచ్చి శెనగపిండితో లడ్డూలను తయారుచేస్తారు. 24 గంటలూ పోటులో ఈ లడ్డూలు ప్రతిరోజూ 4లక్షలవరకు తయారవుతాయి. ఈ లడ్డూలు నాణ్యతలేదని, చక్కెర ఎక్కువగా ఉంటుందని, గట్టిగా ఉన్నాయని ఇటీవల పలువురు భక్తులు డయల్ యువర్ ఇఒకు ఫిర్యాదు చేశారు. దీంతో స్వామివారికి నైవేద్యంగా నివేదిస్తున్న లడ్డూలను మరింత నాణ్యతగా తయారుచేసేందుకు టిటిడి పోటు కార్మికులకు సూచనలు చేస్తున్నారు. ప్రతి రోజూ తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని 4లక్షల నుంచి 4.50లక్షల వరకు 50 రూపాయలు లడ్డూలు అందుబాటులోకి తెస్తున్నారు. ఏరోజు లడ్డూలు అదేరోజు వితరణశాల కౌంటర్లకు చేర్చి విక్రయాలు జరుగుతున్నాయి. వారంలో ఐదురోజులు లడ్డూలు ఫ్రెష్‌గా (మెత్తగా) ఉంటున్నవే భక్తులకు విక్రయాలు జరుగుతున్నాయి. లడ్డూతయారీలో కీలకమైన బూందీ తయారుపోటులో 50కోట్ల రూపాయలతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో యంత్రాల వ్యవస్థ అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఏడుకొండల వెంకన్న దర్శనం తరువాత అంతటి ప్రాధాన్యత, పవిత్రత ఉన్న లడ్డూప్రసాదం అందుకునేందుకు ప్రతి భక్తుడు ఉవ్విళ్ళూరు తుంటారు. ప్రస్తుతం టిటిడి అమలుచేస్తున్న విధానంలో గోవిందుని దర్శనం చేసుకున్న ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నారు. ఇలా రోజుకు సరాసరి 70వేల వరకు లడ్డూలు సరిపోతున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తయారవుతున్న లడ్డూలు నెలలో 1కోటి పైగా విక్రయాలు జరుగుతుండటం విశేషం. గత ఏడాది 12కోట్ల వరకు లడ్డూలు విక్రయాలు జరిగాయంటే లడ్డూప్రసాదానికి ఉన్న పవిత్రత అర్థం చేసుకోవచ్చు. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు (చిన్నలడ్డూలు)తో బాటు 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు (పెద్దవి) 2వేల వరకు, వడలు 1500వరకు తయారు చేస్తున్నారు. ఇప్పుడు భక్తులనుంచి వస్తున్న అసంతృప్తి, డిమాండ్‌కు తగ్గట్లు నాణ్యతతో రుచిగా లడ్డూ ప్రసాదాల తయారీపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు.

# కోడికత్తి కేసు విచారణ నుంచి మినహాయింపు ఇవ్వండి

## విజయవాడ ఎన్ఐఎ కోర్టుకు సిఎం జగన్ అభ్యర్థన

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్టణం ఎయిర్‌పోర్టులో అప్పటి విపక్షనేత, నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిపై జరిగిన కోడికత్తి కేసులో విచారణ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎన్ఐఎ కోర్టును ఆయన అభ్యర్థించారు. సోయవారం విచారణకు సిఎం జగన్ తరపున ఆయన పిఎ కెఎన్ఆర్ విచారణకు హాజరైనట్లు సమాచారం. తీవ్ర సంచలనం సృష్టించిన ఈ కేసులో సీఎం జగన్ తరపున రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. సీఎం జగన్‌కు వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇచ్చి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించాలని లాయర్ వెంకటేశ్వర్లు పిటిషన దాఖలు చేసారు. ఈ కోడికత్తి ఘటనలో కుట్ర కోణం దాగి ఉందన్నారు. దీనిప ఎన్ఐఎ సమగ్ర విచారణ జరపాలంటూ మరో పిటిషన్ దాఖలు చేసారు. కోడికత్తి శ్రీనుపై స్వగ్రామంలో 2017లో కేసు ఉందని న్యాయస్ధానానికి లాయర్ వెంకటేశ్వర్లు తెలిపారు. స్వయంగా విచారణకు హాజరు కావాలంటూ సీఎం జగన్‌కు గత వాయిదాలో మెజిస్ట్రేట్ సూచించారు. ఈ నేపథ్యంలో తాజాగా జగన్ తరపున న్యాయవాది రెండు పిటిషన్లు వేసారు. అడ్వకేట్ కమీషనర్ ద్వారా సాక్ష్యం నమోదుకు అవకాశం ఇవ్వాలని పిటిషన్‌లో ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉందన్నారు. పేదలకు అందించే సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశాలు నిర్వహించాల్సి ఉందని పిటిషన్‌లో జగన్ పొందుపరిచారు. కోర్టు సీఎం హోదాలో హాజరైతే భ ద్రత కోసం వచ్చే వాహనాలతో ట్రాఫిక్ సమస్యలు కుడా తలెత్తాయని పేర్కొన్నారు. అందుకే అడ్వకేట్ కమీషనర్‌ను నియమించి ఆయన సాక్ష్యంతో నమోదు చేయాలని పిటిషన్‌లో సిఎం జగన్ ఎన్ఐఎ కోర్టును అభ్యర్థించారు. ఈ కేసు దర్యాప్తును కుడా మరింత లోతుగా జరపాలంటూ మరోపిటిషన్ కుడా జగన్‌వేసారు. ఈ రెండు పిటిషన్లపై గురువారం విచారణ జరుపుతామని ఎన్ఐఎ కోర్టు స్పష్టం చేసింది.

2018 అక్టోబరులో ప్రతిపక్షనేతగా ఉన్న వైఎస్ జగన్‌పై కోడికత్తితో దాడి జరిగింది. ఈ కేసును ఎన్ఐఎ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసు విచారణకు బాధితుడిగాను, సాక్షిగా ఉన్న జగన్‌కుడా హాజరు కావాలని కోర్టు ఆదేశించింది. తనకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని, అడ్వకేట్ కమిషనర్ ద్వారా సాక్ష్యం నమోదు చేయాలని ఎన్ఐఎ కోర్టును సిఎం జగన్ అభ్యర్థించారు. పౌరులకు కుడా హక్కులుంటాయని కోడికత్తి కేసు నిందితుడు తరపు న్యాయవాది సలీం ఎన్ఐఎ కోర్టులో వాదించారు. ఈకేసు విచారణకు తప్పనిసరిగా సిఎం జగన్ కోర్టు విచారణకు రావాలన్నారు. సిఎం, పీఎం ఎవరైనా రూల్‌ఆఫ్ లాను అనుసరించి కోర్టుకువచ్చి సాక్ష్యంచెప్పాలన్నారు. ఈ కేసులో ఈ నెల13న కోర్టులో కౌంటర్ వేస్తామని నిందితుని తరపు న్యాయవాది సలీం కోర్టును కోరారు.



## 16నుండి వెంకన్న ఆలయంలో భాష్యకార్ల ఉత్సవం

**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** భాష్యకార్ల సాత్తుమొర సందర్భంగా ఈనెల 16వతేదీ నుండి మేనెల 5వతేదీ వరకు ఆలయంలో భాష్యకార్ల ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవం సందర్భంగా 19రోజుల పాటు ఉభయం సమర్పణ ఉంటుంది. రామనుజులు జన్మించిన వైశాఖ మాస ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించు కుని ఏప్రిల్ 25న భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు. ఈసందర్భంగా సహస్ర దీపాలంకారసేవ అనంతరం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామిని ఒక తిరుచ్చిపై, భాష్యకార్లను మరో తిరుచ్చిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. ఆ తరువాత ఆలయంలో విమానప్రాకారం చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 9వరకు భాష్యకార్ల సన్నిధిలో సాత్తుమొర నిర్వహిస్తారు.

# నాలుగేళ్లలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు

## టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్




జగ్గయ్యపేట పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళనచేస్తున్న టిడిపి మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** అధికారం కోసం హామీలు గుప్పించి ప్రజల్ని వంచించి అధికారం రాగానే ఇచ్చిన హామీలను గాలికి వదిలి ప్రజలకు అన్నిరంగాల్లో అన్యాయం చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, నాలుగేండ్ల పాలనలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలనపై టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మండిపడ్డారు. టిడిపి ఆదేశాలతో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విద్యుత్ ఛార్జీల పెంపుపై నిరసన కార్యక్రమాన్ని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని విద్యుత్ సబ్-స్టేషన్ వద్ద పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలతో రాజగోపాల్ నిరసన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజగోపాల్ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి విద్యుత్ బాదుడు రూ.57 వేల కోట్లకు చేరుకుందన్నారు. 2014లో 22.5 మి.యూనిట్లలోటుతో నవ్యాంధ్రప్రదేశ్ ప్రస్తానం మొదలుకాగా 2014 నుండి 2018 నాటికి చంద్రబాబు హయాంలో 9.529 మెగావాట్ల సామర్థ్యాన్ని 19.080 మెగావాట్లకు పెంచి మిగులు విద్యుత్‌ను ఇచ్చారన్నారు. కరెంటు కోతలు లేకుండా, ధరలు పెంచకుండా, ఇతర రాష్ట్రాలకు విద్యుత్‌ను అమ్మే స్థాయికి చంద్రబాబు తీసుకురాగా జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కూడా పెంచింది లేదని విమర్శించారు. విద్యుత్ ప్లాంట్ల పేరుతో 10 లక్షల ఎకరాల రైతుల భూములు, ఎసైన్‌మెంట్ భూములు కొట్టేసే కుట్రకు ఈప్రభుత్వం తెరతీసిందని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటంతోనే విద్యుత్ కాంట్రాక్టర్లలో నెలకున్న అవినీతిని బయటపెట్టి నిందితులను కఠినంగా శిక్షించి ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును ఎటువంటి భారం పడకుండా అందిస్తామని అన్నారు. నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, కన్నెబోయిన రామలక్ష్మి మాట్లాడుతూ అవినీతి, అవకతవకలతో ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోందని, రాబోవు ఎన్నికల్లో ప్రజలు చైతన్యవంతులై అవినీతి ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పుతారని అన్నారు. కాగా ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు కట్టా వెంకటనరసింహారావు, గింజుపల్లి రమేష్, మైనేని రాధాకృష్ణ, షేక్ సత్తార్, కె రామలక్ష్మి, కంచేటి గీతారాణి, పేరం సైదేశ్వరరావు, మల్లెల వెంకట్, గొట్టే నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




## నామమాత్రపు సేవలతో విద్యుత్ ఛార్జీలు పెంచడమెందుకు?

### యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి జరగలేదు: తిరుపతిలో టిడిపి నేతల నిరసన

**తిరుపతి,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతిపక్షంలో ఉన్నపుడు ఆర్భాటపు ప్రకటనలు చేసి, ఛార్జీలు పెంచబోమని పేదప్రజలకు మాయమాటలు చెప్పి నాలుగేళ్లలో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తగదని టిడిపి నాయకులు ఆగ్రహం వెలిబుచ్చారు. విద్యుత్ ఛార్జీల పెంపుతో బిల్లులు చేతికి వస్తే షాక్ కొట్టేపరిస్థితులు వస్తున్నాయని, ట్రూఅప్ ఛార్జిల పేరుతో పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలపై భారం మోపి కోట్ల రూపాయలు ప్రభుత్వం దండుకుంటుందని మండిపడ్డారు. పెంచిన విద్యుత్ ఛార్జీలపై తిరుపతిలోని 130కెవి సబ్‌స్టేషన్ ప్రాంగణంలో ముందు సోమవారం టిడిపి నాయకులు సుగుణమ్మ, నరసింహయాదవ్, వి.పుష్పావతియాదవ్, చక్రాల ఉష, ఆర్‌సి మునికృష్ణ, శ్రీధర్‌వర్మ తదితరులుతో కలసి విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ప్లకార్డులతో నిరసన తెలిపారు.

చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్నపుడు పదివేల మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచారని, గత నాలు గేళ్లలో విద్యుత్ సేవలు నామమాత్రంగా అందిస్తూ ఛార్జీల భారం మోపడం పరిపాటిగా వస్తోంద న్నారు. అప్పుల ఆంధ్రగా మారిన రాష్ట్రాన్ని జగన్ పరిపాలించే అర్హత లేదన్నారు.

## విదేశాలకు వెళ్లనున్న సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విదేశాలకు వెళ్ళనున్నారు. ఈనెల 21వ తేదిన ఆయన విదేశాలకు వెళ్తున్నారు. ఈ పర్యటనకు ఆయన పూర్తిగా వ్యక్తిగతంగా వెళ్తున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన లండన్ వెళ్తారు. అక్కడ వారం పాటు పర్యటించి, తిరిగి రాష్ట్రానికి చేరుకుంటున్నారు. విదేశీ పర్యటనను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ క్యాలెండరును అనుసరించి ఈ నెలల్లో ఆయన ఆయా పథకాల కింద లబ్దిదారులకు డీబీటీ పద్ధతిలో వారి ఖాతాలకు సంక్షేమ మొత్తాలను జమచేస్తారు. సిఎం జగన్ విదేశీపర్యటనకు సంబంధించి షేడ్యూల్‌ను ఇంకా సిఎంఒ విడుదల చేయలేదు.

# స్వయంభువు స్వామిని సత్కరించిన ఆశ్రమ పీఠాధిపతి

## ఆన్నార్తులకు భోజనం, పసిపిల్లలకు పాలను అందిస్తున్న దాత

### విద్యాస్వరూపానందగిరి స్వామి



సాధుస్వయంభువుస్వామి(అంబలిస్వామి)ని సత్కరిస్తున్న ఆశ్రమ పీఠాధిపతి

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని స్వర్ణముఖి తీరాన వెలసిన శుకబ్రహ్మాశ్రమంలో జరుగుతున్న 73వ వార్షికోత్సవం సందర్భంగా ఐదు రోజులపాటు విశేషంగా సంబరాలు జరిపారు. సంబరాలతో పాటు ధార్మిక ఉపన్యాసాలను దేశ నలుమూలలనుంచి వచ్చిన 25 మంది పీఠాధిపతులచే అందించారు. ముక్తికి మోక్షానికి మార్గమే ఆధ్యాత్మిక చింతన అని వివరించారు. అలాగే రాబోవు 75 సంవత్సరాల (వజ్రోత్సవానికి) సంబరాలకు సంబంధించి ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి వివరించారు.

**ఎవరు వచ్చిన లేదనకుండా ఆకలి తీర్చే స్వయంభువు:**

శ్రీకాళహస్తి దివ్యక్షేత్రానికి ఎవరు వచ్చి తనకు ఆకలి అంటే కుల మత భేదం లేకుండా అన్నం పెట్టె అన్నదాత స్వయంభువు స్వామి అని వృద్ధ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి వివరించారు. శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధికి ఎందరు నిర్భాగ్యులు, కుటుంబం చేత నిరాదరణకు గురైన వారు వస్తుంటారు. వారు ఇక్కడే బిక్షమెత్తుకొని జీవనం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఎప్పుడో తమిళనాడు నుంచి వచ్చిన స్వయంభువు స్వామి గ్రామంలో బిక్షాటన చేస్తూ తన జీవన యాత్రనుప్రారంభించారని పీఠాధిపతి వివరించారు. తాను ఎందరో సామాజిక సేవకులను చూసాను కానీ చిత్తశుద్ధితో, ఆకలి అనే వాడు ఎవరైనా సరే ఎలాంటి వ్యసనపరుడైనా సరే అన్నం పెట్టి ఆకలి తీర్చే దాత స్వయంభువు అని వివరించారు. గ్రామంలో బిక్షాటన చేసే పాదచారులకు 'అంబలి' అందిస్తూ శ్రీకాళహస్తీశ్వరుని ఉత్సవాల్లో మంచి సువాసనలు జల్లే ధూపంతో సాంబ్రాణి స్వామిగా గుర్తింపు పొందారన్నారు. అలాంటి సామాజిక సేవా భావం కల్గిన ఆయన సేవలకు దేశ వ్యాప్తంగా గుర్తింపు వస్తుందన్నారు. ఇక ఆయన సేవలకు గుర్తింపు రావటంతో గోశాలను నిర్వహిస్తున్నారని గోవులు ఇచ్చే పాలలో కొంత శ్రీకాళహస్తీశ్వరునికి అభిషేకాలకు అందిస్తున్నారని అలాగే మానవ సేవే మాధవ సేవగా భావిస్తున్న స్వయంభువు స్వామికి గోవుల నుంచి వచ్చే పాలను కొన్ని గిరిజన కాలనీలోని చిన్నారులకు వితరణ చేస్తున్నారని కరోనా సమయంలో ఆయన వాడలకు వాడలు భోజనాలు అందించి తన మావతా ధృక్పథాన్ని చాటుకున్నారని విద్యాస్వరూపానందగిరి స్వామి అభినందిస్తూ ఆయన్ను 'దుశ్శాలువతో, పండ్లతో' సత్కరించారు.



## మే 4నుండి సీతంపేట శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు దర్శనం

### ఈనెల 29 నుండి మహా సంప్రోక్షణ

**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పార్వతీపురం మన్యంజిల్లా సీతంపేటలో నిర్మించిన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో మే 4వతేదీ నుండి భక్తులకు స్వామివారి దర్శనం చేయించేందుకు ఏర్పాట్లు చేపట్టింది. ఆలయ నిర్మాణం పూర్తికావడంతో ఈనెల 29వతేదీ నుంచి మే 4వతేదీవరకు ఆలయ మహా సంప్రోక్షణ కార్యక్రమాలు జరగనున్నాయి. కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని నలుదిశలా వ్యాప్తిచేసేందుకు దేశంలోని ప్రముఖ నగరాలతోబాటు మారుమూల ప్రాంతాల్లోనూ టిటిడి స్వామివారి ఆలయాలను నిర్మిస్తోందని టిటిడి జెఇఒ వీరబ్రహ్మం తెలిపారు. ఆలయం సమీపంలోని కల్యాణమండపాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిణి డాక్టర్ నవ్య, టిటిడి సిఇ నాగేశ్వరరావు, డిప్యూటీ ఇఒ గుణభూషణ్‌రెడ్డి, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యరాత్రుల కోసం మసీదుల్లో అన్వేషణ

## రేపటి నుంచి ఇతికాఫ్ దీక్షలు



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** ముస్లింలకు అత్యంత ప్రధానమైన రంజాన్ భక్తిశ్రద్ధలతో జరుగుతుంది. చిన్నా పెద్దా, ముసలి ముతక భేదం లేకుండా ఉపవాస దీక్షల్లో పాల్గొంటున్నారు. రంజాన్ మాసం చివరి పది రోజులు అల్లాహ్ కరుణ కోసం, నరకయాతన నుంచి కాపాడాలని ప్రార్థనలు చేయటం ఆనవాయితి. అలాగే ఇతికాఫ్ దీక్షలు మసీదుల్లో సాగుతాయి. బుధవారం సాయంత్రం నుంచి మసీదుల్లో రంజాన్ మాసంలో ఆచరించాల్సిన 'ఇతికాఫ్' దీక్షలు ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించి ప్రతి మసీదుల్లో ఎవరో ఒకరు సామాజిక శ్రేయస్సు కోసం పదిరోజుల పాటు ఇతికాఫ్ దీక్షను పాటించాల్సి ఉంటుంది. ఇలా పాటించే వారు బాహ్యప్రపంచంతో ఎలాంటి సంబంధాలు లేకుండా మసీదులోనే గడపాలి. ఈ దీక్షలకు మసీదుల నిర్వాహాకులు సన్నాహాలు చేస్తున్నారు. వారివారి సదుపాయాల్ని బట్టి కొందరు పదిరోజులు మరి కొందరు మూడు, రెండు, ఒక్కరోజు ఇతికాఫ్ దీక్షల్లో పాల్గొంటారు.

**పుణ్యరాత్రుల కోసం అన్వేషణ:**

శ్రీకాళహస్తిలోని మసీదుల్లో నేటి రాత్రి నుంచి ముస్లిం సొదరులు పవిత్ర దివ్య ఖుర్‌ఆన్‌లో పేర్కొన్నట్లు అల్లాహ్ ప్రసాదించిన ఐదు రాత్రుల గురించి అన్వేషణ ప్రారంభించారు. ముస్లింలు పవిత్రంగా భావించి అల్లాహ్ ఆదేశాలను అనుసరించే పవిత్రమాసం రంజాన్‌లో ఐదుశుభరా త్రులున్నాయని పలు గ్రంథాల్లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం రంజాన్ మాసంలో 21 వ రాత్రి కావడంతో రాత్రంతా మేల్కొన్ని జాగరణకు సన్నాహాలు చేపట్టారు. కాగా జాగరణకు సంబంధించిన బాధ్యతల్ని ముఫ్తి సయ్యద్ నయిం సాహెబ్ పర్యవేక్షిస్తారు. ఆయన ఐదు రాత్రులు ఏఏ మసీదుల్లో జాగరణ చేయాలో నిర్ణయించి ప్రకటిస్తారు. రంజాన్ మాసంలోని చివరి పదిరాత్రుల్లో ఐదు జాగరణ రాత్రులుగా ఖరారు చేసి ఈ రాత్రుల్లో ఏదో ఒకరాత్రి షబ్బేఖదర్‌గా పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ దివి నుంచిభువికి వచ్చిన పవిత్ర మాసంగా చెబుతారు. కాబట్టి ఈ మాసం మిగిలిన 11 మాసాల కన్నా మిన్న అని చెబుతారు. అలాగే రంజాన్ మాసంలో ఆచరించాల్సిన ఉపవాసదీక్షలను(రోజా)గురించి దీక్షలు పాటించే వారు ఆచరించాల్సిన నియమనింబధనలను గురించి వివరిస్తూ అలాగే ధనవంతులు ఆచరించాల్సిన నియమాలను మసీదుల్లో ప్రచారం చేస్తున్నారు. తాము సంపాదించిన సంపాదనమీద 'జకాత్' ఇంటిలోని సభ్యుల పేరుతో ఇచ్చే పిత్రాల గురించి వివరిస్తూ అలాగే ధనవంతులు ఆచరించాల్సిన నియమాలనువివరిస్తూ జాగృతం చేస్తున్నారు. జకాత్ అనగా మన వద్ద బంగారు నగలపై, అదనపు పైకంపై పేదలకు కొంత కేటాయించాలని పేర్కొన్నారు. దాన్ని వివరిస్తున్నారు. మన సంపదపై రెండున్నర శాతం జకాత్ చెల్లించాల్సి ఉంటుందని దివ్యఖుర్ ఆన్ ఏనాడో ప్రకటించింది. కాగా ఫిత్రా అనగా ఒక మనిషికి సంబంధించి 90 రూపాయలుగా నిర్ణయించినట్లు తెలిపారు. వీటిని కొందరు నిరుపేదలకు లేదా అరబ్బీ పాఠశాలల అభివృద్ధికి కేటాయిస్తారు. వీటితోపాటు "ఇతికాఫ్" దీక్షల ప్రాధాన్యతను వివరించారు.

## ప్రపంచ నోటి ఆరోగ్యంపై సెన్సోడైన్ అవగాహన సదస్సులు

**విజయవాడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** హలియాన్ వారి అగ్రగామి నోటి సంరక్షణ ఉత్పత్తియైన సెన్సోడైన్, ప్రపంచ నోటి ఆరోగ్య దినాచరణను జరుపుకోడానికి ఒక ప్రచారోద్యమాన్ని ప్రారంభించింది. వినియోగదారులు తమంత తాముగా నోటి సంరక్షణ గురించి తెలుసుకునేలా వారి అవగాహన కల్పించడానికి ఒక దంత నిపుణుడి సంప్రదింపులకు వీలు కలిగించడానికి బి సెన్సిటివ్ టు ఓరల్ హెల్త్ ప్రారంభించబడి, ఇండియాలోని నాలుగు ప్రాంతాల వ్యాప్తంగా 70 నగరాలో సుమారు ఐదు వేల మంది రోగులను లక్ష్యంగా చేసుకొని ప్రాథమికాంశాలపై అవగాహన కల్పిస్తారు. ప్రాక్టో వారి భాగస్వామ్యంతో సెన్సోడైన్ బృందం దాదాపుగా 30వేల మందికి ఉచిత దంత సంప్రదింపులను ఇవ్వడానికి లక్ష్యంగా చేసుకొంది.

## కలిమిశ్రీకి గుర్రం జాషువా 'సాహితీ కళా తపస్వి' అవార్డు



**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** నవయుగ కవి చక్రవర్తి పద్మభూషణ్ గుర్రం జాషువా గౌరవ పురస్కారం విజయవాడకు చెందిన కలిమికొండ సాంబశివరావు (కలిమిశ్రీ)కి లభించింది. గుంటూరు జిల్లా దుగ్గిరాలకు చెందిన పద్మభూషణ్ గుర్రం జాషువా స్మారక కళా పరిషత్ అధ్యక్షుడు పెద్దింటి యోహాన్ ఈ విషయాన్ని లేఖారూపంగా కలిమిశ్రీకి తెలియ చేసారు. కలిమిశ్రీకి ఈ నెల 23న తెనాలిలో జరిగే వేడుకల్లో "సాహితీ కళా తపస్వి"బిరుదుతో పాటు జాషువా పురస్కారాన్ని అందజేస్తారు. కలిమిశ్రీ నాలుగు దశాబ్దాలుగా పాత్రికేయరంగంలో ఉన్నారు. సాహితీ వేత్తగా, సాహిత్య కార్యక్రమాల నిర్వహకునిగా గుర్తింపు పొందారు. నవమల్లెతీగ సాహిత్యమాస పత్రికకు సంపాదకునిగా, మల్లెతీగ సాహిత్య, సాంస్కృతి కళాసమితి అధ్యక్షునిగాను, నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆయన రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కార గ్రహీతగా ఉన్నారు. మల్లెతీగ పురస్కారంతో గత 10 ఏళ్ళుగా ఎంతోమంది కవుల్ని ప్రోత్సహిస్తున్నారు. కవి సమ్మేళనాలు, కథ, కవిత, గజల్ సాహిత్య ప్రక్రియలపై కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సాహిత్య రంగంలో ఉద్దండులైన ఆచార్య రాచపాలెం చంద్రశేఖరరెడ్డి, కె.శివారెడ్డి. ఆచార్య కొలకలూరి ఇనాక్, పాపినేని శివశంకర్, విహారి, గోరేటి వెంకన్న, గజల్ శ్రీనివాస్, జి.లక్ష్మీనర్సయ్య, కె.శివారెడ్డి, రసరాజు, కొప్పర్తి, దివంగత అద్దేపల్లి రామ్మోహనరావుకు గతంలో ఈ పురస్కారం అందజేశారు.

## దళిత సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ మట్టా ప్రభాత్‌కుమార్

**విజయవాడ, ఏప్రిల్10, ప్రభాతవార్తపతినిధి:** ఎపి దళిత సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షునిగా విజయవాడకు చెందిన డాక్టర్ మట్టా ప్రభాత్ కుమార్ నియమితులయ్యారు. ఢిల్లీ కేంద్రంగా భారత దివంగత ఉప ప్రధాని భారతీయ దళిత్ సాహిత్య అకాడమీని ఏర్పాటు చేసారు. ప్రతి ఏటా డిసెంబరులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దళితసాహిత్యంతో పాటుగా, సామాజిక స్పృహతో కూడిన రచనల్లో మంచి ప్రతిభను కనబర్చిన కవులు, రచయితలకు జాతీయ పురస్కారాలను, ఫెలోషిప్‌ను అందజేస్తోంది.

**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
OPERATION CIRCLE : SRIKAKULAM

"e" Short Tender notice no. 02/2023-24 vide TSPNo:02 to 35/2023-24

Tenders are invited from Registered Contractors for "Hiring of 7Nos Diesel Cars, 3 Nos. Closed Vans, 15 Nos. Utility vehicles, 7 Nos. 3 MT Diesel Vans & 2 Nos. 6 MT Diesel Vans for utilized by the various officers in Operation Circle, Srikakulam for the period from 01.05.2023 to 31.03.2025. For downloading detailed Tender Notice explore website www.apeasternpower.com/ www.eprocurement.gov.in or contact office of the superintending Engineer, Operation, Srikakulam. Last date of receipt of tenders is 19.03.2023 at 01.00 PM.

Ph : 9440812387 Advt-03 Superintending Engineer

**విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ**

పత్రికా ప్రకటన

ఆర్.సి. నెం. 1167/0015/LP/VMRDA/2023, తేది. 31-03-2023

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా శ్రీ కాయల రవికృష్ణ రెడ్డి మరియు శ్రీ దాట్ల రాజేంద్ర ప్రసాద్ వర్మ వారు, సారికా గ్రామం, విజయనగరం మండలం మరియు జిల్లా నందలి సర్వే సంఖ్య 343/1p లో ఎకరములు 2.5886 సెంట్లు గల భూమిని లే అవుట్ అనుమతి నిమిత్తం దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆన్‌లైన్ నెం.1167/0015/LP/VMRDA/ 2023 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.

కావున పైన తెలిపిన లే అవుట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

11-4Pg4 :Layout 1 4/11/23 12:03 AM Page 1



వార్త


అర్హతలేనివారే పొగడ్తలంటే అత్యాశ పడతారు.

-ప్లూటార్క్

# మళ్లీ కరోనా ఘంటికలు!

జాగ్రత్తలు తీసుకోవడానికి, భయపడడానికి చాలా వ్యత్యాసంఉంది. జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడంఏమాత్రం సమంజసంకాదు. ఇప్పటికే మానవ జీవనాన్ని చిన్నాభిన్నం చేసిన కరోనారక్కసి మరోసారి ప్రజారోగ్యంపై దాడిచేసే అవకాశాలున్నాయని వైద్యనిపుణుల అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో ప్రస్తుతం చాపకింద నీరులా విస్తరిస్తున్న కరోనా ఇప్పటికే వేలాది మందిని అస్వస్థతపాలు చేసింది. మరణాల శాతం తక్కువగా ఉన్నా విస్తరణ మాత్రం రోజురోజుకు పెరిగిపోతున్నది. వేలాది కేసులు నమోదు అవుతున్నాయి. కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతుండడంతో కేంద్రపెద్దలు అప్రమత్తమయ్యారు. తీసుకోవాల్సిన చర్యల గూర్చి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ మొన్న శుక్రవారం రాష్ట్రాలతో సమీక్షలు నిర్వహించారు. దేశంలోని రాష్ట్రాల ఆరోగ్య మంత్రులు, ఉన్నతస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చించి క్షేత్రస్థాయిలో పరిస్థితులు తెలుసుకొని అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలగూర్చి సూచనలిచ్చారు. శ్వాససంబంధిత ఇన్ఫెక్షన్ కేసుల వ్యాప్తినిప్రత్యేక శ్రద్ధతీసుకొని గమనిస్తూ ఎప్పటికప్పుడు వైరస్‌వ్యాపిస్తున్న ప్రాంతాలను గుర్తించి దాన్ని కట్టడిచేసేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వాలకు సలహా ఇచ్చారు. కొవిడ్ నిర్ధారణ పరీక్షలు పెంచడమేకాకుండా అవసరమైన వారందరికీ టీకాలు ఇవ్వాలని కూడా ఆయన ఆదేశించారు. జిల్లాల్లోని అధికార యంత్రాంగాలను ఆరోగ్యశాఖ అధికారులతో వైద్యసదుపాయాల సన్నిద్ధతపై సమీక్షించి పర్యవేక్షించాలని ఆరోగ్యశాఖ మంత్రులను కోరారు. దేశంలో కరోనా విజృంభణ సమయంలో గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఎలా పని చేశాయో ఇప్పుడు అదే స్ఫూర్తితో ముందడుగు వేయాలని సూచించారు. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకు కరోనా కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే అధికార అంచనాల ప్రకారమే దాదాపు తొంభైవేల కేసులకు పైగా నమోదయ్యాయి. ప్రస్తుతం విస్తరిస్తున్న వ్యాధికారణాలవుతున్నాయని అనుమానిస్తున్న ఎక్స్‌బీబీ1.5, బీక్యూ1, బీఏ2.5, సిహెచ్11 తదితర వేరియంట్లపై ప్రపంచ ఆరోగ్య సంస్థ నిరంతరం కొనసాగిస్తున్నది. మొన్న శుక్రవారం రికార్డు స్థాయిలో ఆరువేలకుపైగా కేసులు భారత్‌లో నమోద య్యాయి. పద్నాలుగు మంది మృత్యువాతపడ్డారు. మహారాష్ట్రలో ముగ్గురు, కర్ణాటక, రాజస్థాన్‌లో ఇద్దరు చొప్పున, ఢిల్లీ, గుజరాత్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, పంజాబ్, కేరళలో ఒక్కొక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇదే కాదు మరికొన్ని వైరస్‌లు కూడా విజృంభిస్తున్నాయి. సాధారణంగా పదిహేనేళ్లలోపు యువతీయువకులు యాభైఏళ్లు దాటినవారు వీటి బారినపడుతుంటారు. కానీ ఇటీవల వస్తున్న ఇన్‌ఫ్లుయేంజ లాంటి ఈసారి వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఇంట్లో ఇద్దరో, ముగ్గురో జలుబు, దగ్గు, గొంతునొప్పి, జ్వరం, తదితర లక్షణాలతో బాధ పడుతున్నారు. దేశవ్యాప్తంగా ఇటీవలఆస్పత్రుల్లో చేరుతున్న వారిలోదాదాపు సగం మందికిపైగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న వారే ఉన్నారు. వీటితోపాటు గుండెజబ్బులు, కేన్సర్‌లాంటి ప్రాణాంతక జబ్బులు కూడా విస్తరించి పోతున్నాయి. ఇటీవల గుండెజబ్బులతో ఇరవై ఏళ్లలోపు యువకులు కూడా మరణిస్తున్నారు. కొవిడ్ సమయంలో వాడిన మందుల కారణంగా వాటి ప్రభావంతో ఈ మరణాలు సంభవిస్తున్నట్లు కొందరు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలైనా ఎందుకోఏమోకానీ పాలకులు వైద్యంవిషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారేమోనని పిస్తున్నది. కరోనావైరస్ మళ్లీ ప్రమాద ఘంటికలు మోగిస్తే దాన్నిఅడ్డుకునేందుకు అవసరమైన సిబ్బంది కానీ, మౌలిక వసతులు కానీ, ఇప్పటికీ లేవనేది వాస్తవం. కరోనా విజృంభణ సమయంలో ముఖ్యంగా రెండోదశలో ప్రాణవాయువు అందక ఎందరో ప్రాణాలుగాలిలో కలిసిపోయాయంటే మన వైద్యవ్యవస్థఎలాఉందో చెప్పకనే చెబుతుంది. వైద్యం సంగతి దేవుడెరుగు. కనీసం వ్యాధులు సోకకుండాముందు జాగ్రత్తలు తీసుకోవడంలో కూడా పాలకులు విఫలమవుతున్నారు. సాధారణ ప్రజలకన్నా నిత్యం సిగరెట్లు, బీడీలు, చుట్టా తదితర పొగాకు ఉత్పత్తులను వినియోగించే వారిలోనే కరోనావేగంగా వ్యాప్తిచెంది ప్రాణాలు హరించిందని వైద్యనిపుణులు స్పష్టం చేస్తున్నారు. కరోనా రాకముందు కేవలం పొగతాగడంవల్లనే యేటా ప్రపంచవ్యాప్తంగా ఎనభై లక్షల మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. పొగతాగేవారికంటే వారు పీల్చివదిలేసిన పొగను పీల్చినవారు కూడా అధికసంఖ్యలో రోగాలబారిన పడి మరణి స్తున్నారు. దీనికితోడు పొగాకు, దానిఉత్పత్తులు తీసుకున్న ఊపిరితిత్తుల కేన్సర్ లాంటి రోగాలు విజృంభించిపోతు న్నాయి. పొగాకు ఉత్పత్తులను నిషేధించేందుకు చర్యలు తీసుకున్నా అందువల్ల ఉపాధి కోల్పోతున్న లక్షలాదిమందికి ప్రత్యామ్నాయం చూపకపోవడంతో అవన్నీ కాగితాలకే పరి మితమౌతున్నాయి. ఆదాయం కోసం ప్రభుత్వమే లైసెన్సులు ఇచ్చి ప్రోత్సహిస్తూ మరొకపక్క పొగాకును కట్టడి చేస్తామని ప్రకటించడం ఎంతవరకు సమంజసమో ఆలో చించాలి. వైద్యఖర్చులతో యేటాసుమారు ఆరుకోట్లమందికి పైగా పేదరికం ఊబిలోకి జారిపోతున్నట్లు ప్రపంచఆరోగ్య సంస్థలెక్కలే వెల్లడిస్తున్నాయి. ప్రపంచ జనాభాలో సగం మందికి నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోలేవు. వైద్యం విషయంలో కేంద్ర, రాష్ట్రాల పాలకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కరోనా లాంటి రక్కసి విజృంభించినా సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకోవాలి.

మనిషి తలదాచుకోవడానికి తాటాకైనా, బంగారు రేకయినా ఒకటే.



సెనెకా

మంచి దేశాన్ని నిర్మించాలంటే ముందుగా మనం మంచి పౌరుల్ని తయారు చేయాలి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# ప్రజావాక్కు

## దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నాయి!

కేంద్ర, రాష్ట్ర పాలకులు అవినీతి అంతమొందిస్తామని చేస్తున్న ప్రకటనలకు నవ్వాలో ఏడవాలో ప్రజలకు అర్థంకావడం లేదు. వ్యవస్థలనుభ్రష్టుపట్టిస్తూ, అవినీతిపరులను, హంతకులను కాపాడుతున్నదెవరో ప్రజలకు తెలియదా? మీ మాటల్లో నిజాయితీ ఉంటే ప్రజాప్రతినిధులపై ఉన్న కేసులన్నింటిపై ఆరు నెలల్లో విచారణ పూర్తిచేసి రాబట్టగలరా? మీ మాటలపై మీ కుటుంబ సభ్యులకే విశ్వాసంలేదు. ప్రజలెలా నమ్ముతారు? అసలు ఏది అవినీతి, ఏదికాదు? ఇతరపార్టీల శాసనసభ్యులను తమ పార్టీలో చేర్చుకుని ఎన్నికైన ప్రభుత్వాలనే పడగొట్టడం అవినీతి కాదని ప్రధాని చెప్పగలరా? కేంద్ర, నేర దర్యాప్తు సంస్థలు ఎన్నికల సంఘాన్ని మీరు ప్రభావితంచేయడం లేదనిచెప్పే పరిస్థితి లేదు. మీరు బుకాయించినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. ఎల్లకాలంప్రజలనుమభ్యపెట్టగలమనుకుంటే భంగపాటు తప్పదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## మద్యంతో భవిష్యత్తు అంధకారమే

రాష్ట్రంలో అధికారంలోకి వస్తే అంచెలంచెలుగా మద్యనిషేధం అమలుచేస్తామని చెప్పిన పాలకులుఅందుకు భిన్నంగా మద్యం ధరలు, అమ్మకాలు పెంచుకుంటూమహిళలను మోసం చేశారు. నాసిరకం మద్యంతో మద్యానికి బానిస అయిన వాళ్లు కాలేయ జబ్బులతో ఆస్పత్రుల పాలవుతున్నారు. ప్రభుత్వ మోసపూరిత విధానాలతో మధ్యతరగతి, పేద కుటుంబాలు దయనీయ స్థితిలోఉన్నాయి. నవరత్నాలు ఓ బూటకం. ప్రజలపై పన్నుల భారం మోపడం అందరికీ మేలు చేశామని చెప్పడం మరో దుర్మార్గం. ఇంటికి వచ్చిననేతలను ప్రజలుఎన్నికల వాగ్దాన పత్రం తీసుకురమ్మనిఅడగాలి. అప్పుడే బండారం బయటపడుతుంది.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## సాంకేతికత వరమా, శాపమా?

కృత్రిమ మేధ ఆధారిత పనిముట్లు ఎన్నో వచ్చాయి. రేపు మరెన్నో రాబోతాయి. అయితే అవి విస్తృతంగా వాడబడే ప్రపంచంలో మనిషి జీవించాలి అంటే వాటివల్ల కలిగే చెడు ఫలితాలు తగ్గిస్తూ, మానవాళికి ఉపయోగపడే విధంగా వాటిని ఎలా మలుచుకోవాలి అనేది అర్థం చేసుకోవలసిన అవశ్యకత పట్ల అవగాహన కలిగి ఉండాలి. లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుంది. సాంకేతికత వరమా, శాపమా అనేది వినియోగించువారి విజ్ఞత, ఇంగితం, బాధ్యత మీద ఆధారపడి ఉంటుంది. సాంకేతికతను మంచి కోసం ఉపయోగించుకుంటే మంచి లాభాలు ఉంటాయి. చెడుకు ఉపయోగించుకుంటే ఎన్నిటికైనా మోసమే.

-పిన్నింటి బాలాజీరావు, వరంగల్

## శిథిలమవుతున్న సాగునీటి వ్యవస్థ!

రాష్ట్రంలో పెద్ద జలాశయాల నుండి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మత్తులకు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయి. వరదల్లో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 17నెలలు గడిచినా పాలకులు నిర్మాణం పనులు చేపట్టకపోవడంపాలకుల చిత్తశుద్ధికిఅద్దంపడుతున్నది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి. రిజర్వాయర్ల నుంచి పంట కాలువల వరకు గేట్లు, షట్టర్లు, లాకులు తుప్పుపట్టి పనిచేయని స్థితిలో ఉన్నాయి. వర్షాకాలం ముందుగానే మరమ్మత్తు, నిర్వహణ పనులు మొదలు పెట్టాల్సి ఉన్నా పాలకుల్లో చలనం లేదు. ఇలా అయితే రైతులు తీవ్రంగా నష్టపోతారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## కార్మికులపై మరింత ఒత్తిడి

దుకాణాలను ప్రతిరోజూ ఇరవైనాలుగు గంటలు తెరిచి ఉంచుకోవచ్చని ప్రభుత్వం కొత్తగా అనుమతులు మంజూరు చేయడం ఆందోళనకరమైన విషయం. ఇప్పటికే రోజుకు 10గంటలు పని చేసే కార్మికులు ఇలా దుకాణాలకు 24 గంటలు తెరుచుకునే అనుమతులు లభించడం వల్ల యాజమాన్యాల నుండి వారికి మరింత ఒత్తిడి పెరిగిపోతుంది. దానితో వారు అశాంతికి గురై అలసట చెందుతారు. అనారోగ్యాలకు గురవుతారు. వారి ఆర్థిక పరిస్థితులు దిగజారిపోతాయి. దీనిని గుర్తించకుండా ప్రభుత్వం ఇటువంటి తక్షణ నిర్ణయాలు తీసుకోవడం అమానుషమే. అర్ధరాత్రి వరకు జనాలు రోడ్లపై తిరగడం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు, అనర్థాలకు ఆస్కారం ఏర్పడుతుంది.

-బి.సత్యనారాయణ, హైదరాబాద్

## గురుకుల నోటిఫికేషన్లో లోపాలను సవరించాలి

మూడులక్షలమంది అభ్యర్థులు ఎంతోకాలంగాఎదురు చూస్తున్న గురుకుల నోటిఫికేషన్‌ని ఎట్టకేలకు గురుకుల బోర్డు విడుదల చేసింది. 9231 పోస్టులకు నోటిఫికేషన్ జారీచేయడంతో దాదాపుమూడులక్షలమంది అభ్యర్థులు పోటీపడనున్నారు. గురుకుల డిగ్రీకళాశాల, జూనియర్ కళాశాలల్లో లెక్చరర్ పోస్టులు, టిజిటి, పిజిటి లైబ్రేరియన్ పోస్టులు, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు, ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్‌తదితర పోస్టులుభర్తీ చేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2017లో2018లో కలిపి 16వేల గురుకుల పోస్టులను భర్తీచేశారు. అప్పటోపలు లోపాలు సమస్యలు అభ్యర్థులను తీవ్రంగా పరీక్ష ఫీజు 200 ఉంటే గురుకుల బోర్డు వారు ఒక్కోపేపర్‌కి జనరల్ వారికి 1200తో అప్లికేషన్స్ ప్రక్రియ మొదలవుతుంది. కాబట్టి గత లోపాలను సవరించాలి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# పది పరీక్షలు పంతుళ్లకు శిక్షలు!

**గతంలో పరీక్షలు జరుగుతున్న రోజులలో ఏ రోజు ఏ పరీక్షలో ఎంతమంది విద్యార్థులు కాపీచేస్తూ పట్టుబడ్డారో, ఎంతమంది డిబార్ అయ్యారో, ఎంతమంది బుక్కయ్యారో పత్రికలలో వార్తలువచ్చేవి. ప్రస్తుతం దానికి భిన్నంగా నేడు ఎక్కడ ప్రశ్నపత్రం వాట్సాప్‌లలో చెక్కర్లు కొడుతుందో, ఏయే గ్రూపులలో ఎంతమందికి చేరిందో, ఎప్పుడు బయటికి వచ్చిందో, ఎవరెవరికి చేరిందో, ఎంతమంది ఉపాధ్యాయులు సర్వీస్‌నుండి తొలగింపబడ్డారో, సస్పెండ్‌అయ్యారో అనేవార్తలు వెలువెత్తుతున్నాయి. ఈ వార్తలకు రేటింగ్‌కూడా పెరిగింది. మీడియాలో బ్రేకింగ్ స్క్రోలింగ్‌వార్తలుగా సంచలనం సృష్టిస్తున్నాయి.**

తండా సదానందం

కాలం మారింది. కాలానుగుణంగా వ్యవస్థలోని పరిస్థితులు మారుతున్నాయి. కొన్ని భిన్నంగా తలకిందులుగా కూడా అవుతున్నాయి. పూర్వం జాతి నిర్మాత, మార్గదర్శి, నూతన సమాజాన్ని తయారు చేసే శిల్పి, ఆదర్శప్రాయుడు అని ఉపాధ్యాయులను కొనియాడారు. ప్రస్తుతానికి ఇప్పటికీ అభివృద్ధి చెందిన దేశాలలో ఉపాధ్యాయునికి ప్రత్యేకమైన స్థానం గౌరవం, హోదా లభిస్తూనే ఉన్నాయి. కానీ మనదేశంలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుని పరిస్థితి భిన్నంగాఉంది. గౌరవం, హోదా దిగజారిపోయాయి. ఉపాధ్యాయులు అంటే ఒక చులకన భావం ఏర్పడంది. ప్రతి చిన్నదానికి ఉపాధ్యాయులను ఇబ్బందులు పెట్టే కార్యక్రమాలు ఎక్కువ అయ్యాయి. విద్యారంగం అన్నా, ఉపాధ్యాయులన్నా నిరాదరణ, నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ఉపాధ్యాయుల పనికి విలువ లేకుండాపోతుంది. దీనికంతటికి కారణం వ్యవస్థ, పాలకవర్గాల విధానాలు, కొంతమేరకు ఉపాధ్యాయుల పనితీరు కూడా కావచ్చు. ఇటీవల ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలలో పేపర్ లీకుల ఆరోపణలతో ఉపాధ్యాయులను సర్వీస్ నుండి తొలగించడం, సస్పెండ్ చేయడం జరుగుతుంది. చిన్న పిల్లలు రాసే పరీక్షలు కూడా ఉద్వేగ పూరితమైన వాతావరణంలో జరుగుతుండడం ఆశ్చర్యకరం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లీకుల వ్యవహారం ఇంకాస్త వేడిని పుట్టించింది. అధికారులైతే ప్రతిదీ అనుమానాస్పదంగా చూడటం, పరీక్షలలో అవకతవకలు జరుగుతాయని పదేపదే అధికారులను అప్రమత్తం చేయడంపెరిగింది. కానీ ఏదైతే జరగకూడదు అనుకున్నారో అదే జరుగుతుంది. గతంలో లాగా పరీక్షలు మాదిరిగా సుహృద్భావవాతావరణంలో జరగకుండా రాజకీయ రంగం కూడా ప్రవేశించినట్లు ఆరోపణలు ఎదురవుతున్నాయి. గతంలో పరీక్షలు జరుగుతున్న రోజులలో ఏ రోజు ఏ పరీక్షలో ఎంత మంది విద్యార్థులు కాపీ చేస్తూ పట్టుబడ్డారో, ఎంత మంది డిబార్ అయ్యారో, ఎంత మంది బుక్కయ్యారో పత్రికలలో వార్తలు వచ్చేవి. ప్రస్తుతం దానికి భిన్నంగా నేడు ఎక్కడ ప్రశ్నప్రతం వాట్సాప్‌లలో చెక్కర్లు కొడుతుందో, ఏయే గ్రూపులలో ఎంత మందికి చేరిందో, ఎంత సమయానికి బయటికి వచ్చిందో, ఎవరెవరికి చేరిందో, ఎంతమంది ఉపాధ్యాయులు సర్వీస్ నుండి తొలగింపబడ్డారో, సస్పెండ్ అయ్యారో అనే వార్తలు వెలువెత్తుతున్నాయి. ఈ వార్తలకు రేటింగ్ కూడా పెరిగింది. మీడియాలో బ్రేకింగ్ స్క్రోలింగ్ వార్తలుగా సంచలనం సృష్టిస్తున్నాయి.

పదవ తరగతి విద్యార్థులుపరీక్షలు రాసేవారు బెంబేలెత్తుతున్నారు. వారి తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తు ఎలా ఉంటుందోనని ఆందోళనతో ఉన్నారు. గతంలో ఎంసెట్ లీక్‌తో చాలామంది విద్యార్థుల భవిష్యత్తు తలకిందులైంది. మంచి ర్యాంకు పొంది డాక్టర్ అవుతారని కలలు కన్నవారికలలు తారుమారయ్యాయి. తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ పరీక్షల పేపర్ల లీక్ కారణంగా గ్రూప్స్ పరీక్షలన్నీ రద్దు అవ్వగా నిరుద్యోగ అభ్యర్థులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. తాజాగా పదవ తరగతి విద్యార్థులు రాసే పరీక్షలలో కూడా చిన్నచిన్న అవకతవక సంఘటనలు జరుగుతుండడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అయోమయంలో పడ్డారు. విధులు నిర్వహించే ఉపాధ్యాయులు కూడా కలవరపడుతున్నారు. నిత్యం భయాందోళనతో విధులు నిర్వహిస్తుండడం జరుగుతుంది. విధులు



నిర్వహించే ఉపాధ్యాయులంతా సీనియర్ ఉపాధ్యాయులుదాదాపు దశాబ్దంపైబడి నిర్వర్తిస్తూ వస్తున్నవారే కావడం గమనార్హం. కానీ ఈ విద్యాసంవత్సరం పరీక్షలు అందరినీ భయాందోళనలకు గురి చేస్తుండడం ఆశ్చర్యకరం. ఉపాధ్యాయులకైతే ఉద్యోగ సంకటంగా మారింది. కరోనా పరిస్థితులలో డిజిటల్ పాఠాల పేరిట మొబైల్ ఫోన్లు అందుకున్న విద్యార్థులు వాటిని మంచికి ఉపయోగించడం కన్నా చెడువైపు ఎక్కువగా వాడటం జరిగింది. తద్వారా చదువు పట్ల ఆసక్తి తగ్గి, పుస్తక పఠనం మర్చిపోయారు. వారిని సరైన మార్గంలో పెట్టుటకు పాఠ్యాంశాలవైపు మళ్లించుటకు ఉపాధ్యాయులు పాట్లు ఇంతఅంతా కావు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల మానసిక పరిస్థితిని బట్టి పలు సంసిద్ధత కార్యక్రమాలు చేపట్టి, కౌన్సిలింగ్ తరగతులు నిర్వహించి, ప్రేరణ కల్పించే విధంగా చర్యలు చేపట్టవలసిన తరుణంలో అవిఏమీ లేకుండా పదవ తరగతి ఫలితాలపై దృష్టిపెట్టడం, రకరకాల షెడ్యూల్స్ తయారు చేసి ఒత్తిడిపెంచడంతో ఉపాధ్యాయులు, విద్యార్థుల మానసిక స్థాయిని బట్టికాక సిలబస్ పూర్తి కావాలనే విధంగా సిలబస్ పూర్తి చేయడం, రకరకాలుగా పరీక్షలు తరగతులనునిర్వహించి పరీక్షలకు సంసిద్ధుల్ని చేయడంలో తలమునకలు అయ్యారు. ఈ ఒత్తిడిని తట్టుకోలేని విద్యార్థులు పాఠశాలకు రాకుండా తప్పించడం, వచ్చినా ప్రశాంతంగా ఉండకుండా పాఠ్యాంశాలపై దృష్టిపెట్టకుండా, రాయవలసిన నోట్స్ రాయకుండా రకరకాల ఆటంకాలు సృష్టించడం, దురుసుగా ప్రవర్తించడం లాంటి విపరీత ధోరణులు ప్రదర్శించడం జరిగింది. వీటన్నింటిని ఎదుర్కొని పరీక్ష నిర్వహణ దగ్గరికివస్తే, ఇవికూడా ప్రశంతంగా ప్రారంభం కాకుండా ఉద్వేగా పూర్తి వాతావరణంలో ప్రారంభంకావడం విచారకరం. ఆదిలోనే హంసపాదు లాగా ప్రశ్నపత్రం లీక్‌అయిందని ఆరోపణలు, అరెస్టులు, ఎంక్వయిరీలు జరగడం, విధులు నిర్వహించే ఉద్యోగులను సర్వీస్‌నుండి తొలగింపు, సస్పెండ్లు, ఇలాంటి సంచలన వార్తలు అన్ని టీవీ ఛానల్‌లో రేటింగును పెంచాయి. రెండవ రోజు హిందీ పేపర్ కూడా వాట్సాప్‌లలో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడం, అది కాస్త రాజకీయ రంగు పులుముకోవడంతో ఇంకాస్త ఆసక్తిగా మారి సంచలనరీతిలో చర్చనీయాంశంగా మారింది. చివరికి సాయంత్రం వరకు వరంగల్ జిల్లా కమలాపూర్ పాఠశాల సెంటర్లోకి ఒక వ్యక్తి చెట్టు ఎక్కి ప్రవేశించి కిటికి దగ్గరకూర్చున్న విద్యార్థిని బెదిరించి ఫొటోతీసుకొని పారిపోయి వైరల్‌చేయడం జరిగిందనిపోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. దీంతో వెంటనే విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆ సెంటర్ చీఫ్ సూపరింటెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లను సస్పెండ్ చేయడం, విద్యార్థిని ఏకంగా ఐదేళ్లు డిబార్ చేయడం, ఆ గదిలో విధులునిర్వహించిన ఇన్విజిలేటర్‌ను సర్వీస్‌నుండి తొలగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. పూర్తిఎంక్వయిరీ తర్వాత దోషులను శిక్షించాల్సిందిపోయి సిసిఏ రూల్స్‌కుభిన్నంగా ఉపాధ్యాయురాలిని ఉద్యోగం నుండి తొలగించడం ఎంతవరకు సమంజసం అని ఉపాధ్యాయ సంఘాలు గగ్గోలుపెడుతున్నాయి. పరీక్షసెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. దానికి బందోబస్తు కల్పించవలసిన బాధ్యత పోలీసులది. రెవెన్యూవారిది. సెంటర్‌కు ఒకపోలీసుఉద్యోగి మాత్రమే బందోబస్తు నిర్వహించడం జరుగుతుంది. పోలీసు కానిస్టేబుల్ ఒకరు 144సెక్షన్‌ను ఎలా అమలు చేయగలుగు తారు? నిర్దోషులను శిక్షించడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం. ●

# నాటోలోకి ఫిన్లాండ్‌తో చేష్టలుడిగిన రష్యా

కనుమ ఎల్లారెడ్డి

ఫిన్‌లాండ్ ఐరోపాలో ఉన్న బాల్టిక్ రాజ్యం. ఇది పూర్వపు రష్యాలో ఓ భాగం. 1917 డిసెంబరు 6వ తేదీ స్వేచ్ఛ పొందింది. 1919లో రిపబ్లిక్‌గా మారింది. అప్పటి నుంచి దేశాలతో మైత్రి కొనసాగిస్తూ తన పట్టు నిలుపుకుంటోంది. ఫిన్‌లాండ్ రాజధాని హెల్సింకి. ఫిన్‌లాండ్ పరిశ్రమలకు ప్రసిద్ధి. ఇటీవల ఫిన్‌లాండ్ వార్తలలో నిలిచింది ఎందుకంటే నాటోలో చేరిపోయింది. ఫిన్‌లాండ్ చేరికతో నాటోలో సభ్య దేశాల సంఖ్య 31కి చేరింది. నాటోలో ఫిన్‌లాండ్ చేరడం రష్యాకు భారీషాక్. కేవలం ఉక్రెయిన్‌నే టార్గెట్ చేసుకున్నరష్యా ఫిన్‌లాండ్ విషయంలో ఎందుకు మెత్తబడింది. ఆ దేశం పట్ల ఎటువంటి వైఖరి ప్రదర్శించలేదు. ఒకవేళ రష్యా అడ్డుకుంటే దానికి తగిన ప్రణాళిక, ముందు జాగ్రత్తచర్యలు కూడా తీసుకోవడానికి ఫిన్‌లాండ్ సిద్ధపడింది. రాజధాని హెల్సింకిలో భారీ పరిశ్రమలు ఉన్నాయి. పరిశ్రమలు ఎక్కువగా ఉండటంతో ఆ దేశంలో నిరుద్యోగం కూడా అంతగా లేదు. కార్మికులు కష్టించి పనిచేస్తారు. వారి శ్రమే ఆ దేశ ప్రధాన ఆదాయ వనరు. నాటోలో ఫిన్‌లాండ్ చేరికపై రష్యా ఏమాత్రం స్పందించలేదు. ఎందుకంటే ఇప్పటికే ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తూ అప్రతిష్టను మూటకట్టుకుంది. యుద్ధం అంతా ఒక వారం లేదా పది రోజులలో ముగుస్తుంది అనుకుంటే యుద్ధం ఇంకా కొనసాగుతూ దాదాపు సంవత్సరం దాటింది. అయినా ఇంకా మాస్కోకు కీవ్‌పై పట్టు చిక్కలేదు. ఉక్రెయిన్ ప్రతిఘటన రష్యాను నివ్వెర పరుస్తోంది. ఉక్రెయిన్ దేశ సైనికులేకాక ఆ దేశ సామాన్య పౌరులు కూడా యుద్ధంలో పాల్గొంటున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించి పెద్దతప్పిదం చేశానేమోనని రష్యా పశ్చాత్తాప ధోరణిలో ఉన్నట్లు ఉంది. అదీకాక ఈ మధ్యకాలంలో చైనా, రష్యాకు దగ్గర అవ్వడం రష్యాకు కొత్త ఉత్సాహం వచ్చినట్లు అయింది. లేకపోతే మునుపెన్నడూ లేని అంతగా లేని సంబంధాలు ఈ మధ్య కాస్త దృఢమయ్యాయి. అందుకు ప్రధాన కారణం ఉక్రెయిన్‌కు అగ్రదేశం మద్దతు ఇస్తుండడమే కారణం. అమెరికా మద్దతు, అండ ఉండగా ఉక్రెయిన్ ఏమాత్రం బెదరడం లేదు. అమెరికా అండ ఉక్రెయిన్‌కు పూర్తిగా ఉంది. అది తెలిసే ఫిన్‌లాండ్ కూడా ఆలస్యం చేయక నాటోలో చేరిపోయింది. ఫిన్‌లాండ్ చేరికతో రష్యా చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయింది. ఫిన్‌లాండ్‌ను నిలు వరించాలనే మరో తప్పు రష్యా చేయడం లేదు. నాటోలో చేరడం వల్ల ఫిన్‌లాండ్‌కు ఏమాత్రం ఇబ్బంది కాని సమస్య కాని లేదు. దేశరక్షణ నిమిత్తం పౌరుల భద్రతకు నాటోలో చేరడమే శ్రేయస్కరమని అది భావించింది. ఇది రష్యాకు తెలిసినా మిన్నకుండిపోయింది. ఇప్పుడు ప్రధాన సమస్య ఏమిటంటే రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో పై చేయి ఎవరిది? అనే విషయం ఎవరూ స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. రెండు కూడా పోటాపోటీగా యుద్ధం చేస్తున్నాయి. ఉక్రెయిన్ చాలావరకు నష్టపోయినా, అంతే రీతిలో రష్యా కూడా నష్టపోయింది. అయితే రష్యా త్వరగా కోలుకోగలదు. ఎగుమతులు పెంచి దెబ్బతిన్న ప్రాంతాలను పునర్నిర్మించుకునే శక్తి రష్యాకు ఉంది. కాని ఉక్రెయిన్ అలా కాదు. అమెరికా భారీ సహాయం చేస్తున్న అదంతా చాలా వరకు యుద్ధ నిర్వహణకే ఖర్చుపెడుతోంది. ఎటు తిరిగి రష్యాపై ఆధిపత్యం సాధించి చరిత్ర సృష్టించాలని ఉవ్విళ్లూరుతోంది. ఇప్పుడు యుద్ధం ఆగిపోవాలంటే ఉక్రెయిన్ నాటోలో చేరికకు రష్యా సుముఖం చూపడం లేదా యుద్ధం పూర్తిగా విరమించి ఉక్రెయిన్‌తో ఎటువంటి సంబంధం కలిగి ఉండకపోవడం. ఫిన్‌లాండ్ నాటోలో చేరినప్పుడు మిన్నకుండిన రష్యా ఉక్రెయిన్ చేరాలి అనుకుంటే ఎందుకు రాద్ధాంతం చేస్తుందో అర్థంకాని విషయం. అదే ఆ దేశవాసుల ప్రశ్న. లేకపోతే రష్యా పెద్ద మనస్సు చేసుకుని ఉక్రెయిన్‌తో స్నేహం కలిగి ఉండటం. ఇది అసాధ్యమే కాని మారుతున్న పరిస్థితుల దృష్ట్యా రష్యా పునరాలోచించుకోవాలి. ఇప్పటి యుగం యుద్ధాలది కాదు. శాంతి, స్నేహాలతో మెలగవలసిన సమయం. అందుకే వాస్తవాలను చూడాలి. ఇప్పుడు ఉక్రెయిన్ ప్రశ్న ఒక్కటే నాటోలో ఫిన్‌లాండ్ చేరినప్పుడు ఎందుకు రష్యా అభ్యంతరం పెట్టలేదని. అంటే ఆ దేశంలో కార్మికులు ఎక్కువగా అనే ఉద్దేశ్యంతో వెనుకంజ వేసిందా! లేక సామ్యవాద దేశం అయిన రష్యా అక్కడ కార్మికులు ఎక్కువ అని వాళ్లతో అనవసర జోక్యానికి, యుద్ధానికి దిగకూడదని ఫిన్‌లాండ్ చేరికను చేష్టలుడిగి చూస్తున్నదా అనేది తెలియాలి. ●

# కాళేశ్వరంతో జలవిద్యుత్ ఉత్పత్తికి పునరుజ్జీవం!



కనుకుల యాదగిరిరెడ్డి

తెలంగాణ ప్రాంతంలో సింగూరు, నిజాంసాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టులపై కలిపి మొత్తం 61 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం జలవిద్యుత్ కేంద్రాలున్నాయి. 21 కోట్ల యూనిట్లని ప్రతియేటా ఉత్పత్తి చేసుకోవచ్చు. ఈ ప్రాజెక్టుల వద్ద నీటిలభ్యత తక్కువే కనుక చిన్నచిన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేశారు. అదే ఖమ్మం జిల్లా చింతూరు మండలంలో సహజంగా వర్షపాతం అధికమే. పైగా కొండలు, గుట్టలు, పచ్చని అటవీ ప్రాంత లోయల గుండా ప్రవహించే సీలేరు నదిపై 460 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం గల జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని రష్యా దేశ టెక్నాలజీ సహకారంతో 1978లో నిర్మించుకున్నాం. సీలేరు నది గోదావరికి నదికి ఉపనదిగా ఉన్న శంబరి నదికి ఉపనది. ఏ జలవిద్యుత్ కేంద్రమైనా ఒక సంవత్సర కాలంలో 70 నుండి 120 రోజులు వర్షపాతం, నీటి లభ్యతను బట్టి నడిపిస్తారు. అదే ఈ దిగువ సీలేరు జలవిద్యుత్ కేంద్రం 300 రోజులు నడిపించే అవకాశం ఉంది. అందుకే ప్రతియేటా వెయ్యి మిలియన్ యూనిట్లపైనే (100 కోట్ల యూనిట్లు) ఉత్పత్తి జరుగుతుంది. సాధారణంగా జలవిద్యుత్ ఉత్పత్తికి ఒక యూనిట్‌కి కేవలం 70 పైసల నుండి ఒక రూపాయి మాత్రమే ఖర్చు అవుతుంది. 2022-23 ఆర్థిక సంవత్సరం వ్యయాల లెక్కల ప్రకారం అదే మిగతా బొగ్గు, గ్యాస్, అణువిద్యుత్ కేంద్రాలలో ఒక యూనిట్ ఉత్పత్తికి మూడు నుండి నాలుగు రూపాయలు ఖర్చు అవుతుంది. అయితే ఈ జలవిద్యుత్ కేంద్రాల మాదిరిగానే అణువిద్యుత్ కేంద్రాలలో కాలుష్యం తక్కువ. దీర్ఘకాలంలో ఒక యూనిట్ ఉత్పత్తికి 90పైసల నుండి ఒక రూపాయి ఖర్చు అవుతుంది. ఉదాహరణకి మహారాష్ట్రలోని తారాపూర్ అణువిద్యుత్ కేంద్రాన్ని గమనించవచ్చు. ఇంత చక్కటి దిగువ సీలేరు తూర్పుగోదావరికి (ఆంధ్రప్రదేశ్)కి వెళ్లిపోయింది. ఆంధ్ర, తెలంగాణ విభజన చట్టం అనుసరించి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలు ఆంధ్ర ప్రాంతంలో కలిపివేశారు. దీనిలోని దిగువ సీలేరు కేంద్రం ఉన్న చింతూరు మండలం కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్ రికనైజేషన్ యాక్ట్ 2014 అనుసరించి ఆగస్టులో అటు వెళ్లిపోయింది. మనకి మిగిలింది కేవలం 210 మిలియన్ యూనిట్లు (21 కోట్ల యూనిట్లు) విద్యుత్‌ని ప్రతియేటా అందించే సింగూరు, నిజాంసాగర్, శ్రీరాంసాగర్, జలవిద్యుత్ కేంద్రాలే. అయితే నీరు బహు తక్కువగా లభిస్తున్న కారణంగా వంద మిలియన్ యూనిట్లు(10 కోట్ల) విద్యుత్ ఉత్పత్తే గగనమైంది. శ్రీరాంసాగర్ డ్యామ్ దగ్గర స్థాపిత సామర్థ్యం గల జలవిద్యుత్ కేంద్రం ద్వారా ప్రతియేటా అంటే ఒక ఆర్థిక సంవత్సరం 2022 ఏప్రిల్ 1 నుండి మార్చి 31 2023. ఇలా స్థాపిక సామర్థ్యం మిలియన్ యూనిట్లు (10కోట్ల 50 లక్షల యూనిట్లు) నీరు సమృద్ధిగా రాని కారణంగా ప్రతియేటా 70 (7కోట్లు) నుండి 100 మిలియన్ యూనిట్లు దాటడం లేదు. నిజాం సాగర్ డ్యామ్ దగ్గర పది ఎమ్‌డబ్ల్యూఇ స్థాపిత సామర్థ్యం గల జలవిద్యుత్ కేంద్రం ద్వారా 27మిలియన్ యూనిట్ల (2కోట్ల 70లక్షల యూనిట్లు) విద్యుత్‌కి అవకాశం ఉంది. కాని 10 నుండి 15 మిలియన్ యూనిట్లు దాటడం లేదు. సింగూర్ డ్యామ్ స్థాపిత సామర్థ్యం గల జలవిద్యుత్ కేంద్రం ద్వారా ఒక యేడాదిలో 35 మిలియన్ యూనిట్లు (మూడు కోట్ల 50 లక్షల యూనిట్లు) విద్యు



త్‌ని ఉత్పత్తి చేసుకొనే అవకాశం ఉంది. కాని నీరు ఎక్కువ లేని కారణంగా 16 నుండి 20 మిలియన్ యూనిట్లు అంటే (1 కోటి 60లక్షల నుండి 2కోట్లు)లోపే ఉత్పత్తి జరుగుతుంది. 50 టిఎంసిల నీటినిల్వ సామర్థ్యం గల కొమరవెల్లి మల్లన్న సాగర్ నుండి రెండు ప్రధాన కాలువలు బయలు దేరుతాయి. దీనిలో ఒకటి లింక్ ఆరులో భాగంగా ఉన్న ప్యాకేజీ 13 నుండి ఈ ప్రధాన కాలువ ప్రారంభమై కూడవెల్లి వాగును దాటిన అనంతరం 18కిలోమీటర్లు సొరంగ మార్గంలో ప్రయాణించి ఆ తరువాత హల్దివాగును దాటుతూ కొన్ని కిలోమీటర్లు ప్రయాణించి మంజీరా నదిని దాటి సింగూరు డ్యామ్‌ని చేరుకుంటుంది. గోదావరికి ఉపనదిగా ఉన్న ఈ మంజీరా నదిపైనే సింగూరు, నిజాంసాగర్ డ్యామ్‌లున్నాయి. ఈ కాలువలు మొత్తం 581 కిలోమీటర్ల గ్రావిటి ద్వారానే కాళేశ్వరం నీరు ప్రవహింప చేయడం రీ డిజైనింగ్ అద్భుతం. ఈ ప్యాకేజి-13, 17,18,19 లలో మొత్తం మూడు లక్షల 29వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందటంతోపాటు జలవిద్యుత్ ఉత్పత్తికి పునరుజ్జీవం కల్పించారు. సింగూరు డ్యామ్‌ని 1989లో 30 టిఎంసిల నీటినిల్వ సామర్థ్యంతో నిర్మించారు. 40వేల ఎకరాలకి సాగునీరు అని హైదరాబాద్ నగరానికి తాగునీటికి ప్రతియేటా 35 మిలియన్ యూనిట్లవిద్యుత్ (మూడుకోట్ల 50 లక్షల) ఉత్పత్తికి ఉపయోగపడేలా నిర్మించారు. కానీ 2022 నాటికి అంటే 33సంవత్సరాలలో కనీసం ఐదువేల ఎకరాలకి మించి నీరు ఇవ్వలేకపోవడమేగాక, 1999నుండి 2021వరకు అంటే 23 సంవత్సరాల కాలంలో కేవలం మూడుసార్లు మాత్రమే ఒక ఆర్థిక సంవత్సరంలో 20 మిలియన్ యూనిట్లు (2కోట్ల)కి మించి ఉత్పత్తి చేస్తున్నాం. 2000-01 ఆర్థిక సంవత్సరంలో 21.97 మిలియన్ యూనిట్లు 2010-11లో 25.68 మిలియన్ యూనిట్లు. మరల కాళేశ్వరం నీరు, అధిక వర్షాలతో 2022 జులై 22నే విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించి అక్టోబర్-30 నాటికి 27.54 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేసి రికార్డు సృష్టించారు. 2023 మార్చి 31 నాటికి 35 మిలియన్ యూనిట్లని ఉత్పత్తి చేసి సరికొత్త రికార్డు దిశగా ప్రయాణిస్తుంది. సాధారణంగా వర్షాలు పడే ఖరీఫ్ సీజన్‌లో జులై నెల నుండి నవంబర్ నెల వరకు విద్యుత్‌ని ఉత్పత్తి చేసి నిలిపివేస్తారు. ఈ కాలంలో దాదాపు 25 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి జరుగుతుంది. ఇక యాసంగి పంటలకి (రబీసీజన్)లో జనవరి నెల నుండి మార్చి చివరి వరకు ఘన్‌పూర్ ఆయకట్టుకి, సంగారెడ్డి పట్టణానికి, గ్రామాలకి తాగునీటికి మంజీరా రిజర్వాయర్‌కి ఈ మూడు నెలలకాలంలో నాలుగు నుండి ఆరు టిఎంసిలనీటిని దశలవారీగా విద్యుత్‌ని ఉత్పత్తిచేస్తూ విడుదల చేస్తారు. ఒక టిఎంసి నీటితో 14 లక్షల యూనిట్లు విద్యుత్‌ని ఉత్పత్తి చేస్తున్నామని అధికారులు పేర్కొంటున్నారు. మంజీరా నదిపై మహారాష్ట్రలో బ్యారేజ్‌లు ఎక్కువగా నిర్మించుకున్న మూలంగా మన సింగూరుకి నీటి ప్రవాహం తగ్గింది. అందుకే 2015-16 ఆర్థిక సంవత్సరంలోనూ, 2019-20లో కూడా ఒక్క యూనిట్ కూడా ఉత్పత్తి చేసుకోలేకపోయాం. నీరుతక్కువగా రావడం మూలంగా ప్రతియేటా మేము నిర్దేశించుకున్న లక్ష్యం పది మిలియన్ యూనిట్లు మాత్రమే. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒకవైపు మల్లన్నసాగర్ నుండి మాత్రమేగాక ఎంతో ముందు చూపు తో రీ డిజైన్‌లో భాగంగా కొండపోచమ్మ రిజర్వాయర్ ప్రధాన కాలువ నుండి ఒక అప్రోచ్ ఛానల్ ద్వారా సిద్ధిపేట జిల్లా వర్గల్ మండలంలో 2021 ఏప్రిల్ ఆరవ తేదీ రోజు రంగారెడ్డి కాలువకు అక్కడి నుండి హల్దివాగులోకి నీరు విడుదల చేయడం జరిగింది. అంటే లింక్ ఆరుతో అనుసంధానించారు. ఈ హల్దివాగు నుండి మంజీరా నదికి ఇక్కడి నుండి నిజాంసాగర్ డ్యామ్‌కి కేవలం పది రోజుల్లోనే కాళేశ్వరం నీరు చేరుకుంటుంది. నిజాంసాగర్ నిండిన తర్వాత ఈ కాళేశ్వరం నీరు శ్రీరాంసాగర్‌కి చేరుకుంటుంది. ఇలా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వివిధ మార్గాల ద్వారా సింగూర్, నిజాంసాగర్, శ్రీరాంసాగర్ డ్యామ్‌లకి జలకళతో పునరుజ్జీవాన్ని ఇచ్చి ఆయకట్టు స్థిరీకరణతోపాటు ప్రతి యేటా ప్రస్తుతం ఉత్పత్తి చేసుకుంటున్న 100 మిలియన్ యూనిట్ల (10కోట్ల)నుండి పూర్తి స్థాయిలో 210 మిలియన్ యూనిట్లు (21 కోట్ల) జలవిద్యుత్ ఉత్పత్తి చేసుకొనే మహా అవకాశం కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, రీ ఇంజినీరింగ్ వల్లనే సాధ్యపడింది. ●

# వైసిపి ప్రభుత్వం ద్వారానే ప్రతి ఇంటికి సంక్షేమ లబ్ధి



**వైసిసి జిల్లా అధ్యక్షురాలు అనూరాధ**




విశాఖపట్నం, ఏప్రిల్ 11,ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పేదకుటుంబానికి నేరుగా ఎన్నడూలేని విధంగా లక్షల రూపాయలు నగదు రూపంలో లబ్ధి చేకుర్చామని, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షురాలు అనూరాధ అన్నారు. మండలంలోని తారుచి గ్రామంలో ఆమె నేరుగా ప్రజల వద్దకు వెళ్ళారు గృహసారధుల సారధ్యంలో, కన్వీనర్లుతో కలిసి ఆమె పాల్గొన్నారు. అనంతరం గృహస్తులు మద్దతుతో వారి ఇంటికి స్టిక్కర్ అతికించారు. వైసిపి ప్రభుత్వం పట్ల నమ్మకం ఉన్న వారిని మద్దతుకోరి సెల్‌ఫోన్‌లకు స్టిక్కర్ అతికించి, కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు పాల్గొన్నారు.

**విశాఖ-బెంగళూరు విశాఖ-చెన్నై**

# పట్టణాల మధ్య వందేభారత్ ట్రైన్లు మంజూరు

**ఎంపీ విజయసాయిరెడ్డి**





విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

విశాఖ-బెంగళూరు విశాఖ-చెన్నై పట్టణాల మధ్య విజయవాడ స్టాప్‌తో వందేభారత్ ట్రైన్లు మంజూరు చేయాలని ట్విట్టర్ వేదికగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ని రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్సీపీ జాతీయ కార్యదర్శి విజయసాయిరెడ్డి కోరారు. పలు అంశాలపై ఆయన సోమవారం ట్విట్టర్ వేదికగా తనదైన శైలిలో స్పందించారు సికింద్రాబాద్ తిరుపతి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మొదటి రోజు 120 మిగతా7లో

# మే 3న భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన

**- ఉత్తరాంధ్ర ప్రజల కల త్వరలో నెరవేరుస్తాం : రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్నాథ్**



విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న భోగాపురం అంతర్జాతీ విమానాశ్రయానికి మే నెల 3వ తేదీన శంకుస్థాపన చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించారని రాష్ట్ర ఐటీ పరిశ్రమల, మౌలిక వసతుల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. ఈ విమానాశ్రయ నిర్మాణం ద్వారా ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ మిగతా7లో



# 19న భావనపాడు పోర్టుకు సీఎం శంకుస్థాపన

**-రూ.3వేల కోట్లతో పోర్టు నిర్మాణం-పోర్ట్‌సిటీగా శ్రీకాకుళం ప్రాంతం-రాష్ట్రంలో ఇదొక చారిత్రాత్మక ఘట్టం**

**: రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్**

విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

రాష్ట్రంలో మరొక చారిత్రాత్మక ఘట్టానికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అంకురార్పణ చేయబోతోంది వెనకబడిన ప్రాంతంగా ముద్ర పడిన శ్రీకాకుళం జిల్లాకు మహర్ధశ పట్టనుంది చాలాకాలంగా ఉత్తరాంధ్ర ప్రజలు ఎదురుచూస్తున్న భావనపాడు పోర్టు నిర్మాణానికి సుముహూర్తం నిర్ణయమైంది. ఈనెల 19వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భావనపాడు పోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాసు, మార్‌టైన్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి తదితరులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ మిగతా7లో







# నగరాన్ని కాలుష్యం నుంచి రక్షించండి

**నగరాన్ని కాలుష్యం నుంచి కాపాడండి : నగర్ మేయర్ గొలగాని హరివెంకటకుమారి**

విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

నగరాన్ని కాలుష్యం నుంచి రక్షించేందుకు అందరి సహకారం అవసరమని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె కాలుష్య నియంత్రణలో భాగంగా ఆరిలోవలోని తమ క్యాంప్ కార్యాలయం నుంచి విధులలో భాగంగా ప్రజా రవాణా అయిన ఆర్టీసీ బస్సులో ప్రయాణించి విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయానికి చేరుకొని డయల్ యువర్ మేయర్ స్పందనతో పాటు ఇతర కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం తిరిగి బస్సులో తమ క్యాంపు



కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలోని కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్య నియంత్రణకు అందరి సహకారం అవసరమని ముఖ్యంగా ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు నగర ప్రజలు వివిధ వ్యాపార సంస్థలు విద్యాసంస్థల యాజమాన్యం తదితరులు కాలుష్య నియంత్రణకు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణాను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. కాలుష్య నియంత్రణకు వారంలో తనతో పాటు ఒక్కరోజు జీవీఎంసీ ఉద్యోగులు తమ వాహనాలను వదిలి ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగిస్తున్నారని తెలిపారు.

## పంచాయితీ కార్యదర్శుల నూతన డైరీని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పంచాయితీరాజ్ కార్యదర్శుల 2023 సంవత్సర నూతన డైరీని పంచాయితీ రాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు తారువలోని క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా పంచాయితీరాజ్ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు పెంచే శివ, ఉపాధ్యక్షులు ఎన్.రామునాయుడు, ప్రసన్న, మూర్తి, కార్యదర్శి చింతల శ్రీనివాస్, కోశాధికారి ఎం.శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఓ.సౌజన్య దేవి, జిఎస్ నళిని, లక్షిమ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



**స్టీల్‌ప్లాంట్ కార్మికులకు సంఘీభావం తెలిపిన**

# బిఆర్ఎస్ ఏపీ అధ్యక్షులు డాక్టర్ తోట






విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

కార్పొరేట్ శక్తులకు స్టీల్‌ప్లాంట్‌ను కట్టబెట్టే కుటిల యత్నాలు అడ్డుకొని తీరుతాం అని ప్రైవేటీకరణ బిజెపి విధానమైతే జాతీయకరణ బిఆర్ఎస్ నినాదం స్టీల్‌ప్లాంట్ సాధనలో అమరులైన వారి త్యాగాలు వృధాకారాదు అని అన్నారు. విభజన హామీలు నెరవేర్చలేని కేంద్రం రాష్ట్ర ప్రజల్ని మోసాగిస్తోంది అని బిఆర్ఎస్ ఏపీ అధ్యక్షులు డాక్టర్ తోట అన్నారు. ప్లాంట్ పరిరక్షణకు బిఆర్ఎస్ మహోద్యమానికి శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలో బిజెపీని ఢీకొట్టే ఏకైక నాయకుడు కేసీఆరే త్వరలో విశాఖలో కెసిఆర్‌తో భారీ బహిరంగ సభకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. బిఆర్ఎస్ ఏపీ అధ్యక్షులు ఈ నేపధ్యంలో మాట్లాడుతూ తెలుగువారి మనోభావాలను కించపరిచేలా కేంద్రంలోని బిజెపీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కార్పొరేట్ శకు _లకు దొడ్డిదారిన కట్టబెట్టాలని చూస్తే భారత రాష్ట్ర సమితి మహాపోరాటానికి శ్రీకారం చుడుతుందని ఏపి అధ్యక్షులు డా.తోట చంద్రశేఖర్ స్పష్టం చేశారు. సోమవారం విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట సమితి చేపట్టిన దీక్ష 788 రోజుకు చేరింది, దీక్షలో పాల్గొన్న స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు, కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ప్రభుత్వ రంగా సంస్థ అయిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను తన అనుయాయుడైన అదానికి దొడ్డి దారిన దోచిపెట్టే కుట్రలు చేస్తున్నారన్నారని ఆరోపించారు. ఉన్న స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించకుండామిగతా7లో

# కోవిడ్...జర భద్రం బాసూ.!



విశాఖపట్నం, ఏ ప్రిల్ 10, ప్రభాతవార్త

దేశంలో మరోసారి కోవిడ్ మహామ్మారి పేరు గట్టిగానే వినపిస్తుంది దేశవ్యాప్త రోజు వారి కేసుల సంఖ్య ఒక దశలో 150 నుంచి 200 వరకు చేరి ఇక కోవిడ్ ఎపిసోడ్ చరమ దశకు చేరుకుంటోంది అనగా మళ్లీ కేసులు సంఖ్య పెరుగుతూ ఇప్పుడు రోజుకు 5వేల కొత్త కేసుల స్థాయికి చేరుకుంది. దాంతో దేశం మరోసారి అప్రమత్తం కావాల్సిన సమయం అసన్నమైంది. ఇక్కడ ఒక మాట... నిపుణులు గమనించే ఉంటారు 2019 మార్చిలో మొదలైన కోవిడ్ ఉత్పాతం మధ్యలో కొంత తగ్గుతున్నప్పటికీ వదిలిపోలేదు సరే అది ఎప్పటికీ వదలిపోదని దాంతో సహజీవనం తప్పదని అంటుంటే జనాలు కూడా అందుకు అలవాటు పడిపోయారు అయితే గమనించవవలసిన విషయం ఏంటంటే మిగతా7లో

# గడప గడపకు సంక్షేమ బాట

**-కొత్తూరులో గడప గడపకు మన ప్రభుత్వంలో మంత్రి అమర్నాథ్**





విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

స్వతంత్ర భారత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గడప గడపకు సంక్షేమ పథకాలు అమలుచేస్తుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మిగతా7లో

## రిజర్వ్ ఫారెస్ట్ భూములను కబ్జా చేసిన బాలినేని బినామీ భాస్కరరెడ్డిపై కేసు నమోదు చేయాలి

**-కేంద్ర, రాష్ట్ర అటవీశాఖా మంత్రులు, శాఖాధికారులను లిఖితపూర్వక ఫిర్యాదు-జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్**



7లో





# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు మేం వ్యతిరేకం

**-ఇప్పటికే ప్రభుత్వం కేంద్రానికి మూడు లేఖలు రాసింది -ప్రైవేట్ టికెట్ వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానించింది-స్టీల్‌ప్లాంట్ పై కేటీఆర్ అర్థం లేని వ్యాఖ్యలు -రాష్ట్రపరిశ్రమల శాఖ మంత్రి వ్యాఖ్యలు**

విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిసో _ందని రాష్ట్రపరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన శ్రీకాకుళం జిల్లాలో మీడియాతో మాట్లాడుతూ విశాఖపట్నం మిగతా7లో



**ఉపముఖ్యమంత్రిని కలిసిన చోడవరం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు**



విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

చోడవరం బార్ అసోసియేషన్‌కు జరిగిన ఎన్నికల్లో భాగాంగా న్యాయవాది కంద్రేగుల డేవిడ్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులందరూ రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అధ్యక్షులు డేవిడ్ కార్యదర్శి గోర్లి కృష్ణవేణి, సభ్యులు ఏపిపి వెంకట్రావు సహా సభ్యులందరినీ మంత్రి ఘనంగా శాలువాలతో సత్కరించారు.

# హత్యో... అత్యాచారమో... జరిగితే కాని పట్టించుకోరా?

**నగరంలో నానాటికి పెరిగిపోతున్న క్రైం రేటు... నడిరోడ్డుపైనే కత్తులతో వేటు... పెచ్చుమీరిపోతున్న గంజాయి గ్యాంగ్‌లు... అత్యాచారాలకు తెగబడుతున్న డ్రగ్ఎడిట్స్... ఇలా ప్రశాంతతకు పేరుగాంచిన విశాఖలో భద్రత ప్రశ్నార్థకంగా మారిపోతోంది... భయబ్రాంతులకు గురవుతున్న ప్రజలకు భరోసా కల్పించాల్సిన పోలీసు వ్యవస్థ నిద్రావస్థలో జోగుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి... దీనికి నిదర్శనంగా నగర నడిబొడ్డున వున్న ఎన్ఏడి కొత్తరోడ్డులో చోటు చేసుకుంటున్న నిర్వాకమే ఉదావారణ.**





గోపాలపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

విశాఖ నగరంలోని అన్ని ప్రాంతాలను కలగలుపుతూ ఏకైక వలయాకారపు ఫ్లైఓవర్ బ్రిడ్జిగా పేరుగాంచిన ఎన్ఏడి కొత్తరోడ్డు ఇప్పుడు తాగుబోతులు, తిరుగుబోతులకు అడ్డాగా మారిపోయింది. అండర్ రోటరీ బ్రిడ్జి అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్‌గా తయారయ్యింది. రాత్రి అయ్యిందంటే పూటుగా మద్యం సేవించే మందుబాబుల చిందులకు చిరునామాగా మిగిలిపోతోంది. ముఖ్యంగా ఎన్ఏడి కొత్తరోడ్డు నుంచి మర్రిపాలెం వైపుకు వెళ్ళే దిశగా వున్న "లోవర్ రోటరీ సిస్టమ్" బ్రిడ్జి వద్ద మందుబాబులు విచ్చల విడిగా మద్యం సేవిస్తున్నారు. బాహాటంగానే మద్యం సేవిస్తున్న వీరు ఆనక తమ ఇష్టారీత్యా వ్యవహరిస్తున్నారన్న వాఖ్యానాలు వినవస్తున్నాయి. ఇక్కడే వున్న ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద సరుకును కొనుగోలు చేస్తు అక్కడే మద్యం సేవిస్తు ఆ మత్తులో చిందులు తొక్కుతున్నారని మిగతా7లో

## ఉత్తమ పెంపకం ద్వారానే ఉజ్వల భవిష్యత్

### సింహాచలం ఆర్టీసి డిపో మేనేజర్ రాజశేఖర్

పెందుర్తి, ప్రభాతవార్త




స్థానిక కల్యాణమండపంలో జరిగిన బాపు విద్యానికేతన్ వార్షిక ఉత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఉత్తమ పెంపకం ద్వారానే పిల్లలకు వ్యక్తిత్వం అలవాటు పడుతుందని సింహాచలం ఆర్టీసి డిపో మేనేజర్ కే.రాజశేఖర్ పేర్కొన్నారు. ఆది సోమవారాలు రెండు రోజుల పాటు స్థానిక బాపు విద్యానికేతన్ పాఠశాల వార్షికోత్సవ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జీవన నైపుణ్యాలు పెంపొందించే శిక్షకులు జట్టి మాట్లాడుతూ ప్రతి చిన్నారి ఒక అద్భుతం అని అన్నారు. ఇతరులతో పిల్లలను పోల్చకూడదని వారిలో ఉన్న సహజ గుణాలను ప్రోత్సహించి అభివృద్ధి చేయాలని అన్నారు. అలాగే తల్లిదండ్రులు ప్రవర్తన బట్టి పిల్లలు తయారవుతారని క్రమశిక్షణ గల పౌరులను తయారు చేసే బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను డిపో మేనేజర్ రాజశేఖర్ డైరెక్టర్ రత్నం విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కో డైరెక్టర్లు ఉపాధ్యాయుడు అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 98వ వార్డులో జగనన్న మా భవిష్యత్తు నువ్వే



సింహాచలం, ప్రభాతవార్త

సి.ఎం. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేయడమే జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం అని 98వ వార్డు పార్టీ అధ్యక్షులు కొలుసు ఈశ్వరరావు కో-ఆప్ అధ్యక్షులు కర్రి అప్పలస్వామి వైఎస్సార్ సీనియర్ నాయకులు పీతల అప్పలరాజు అన్నారు. సోమవారం పాతఆడవివరం అంబేడ్కర్ కాలనీలో ఇంటింటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాల ప్రతి ఒక్కరు ఆదేని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ నాయకులు మజ్జి. ధర్మ, కొలుసు గురునాథ్ ,ఎం.వెంకటరమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రెజ్లింగ్‌లో కొయ్యూరు అకాడమికి పతకాల పంట

### గోల్డ్ 10, సిల్వర్ 2, బ్రాంజ్ 3-విజేతలకు పలువురి అభినందనలు

కొయ్యూరు, ఏప్రిల్10, ప్రభాతవార్త



రెజ్లింగ్‌లో కొయ్యూరు అకాడమికి పతకాలపంట పండింది. చిత్తూరులో ఈనెల8,9,10తేదీల్లో చిత్తూరులో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్, సబ్‌జూనియర్ రెజ్లింగ్‌పోటీల్లో కొయ్యూరు అకాడమీనుండి 15మంది విద్యార్థులు



పాల్గొని 15 పతకాలు సాధించారు. ఇందులో 10 బంగారు, 2సిల్వర్, 3బ్రాంజ్ పతకాలు సాధించారు. ఎ.రమణబాబు, మహేష్, సిహెచ్.మహేష్, కె.దేవమ్మ, రాణి, రూప, ప్రసాద్, బుజ్జిబాబు, అశోక్, నిర్మల గోల్డ్‌పతకాలను సాధించగా, రమేష్, రామన్ సిల్వర్ పతకాలు, అలాగే మోహన్, హరికృష్ణ, నిర్మల బ్రాంజ్‌పతకాలు సాధించారు. ఈనెల 16,17,18 తేదీల్లో ఉత్తరప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి రెజ్లింగ్‌పోటీల్లో పాల్గొంటారని పిడి అంబటి నూకరాజు తెలిపారు. ఇదిలాఉండగా విజేతలైన విద్యార్థులను పలువురు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

## విద్యుత్ ఛార్జీలకు తెలుగు తమ్ముళ్ల నిరసన



కొయ్యూరు, ఏప్రిల్10, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధిష్టాన ఆదేశాలమేరకు మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి నేతృత్వంలో సోమవారం మండలంలోని తెలుగు తమ్ముళ్లు మండలంలోని కాకరపాడు విద్యుత్ సబ్‌స్టేషన్‌వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపినేతలు మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉండగా ఉచితంగా ఇచ్చే విద్యుత్‌కు ఈ వైసిపి ప్రభుత్వం వచ్చాక విపరీతంగా ఛార్జీలుపెంచి, పేదమధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా ఇబ్బందులు పెడుతోందన్నారు. టిడిపి అధికారంలో వున్నప్పుడు రైతులకు ఉచితంగా విద్యుత్‌నిస్తే, ఇప్పుడు ఆ రైతులకు విద్యుత్‌మీటర్లు ఏర్పాటుచేసిన ఘనత వైసిపిదేనన్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు గోలిసింగ్ సత్యనారాయణ, తోటదొరబాబు, కొర్రరామమూర్తి, ఏలూరిరత్నం, వై.వరహాలబాబు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ననే మా భవిష్యత్ కార్యక్రమం ప్రారంభం



పరవాడ, ఏప్రిల్10, ప్రభాతవార్త

జగన్ననే మా భవిష్యత్ అంటూ రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి గృహ సారథులు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు పాల్గొనే ఈ కార్యక్రమం మండలంలోగల భరణికం గ్రామంలో సర్పంచ్ పూజా శేఖర్ ఆధ్వర్యంలో ముమ్మరంగా సాగుతోంది. గ్రామంలో ప్రతి ఇంటికి సర్పంచ్ పూజ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, వాలెంటీర్లు చేరుకుని అక్కడ ఇంటికి ముఖ్యమంత్రి జగన్ చిత్రాన్ని అంటించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా నవరత్నాలు గురించి వారికి వివరించి వైసిపి ప్రభుత్వ హయంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెదిశెట్టి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ క్లీన్ టెక్నాలజీ ప్రాముఖ్యత వివరణ

ఆరిలోవ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ఈ వేసవిలో ఎండలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఈసారి ఎండలు తీవ్రస్థాయిలో ఉండే ప్రమాదం ఉంది. దీనికి తోడు నగరాల్లో కాలుష్య స్థాయిలు పెరగడం వల్ల తేమ కూడా ఎక్కువగా ఏర్పడుతుంది. దీనివల్ల ఇంట్లో హానికరమైన సూక్ష్మజీవుల పెరిగే ప్రమాదం ఉంది. జీవితాల వేగం సాధారణ స్థితికి రావడంతో పాటు, రోజువారి సందడి ఏసీలను సకాలంలో అందించడానికి చాలా తక్కువ అవకాశం ఇస్తుందని, నమూనాలేని సూక్ష్మను పరిష్కరిస్తున్న, జీవితాన్ని సరళంగా సౌకర్యవంతంగా చేయడానికి హాయర్ ఒక వినూత్న ఎయిర్ కండీషనర్ను తీసుకొస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు. హాయర్స్ కెవిఐ 5 స్టార్ హెవీ-డ్యూటీ ప్రో ఏసీ ఫ్రాస్ట్ సెల్ఫ్-క్లీన్ టెక్నాలజీతో ఎల్లప్పుడు ఆరోగ్యకరమైన గాలిని అందిస్తుందన్నారు. సెల్ఫ్-క్లీన్ టెక్నాలజీ ద్వారా, వినియోగదారులు తమ ఇళ్లలో సౌకర్యంగా ఉన్న ఒక బటన్ను నొక్కడం ద్వారా పూర్తి ఇండోర్ వెట్ వాషన్ను పొందవచ్చు అన్నారు.

## శ్రీతలుపులమ్మ అమ్మవారి నక్షత్ర దీక్ష

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



శ్రీతలుపులమ్మ అమ్మవారి నక్షత్రదీక్షను భక్తజనపాటిలకు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరిస్తున్నారు. పాయకరావుపేట, తుని జంటపట్టణాల భక్తులు అనునిత్యం దర్శించే కట్రోళ్ళకొండ శ్రీతాండవా శివలింగేశ్వరస్వామి ఉమా మహేశ్వర అమ్మవారి ఆలయంలో దీక్షాధారణ చేపడుతున్నారు. కమిటీపర్యవేక్షణలో అర్చకులు వెంకటేశ్వరశర్మ ఆశీస్సులతో గురు ఉఅతభవాని భక్తమాలికలో మాలను ధరింపచేస్తున్నారు. సోమవారం ఈ సందర్భంగా పలువురు మహిళలు శ్రీతలుపులమ్మ అమ్మవారి దీక్షను చేపట్టారు. కొత్తఅమావాస్య మొదలుకుని గంధ అమావాస్య వరకు ఈ నక్షత్రదీక్షను అమ్మవారిభక్తులు చేపడుతున్నట్లు గురు ఉఅతభవాని తెలియజేశారు. మాలధరించిన భక్తులకు ఐందుకు సంభందించిన పూజలను శాస్త్రోక్తంగా ఆలయకమిటీ ఆధ్వర్యంలో గురు ఉఅతభవాని నిర్వహించారు.

## న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలి

### స్పందనలో కలెక్టర్‌కు రైతుల వినతి

నక్కపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలో వైజాగ్-చెన్నై ఇండస్ట్రీరియల్ కారిడార్‌లో ఏర్పాటుచేస్తున్న పరిశ్రమల కొరకు నక్కపల్లి మండలం న్యాయంపూడి, కాగిత వేంపాడు రెవెన్యూ గ్రామాలలో భూములు సేకరించి 150 అడుగులు వెడల్పుతో రోడ్డువేయడానికి ఎపిఐఐసి అధికారులు భూములు సేకరించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా న్యాయంపూడి కాగిత పాటిమీద గ్రామాల రైతులకు చెందిన భూములు సేకరిస్తున్నారు. ఈ భూసేకరణ కారణంగా తరతరాల జీవనోపాది మేము శాశ్వతంగా కోల్పోతున్నామని వాస్తవానికి భూములు ఇవ్వడానికి మాకు ఇష్టంలేదని అయితే ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటుచేయాలని మేమంతా మాజీవనోఫాదిని మాబ్రతుకును త్యాగం చేసి భూములు ఇస్తున్నామని తెలిపారు. అధికారులు ఏమాత్రం మా త్యాగాలు గుర్తించకుండా అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లాప్రధానకార్యదర్శి ఎంఅప్పలరాజు, అమలాపురంగ్రామసర్పంచ్ శంకరరావు రైతులు వీరు మాట్లాడుతూ వైజాగ్-చెన్నై ఇండస్ట్రీరియల్ కొరకు నక్కపల్లి మండలంలో రాజయ్యపేటనుండి దోనివానిలక్ష్మీపురం వరకూ 5రెవెన్యూ గ్రామాలలో 5వేల 500 ఎకరాలు సేకరించి ఒకేవిధంగా నష్టపరిహారం చెల్లించినప్పుడు ఆభూములలో ఏర్పాటుచేసే పరిశ్రమలకు అదేమండలంలో ఆభూములు ప్రక్కనే 3రెవెన్యూ గ్రామాలలో భూములు సేకరించి 3విధాలుగా వేరువేరుగా కాకుండా ఒకే విధంగా నష్టపరిహారం చెల్లించాలని కోరారు. భూములు కోల్పోయిన ప్రతికుటుంభంలోనూ 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికీ ఆర్‌కార్డులు ఒక్కడ ఏర్పాటుచేసి పరిశ్రమలలో శాశ్వతప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. నిర్మాణాలు కోల్పోతున్నవారికి జీఓనెంబర్ 268 ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని 2013 భూసేకరణ ప్రకారం ప్యాకేజీలు ఇవ్వాలని కోరారు. ఈ భూసేకరణ కొరకు నియమింపబడిన ప్రత్యేక ఉపకలెక్టర్ రైతులను బెదిరించే ధోరణి విరమించుకోవాలని కోరారు. కోర్కెలు నెరవేరేవరకూ అధికారులు భూములు జోలికి రావద్దని తెలిపారు. అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందనలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కు అందచేయడంతో ఈ విషయం జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి పరిశీలిస్తామని తెలిపారని వీరు చెప్పారు. ఈ కార్యక్రమంలో రావిచిన్న, రోకలశ్రీను, పెంటకోట నర్సింగరావు, నాగనబోయిన ఈశ్వరరావు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై మండల తెలుగుదేశం నిరసన

మాకవరపాలెం ఏప్రిల్ 10 ప్రభాతవార్త



విద్యుత్ నిధులు దారి మళ్లించి వినియోగదారులకు నెత్తిన అధిక విద్యుత్ బిల్లులు మోపుతున్నారంటూ మండల టిడిపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రం మాకవరపాలెం మండల టిడిపి అధ్యక్షులు ఆర్.వై.పాత్రుడు టిడిపి సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు భారీర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా



మండల విద్యుత్ కార్యాలయం ఎదురుగా టిడిపి నాయకులు నిరసనలు తెలుపుతూ బైటాయించారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్.వై.పా త్రుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజలకు విపరీతంగా విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచారన్నారు. ప్రభుత్వం పాలనపై విసుగెత్తే స్థాయికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన అధ్వానంగా తయారు అయ్యిందన్నారు. కార్యక్రమంలో శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యుత్ శాఖకు కేటాయించిన నిధులు దారి మళ్లించి ముఖ్యమంత్రి తన సొంత ఖాతాలో జమ చేసుకుంటున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందవలసిన విద్యుత్ రాయితీలు వైసిపి ఖాతాలో జమచేసి ప్రజలకు మోయలేని భారాన్ని మోపడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో భాగంగా మాకవరపాలెం ప్రధాన రహదారిలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రభుత్వం వ్యతిరేక విధానాలుపై దుయ్యపట్టారు. కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వబ్బలిరెడ్డి వెంకటరమణ(గోవింద)ఉపాధ్యక్షులు కేతిరెడ్డి చిరంజీవి మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము టిడిపి సీనియర్ నాయకులు నర్ల సత్యన్నారాయణ యర్రంశెట్టి వెంకటరమణ అల్లంపల్లి వెంకటరమణ శీరంరెడ్డి రమణ సిద్దాబత్తులశ్రీను గనిశెట్టి స్వామి కోసూరుశ్రీను రామచంద్రరావు పైలశ్రీను దేవాడ నాయుడు కోడూరు జయబాబు లగుడు శ్రీను అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్తీ మద్యంపై బ్లాక్‌మార్కెట్ అమ్మకాలను అరికట్టాలని కలెక్టర్‌కు వినతి

జగదాంబ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వం చేస్తున్న కల్తీ మద్యంపై బ్లాక్ మార్కెట్ అమ్మకాలని అరికట్టాలని, ఈ మద్యం వల్ల మానవ సంబంధాలుకూడా మంట కలిసిపోతున్నాయని, దీని వలన యువత పక్కదోవపడుతున్నారని రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో స్పందన క్యాక్రమంలో కలెక్టర్‌కు వినతి పత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు ఎస్.అనంతలక్ష్మి, ప్రధానకార్యదర్శి జి.సత్యవతి,కార్యదర్శి బొడ్డేపల్లి లలిత, పల్లా ఉమారాణి, మధులత, రాంబాయి, లావణ్య, సౌజన్య, భాగ్యలక్ష్మి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ టిడిపి నాయకుల ధర్నా



పరవాడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షులు వియ్యపు చిన్నా పాల్గొని ధర్నా కార్యక్రమంకు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ధర్నాలో పాల్గొని పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలంటు ఆందోళన చేశారు. ఈ ధర్నాలో టిడిపి నాయకులు అట్టా సన్యాసి అప్పారావు, గొర్లివానిపాలెం మాజీ సర్పంచ్ గొర్లి కనకారావు, అభినాయుడు, మండల తెలుగు మహిళ అద్యక్షులు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సోలాబు, రావణాపల్లిలో జగనన్న మా భవిష్యత్

### ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటిస్తున్న వైసిపి నేతలు

కొయ్యూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



సోమవారం మండలంలోని రాజేంద్రపాలెం పంచాయితీ సోలాబు గ్రామంలో ఎంపిపి బడుగురమేష్‌బాబు నేతృత్వంలోనూ, రావణాపల్లి పంచాయితీలో చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైలిరాజులమ్మ నేతృత్వంలోనూ జగనన్న మాభవిష్యత్. మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాలను వైసిపినేతలు ఘనంగా నిర్వహించారు. ప్రతీ కుటుంబానికి ఆర్థిక ఆసరా కల్పించి ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రి నిర్వహించే జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం నాలుగోరోజు మండలంలో విజయవంతంగా సాగింది. నేతలు ఇంటింటికివెళ్లి వైసిపి ప్రభుత్వం చేస్తున్న మంచిపాలనను, టిడిపి హయాంలో జరిగిన చెడుపాలనను వివరిస్తున్నారు. ఇంటింటికి స్టిక్కర్లు అంటిస్తూ, గ్రామస్థుల అభిప్రాయాలను, సూచనలు తెలియజేయాలని కోరారు. 2024 ఎన్నికల్లో మరలా సిఎంగా జగన్‌నే ఎన్నుకోవాలని కోరారు. వేర్వేరుగా సాగిన ఈ కార్యక్రమంలో వైసిపినేతలు వైస్‌ఎంపిపి అంబటి పూకాలమ్మ, సుమర్లసూరిబాబు, బర్లా కెంపురత్నం, నర్సిక్రిష్ణ, కోనెకన్నయ్య, ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్, ఎలుసూరి సోమరాజు, పొట్టికశ్రీను, కోనేరమణ, కాకరిబాలరాజు, వంకలకుమార్, గుమ్మాచిన్ని, స్వామినాయుడు, సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బాదుడుకు నిరసనగా టిడిపి ధర్నా.. ర్యాలీ

పాయకరావుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై చార్జీలను పెంచి విద్యుత్ మోత మోగిస్తునందుకు నిరసనగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలమేరకు టిడిపి మండలపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో విద్యుత్ బాదుడు అనేపేరుతో ర్యాలీ మానవహారం ధర్నా కార్యక్రమాలు సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. అనంతరం విద్యుత్‌సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్‌శాఖ ఏఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా పెదిరెడ్డిచిట్టిబాబు మాట్లాడుతూ మాప్రభుత్వం మాట తప్పదు మడమతిప్పదు అన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యుత్‌చార్జీలను పెంచి ఏవిధంగా మాటతప్పారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోనికి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలు ఎక్కువగా ఉన్నాయని వాటిని తగ్గిస్తామని ప్రకటించారని అలాంటి సీఎం ప్రస్తుతం సుమారు 7సార్లు ఈ నాలుగు సంవత్సరాల కాలంలో విద్యుత్‌చార్జీలను పెంచారని విమర్శించారు. విద్యుత్ చార్జీల పెరుగుదల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే చార్జీలను తగ్గించాలని డిమాండ్‌చేశారు. స్మార్టుమీటర్లపేరుతో 6వేలకోట్లు దోపిడీ జరిగిందన్నారు. అదేవిధంగా 57వేల కోట్ల రూపాయల విద్యుత్‌చార్జీల పెరుగుదల వల్ల ప్రజలపై విద్యుత్ భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పల్లావిలియంకేరి, సూరాసుబ్రహ్మణ్యం, పద్దూ, చింతకాయల రాంబాబు, జూరెడ్డిప్రసాద్, కంకిపాటి వెంకటేశ్వరరావు, చిరుకూరిపేర్రాజు, కురందాసుశివ, గారాకృష్ణప్రసాద్, సురేష్‌రెడ్డి, వేములపూడి అప్పారావు, గుల్లానాగరాజు, కశింకోట సత్తిబాబు, రమాకుమారి, మలిపెద్దిసతీష్, పెన్నింటిసూరిబాబు, గణపర్తి రాజబాబు, కట్టాశ్రీను, గంపలచినరాజు, పెదిరెడ్డిపండు, దొంగలశ్రీను, రాజానఆది, బంగారి లక్ష్మణ్, మంజులూరి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్య పథకం అకౌంట్ ఓపినింగ్‌లో ముప్పుతిప్పలు పెడుతున్న స్టేట్‌బ్యాంకు

### అయోమయంలో అకౌంట్‌దారులు

### ప్రత్యేక కౌంటర్ ఓపినింగ్ చేయాలంటున్న లబ్ధిదారులు

పాయకరావుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిషన్ వాత్సల్య పేరుతో ఒకొత్తపథకానికి ఇటీవల శ్రీకారం చుట్టింది. ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ప్రతినెలా 4వేల రుపాయలు చెల్లిస్తారు. తల్లిదండ్రులు లేని పిల్లలు తల్లి ఉండి తండ్రిలేని పిల్లలు విడాకులు పొందిన తల్లిదండ్రుల పిల్లలు ఇల్లువదిలేసిన అనాధపిల్లలు హెచ్ఐవి బారిన పడిన పిల్లలు బాలకార్మికులు తదితరులు ఈ పథకానికి అర్హులు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 15వ తేదీ చివరి తేదీ. 18ఏళ్ళలోపు స్త్రీపురుషులు ఈ పథకానికి అర్హులు. పిల్లల పేరుమీద అకౌంట్ ఓపెన్‌చేసి సంరక్షకులుగా ఎవరో ఒకరు ఉండాలి. రాష్ట్రప్రభుత్వం మిషన్ వాత్సల్య పథకంలో 40 శాతం కేంద్రప్రభుత్వం 60శాతం డబ్బుసమకూర్చి మొత్తం 4వేల రూపాయలు ప్రతినెలా లబ్ధిదారుని ఖాతాలో వేసేందుకు కేంద్రరాష్ట్రప్రభుత్వాలు ఈ నూతనపథకానికి ఇటీవలే శ్రీకారం చుట్టాయి. ఈపథకానికి అర్హులైన వారికి ప్రతినెలా 4వేల రూపాయలను చెల్లిస్తారు. ఈ పథకం పొందేందుకు ఈ కింది డాక్యుమెంట్లు సమకూర్చాలి. జనన ధృవీకరణపత్రం, పిల్లల ఆధార్‌కార్డు, తల్లిదండ్రుల ఆధార్‌కార్డు, లేదా గార్డియన్ ఆధార్‌కార్డు, తల్లిలేదా తండ్రి మరణ ధృవీకరణ పత్రం, రేషన్‌కార్డు, లేదా రైస్‌కార్డు, కులధృవీకరణపత్రం, స్టడీ సర్టిఫికెట్, ఫాస్‌పోర్టుసైజుఫోటోలు ఇవన్నీ జతచేసి ఈపథకానికి అర్హతసాధించాలి. అనంతరం ఏదైనా జాతీయబ్యాంకులో అకౌంట్ ఓపెన్‌చేయాలి. ఆ పథకం కింద అకౌంట్ ఓపెన్‌చేసేందుకు పాయకరావుపేట స్టేట్‌బ్యాంకుకు వెళుతున్న లబ్ధిదారులకు బ్యాంకు అధికారి చుక్కలు చూపిస్తున్నారు. జనం ఎక్కువగా ఉండటం వల్ల అకౌంట్ ఓపెన్‌చేసేందుకు బ్యాంకు సిబ్బంది ఇబ్బంది పెడుతున్నారు. ఈ పథకంకోసం ప్రత్యేకంగా ఒక కౌంటర్‌ను ఏర్పాటుచేసి బ్యాంకు అకౌంట్ ఇవ్వాలని ఈపథకం కింద లబ్ధిదారులు కోరుతున్నారు. బ్యాంకు అధికారులు తక్షణమే స్పందించి ఈ పథకం పొందే అతినిరుపేదలైన వారికి అండగా నిలవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన తోట నగేష్



పాయకరావుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

మాజీముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని జిల్లాగ్రంధాలయ సంస్థ మాజీచైర్మన్ తోటనగేష్ సోమవారం హైదరాబాద్‌లో ఆయన నివాసం వద్ద కలిసారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ఇటీవల బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనను కలిసేందుకు తోటనగేష్ వెళ్ళి బీజేపీలో చేరిన సంధర్భంగా భుజాన శాలువాకప్పి కిరణ్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కిరణ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తోటనగేష్ గ్రంధాలయ సంస్థలో పనిచేస్తూ ఆయనకు అత్యంతసన్నిహితంగా ఉండేవారు. కిరణ్‌కుమార్‌రెడ్డి తోటనగేష్‌కు మంచి మిత్రులు. పలుసార్లు తోటనగేష్ ఇంటికి కూడా కిరణ్‌కుమార్‌రెడ్డి వచ్చారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పాయకరావుపేట బైఎలక్షన్‌కు క్యాంపెయిన్ నిమిత్తం కూడా వచ్చారు. ఆ సమయంలో పాయకరావుపేట అభివృద్ధిలో భాగంగా మెయిన్‌రోడ్ విస్తరణకు నిదులు మంజూరుచేయించారు. అదేవిధంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కిరణ్‌కుమార్‌రెడ్డి నిదులు మంజూరు చేయించారు. అప్పట్లో ఇంతమొత్తంలో నిదులు మంజూరుచేయడానికి తోటనగేష్‌కు కిరణ్‌కుమార్‌రెడ్డికి ఉన్న సన్నిహిత సంభందమే కారణం. కిరణ్‌కుమార్‌రెడ్డి బీజేపీలో మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని తోటనగేష్ ఆకాంక్షించారు.

## పచ్చని పంట పొలాలకు తూట్లు

### నామవరంలో అక్రమ చెరువుల తవ్వకం - కొంతమంది వ్యాపారుల స్వార్థం.. రైతన్నలకు శాపం- చెరువులపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోలేదంటున్న సర్పంచ్ కురందాసు శివ- అక్రమ చెరువుల తవ్వకాలపై ఆందోళన చెందుతున్న రైతులు

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



పచ్చనిపంట పొలాలను ఎలాంటి అనుమతులు లేకుండా చెరువుల కింద తవ్వేస్తున్నారు. కొంతమంది వ్యాపారుల స్వార్థం రైతన్నలకు శాపంగా మారింది. ఇప్పటివరకూ సముద్రతీర ప్రాంతాలలో ఉన్నగ్రామాలు మాత్రమే అధికంగా చెరువులు త్రవ్వారు. ఇప్పుడు సముద్రతీరానికి 15 కిలోమీటర్లు దూరంలో ఉన్న పచ్చనిపంటపొలాల్లో చెరువుల త్రవ్వకాలకు కొత్తగా శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకూ ఈ ప్రాంతంలో ఎవరూ చెరువులు త్రవ్విన సంధర్భాలు లేవు. కొత్తగా సుమారు 5 ఎకరాల్లో ఇటీవల ఓవ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులు తవ్వేశారు. దీంతో చుట్టుప్రక్కల ప్రాంతాలవారు విముఖత వ్యక్తంచేస్తూ నామవరం పంచాయితీకి ఫిర్యాదులు కూడా చేశారు. దీంతో నామవరం సర్పంచ్ కురందాసు శివ, రెవెన్యూ అధికారులకు అక్రమచెరువుల త్రవ్వకాలపై పిర్యాదులు చేసారు. అయినా రెవెన్యూ అధికారి పట్టించుకోలేదు. వాస్తవానికి చెరువుల తవ్వకాలకు నామవరం కార్యదర్శి నిలిపివేయవలసి ఉండగా ఆయన కూడా పట్టించుకోలేదు. చెరువులు తవ్వాలంటే ఎక్కడ చెరువులు త్రవ్వుతున్నారో అక్కడ పంచాయితీ తీర్మానం చేసి రెవెన్యూ అధికారులకు పంపించాలి. దీనికి సంభందించి ఒక కమిటీ రెవెన్యూ పరిధిలో ఉంటుంది. ఈ కమిటీ ఆమోదం తర్వాత జిల్లాస్థాయిలో ఓ కమిటీ ఉంటుంది. ఆ కమిటీలో ఫిషరీస్, ఇరిగేషన్, వ్యవసాయశాఖ, రెవెన్యూ తదితర కొంతమంది అధికారుల పర్యవేక్షణ ఉంటుంది. వీరంతా చెరువులు త్రవ్వేప్రాంతం చుట్టుపక్కల రైతులతో సంప్రదించి అక్కడ చెరువుల తవ్వకాల వల్ల ఎవరికీ నష్టం జరగదనే విధంగా నిభందనల ప్రకారం వ్యవహరించాలి. అప్పుడు చెరువుల తవ్వకాలను అనుమతిస్తారు. అలాంటివి ఏమీ లేకుండా ఓఒక్కఅధికారిని సంప్రదించకుండా రాజకీయపలుకుబడిని ఉపయోగించి అధికారులు అందరినీ డబ్బుతో కొనేసి ఇష్టం వచ్చినట్లుగా నామవరం రెవెన్యూ పరిధిలో చెరువులు తవ్వినట్లు ఆరోపణలు భాహాటంగానే వెల్లువెత్తుతున్నాయి. ఈ చెరువుల్లో చేపలను పెంచుతున్నారు. ఈ చేపలకు వేసే ఎరువులు వల్ల భూమిలో ఉన్న నీరంతా కాలుష్యమై ప్రక్కన ఉన్న పంటపొలాలకు చేరడంతో పంటపొలాలు ఎందుకూ పనికిరాకుండా పోతాయి. దీంతో చెరువు చుట్టుప్రక్కల ఉన్న ప్రాంతరైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ చెరువులు తవ్వకం యజమాని గంటపల్లిలో ఒక పలుకుబడి ఉన్న రాజకీయనాయకుడి పేరు ఉపయోగించి ఆనాయకుడికి చెందిన చెరువులుగా అధికారులకు, విలేకరులకు చెప్పి ఆనాయకుడి పేరుతో అక్రమాలను తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఈ విషయాన్ని విలేకరులు ఆ నాయకుడి దృష్టికి తీసుకువెళ్ళగా తనకు చెరువులకు ఎలాంటి సంభందం లేదని కుండబ్రద్దలు కొట్టినట్లు చెప్పారు. పంటభూములకు నష్టం కలిగించే విధంగా నామవరం గ్రామపరిధిలో త్రవ్విన అక్రమచెరువులను తక్షణం మూసివేసి పంటపొలాలకు రక్షణ కల్పించాలని రైతులు కోరుతున్నారు. పంటపొలాలకు నష్టం కలిగించే విధంగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తవ్విన చెరువుల యజమానిపై రెవెన్యూ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని రైతాంగం కోరుతున్నారు.

# గడప గడపకు సంక్షేమ బాట

5వ పేజీ తరువాయి

చెప్పారు. అనకాపల్లి మండలం కొత్తూరుగ్రామంలో దేవినగర్, ఇస్లాంపేటలో ఆయన సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు తెల్సుకోవడంతో పాటు లబ్దిదారులకు కరపత్రాలను అందజేశారు. స్థానిక సమస్యలకు పరిష్కార మార్గాలను చూపుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మదీనా మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మసీదు పెద్దలు మంత్రిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి మంత్రి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాంపేటలోని స్థానికసమస్యలను తెల్సుకున్నమంత్రి అమర్నాథ్ వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇదిలావుండగా, వికలాంగులకు, వృద్దులకు ఫింఛన్ సక్రమంగా అందుతోందా అంటు మంత్రి అమర్నాథ్ వారి పక్కనే కూర్చుని అడిగి తెల్సుకున్నారు.

**ఆపదలో ఉన్న బాలుడికి అత్యవసర వైద్యం**

కొండకొప్పాక గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ జగదీష్‌కుమారుడు తనుష్ చాలాకాలంగా హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. రెండు రక్తనాళాలలో రక్త ప్రసరణ సక్రమంగా లేకపోవడంతో ఆ బాలుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఈ వ్యాధికి విశాఖలో వైద్యం లేదని డాక్టర్లుచెప్పడంతో తనుష్‌కు హైదరాబాద్ కేర్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీకార్డు మీద ఆపరేషన్ చేయించారు. అయినా వ్యాధి పూర్తిగా నయంకాకపోవడంతో తనుస్‌ను మళ్ళీ హైదరాబాద్ హాస్పిటల్ తీసుకెవెళ్ళగా, ఆరోగ్యశ్రీ కార్డుమీద వైద్యం చేయడం సాధ్యంకాదని తేల్చిచెప్పారు. దీంతో తీవ్ర ఆవేదనకు గురైన తనుష్ కుటుంబ అనకాపల్లి ఎంపిపి గొర్లె సూరిబాబుకు తమ సమస్యను తెలియచేసుకున్నారు. తనుష్‌కు మళ్ళీ ఆపరేషన్ చేయాలంటే మూడున్నర నుంచి నాలుగులక్షల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. అంత ఆర్థికస్తోమత తమకు లేదని, ప్రభుతవ ం తమను ఆదుకోవాలని జగదీష్ అభ్యర్థించారు. వెంటనే మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకువెళ్ళారు. మంత్రి వెంటనే స్పందించి బాలుడి వివరాలు తీసుకుని వైద్య సహాయం, అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో తమ కుటుంబ సభ్యులకు ఎక్కడా లేని ధైర్యం వచ్చింది. తనుష్ తండ్రి జగదీష్ మాట్లాడుతూ తన కుమారుడు ఐదో తరగతి చదువుతున్నాడని, మంచి మార్కులుకూడా వస్తాయి అని అయితే స్కూల్‌కి వెళ్ళిరావడానికి ఆయాసపడుతూ ఉంటాడని, తమ కుమారుడిని మంత్రి అమర్నాథ్ ఆదుకోవాలని కోరారు.

# కోవిడ్... జర భద్రం బాసూ.!

5వ పేజీ తరువాయి

కేసులు సంఖ్య తగ్గుతున్నప్పుడుల్లా వంద రెండు వందల మధ్యకి కొత్త కేసులు సంఖ్య చేరే పాటికి మళ్లీ పెరగడం మొదలవుతోంది. బండిలో పెట్రోల్ అయిపోతోందనగా ట్యాంక్ ఖాళీ అవ్వక మునుపే మళ్లీ పోయించినట్లు వంద 200 మధ్యకి చేరేటప్పటికి పెరగడం మొదలు ఏంటో మరి..! ప్రస్తుతం కొత్త కేసులు సంఖ్య క్రమేపీ పెరుగుతూ రోజుకి 5 కేసులు నమోదవుతున్నాయి. ప్రతి నాలుగైదు రోజులకోసారి కేసులు సంఖ్య రెట్టింపు అవుతోంది ఇలాగే పెరుగుతుంటే రానున్న రోజుల్లో మళ్లీ ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందో..?! అయితే ఇది మరీ ఆందోళన చెందాల్సిన పరిణామం కాదని నిపుణులు అంటున్నారు. వాక్సినేషన్ ఇప్పటికే అత్యధికులు వ్యాధికి గురై ఒకరకమైన హెర్డ్ ఇమ్యూనిటీ సాధించిన కారణంగా భారతీయులను ఈసారి కోవిడ్ పెద్దగా కలవరపెట్టకపోవచ్చు అంతేకాక ఇప్పుడు దేశంలో కొత్తగా నమోదవుతున్న కేసులకు మూల కారణమైన ఒమిక్రాన్ ఎక్స్‌బిబి 1.16 వేరియంట్ అంత ప్రమాధకరమైన కాదు.దేశంలో చాలామందికి ఇది సోకి తెలియకుండానే వెళ్లిపోతోంది ప్రస్తుతం సీజన్ మార్పు కారణంగా వ్యాప్తిలో ఉన్న జ్వరాలుగా భావిస్తూ జనం అంతగా కలవరపడడం లేదు ఈ వేరియంట్ సోకిన వారు ఆసుపత్రుల పాలవుతున్న ఉదంతాలు కూడా తక్కువే. జనం మాత్రం జాగ్రత్తగా ఉండక తప్పదు మాస్కులు వాడడం సహా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది.

# స్టీల్‌ప్లాంట్ కార్మికులకు సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ ఏపీ అధ్యక్షులు డాక్టర్ తోట

5వ పేజీ తరువాయి

కడపలో కొత్తగా ఏర్పాటు చేయబోయే స్టీల్‌ప్లాంట్‌కు సహకరిస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తే ప్లాంట్‌పై ఆధారపడి జీవించే లక్ష కుటుంబాలు రోడ్డున పడే దుర్భర పరిస్థితులు కేంద్ర కల్పించబోతోందని వాపోయారు. రాష్ట్రపతి పేరు మీదున్న విశాఖ స్టీల్‌ప్లాంట్ భూముల్ని ఆర్ఎన్ఎల్‌కు బదిలీ చేయించాలని డిమాండ్ చేశారు. అమరావతి రాజధాని శంకుస్థాపనకు వచ్చిన ప్రధాని మోడా నిధులివ్వకుండా గుప్పెడు మట్టి చెంబుడు నీళ్ళు తెచ్చారని ఎద్దేవా చేశారు. మోడీ చేష్టలు గమనించిన తెలంగాణ సీఎం కేసీఆర్ తాను అమరావతి నిర్మాణానికి ఇవ్వాలనుకున్న రూ. 25 కోట్ల చెక్కును తిరిగి తీసుకెళ్లారని గుర్తుచేశారు. రూ. 45 లక్షల కోట్లున్న జాతీయ బడ్జెట్ నుంచి స్టీల్‌ప్లాంట్ కేంద్ర ఐదు వేల కోట్ల నిధులు కేటాయించలేదా అని ప్రశ్నించారు. ప్లాంట్ ఆస్తులు కేంద్ర ప్రభుత్వానివి కావు అని ఆస్తులని మోడీ గుర్తించాలన్నారు. కార్మికుల సమస్యలు సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని ఇప్పటికే రాష్ట్ర హోంమంత్రి దృష్టికి తీసుకెళ్లమన్నారు. బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు తెలంగాణా ప్రభుత్వం తరపున బిడ్ వేసేందుకు సిద్దమయ్యారని స్పష్టం చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకు బిఆర్ఎస్ కేంద్రాన్ని ఢీ కొట్టేందుకు వెనకాడబోదని హెచ్చరించారు. విశాఖలో త్వరలో బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కేసిఆర్‌తో భారీ బహిరంగ సభ నిర్వహించేలా పార్టీ శ్రేణులు సమాయత్తమౌతున్నాయన్నారు. బిజెపి హఠావో దేశ్ బచావో అంటూ దేశ ప్రజల్లో చైతన్యం మొదలైందని ఘాటుగా విమర్శించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నేత మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కలిసి వచ్చే ఏ పార్టీతోనైనా కలిసి నడిచేందుకు తాము సిద్దంగా ఉన్నామన్నారు. తొలుత విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట సమితి నేతలు తమ దీక్షకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన తోట చంద్రశేఖర్‌కు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఆదినారాయణ, ఐఎన్‌టియుసి నేత మంత్రి రాజశేఖర్, బిఆర్ఎస్ నాయకులు గాదె బాలాజి, తలారి సురేష్, తాడువాకరమేష్, నాయుడు కారణం రామ్మోహన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వాత్యో... అత్యాచారమో... జరిగితే కాని పట్టించుకోరా?

5వ పేజీ తరువాయి

పలువురు వాపోతున్నారు.

**రేయింబవళ్లు రాకపోకలు:**

వివిధ దూర ప్రదేశాలకు వెళ్ళే ప్రయాణీకులు సాధారణంగా ఎన్ఏడీ కొత్తరోడ్డు వద్దనే బస్సులను అందుకుంటూ వుంటారు. హైదరాబాద్, విజయవాడ, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాలకు వెళ్ళేందుకు ఎన్ఏడీ కొత్తరోడ్డు వద్ద బస్సులు నిలుపుదల చేస్తారు. అలాగే ఆయా ప్రదేశాల నుంచి విశాఖ వచ్చే వారు కూడా ఎన్ఏడీ కొత్తరోడ్డు వద్ద దిగుతుండడం పరిపాటి. ఈ రీతిన రేయింబవళ్ళు ప్రయాణీకులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగిస్తుండడం సర్వసాధారణం. ఈ నేపధ్యంలో అర్ధరాత్రి అపరాత్రి అన్న తేడా లేకుండా బాహాటంగానే మద్యం సేవిస్తున్న మందుబాబులు సదరు ప్రయాణీకులు, ప్రజలపై అఘాయిత్యాలకు పాల్పడే అవకాశం వుంది. మద్యం మత్తులో గతి తప్పిన మెదడుతో దాడి చేసే పరిస్థితి వుంది. ఇదేవిధంగా గతంలో అనేక సంఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఇవి తీవ్ర రూపం దాల్చక ముందే కట్టడి చేయాల్సిన అవసరముందన్న అభిప్రాయం వెలువడుతున్నాయి.

**పోలీసుల పికెటింగ్ వున్నా..**

కేంద్ర బిందువుగా వున్న ఎన్ఏడీ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద పోలీసులు 24 గంటలు పహారా కాస్తుంటారు. ముఖ్యంగా రాత్రి పూట ప్రత్యేక దళాలు తిరుగుతూ వుంటాయి. వారందరికీ ఈ బాహాటపు మద్యం సేవనం ఎందుకు కనిపించడం లేదన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుంటే చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా తయారవుతుంది. మద్యం, గంజాయి, డ్రగ్స్ సేవించే సదరు తిరుగుబోతులు తెగించి ఎవరి ప్రాణాన్నో హరించక ముందే జాగ్రత్త పడాల్సి వుంది. అలాగే రేయింబగళ్ళు రాకపోకలు సాగే హైవేపై మహిళల మీద అత్యాచారాలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోక ముందరే కఠినమైన చర్యలు చేపట్టాల్సి వుంది. కేవలం చిన్న పాటి చర్యలతో భవిష్యత్తులో రాబోయే పెద్ద అసాంఘిక సంఘటనలను అదుపు చేయడం అసాధ్యమన్నది పోలీసులు ఆ దిశగా ఎందుకు ఆలోచించడం లేదనేది విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి సంబంధిత ప్రాంతానికి చెందిన పోలీసులకు తగిన ఆదేశాలు జారీ చేసి పరిస్థితిని అదుపులోకి తేవాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

# కళ్యాణ మండప నిర్మాణానికి రూ. 4 లక్షల పదివేలు సహాయం అందించిన మంత్రి అమర్నాథ్



గాజువాక, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

గాజువాకలో కళ్యాణ మండపం నిర్మాణానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆర్థిక సహకారాన్ని అందజేశారు. గాజువాక సౌత్ జోన్ పరిధిలోని శ్రీకృష్ణదేవరాయ కళ్యాణమండపం (కెటిబి) నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన నాలుగు లక్షల పదివేల రూపాయలు ఆయన తండ్రి మాజీ మంత్రి గుడివాడ గురునాధరావు జ్ఞాపకార్థంగా అమర్నాథ్ ప్రకటించారు. ఈ మొత్తాన్ని గుడివాడ అప్పలనాయుడు, గుడివాడ లతీష్ గాజువాక సౌత్ జోన్ కృష్ణదేవరాయ ట్రస్ట్ ప్రతి నిధులకు అందజేశారు.

# ఆటోడ్రైవర్‌కు నిత్యావసర వస్తువులు వితరణ చేసిన అగనంపూడి సద్భావన సేవాసమితి

అగనంపూడి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



జీవిఎంసి 85వ వార్డు అగనంపూడి పునరావాస కాలనీ పినమడక నివాసి ఆటోడ్రైవర్గా జనజీవనం సాగిస్తున్న జామి సన్యాసిరావు (35)లు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా కుదేలయి, కాలు స్వాధీనం కోల్పోవడంతో జీవిఐ చికిత్స చేసుకుని భార్య, పిల్లలతో పేదరికంతో బతుకుతున్న జామి సన్యాసిరావు కుటుంబానికి సద్భావన సమితి కార్యదర్శి సీనియర్ వైఎస్ఆర్సీపీ నాయకులు జి.పూర్ణానంద శర్మ ఒకనెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు అందచేసారు. మెడికల్‌బిల్లులు అన్ని ఇచ్చినట్లయితే స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ద్వారా సిఎంమెడికల్ రిలీఫ్ ఫండ్ తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి పేదవారి సంక్షేమం గురించి ఇటీవల చాలా జబ్బులకు ఆరోగ్యశ్రీలో పొందుపరచారని, పేదవారు ఏమైనా జబ్బులు, ప్రమాదాలు జరిగినట్టు అయితే ఒంటరిసే కార్పొరేట్ ఆసుపత్రిలో జాయిన్ అవ్వకుండా ఆరోగ్యశ్రీ అనుసంధానంగా ఉన్న ఆసుపత్రిలో చేరాలని అన్నారు. ఎడిసిచైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సచివాలయం వద్ద ఆరోగ్యశ్రీ అనుసంధానం అయిన ఆసుపత్రులు లిస్టు డిస్ప్లే చేయాలన్నారు. వాలంటీర్లు ఆఫీసర్లు అరుదైన వారు కుటుంబ సభ్యులకు ఏమైనా జబ్బులువచ్చినా, ప్రమాదాలు జరిగిన తక్షణమే వాలంటీర్లకుతెలియచేయాలని, వాలంటీర్లే భాధితులకు గైడెన్స్ ఇవ్వాలని అన్నారు. సర్వశిక్షా చారిటబుల్‌ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు గుడే సుశీల గజేంద్ర మాట్లాడుతూ జామి సన్యాసిరావు కుటుంబానికి మా ట్రస్టు తరుపున సహకారం అందించడానికి కృషి చేస్తామన్నారు. అగనంపూడి భవనకార్మిక సంఘంనాయకులు దాసరిసన్యాసిరావు బాధిత కుటుంబానికి 1500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. విశాఖ లైన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ కడిమి హనుమంతరావు సభాధ్యక్షత జరిగిన కార్యక్రమంలో సర్వశిక్ష చారిటబుల్‌ట్రస్టు మెంబర్ ఎం.మన్మోహన్‌రెడ్డి, మహిళా మండలి నాయకురాలు కె.గోవిందమ్మ, కె.ఆదిలక్ష్మి బాధితుడు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విశాఖ-బెంగళూరు విశాఖ-చెన్నై పట్టణాల మధ్య వందేభారత్ ట్రైన్లు మంజూరు

5వ పేజీ తరువాయి

శాతం అక్యుపెన్సీ ఉండటం మూలంగా ఆంధ్రప్రదేశ్‌కు మరింత కనెక్టివిటీ ఆవశ్యకతను తెలియజేస్తుందని చెప్పారు.

**పొదుపు మహిళల అర్బన్ మార్కెట్లు**

స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేలా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా అర్బన్ మార్కెట్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని తెలిపారు. పైలట్ ప్రాజెక్టుగా శ్రీకాకుళం విశాఖలో నెలకొల్పిన అర్బన్ మార్కెట్లు విజయవంతం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈనెలలోనే ఏర్పాటు చేయాలని మెప్మా నిర్ణయిందని చెప్పారు. అలాగే రాష్ట్రవ్యాప ంగా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం పండుగ వాతావరణంలో కొనసాగుతోందని అడుగడుగునా ప్రజలు వైఎస్ఆర్సిపీ ప్రతినిధులకు బ్రహ్మారథం పడుతున్నారని చెప్పారు.

**టైగర్ ప్రాజెక్టు విజయవంతం ప్రశంసనీయం:**

మన జాతీయ జంతువు పులులను రక్షించడానికి తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయని ఈమేరకు ప్రాజెక్ట్ టైగర్ విజయవంతం కావడం ప్రశంసనీయమని అన్నారు. 2006లో పులుల సంఖ్య కేవలం 1411 ఉండగా ఇప్పుడు 6.7శాతం వార్షిక వృద్ధితో 3167కి చేరుకుందని కేంద్రం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అటవీశాఖ అధికారులు కృషికి ఈ విజయం మంచి గుర్తింపు అని చెప్పారు. అణుశక్తి రంగంలో పరిశోధనలు జరగాలి అణుశక్తి వల్ల పర్యావరణానికి నష్టం జరిగే రిస్క్ చాలా తక్కువ అని చెప్పారు. అణుశక్తి రంగంలో పరిశోధన పరిశోధన-అభివృద్ధికి పెద్దఎత్తున ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎకనామికల్ ఎనర్జీ కోసం దేశంలో పూర్తిగా సురక్షితమైన కొత్త అణువిద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు అవకాశాలను అన్వేషించాలని ఆయన కేంద్రాన్ని కోరారు.

# మే 3న భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన

5వ పేజీ తరువాయి

నెరవేరుతుందని మారిటైన బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అన్నారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణానకి సేకరించిన భూములను మంత్రి అమర్నాథ్ సోమవారం సందర్శించారు. ట్రంపెట్ రహదారి నిర్మాణం జరిగే ప్రదేశాన్ని ముఖ్యమంత్రి నిర్వహించే భారీ బహిరంగ సభ ప్రదేశాలను ఆయన పరిశీలించారు. జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలెవన్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో అంతకుముందు సన్‌రేరీసార్ట్‌లో సమావేశాన్ని నిర్వహించారు ఇప్పటివరకు జరిగిన భూ సేకరణ ప్రక్రియను తెలుసుకున్నారు. ఇప్పటివరకు జరిగిన భూసేకరణ ప్రక్రియను తెలుసుకున్నారు. శంకుస్థాపన ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లపై అధికారులు, నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మీడియాతో భోగాపురం, విమానాశ్రయ నిర్మాణాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా భావిస్తోందని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రజల సుదీర ధ స్వప్నం నెరవేరే రోజు ఆసన్నమయ్యిందని అన్నారు. శంకుస్థాపన జరిపేందుకు అవసరమైన అన్ని రకాల లాంఛనాలను పూర్తి చేశామని చెప్పారు. సుమారు 2,200 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమయ్యే ఈ ఎయిర్‌పోర్టుకు ఇప్పటికే దాదాపు 2,195 ఎకరాల భూసేకరణ పూర్తి అయ్యిందని మిగిలిన కొద్దిపాటి భూసేకరణ కూడా త్వరలో పూర్తి కానుందని తెలిపారు. ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పారు. శంకుస్థాపన అనంతరం 24 నుంచి 30 నెలల్లో విమానాశ్రయ నిర్మాణం పూర్తి అవుతుందని చెప్పారు ఈ సందర్భంగా భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ పర్యటనలో జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డకొండ అప్పలనాయుడు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలెవన్, మారిటైమ్ బోర్డు చైర్మన్ కె వి రెడ్డి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, అర్‌డిఓ ఎం వి సూర్యకళ, తహశీల్దార్ కె శ్రీనివాసరావు, ఎయిర్‌పోర్టు భూసేకరణ సమన్వయధికారి అప్పలనాయుడు జీఎంఆర్ సీఈఓ మన్మయ్, ప్రాజెక్టు మేనేజర్ రామరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 19న భావనపాడు పోర్టుకు సీఎం శంకుస్థాపన

5వ పేజీ తరువాయి

సుమారు 3వేల కోట్ల రూపాయలతో 230 ఎకరాలలో పోర్టు నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. పోర్టు నిర్మాణానికి కావలసిన భూమిని సేకరించి సిద్ధంగా ఉంచామని తెలిపారు. రాష్ట్రంలో విశాఖపట్నం పోర్ట్ తర్వాత భావనపాడు పోర్టుకు అంత ప్రాధాన్యత లభించనున్నదని చెప్పారు. రాష్ట్రంలో నాలుగు పోర్టుల నిర్మాణానిన చేపడుతున్నామని ఇందులో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్తో ఒక పోర్టు నిర్మాణం జరుగుతుంని ఆయన చెప్పారు. భావనపాడు పోర్టు అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత రూపురేఖలు మారిపోతాయని ఆయన చెప్పారు. ఈ పోర్టు వలన శ్రీకాకుళం పోర్టు సిటీగా మారబోతుంది అని కూడా అమర్నాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఈ పోర్టుకు ఎటువంటి అనుమతులు రాకుండానే శంకుస్థాపన చేసిందని అయితే తమ ప్రభుత్వం ఈ పోర్టు నిర్మాణానికి కావలసిన అన్ని అనుమతులను సిద్ధంచేసిన తర్వాతే శంకుస్థాపన చేస్తోందని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. ఈ నేపధ్యంలో మారిటైన్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ పోర్టుకు ఇచ్చిన నిర్వాసితులకు కూడా పూర్తి స్థాయిలో పరిహారం చెల్లిస్తున్నామని చెప్పారు. రామాయపట్నం పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేసి డిసెంబర్ నాటికి తొలి నౌకను ఆ పోర్టుకు తీసుకువచ్చే ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి అమర్నాథ్ వెల్లడించారు. బావనపాడులో పోర్టు నిర్మాణంతో ఈ ప్రాంతంలో రూపురేఖలు మారనున్నా యని రాష్ట్రం పోర్టులు నిర్మాణం తరవ్రితగతిన చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నాట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ వెల్లడించారు. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ పోర్ట కోసం అనేక పోరాటాలు చేసినట్లు చెప్పారు. భావనపాడు వద్ద పోర్టు నిర్మాణంతో శ్రీకాకుళం జిల్లాలకు నాలుగు దశాబ్దాల వెనుకబాటు తొలగిపోతుందని చెప్పారు. ఈ ప్రాంతం ప్రజలు తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు ముందుగానే నిర్వాసితులకు ఉన్న సమస్యలను క్లియర్ చేస్తామన్నారు. మారిటైమ్ బోర్డు నిధులతో పోర్ట నిర్మాణాన్ని చేపడుతున్నట్లు మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వల్లవన్ జిల్లా కలెక్టర్ శ్రీకేష్,జిల్లా ఎస్పీ జిఆర్ రాధిక, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి, డిసిసిబి అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు, జడ్పీటీసీ పి వసంతరెడ్డి, సర్పంచ్ బాబూరావు, తహసీల్దార్ చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వ్ ఫారెస్ట్ భూములను కబ్జా చేసిన బాలినేని బినామీ భాస్కరరెడ్డిపై కేసు నమోదు చేయాలి

విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, అచ్చుతాపురం మండలం చౌడపల్లి గ్రామం పంచాయితీ సర్వే నెంబర్ 220 నుంచి 225 వరకు లో ఉన్న 10ఎకరాలకు పైగా అటవీశాఖల భూములను రాష్ట్ర మాజీ పర్యావరణ అటవీ, సాంకేతిక శాఖా మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వియ్యంకుడైన కుండా భాస్కరరెడ్డి, వారి బృందం ఆక్రమించింది అటవీ శాఖ అనుమతి లేకుండా రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని కొండలో అక్రమంగా మట్టి, గ్రావెల్ త్రవ్వకాలు జరిపి పాతిక కోట్ల రూపాయిలకు పైగా విలువైన మట్టినిలే అవుట్ పల్లపు ప్రాంతాలలో నింపింది.అనకాపల్లి జిల్లా (గతంలో విశాఖపట్నం జిల్లా) అచ్చుతాపురం మండలం చౌడపల్లి గ్రామా పంచాయితీ సర్వే నెంబర్ 159/పి, 160/పి, 172/పి, 173/పి, 174/పి, 176/పి, 177/పి, 178, 179/పి, 189/పి, 181/పి, 218/పి 225, 226, 227/పి, మరియు 274, 275లలో కుండా భాస్కర్‌రెడ్డి, వారి బృందం చేసిన 105ఎకరాలు అవుట్ లో అడుగడుగునా అక్రమాలు అన్యాయాలు జరిగాయి. 2009వ సంవత్సరంలో 105ఎకరాల్లో లే అవుట్ వేసిన కుండా భాస్కర్‌రెడ్డి, వారి బృందం లేఅవుట్‌కు పశ్చిమ దిశలో ఉన్న ప్రభుత్వ రిజర్వ్ ఫారెస్ట్ భూములను పదెకరాల కు పైగా కబ్జా చేశారు. రిజర్వ్ ఫారెస్ట్ భూములకు ఆనుకోని లేఅవుట్ వేస్తే ఏడు మీటర్ల ను బఫర్ జోన్‌గా వదలాలి అలా వదలకపోగా మరో ఎనిమిది మీటర్ల రిజర్వ్ ఫారెస్ట్ భూములను కబ్జా చేసి లే అవుట్‌లో కలిపేసుకుని కాంపౌండ్ వాల్ నిర్మించారు. అంతటితో ఆగక లే అవుట్‌లోని సర్వే నెంబర్ 174లో వున్న ధర్మ కోనేరు చెరువుని పూడ్చేందుకు రిజర్వ్ ఫారెస్ట్‌లో అక్రమంగా మైనింగ్ చేసి లక్షకు పైగా యూనిట్ ల మట్టి, రాళ్లను తరలించారు. రిజర్వ్ ఫారెస్ట్ పరిధి లోని సర్వే నెంబర్ 224, 225 లలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో రెండు పెద్ద కందకాలు తీసి పాతికకోట్ల రూపాయుల విలువైన గ్రావెల్ ను కుండా భాస్కర్‌రెడ్డి దొ ంగిలించారు. 2019వ సంవత్సరంకి ముందు గగూల్ మ్యాప్ లను ప్రస్తుతం మ్యాప్ లను పరిశీలిస్తే కబ్జా, మైనింగ్ బహిర్గతం అవుతాయి. రిజర్వ్ ఫారెస్ట్ భూములను కబ్జా చేయడం అందులో మైనింగ్ చేయడం వంటివి ఇండియన్ ఫారెస్ట్ చట్టం ప్రకారం నాన్ బెయిలబుల్ నేరాలు వెంటనే సంబంధింత అధికారులు స్పందించి అటవీ భూములలో సర్వే నిర్వహించి కబ్జాకు పాల్పడ్డ భాస్కర్ రెడ్డి పైనాన్ బెయిల్‌బుల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తిరిగి స్వాధీనం చేసుకోవాలని అన్నారు.

**వియ్యంకుడైన బాలినేని హాయంలోనే:**

భాస్కరరెడ్డి రాష్ట్ర మంత్రిగా పనిచేసిన బాలినేని శ్రీనివాసరెడ్డి పలుకుబడిని అడ్డంపెట్టుకుని ఆయన మంత్రిగా వున్న సమయంలో ఈ నేరాలకు పాల్పడ్డారు బాలినేని శ్రీనివాసరెడ్డి మంత్రిగా వున్న సంవత్సరం జూన్ నుంచి 2022వ సంవత్సరం ఏప్రిల్ మధ్యే ఈ అక్రమాల జరిగాయిని ఆరోపించారు. 2009లో అనుమతి పొందిన లే అవుట్‌లో కబ్జాలు, ఆక్రమణలు, ఉల్లంఘనల కారణంగా ప్రభుత్వానికి వందల కోట్లలో నష్టం వాటిల్లింది అటవీ భూములలో అక్రమంగా గోడ నిర్మాణం చేయడం, నీటి గెడ్డలను పూడ్చి వేయడం మైనింగ్ చేయడం కారణంగా అటవీ జంతువులు పెద్ద సంఖ్యలోప్రాణాలు కోల్పోయాయి. బాలిరెడ్డి పలుకుబడి కారణంగా సంబందిత అటవీ శాఖ అధికారులు ఎవరు లే అవుట్ వైపు కన్నెత్తి కూడా చూడలేదు. గూగుల్ మ్యాప్‌ల ఆధారంగా డ్రోన్ సర్వే జరిపి అక్రమాలను నిర్ధారించాలి అని కోరారు. అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం, మండలం చౌడపల్లి గ్రామా గ్రామా పంచాయితీలో కుండా భాస్కర్‌రెడ్డి మరియు వారి బృందం వేసిన 105 ఎకరాలు లే అవుట్ అనుకోని సర్వే నెంబర్ 220 నుంచి ఇతర నెంబర్‌లలోని అటవీ శాఖకు సంబంధించిన కొండను అక్రమంగా తవ్వి మట్టి/గ్రావెల్ తీసుకొని వెళ్లిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొని అటవీ శాఖకు సంబంధించిన భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరుచున్నాము ఇందుకోసం గూటుల్ మ్యాప్‌లు రెవెన్యూ రికార్డుల ఆధారంగా డ్రోన్ సర్వే జరపాలి. అ అక్రమాలకు సహకరించిన అప్పటి అటవీ శాఖా మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, అటవీ శాఖాధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఈమేరకు ఫిర్యాదును కేంద్ర రాష్ట్ర అటవీ శాఖా మంత్రులకు అధికారులకు పంపడం జరిగింది.

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు మేం వ్యతిరేకం

5వ పేజీ తరువాయి

స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటు కరణ చేయొద్దు అంటూనే.. ఆ ప్లాంట్‌ను కొంటాం అని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ ప్లాంటును ప్రైవేటీకరించద్దని చెబుతూనే తాము కొనుగోలు చేస్తామని చెపుతున్నారంటే, ఈ ప్లాంట్‌ను అమే మ్రయమని కేంద్రాన్ని పరోక్షంగా ఉసిగొలుపుతున్నట్టు ఉందని అమర్నాథ్ అన్నారు. విశాఖ ప్రజల సెంటిమెంట్‌గా నిలిచిన స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించి వద్దని పదేపదే జగన్మోహన్‌రెడ్డి కేంద్రానికి సూచిస్తూ వచ్చారని అమర్నాథ్ తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌కు అప్పులు ఉంటే వాటిని ఏ విధంగా అధిగమించాలో ఆలోచించాలి తప్ప ప్లాంటును ప్రైవేటీకరించాలన్నా ఆలోచన సరికాదని అని చెప్పారు. స్టీల్‌ప్లాంట్ విషయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అర్ధరహితమైన వ్యాఖ్యలు ఇప్పటికైనా మానుకోవాలని అమర్నాథ్ సూచించారు.

# మిషన్ వాత్సల్య పై సమీక్ష

## పంచాయితీలలో సమస్యలపై కార్యదర్శులు దృష్టి సారించాలి: ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

మండలంలో అన్ని పంచాయితీలలో సమస్యలపై పంచాయితీ కార్యదర్శులు దృష్టి సారించాలని ఎంపీ డీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. సోమవారం అధికారులతో మిషన్ వాత్సల్య, మంచినీటి శుభ్రత వంటి పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. బడి మానేసిన పిల్లలపై గర్భవతులుగా ఉండి ఇబ్బంది పడుతున్న మహిళలపై దృష్టి సారించాలని పివిటిజి సర్వేలపై ఎటువంటి అవకతవకలు లేకుం డా సరి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# రామాలయానికి టైల్స్ వితరణ

గొలుగొండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

పాకలపాడు గ్రామానికి చెందిన మేడిశెట్టి వెంకట సూర్యనారాయణ రమణమ్మ దంపతులు, కుటుంబ సభ్యులు పంచాయతీ శివారు గ్రామం దిబ్బలపాలెం రామాలయానికి 986 అడుగులు టైల్స్ వితరణ చేశారు. వీటి విలువ సుమారు రూ.95 వేలు. ఈ సందర్భంగా దిబ్బలపాలెం గ్రామస్తులు మేడిశెట్టి వెంకట సూర్యనారాయణ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు అభిమానులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దుగనబోయిన సత్తిబాబు నున్నగోప్పుల అప్పారావు సీయాద్రీ అబ్బాయి తాడి రాము మహిళలు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణమే తగ్గించాలి.. మండల కేంద్రంలో ధర్నా

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అదేశలా మేరకు విద్యుత్ ఛార్జిల పెంపుకు నిరసనగా మండల అధ్యక్షులు కిల్లో బలరాం ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జిల పెంపుకు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కిల్లో బలరాం మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వాలని గిరిజన ప్రాంతంలో మంచిఖండ్, సీలేరు పవర్ ప్రాజెక్ట్ ఉన్న కనీసం గిరిజన ప్రజలకు ఉచిత విద్యుత్ అందించాలని కనీసం వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి4సం.లో 7సార్లు విద్యుత్ చార్జీలు పెట్టడం చాలా దుర్మార్గమని తక్షణమే విద్యుత్ చార్జీలు తగ్గించాలని వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గిరిజనులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కె.బలరాం, ప్రధాన కార్యదర్శి కె జాగ్రత్రాయ్, అసెంబ్లీ ఉపాధ్యాసులు కె సన్యాసమ్మ, సీనియర్ నాయకులు నాయకం శంకర్‌రావు, ఎస్ బాబూజీ, కె లైకోన్, మఠం రఘుపతి పాడల్, జి దశరద్, కె బెను, వి రామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి వందరోజుల ఉపాధి పనులు కల్పించండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం

పాడేరు, ఏప్రిల్10, ప్రభాతవార్త

ప్రతీ గిరిజన కుటుంబానికి తప్పని సరిగా వందరోజులు ఉపాది పనులు హామీ కల్పించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. ఉపాధి హామీ పనులు, మన బడి నాడు నేడు, పనులపై కలెక్టర్ కార్యాలయం నుండి సోమవారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని హేబటేషన్లలో పనులను ముందుగానే గుర్తించి జాబ్ కార్డుదారులకు పనులు కల్పించాలని సూచించారు. గంజాయి సాగును నిర్మూలనలో భాగంగా జిల్లా వ్యాప్తంగా15 వేల ఎకరాలలో ఉద్యానవన తోటలు పెంపకానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్దం చేయాలని స్పష్టం చేశారు.

**నాడు నేడు పనులకు రూ.22 కోట్ల నిధులు**

మన బడి నాడు నేడు పనులకు రూ.22 కోట్ల నిధులు పాఠశాలల ఖాతాలలో ఉన్నాయని చెప్పారు. అత్యవసర పనులను గుర్తించి వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. పాడేరు గిరిజన సంక్షేమ శాఖ ఇఇ పరిధిలో రూ.5 కోట్లు, అరకువ్యాలీ ఇఇ పరిధిలో రూ.7 కోట్ల 80 లక్షలు, చింతూరు ఇఇ పరిధిలో రూ.1 కోటి 80 లక్షల నిధులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. పనులు జాప్యం చేయడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. 15 రోజుల తరువాత చింతూరులో పర్యటిస్తానని పనులు ప్రారంభించకపోతే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మైనర్ రిపేర్లు, మేజర్ రిపేర్లు, మరుగుదొడ్ల నిర్మాణపు పనులు, తాగు నీటి పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణాలకు అటవీ శాఖ అధికారులు అడ్డంకులు పెట్టకూడదన్నారు. పనులలో పటిష్టమైన నాణ్యతలు పాటించాలని అన్నారు. మన బడి నాడు నేడు పనులను రహదారులు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో నాణ్యతా ప్రమాణాలు తనిఖీ చేయిస్తామన్నారు. ఇసుక, ఇటుకలు, నిర్మాణ సామగ్రి కొనుగోలులో నాణ్యతలు పాటించాలని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంటు సక్రమంగా పనిచేయకపోతే సంబంధిత జెఇపై చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. తాగునీటి పథకాల శుభ్రం చేయడం, హైరిస్క్ గర్భవతుల వివరాలు, బలహీనంగా ఉన్న అంగన్వాడీ పిల్లల వివరాలు, బడి బయట ఉన్న పిల్లల వివరాలు తదితర రిజిష్టర్లను విధిగా నిర్వహించాలని చెప్పారు. సామాజిక పింఛన్లు, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో డ్వామా పిడి రమేష్, రామన్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డివిఆర్ఎం రాజు, కె.వేణుగోపాల్, ఉపాధిహామీ ఎపిడి జె. గిరిబాబు, 22 మండలాల ఎంపిడిఓ, ఉపాధిహామీ ఎపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎంపికైన విఆర్‌పి, వార్డు వాలంటీర్లకు నియామక పత్రాలు పంపిణీ

## బాధ్యతగా పని చేయండి : ఎమ్మెల్యే

నక్కపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలోని నూతనంగా పలు సచివాలయాలకు ఎంపికైన వార్డు వాలంటీర్లు, ఎన్ఆర్‌జిఎస్‌విఆర్‌పిలకు సోమవారం ఎమ్మెల్యే గొల్లబాబూరావు క్యాంపు కార్యాలయం వద్ద



ఆయన చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఎండివో దెందుకూరి సీతారామరాజు ఇవో ఆర్టీ వెంకటనారాయణ, ఎన్ఆర్‌జిఎస్ఏపివో ఈశ్వర రావుల ఆధ్వర్యంలో ఎంపిక చేసిన విఆర్‌పిలు దోసలపాడు, ఎంఆర్ పేట, జిజెపురం, నెల్లిపూడి గ్రామ వాలంటీర్లు అమలాపురం, బోదిగల్లం, చినదొడ్డి గల్లు, డొంకాడ గ్రామాల్లో పని చేసేందుకు వారికి నియామకపత్రాలు అందజేశారు. గ్రామాల్లో బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే, ఎస్‌సి, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బొల్లం బాబ్జీ, సూరకాసుల గోవిందు, శీరం నర్సింహమూర్తి, యలమంచిలి తాతబాబు, అల్లు రమణ, గొర్ల బాబూరావు, ఎరిపల్లి ముసలియ్యలు ఉన్నారు.

# బచ్చుల రాజుకు సత్కారం

నక్కపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



మండలంలోని ఉద్దండపురం ఎంపిటిసి బచ్చుల రాజు పుట్టిన రోజు కార్యక్రమాన్ని ఆ పార్టీ శ్రేణులు, అభిమానులు నిర్వహించారు. వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి, లొడగట చంద్రరావుల ఆధ్వర్యంలో రజును సత్కరించి పుట్టిన రోజు కేక్‌ను కట్ చేశారు. పార్టీ కోసం కష్టపడి పని చేయాలని బచ్చుల రాజుకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా పార్టీ శ్రేణులు యలమంచిలి తాతబాబు, సూరకాసుల గోవిందు, అల్లు రమణ, కురందాసు నానాజీ, ఎరిపల్లి ముసలయ్య, కర్రి చిన్నబ్బాయిలతో పాటు మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీలు ఉన్నారు.

# పట్టుబడిన ఆవులు... గోసాలకు తరలింపు

నక్కపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు కాగిత టోల్‌ప్లాజా వద్ద అక్రమంగా తరలిస్తున్న ఆవుల వ్యాన్‌ను స్థానిక పోలీసులకు పట్టుబడింది. విజయనగరం నుంచి రాజమండ్రి వైపు 17 ఆవులతో కేరళా వైపు తీసుకువెళుతుండగా ఎస్ఐ శిరీషా టోల్‌ప్లాజా వద్ద వాహనాలు సోమవారం సాయంత్రం తనిఖీ చేస్తుండగా ఈ వ్యాన్‌ను గుర్తించారు. ఎస్ఐ శిరీషా డ్రైవర్ శివశంకర్‌ను అదుపులోకి తీసుకుని విచారించిన అనంతరం విశాఖలోని గోశాలకు తరలించారు. నిర్వాహకులపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

**మద్యం పట్టివేత...**

మండలంలోని గొడిచెర్ల ఉద్ధండపురం ప్రాంతాల్లో పలుషాపుల్లో తనిఖీలు చేయగా కె.సత్తిబాబు అనే వ్యక్తి అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు పట్టుబడ్డాడని సోమవారం ఎస్ఐ శిరీషా తెలిపారు.సత్తిబాబు వద్ద పట్టుబడిన 16 మద్యం సీసాలు స్వాధీన పర్చుకుని కేసు నమోదు చేశామని చెప్పారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానం ఏర్పాటు

పీఎం పాలెం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలోని విద్యుత్ వినియోగదారుల విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఎదురయ్యే సేవా లోపాలను సత్వరం పరిష్కరించి త్వరితగతిన న్యాయం చేకూర్చటానికి భారత విద్యుత్ చట్టం 2003 ప్రకారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానం (సిజిఆర్ఎఫ్) తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ నందు జనవరి 2005న ఏర్పాటు చేశారు. ఈ న్యాయస్థానం నందు ఒక ఛైర్పర్సన్ (విశ్రాంత జిల్లా న్యాయమూర్తి), ముగ్గురు సభ్యులు పాల్గొన్నారు. మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ పంపిణీ సంస్థ అందించవలసిన సేవలకు ప్రతి ఒక్కదానికి నిర్ణీత కాల పరిమితిని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపిఇ ఆర్సి) వారి నియమావళి (రెగ్యులేషన్) 7/2004 లో పొందుపరిచి అమలు చేయవలసినదిగా ఆదేశాలు జారీ చేశారు. అందుకు విరుద్ధముగా సంస్థ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి అవలంభించిన సందర్భాలలో వినియోగదారులు తమ తమ సమస్యలను న్యాయస్థానం దృష్టికి తీసుకొనివచ్చి పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ తమ సమస్యలను ముందుగా తమ ప్రాంత పరిధిలోని విద్యుత్ కార్యాలయం నందు గల అసిస్టెంట్ ఇంజనీరు స్థాయి గల సిబ్బందిని సంప్రదించవలసివుంటుంది. అలాగే 1912 టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేసి ఫిర్యాదును నమోదుచేయాలి. అలా చేసిన తరువాత పంపిణీ సంస్థ సిబ్బంది నిర్లక్ష్యం వహించి వినియోగదారులను ఇబ్బంది కల్గించే విధంగా, సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేసినపుడు ఈ న్యాయస్థానంను సంప్రదించవలెనని తెలిపారు. ఛైర్పర్సన్ డా.బి.సత్యనారాయణ, సభ్యులు (ఆర్థిక) ఎస్.హారిబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ జోన్-3 విశాఖపట్నం పోలాకి శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ మధురవాడ ఏడిఈ కిరణ్ కుమార్, ఏఈఈ రామమూర్తి, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారికి జరిమాన

మాధవధార, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

గత పది రోజులుగా కంచరపాలెం, ఎయిర్పోర్ట్ ఏరియాలలో త్రాగి వాహనాలు నడుపుతున్న 48 మందిపై కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝళిపించారు. కంచరపాలెంలోని ముఖ్య కూడళ్ళు కంచరపాలెం మెట్టు, ఊర్వశి జంక్షన్, ఎన్ఏడి కూడలి, బిర్లా జంక్షన్, ఎన్ఎస్టీఎల్ మొదలగు ఏరియాలలో కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ళ అప్పారావు ఆధ్వర్యంలో ఎస్సైలు వాసుదేవరావు, పాపారావు, ఉల హోక్ లు ప్రత్యేక బృందలుగా వాహనాల తనిఖీ చేపట్టి త్రాగి వాహనాలు నడుపుతున్న 48 మందిని పట్టుకొని వారి వాహనాలు సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేయడమైనది వారిలో 27 మందిని విశాఖపట్నం 6వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ డి.రాణి రత్నకుమారి ముందు హాజరు పరచగా వారికి రూ.33 వేలు జరిమానగా విధించడం జరిగినది. తాగి వాహనాలు నడుపుట నేరమని అలాంటి వారిని వాహనాల తనిఖీ ద్వారా పట్టుకొంటున్నామని, తదుపరి యాక్సిడెంట్లు జరగకుండా వారిని పట్టుకుని వాహనాలను సీజ్ చేసి కోర్టులో పెట్టడం జరుగుతుందని త్రాగి వాహనాలు నడవడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని కావున వాహనదారులు త్రాగి వాహనాలు నడవరాదని అట్లు నడిపిన వారిని పట్టుకొనుటకై కంచరపాలెం ఎయిర్పోర్ట్ ఏరియాలలో వివిధ ప్రదేశాలలో, వివిధ సమయాలలో సర్ప్రైజ్గా వాహనాల తనిఖీ చేపడుతున్నామని త్రాగి వాహనాలు నడుపుతున్న వారిని పట్టుకుంటున్నామని సిఐ మళ్ల అప్పారావు తెలిపారు.

## అప్రకటిత విద్యుత్ చార్జీలపై టిడిపి ధర్నా.. గొలుగొండ సబ్ స్టేషన్ ఎదుట నిరసన

గొలుగొండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



అన్ని పెంచుకుంటూ పోవడం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అలవాటుగా మారిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశానుసారం అప్రకటిత విద్యుత్ ఛార్జీలపై తెలుగుదేశం పార్టీ నిరసన కార్యక్రమం మండల కేంద్రంలో చేపట్టారు. జోగంపేట కోడలి నుండి గొలుగొండ విద్యుత్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి సబ్ స్టేషన్ ఎదురుగా పెంచిన విద్యుత్తు చార్జీలు తగ్గించాలంటూ నినాదాలు చేశారు. అడిగర్ల అప్పలనాయుడు మాట్లాడుతూ వైసిపీ ప్రభుత్వం వచ్చినప్పుడు నుండి ప్రజల పైన మూడుసార్లు విద్యుత్ ఛార్జీ భారం మోపారు అన్నారు. బాదుడే బాదుడే అన్న చందంగా రాష్ట్ర ప్రభుత్వం పెంచుకుంటూ పోతుందన్నారు. రాబోయే రోజుల్లో ఈ ముఖ్యమంత్రి ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. అనంతరం విద్యుత్ శాఖలో ఉన్న అధికారులకు వినతిపత్రం అందజేశారు. కొల్లి సత్యనారాయణ, సర్పంచ్ లు ఆదెపు రెడ్డి గోవిల క్రిష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్రి నాయుడు, ఉపాధ్యక్షులు గెడ్డం ఆనంద్, మండల పార్టీ మాజీ యూత్ అధ్యక్షులు కొల్లి రామకృష్ణ, మాజీ ఎంపిటీసీ చింతల నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎక్స్ సర్పంచ్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## గూడెంలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం

### సంక్షేమాభివృద్ధి సీఎం జగన్తోనే సాధ్యం : అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



మండలంలో గూడెం గ్రామంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయిన కుమారి అధ్యక్షతన జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలు నిర్వహించారు ప్రభుత్వం అందిస్తున్నటువంటి అనేక పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి సీఎం జగన్తోనే సాధ్యపడుతుందని దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బడుగు బలహీన వర్గాల వారికి అనేక రకాలుగా లబ్ది చేకూరే సంక్షేమ మందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రమని అన్నారు. ప్రతి ఒక్క లబ్దిదారుడికి అన్ని సంక్షేమ పథకాలు అందేలాగా వైసిపి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సప్పర్ల ఆనంద్, లోత దేముడు, ఎంపిటిసి పసుపులేటి నాగమణి దేవరపల్లి ఎంపీటీసీ కృష్ణమూర్తి, వైసిపి సీనియర్ నాయకులు వంతల అరుణ్ కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన కరెంటు చార్జీలను వెంటనే తగ్గించాలి

### మధ్యతరగతి ప్రజలకు న్యాయం చేయాలి

### -జీకేవీధి విద్యుత్ సబ్ స్టేషన్లో ప్లకార్డులతో నిరసన తెలిపిన టిడిపి నాయకులు

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



మండలంలో తెలుగుదేశం పార్టీ పెద్దల ఆదేశాల మేరకు విద్యుత్ చార్జీల పెంపును ప్రభుత్వం వెంటనే తగ్గించాలని జీకేవీధి విద్యుత్ సబ్ స్టేషన్లో మండల అధ్యక్షుడు ముక్కల రమేష్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబాలకు కరెంటు చార్జీలు తీవ్ర భారమవుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మధ్యతరగతి కుటుంబాల ఆర్థికపరిస్థితిని ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పెంచిన కరెంటు చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వ హయాంలో నిత్యావసర సరుకుల ధరలు కొండెక్కి భగ్గుమంటుంటే సామాన్య ప్రజల జీవనం ఎలా ముందుకు సాగుతుందో ప్రభుత్వాలు ఆలోచన చేయాలని గత ప్రభుత్వాలతో పోల్చుకుంటే 50 శాతానికి పైగా నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని ధరల పెంపుకు కారణం వైఎస్సీపి ప్రభుత్వమేనని మండిపడ్డారు. సామాన్య ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా కరెంటు చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు తక్షణమే తగ్గించకుంటే నిరసన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కలి మహేష్, అరకు ప్రతినిధి రామకృష్ణ, టిడిపి మాజీ జెడ్పిటిసి సలిని కృష్ణ, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు గుంట బుజ్జిబాబు, మండల క్లస్టర్ ఇన్చార్జ్ పాండురాజు, యూనిట్ ఇన్చార్జ్ రంగారావు, శ్రీరాములు పాల్గొన్నారు.

## విజయవంతంగా కొనసాగుతున్న జగనన్న నీవే మా భవిష్యత్ కార్యక్రమం : ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభమైన జగనన్న నీవే మా భవిష్యత్ కార్యక్రమం నర్సీపట్నం నియోజకవర్గంలో విజయవంతంగా ఎమ్మెలే పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 234 మంది సచివాలయ కన్వీనర్లు 4వేలకు పైగా గృహసారథులు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడన్నారు. ప్రతీ ఇంటికి వెళ్లి 15 నుంచి 20నిమిషాల వరకు మాట్లాడటం జరుగుతుందన్నారు. ప్రతీ ఇంటి వద్ద విశేష స్పందన వస్తుందన్నారు. జగన్ పరిపాలన విధానం బాగుందని, మరో 30సంవత్సరాల పాటు జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నారన్నారు. ఈ 14 రోజుల పాటు ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతుందని తెలిపారు. నర్సీపట్నం రోడ్డు విస్తరణకు రూ.16కోట్లు మంజూరు చేయడం జరిగిందని, త్వరలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమౌతాయన్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య తీరుతుందన్నారు.

## ఆనందపురం పాస్టర్స్ ఫెలోషిప్ నూతన ఎన్నిక

ఆనందపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



ఆనందపురం పూల మార్కెట్ వద్ద గల దేవిడ్రాజు చర్చ్ నందు ఆనందపురం పాస్టర్ల ఫెలోషిప్ నూతన కార్య వర్గం ఎన్నిక నిర్వహించారు. సంఘ ముఖ్య సలహా దారులు రెవ.జి.ఎస్.ప్రశాంత్ కుమార్, డా.జంగం జోషి, రెవ.ఎస్.వి.పిడి.ప్రభాకర్లు అధ్యక్షత వహించి నూతన కమిటిలో గౌరవ అధ్యక్షులుగా ఎం.అబ్రహం, అధ్యక్షులుగా ఆర్.ప్రభుదాస్, ఉపా, అధ్య. పి.శాంతిరాజు, కార్యదర్శిగా వి.ఆనందరావు, సహకార్య. బొత్స డేవిడ్, కోశాధికారిగా, పి.హనోక్, ప్రవీణ్ కుమార్లను ఎన్నికి చేశారు. కార్యవర్గ సభ్యులుగా, గ్లోరీ పుష్ప, మినీ గ్లోరీ, ఎస్.పాల్, పీటర్లు ఎన్నికయ్యారు. ఎన్నిక నిర్వాహకులు మాట్లాడుతూ ఈ పదవి కాలం నేటి నుంచి రెండు సంవత్సరాలు ఉంటుందని, సంఘం విధి విధానాలను నూతన కార్యవర్గానికి తెలిపారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేసి ప్రార్థనతో ముగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఐజక్, బి ప్రసాద్, బొగత డేవిడ్, శ్యాంబాబు గిద్యోన్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో వ్యాపారస్తులకు టౌన్ పోలీసుల అవగాహన కార్యక్రమం

నర్సీపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

నర్సీపట్నంలో వ్యాపారస్తులు తమ ఉత్పత్తులను రోడ్డు మీద పెట్టి ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో టౌన్ సిఐ నమ్మి గణేష్ ఆధ్వర్యంలో పోలీసులు వారికి చెక్ పెట్టారు. సోమవారం సాయంత్రం సీఐతో కలిసి టౌన్ ఎస్సైలు గోవిందరావు, ధనుంజయ నాయుడు వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. గతంలో ఎన్ని సార్లు చెప్పినప్పటికీ తీరుమారని వ్యాపారస్తులకు హెచ్చరికలు జారీ చేశారు. ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని కోరారు.

## కూనవరం మండలంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విస్తృత పర్యటన



కూనవరం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

కూనవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 10 అంగన్వాడీ భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ప్రపోజల్స్ పంపమని ప్రాజెక్టు డైరెక్టర్ను ఆదేశించారు. కూనవరం మండలంలో సోమవారం రోజున ఆయన మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా స్థానిక రేషన్ దుకాణాన్ని సందర్శించి, తనిఖీ నిర్వహించారు. అనంతరం బెస్త బజారులో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ గర్భిణులు, బాలింతలకు అందుతున్న పోషకాహా రాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గర్భిణీ స్త్రీలకు ఎక్కువ మోతాదులో ఐదు రకాల పోషకాహారాలను ప్రభుత్వం అందిస్తుందని, గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. తర్వాత మండలంలోని కస్తూరిబా పాఠశాలను, ఏపీ ఆర్ఎస్ గురుకుల పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థులతో వారికి అందుతున్న ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న చికెన్ మోతాదు పెంచాలని, ప్రతిరోజు మెనూ సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్య లక్ష్మి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని విమల, ఐటిడిఏ ఏపీవో సుజాత, స్థానిక తహశీల్దార్ అనసూయ, ఎంఈఓ బాలరాజు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఒన్.ర్యాంకు -ఒన్.పే-2

## సవరణ చేయాలని వీర సైనిక ప్రతినిధుల డిమాండ్

భీమునిపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



గుడివాడ శ్రీ హనుమాన్ జంక్షన్ సమీపంలో సోమవారం ఉత్తరాంధ్ర అఖిలపక్ష వీర సైనిక ప్రతినిధులచే జరిపిన సమావేశంలో ఒ.ఆర్.ఒ.పి-2 విషయంలో జరిగిన అన్యాయం ఏ.పి హక్కుల పోరాట సమితి వైస్ ప్రెసిడెంట్ ఎస్.ఎన్ మూర్తి క్షుణ్ణంగా వివరించారనీ ఇక జాయింట్ సెక్రటరీగా జి.అనంత రావుని, వీర సైనికులు సమస్యలపై డైనామిక్గా పనిచేస్తున్న మల్లేడ చంద్ర శేఖరరావు, జీరు లక్ష్మణ రెడ్డి లను ఉత్తరాంధ్ర వైస్ ప్రెసిడెంట్స్ గాను భీమిలి శ్రీ చైతన్య మాజీ సైనికులు అసోషియేషన్ మాజీ సెక్రటరీ చెట్ల రమణా రెడ్డి సోదరుడు చెట్ల ఈశ్వరరెడ్డి, ఎన్.గోవిందరాజులను సహాయ కార్యదర్శుల గాను తీసుకొన్నామని, త్వరలో రాష్ట్ర హక్కులు పోరాట సమితి అధ్యక్షులు ఉడిమూడి రాజు, జనరల్ సెక్రటరీ కుచ్చులపాటి కుమార్ ఆదేశాలు మేఅకు విజయనగరం, విశాఖ జిల్లాలు కలెక్టర్ ఆఫీసులకి వెళ్లే తేదీనూ ప్రకటిస్తామని, యుద్ధంలో ముందుండి పోరాడుతున్న వీర సైనికులకు ఎమ్.ఎస్.పి ఆఫీసర్స్ తో సమానంగా ఇస్తామని ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్రమోడి మాట నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ మాజీ వీర సైనికులు అఖిలపక్ష ఆర్గనైజర్ సెక్రటరీ చిల్ల వెంకటరెడ్డి తెలిపారు. ఉత్తరాంధ్ర నాయకులు ఎస్.మంగబాబు, రవిశేఖర్, వెంకట రమణ, వెంకట అప్పారావు, సూరిబాబు, ఈశ్వర్రావు, కనకరాజు, నరసింహం, సూరిబాబు, రమణ, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభం సబ్ స్టేషన్ వద్ద టిడిపి పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా



పద్మనాభం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద పద్మ నాభ మండల టిడిపి అధ్యక్షులు కోరాడ రమణ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు భారీ ఎత్తున ధర్నా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో దగా చేస్తూ రైతులను మోసం చేస్తూ విద్యుత్ బాదుడు మొదలు పెట్టారని సుమారు పది లక్షల ఎకరాల కబ్జాకే స్మార్ట్ మీటర్ల ఎంఓయూలు కుదుర్చుకొని సుమారు రూ.57,000 కోట్లు, పొలాల్లో ఉన్న రైతులు మోటార్లకు మీటర్లు రైతులు మెడలకు ఉరి తాళ్ళను వారికి తెలియకుండా వేస్తున్నారని టిడిపి శ్రేణులు విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. టారీఫ్లు కుదింపు, స్లాబులు మార్పు, ఫిక్స్ చార్జీలు, అదనపు సార్జీల పేరుతో ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి బాదుడే బాదుడు చేశారని టిడిపి శ్రేణులు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోరాడ రమణ, ప్రధాన కార్యదర్శి ఆవాల గంగరాజు, పాంద్రంగి అప్పలనాయుడు, కెల్లా సురేష్, మాజీ జడ్పీటీసీ దామోదర్రావు, స్థానిక మాజీ సర్పంచ్ రామసింగి సన్యాసిరావు పద్మనాభం ఎంపీటీసీ కే లక్ష్మి, ఎర్రి నాయుడు, వెంకటాపురం సర్పంచ్ రమణ, భవాని, టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు లీలావతి, పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి... మరోకరి పరిస్థితి విషమం

నర్సీపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

నర్సీపట్నం నుంచి విశాఖపట్నం వెళ్లే ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. సోమవారం నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని సుబ్బారాయుడుపాలెం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. ఎదురుగా వస్తున్న లారీని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మరో ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగ్రాతులను నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతి చెందిన వ్యక్తి చింతపల్లికి చెందిన కంచే గణపతి (29)గా గుర్తించారు. మరో ఇద్దరు చింతపల్లి మండలం, మల్లవరం గ్రామానికి చెందిన వంతల చల్లమ్మ(20) వంతల కిరణ్(21)ని వెంటనే నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. వంతల కిరణ్ చికిత్స పొందుతు మరణించగా, చల్లమ్మ పరిస్థితి విషమంగా వుండటంతో విశాఖ కే.జీ.హెచ్కి రిఫర్ చేసినట్టు డాక్టర్లు తెలిపారు. ఈ సంఘటన తెలుసుకున్న మృతిని బంధువులు ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనతో మల్లవరంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## పాడేరు ఐటిడిఏకు ఐఎస్ఓ ఉత్తమ పురస్కారం

పాడేరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త




ఐటిడిఏకు ఐఎస్ఓ 9001 : 2015 ఉత్తమ పురస్కారం లభించింది. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలక్రిష్ణ సోమవారం కలెక్టర్ ఛాంబర్లో ఐఎస్ఓ సర్టిఫికేట్ను సంస్థ ఎం.డి. శివయ్య చేతుల మీదగా స్వీకరించారు. కార్యాలయం నిర్వహణలో నాణ్యతలు పాటించడం, గిరిజనాభివృద్ధి, ఉత్తమ వైద్య సేవలు, విద్యా ప్రమాణాలు, మెరుగైన జీవనోపాధులు కల్పన, గృహ నిర్మాణాలు, విద్యుద్దీకరణ, తాగునీటి సౌకర్యాల కల్పన వంటి రంగాలలో పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి సంతృప్తి చెందన తరువాత హెచ్వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఐఎస్ఓ సర్టిఫికేషన్ జారీ చేసిందనీ గతంలో గిరిజన సహకారం సంస్థ, గిరిజన సంక్షేమశాఖకు ఐఎస్ఓ సర్టిఫికేషన్ జారీ చేశామని ఐఎస్ఓ ఎం.డి. శివయ్య తెలిపారు. రెండు తెలుగు రాష్టాలలో పాడేరు ఐటిడిఏకు ఐఎస్ఓ సర్టిఫికేట్ లభించిందన్నారు. అన్ని రకాల నాణ్యతా ప్రమాణాలు ఆడిట్ చేసిన తరువాత ఐఎస్ఓ సర్టిఫికేట్ ఇస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వివిఎస్ ప్రభాకర రావు, ఎం.వేంకటేశ్వర రావు, గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ఇఇ, డి.వి.ఆర్.ఎం.రాజు, పరిపాలనా ధికారి హేమలత, డిఇఇ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న శాశ్వత భూ హక్కు -భూ రక్షకు ప్రాధాన్యత

### డి-ఫారం పట్టాలు పంపిణీకి రెవెన్యూ అధికారులు సన్నద్ధం -డి-పట్టాల కోసం గిరిజన రైతులు విఆర్ఓలను తహశీల్దారులను సంప్రదించాలి :జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం

పాడేరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రీ సర్వే లక్షాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. డి ఫారం పట్టాలు పంపిణీ, భూముల రీ సర్వే, పివిటిజి ఓటర్ల నమోదు ప్రక్రియపై అధికారులతో కలెక్టర్ కార్యాలయం నుండి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు డి-ఫారం పట్టాలు పంపిణీకి రెవెన్యూ అధికారులు సన్నద్ధం కావాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ఎస్పైన్ మెంట్ కమిటీ ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఏ సమయంలోనైనా ఎస్పైన్మెంట్ కమిటీ సమా వేశం జరగవచ్చని చెప్పారు. ఎస్పైన్మెంట్ కమిటీ వేసే ప్రశ్నలకు తహశీల్దారులు సమాధానాలు చెప్ప వలసి ఉంటుందన్నారు. గిరిజన రైతులు డి ఫారం పట్టాల కోసం విఆర్ఓలను, తహశీల్దారులను సంప్ర దించాలని సూచించారు. గిరిజన రైతులకు మాత్రమే డి-ఫారం పట్టాలు అందించడానికి భూములు గుర్తించాలన్నారు. డి ఫారం పట్టా భూములు వెబ్ ల్యాండ్లో నమోదు చేస్తే రైతు భరోసా, పంటల రాయితీలు పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. రీ సర్వేలో సబ్ డివిజన్ పెండింగ్ ఉండ కూడదన్నారు. వచ్చే నెల 10వతేదీ నాటికి మ్యుటేషన్ పూర్తి చేయాలని సూచించారు. ఫారం 7 పత్రా లను ఎంపిడి ఓల నుండి సేకరించి వచ్చే 10 రోజుల్లో స్థానిక ప్రజా ప్రతి నిధులతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. అర్హులైన ప్రతీ పివిటిజికి ఓటరు గుర్తింపు కార్డు ఉండాలని చెప్పారు. పివిటిజి ఓటరు నమోదు పక్కాగా జరగాలన్నారు. ఆదాయ ధృవీకరణ పత్రాలు, అడంగల్ పత్రాలు, ఫ్యామిలీ సర్టిఫికేట్ల జారీ వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, డిఆర్ఓ పి.అంబేద్కర్, ల్యాండ్ సర్వే సహాయ సంచాలకులు వై.మోహన రావు, 22 మండలాల తహశీల్దారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద తెదేపా నిరసన



యలమంచిలి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణ, రూరల్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పెంచిన విద్యుత్ ఛార్జీలపై పార్టీ కార్యాలయం నుంచి బయలుదేరి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారం చేపట్టి నుంచి పేద ప్రజలపై ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి పేద ప్రజలపై భారం మోపుతూ ఒకపక్క సంక్షేమం పేరు చెబుతూ మరోపక్క ధరలు చార్జీలు పన్నులు టాక్సు ఇలా అనేక విధాలుగా పేద ప్రజల నుండి వసూలు చేస్తూ ప్రజల్ని సంక్షేమం పేరుతో అడ్డగోలుగా దోచేస్తుందని ఈ ప్రభుత్వం చెప్పే మాటలకు చేసే పనులకు చాలా వ్యత్యాసం ఉందని ఈ ప్రభుత్వానికి నిజంగానే పేదల పట్ల చిత్త శుద్ధి ఉంటే పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి పేద ప్రజలకు తక్కువ చార్జీలతో నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం జరిగేదని అలాంటి సంస్కరణలను ఈ ప్రభుత్వం పూర్తిగా తుంగలో తొక్కి పేద ప్రజల నడ్డి విరుస్తుందని ప్రజలందరూ ఈ విషయాలు గమనించి ఈ ప్రభుత్వం దిగిపోయే వరకు పోరాడి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చేలా కృషి చేయాలని ప్రతి ఒక్కరినీ కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ పార్టీ అధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి కె విజయ్ బాబు, కార్యనిర్వాహ కార్యదర్శి ఆర్ఎస్ నాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి కాంద్రకోట చిరంజీవి, తెలుగు రైతు అధ్యక్షులు కొటార్ సాంబశివరావు, టౌన్ సెక్రెటరీ ఆడారి రమణ బాబు కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ ఐటిడిపిలు పెయ్యల రామకృష్ణ రాజన వెంకీ నాయుడు, క్లస్టర్ ఇన్చార్జ్ బోద్దపు శ్రీనివాసరావు, గొర్లి బాబురావు, కరణం రవి, ఊడి రామకృష్ణ, పందూరి శీను, ఎల్లపు శ్రీను, సాగర్ హుస్సేన్, పిల్ల అదిబాబు, బిశెట్టి చిన్నారావు, బి నాగేశ్వరరావు, ఓమ్మి తాతాజీ, తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ డ్రోన్ పైలెట్ అభ్యర్థి ఎంపిక

యలమంచిలి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



వ్యవసాయ యాంత్రీకరణ సేవా పథకం కింద యలమంచిలి మండలంలో కిసాన్ డ్రోన్ పైలెట్ శిక్షణకు అభ్యర్థి ఎంపిక జరుగుతుందని ఈ శిక్షణకు ఎంపిక ఆయన అభ్యర్థి రైతు కుటుంబానికి చెందిన వాడై భూమి కలిగి ఉండాలని అభ్యర్థి వ్యవసాయం డిగ్రీ లేదా అగ్రికల్చర్ ఇంజనీరింగ్ లేదా వ్యవసాయ డిప్లమో లేదా ఇంజనీరింగ్ డిప్లమో కలిగి ఉండాలని శిక్షణ అనంతరం ఆర్.బి.కె సిహెచ్సితో మూడు సంవత్సరాల కాలం పాటు ఒప్పందం ఉండాలని శిక్షణాకాలంలో ఎటువంటి డబ్బు చెల్లించిన అవసరం లేదని శిక్షణ అనంతరం వ్యవసాయ సేవా పథకంలో రాయితీ మీద డ్రోన్ సరఫరా చేయడం జరుగుతుందని ఆసక్తి కలిగి ఉన్నవారు మండల వ్యవసాయ అధికారిని సంప్రదించవలసిందిగా ఎంఏఓ ఉమాదేవి తెలిపారు.

## పెరిగిన విద్యుత్ ఛార్జీలు భారాన్ని నిరసిస్తూ తెదేపా ఆధ్వర్యంలో ర్యాలీ



యలమంచిలి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాలనుసారం వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ ఛార్జీలు భారాన్ని నిరసిస్తూ యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రాంబిల్లి మండలం పార్టీ అధ్యక్షులు వసంతవాడ వెంకటేశ్వరరావు దిన్ బాబు ఆధ్వర్యంలో రాంబిల్లి విద్యుత్ సబ్స్టేషన్ వద్దకు టిడిపి నాయకులు ర్యాలీగా వెళ్లి విద్యుత్ స్టేషన్ ముందర నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో దినబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఇప్పటివరకు ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి 57 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేసిందని పెంచిన విద్యుత్ ఛార్జీలు తక్షణం ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జ్ సిహెచ్ సత్యనారాయణ యూనిట్ ఇన్చార్జిలు చిట్టిబాబు నాగేష్ రవి ఆదిరెడ్డి తెలుగు యువత అధ్యక్షులు అజయ్ మాజీ ఎంపీటీసీ దేవుడు ఆనంద్ వేమగిరి రాము మంచా లచ్చిబాబు నూకరాజు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు వర్గాల మధ్య ఘర్షణ... పలువురికి గాయాలు

యలమంచిలి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో రామారాయుడుపాలెం గ్రామం ప్రశాంత వాతావరణంలో ప్రజలు నివసించేవారు. ఒక్కసారిగా ఆదివారం రాత్రి ఒక వర్గం మరొక వర్గం ఇంటిపై దాడి చేయడంతో ఆ గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఆదివారం రాత్రి కొత్తగా నిర్మాణం చేయాలనుకుంటున్న రామాలయం సంబంధించిన చందాలు విషయాలపై గ్రామ పెద్దలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఒకరి మీద ఒకరు పరస్పర దూషణలు చేసుకున్నారు. అనంతరం రాత్రి సమయంలో ఒక వర్గం వారు బెజవాడ వెంకటరమణ ఇంటిపై దాడి చేసి భయభ్రాంతులకు గురిచేశారు. కుటుంబ సభ్యులందరూ ఇంటిలో ఉండి తలుపులకు లోపల నుండి గడియలు వేయడంతో ఇంటి ముందర పక్కన ఉన్న సామాన్లను ధ్వంసం చేసి వెళ్లిపోయినట్లు ఈ దాడిని ఆపడానికి వచ్చిన పలువురిపై ఇష్టం వచ్చినట్లు దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ దాడిలో పలువురు గాయపడ్డారని ఇద్దరినీ అనకాపల్లి ఆసుపత్రికి తరలించిగా మెరుగైన వైద్యం కోసం కేజిహెచ్కు తరలించినట్లు సమాచారం దీనిపై రూరల్ ఎస్సై సన్నీబాబుని వివరాలు అడగగా వర్గాలు దాడులు చేసుకున్న మాట వాస్తవమేనని ఒకరి మీద ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణం కలిగిన రామారాయుడుపాలెంలో ప్రజలు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం చాలా దురదృష్టకరమని పల్లెటూరు వాతావరణం ప్రశాంత వాతావరణమని పోలీస్ అధికారులు తక్షణం ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ప్రజలపై భారం మోపడం దారుణం : టిడిపి నేత వైబోయిన

నక్కపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలపై ఎటువంటి భారాలు మాపమని చెప్పి అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే పేద ప్రజలపై భారం మోపుతూ వస్తుందని, ఇది దారుణమని మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైపోయిన వెంకట రమణ సోమవారం అన్నారు. ప్రధానంగా విద్యుత్ చార్జీలను దారుణంగా పెంచనున్నదని ఇదే జరిగితే టిడిపి ఉద్యమం చేపడతామని అన్నారు. అధికారంలో ఉంటే ఒక మాట లేకపోతే మరో మాట ఈ విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ప్రజలు గ్రహిస్తున్నారని అన్నారు. 2024లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వస్తే గాని ప్రజలకు కష్టాలు పోయి సంతోషం కలుగుతుందని రమణ అన్నారు.

## నేడు లింగాపురంలో ఎమ్మెల్యే పర్యటన

కోటవురట్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

కోటవురట్ల మండలం, లింగాపురం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం పాయకరావుపేట నియోజక వర్గ శాసనసభ్యులు గొల్ల బాబూరావు జగనన్నే మా భవిష్యత్తు -మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని టీడీపీ నిరసన

నర్సీపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా నర్సీపట్నంలో సోమవారం టీడీపీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా చేపట్టి నినాదాలు చేశారు. తక్షణమే పెంచిన చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సుకల రమణమ్మ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెరిగిన అన్ని రకాల ధరలతో బెంబేలెత్తిపోతుంటే ఇప్పుడు విద్యుత్ బాదుడుతో పేదల రక్తాన్ని పిలుస్తున్నారని ఎద్దేవా చేశారు. మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల కాలంలో సీఎం జగన్ బాదుడే బాదుడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ టిడిపి ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ, కౌన్సిలర్లు ధనిమిరెడ్డి మధు, శ్రీకాంత్, కోటవురట్ల సీనియర్ నాయకులు కాశీనాయుడు, మాజీ కౌన్సిలర్ పైల గోవిందరావు, రుత్తల కృష్ణ, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగస్ఫూర్తికి వ్యతిరేకంగా చేసిన అసెంబ్లీ తీర్మానం రద్దుచేయాలి

### గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కోడా సింహాద్రి

పాడేరు, ఏప్రిల్ 10,ప్రభాతవార్త

విశాఖ ఆంధ్రయూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో గల డా.వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్రశాఖ అధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పి పవన్ కుమార్ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. జాతీయ కార్య వర్గంతో పాటుగా అన్ని జిల్లాల నుంచి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కోడా సింహాద్రి మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా, పారిశ్రామిక వేత్తలు ఉంటూ ఉన్నతమైన స్థితిలో ఉండి బి సి - ఏ కేటగిరీలో ఉండి రిజర్వేషన్ పొందుతున్న బోయ వాల్మికి సామాజిక వర్గం అలాగే ఒడియబ్రహ్మన్లో ఉన్న బేంతొ ఓరియాలను ఎస్టి జాబితాలో చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం గత నెల 24న చేసిన అసెంబ్లీ తీర్మానం రాజ్యంగ విరుద్ధం అని ఉద్ఘాటించారు. కావున వెంటనే ప్రభుత్వం ఆ తీర్మానాన్ని రద్దుచేయాలని ఆదివాసీలు అందరూ ముక్తకంఠంతో చేసిన అసెంబ్లీ తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నారని కోడా సింహాద్రి వ్యక్తం చేశారు. సంఘం ప్రతినిధులు గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, జిల్లామాజీ అధ్యక్షులు కోడా సింహాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బారి గురుదొర లోచలి రామకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు పాంగినందు అరకు మండల ప్రతినిధులు డి రాజు గొల్లూరి మహాదేవ్ చంద్రశేఖర్, స్వామి, వికాస్, యువి గిరి పాల్గొన్నారు.





# మే 3న భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన

- ఉత్తరాంధ్ర ప్రజల కల త్వరలో నెరవేరుస్తాం - రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్ - విమానాశ్రయ భూములను పరిశీలించిన మంత్రి

**భోగాపురం, ఏప్రిల్ 10 (ప్రభాత వార్త) :** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి మే 3వ తేదీన శంకుస్థాపన చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన రెడ్డి నిర్ణయించారని, రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, మౌలిక వసతుల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడించారు. ఈ విమానాశ్రయ నిర్మాణం ద్వారా ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుందని పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణానికి సేకరించిన భూములను మంత్రి అమర్‌నాథ్ సోమవారం సందర్శించారు. ట్రంపెట్ రహదారి నిర్మాణం జరిగే ప్రదేశాన్ని, ముఖ్యమంత్రి నిర్వహించే భారీ బహిరంగ సభ ప్రదేశాలను ఆయన పరిశీలించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలెవన్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో, అంతకుముందు సన్‌రే రిసార్ట్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు జరిగిన భూసేకరణ ప్రక్రియను తెలుసుకున్నారు. శంకుస్థాపన, ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లపై అధికారులు, నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ మీడియాతో మాట్లాడుతూ భోగాపురం విమానాశ్రయ నిర్మాణాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా భావిస్తోందని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రజల సుదీర్ఘ స్వప్నం నెరవేరే రోజు ఆసన్నమయ్యిందన్నారు. శంకుస్థాపన జరిపేందుకు అవసరమైన అన్ని రకాల లాంఛనాలను పూర్తి చేశామని చెప్పారు. సుమారు 2,200 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమయ్యే ఈ ఎయిర్‌పోర్టుకు, ఇప్పటికే దాదాపు 2,195 ఎకరాల భూసేకరణ పూర్తి అయ్యిందని, మిగిలిన కొద్దిపాటి భూసేకరణ కూడా త్వరలో పూర్తి కానుందని తెలిపారు. ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పారు. శంకుస్థాపన అనంతరం 24 నుంచి 30 నెలల్లో విమానాశ్రయ నిర్మాణం పూర్తి అవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా భారీ భహిరంగ సభను నిర్వహించ నున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ పర్యటనలో జెడ్పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలెవన్, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ కె.వి.రెడ్డి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్‌డిఓ ఎం.వి.సూర్యకళ, తహశీల్దార్ కె.శ్రీనివాసరావు, ఎయిర్‌పోర్ట్ భూసేకరణ సమన్వయాధికారి అప్పలనాయుడు, జిఎంఆర్ సిఈఓ మన్మయ్, ప్రాజెక్టు మేనేజర్ రామరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
మంగళవారం, 11 ఏప్రిల్ 2023

## వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహించాలి

- నైపుణ్యం కలిగిన వారితో రైతులకు అవగాహన, ప్రత్యేక శిక్షణ
- వ్యవసాయ సలహా మండలి సమావేశంలో జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**విజయనగరం టౌన్, ఏప్రిల్10 (ప్రభాత వార్త) :** సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు మరింత చేరువ చేస్తూ డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహించాలని, తద్వారా లాభదాయక ఫలితాలు సాధించేలా తోడ్పాటు అందించాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. నైపుణ్యం కలిగిన వారితో ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో సోమవారం జరిగిన వ్యవసాయ సలహా మండలి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ ప్రణాళిక, నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై వ్యవసాయ అధికారులు వివరించగా వాటిపై స్పందించిన ఆయన రైతులకు ప్రయోజనం కల్పించేలా సాంకేతికతను చేరువ చేయాలని, వ్యవసాయాన్ని లాభాదాయకంగా మార్చి వారికి అండగా నిలవాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం రాయితీపై అందించే డ్రోన్ల ఆవశ్యకతను రైతులకు తెలియజేయాలని, మందుల పిచికారీ విధానంలో వాటి వినియోగాన్ని విడమరిచి చెప్పాలని పేర్కొన్నారు. షరామాములూగా కాకుండా విభిన్నంగా ఆలోచించాలని నూతన వంగడాలను ప్రవేశ పెట్టాలని సూచించారు. ఈ విషయంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ప్రకృతి వ్యవసాయానికి కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, సాగులో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత పెంచాలని, యంత్రసేవా సంఘాల సభ్యులను మరింత ప్రోత్సహించాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ గేదెల వెంకటేశ్వరరావు, సభ్యులు, డీసీఎంఎస్ ఛైర్‌పర్సన్ అవనాపు భావన, జిల్లా వ్యవసాయ అధికారి వి.టి.రామారావు పలు అంశాలపై చర్చించారు. సలహాలు, సూచనలు అందించారు. పశుసంవర్ధక శాఖ, ఉద్యానశాఖ, మత్స్య శాఖ, సివిల్ సప్లై, మార్కెటింగ్, మార్క్ ఫెడ్ తదితర శాఖల జిల్లా స్థాయి అధికారులు, వివిధ బ్యాంకుల నుంచి ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ సర్కార్‌లో బాబోయ్ విద్యుత్ బాదుడు

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జి. సంధ్యారాణి




**సాలూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** వైఎస్ఆర్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుంచి ఎనిమిదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సుమారు 57 వేల కోట్లు ప్రజలపై భారం వేసారని, అదిచాలక ఇప్పుడు విద్యుత్ కోతలతో ప్రజలు నరకయాతన పడుతున్నారని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు జి.సంధ్యారాణి జగన్ సర్కార్‌పై మండి పడ్డారు. సోమవారం ఉదయం పట్టణ ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఉన్న రహదారిపై సంధ్యారాణి ఆధ్వర్యంలో పెరిగిన కరెంట్ చార్జీలు, అప్రకటిత విద్యుత్ కోతలపై టిడిపి శ్రేణులతో కలిసి నిరసన చేపట్టి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు రైతులకు ఉచిత కరెంటు ఇచ్చి వ్యవసాయం చేసుకోమంటే ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో మోటార్‌కు మీటర్లు పెట్టి వారి దగ్గర ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో ఎస్టీ, ఎస్సీలకు కరెంట్ బిల్లు వచ్చేవి కాదని ఇప్పుడు వారికి కూడా వదలకుండా ప్రభుత్వం కరెంటు బిల్లులు వసూలు చేస్తున్న గిరిజన మంత్రులకు ఎమ్మెల్యేలకు చేత కాక ఏం చేయలేక మిన్నకుండి పోయారని విమర్శించారు. త్వరలోనే జగన్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి మస్టర్లో అవకతవకలు.. స్పందనలో ఫిర్యాదు



**దత్తిరాజేరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** మండలంలోని పెదకాద గ్రామంలో ఉపాధి పనులు మస్తర్లలో అవకతవకలు జరిగాయని వేతనదారులైన. దనాన రామునాయుడు, తుపాకుల అప్పల నాయుడు, సంగిరెడ్డి అప్పన్న, తుపాకుల రాజమ్మ, దనాల సోములు స్పందన కార్యక్రమంలో ఎంపీడీవోకి ఫిర్యాదు చేశారు. మా గ్రామంలో 2022 సంవత్సరంలో ఉపాధి పనులకు సంబంధించి.మేము ఆరువారాలకి పనిచేసినప్పటికీ మా పేరుమీద మస్తర్ వేసి డబ్బులు డ్రా చేశారని మాకైతే ఒక పైసా కూడా ముట్ట లేదని, కాబట్టి సంబంధిత అధికారులు ఆరువారాలుకు సంబంధించి రికార్డులను పరిశీలించి. మాకు డబ్బులు అందేలా న్యాయం చేయాలని వేతనదారులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ. నాయకులు పెద్దింటి మోహన్, వేతన దారులు పాల్గొన్నారు.

## సిహెచ్‌సిలకు మానిటరింగ్ అధికారులు నియామకం



**కురుపాం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** కోవిడ్‌ను ఎలా ఎదురుకోవాలని ముందుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ తెలిపారు. సోమవారం కురుపాం సీహెచ్‌సీ సందర్శించిన ఆయన మాట్లాడుతూ కోవిడ్ ఎదుర్కోవడానికి అవసరమైన ఆక్సిజన్, బెడ్స్ మొదలైన పరిశీలించారు. దేశంలో కోవిడ్ విజృంభిస్తున్న సందర్భంగా అన్ని సిహెచ్‌సీ లకు మానిటరింగ్ అధికారులు నియమించారని ఇందులో భాగంగా తనకు కురుపాం సీహెచ్‌సీ కోవిడ్ మోనిటరింగ్ అధికారిగా నియమించారని తెలిపారు. కోవిడ్‌ను ఎదుర్కోవడానికి ముందుగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పిఎంఎస్‌వై సందర్భంగా గర్భిణీలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎన్‌సియులో చిన్న పిల్లలకి అందుతున్న సేవలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శోభారాణి డాక్టర్ శ్రీధర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు కొత్త కలెక్టర్ నాగలక్ష్మి రాక



**విజయనగరంటౌన్, ఏప్రిల్ 10 (ప్రభాత వార్త) :** జిల్లాకు నూతన కలెక్టర్‌గా నియమితులైన నాగలక్ష్మి సెల్వరాజన్ మంగళవారం జిల్లాకు వస్తున్నారు. నూతన జిల్లా కలెక్టర్ మంగళవారం సాయంత్రం జిల్లాకు చేరుకొని ప్రస్తుత జిల్లా కలెక్టర్ సూర్యకుమారి వీడ్కోలు అభినందన కార్యక్రమంలో పాల్గొంటారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తారు.

పేద ప్రజలను నట్టేట ముంచడమే

## వైకాపా లక్ష్యంగా పెట్టుకుంది



**గుర్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేద ప్రజల నట్టేట ముంచడమే వైకాపా పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్ర బిసిసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసి నాయుడు, ఆపార్టీ మండల పార్టీ అధ్యక్షుడు చనమల్లు మహేష్ లు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ఆదినాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు పెరిగిన విద్యుత్ చార్జీలకు నిరసనగా సోమవారం మండల తెలుగుదేశం పార్టీ నాయకుల సమక్షంలో స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన వద్ద ధర్నా నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెరిగిన అన్ని రకాల ధరలతో బెంబేలెత్తిపోతుంటే ఇప్పుడు విద్యుత్ చార్జీల బాదుడుతో పేదల రక్తాన్ని పీల్చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ రాష్ట్రానికి ఇదేంకర్మ అని అన్నారు. నాలుగేళ్ల కాలంలో 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నెత్తిన 57 వేల కోట్ల రూపాయలు భారం మోపిందన్నారు. ఇలాంటి పరిస్థితుల నుండి విముక్తి కలగాలంటే సైకో పాలన పోయి. సైకిల్ పాలన రావాలని అప్పుడే అందరికీ మంచి జరుగుతుందని తెలిపారు. నేటి నుండే ప్రజలందరూ తేదేపాకు మద్దతుగా కష్టపడి పనిచేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు గొర్లె రామునాయుడు, జిల్లా బిసి సెల్ కార్యదర్శి దాసరి శివప్రసాద్, నియోజక రైతు ప్రధాన కార్యదర్శి సంచాన సన్యాసి నాయుడు, గుర్ల పార్టీ ఉపాధ్యక్షులు కిలారి సూర్య నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి పిల్లా అప్పలనాయుడు, నియోజకవర్గ టిడిపి అద్యక్షులు నాగుల పల్లి నారాయణరావు, తదితర పార్టీ నేతలు కనిమెరక కృష్ణ, లక్ష్మణరావు, కోరాడ కృష్ణ, మండల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి



**బొండపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని కోరుతూ మండల టీడీపీ అధ్యక్షులు కోరాడ కృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం శ్రేణులు నిరసన తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక మండల సముదాయం వద్ద గల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సామాన్యలకు బారమైన విద్యుత్‌చార్జీలు వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్ ఉప కేంద్రం నుంచి మండల సముదాయం వరకు పలు నినాదాలతో టీడీపీ శ్రేణులు ర్యాలీగా రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు బండారు బాలాజీ, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు శనపతి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు ఎస్.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

- కిమిడి నాగార్జున



**చీపురుపల్లి/గరివిడి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** ప్రజలను మోసం చేస్తున్న వైసిపి నాయకులను, ప్రభుత్వాన్ని గద్దె దింపాలని చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిమిడి నాగార్జున అన్నారు. సోమవారం విద్యుత్ ఛార్జీలు పెంపునకు నిరసిస్తూ చీపురుపల్లి ఆర్ఇసిఎస్ కార్యాలయం వద్ద తెలుగుదేశం శ్రేణులతో కలసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లలో ఏడుసార్లు విద్యుత్ చార్జిలు పెంచి పేద, మధ్య తరగతి ప్రజలు నడ్డి విరిచారని దుయ్యబట్టారు. చంద్రబాబు నాయుడు గారు తెదేపా హయాంలో రైతులకు ఉచిత విద్యుత్‌ను ఇచ్చి రైతులను ఆదుకోవటం జరిగిందిని ఆయన అన్నారు. ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి వ్యవసాయ మోటార్లకు మీటర్ బిగించి రైతులను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేయడం ఆవేదన వ్యక్తం చేశారు. చీపురుపల్లి నియోజకవర్గం నకు ఆర్ఇసిఎస్ ద్వారా రైతు లకు విశేష సేవలు అందిస్తే మంత్రి బొత్స దీనిని ఎపిఇపిడిసిఎల్‌లో విలీనం చేసి నియోజకవర్గ రైతులకు తీవ్ర అన్యాయం చేసారన్నారు. రాష్ట్రంలో పెద్రో పరిశ్రమలకు విద్యుత్ రాయితీలు ఇవ్వకపోవడం వల్ల పరిశ్రమలు మూతబడతున్నాయన్నారు. పరిశ్రమలు మూత బడడంతో ఈ ప్రాంత నిరుద్యోగులు ఉపాధికి దూరమవుతున్నారన్నారు. సామాన్య ప్రజానీకం, రైతులు భవిష్యత్తులో వైసిపి నాయకులు తగిన బుద్ధి చెబుతారని నాగార్జున అన్నారు. కార్యక్రమంలో పైల బలరాం, రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, సారేపాక సురేష్ బాబు,ముల్లు రమణ,మహంతి రమణమూర్తి, మహంతి అప్పలనాయుడు, గవిడి నాగరాజు, శనపతి శ్రీను,బుటు శ్రీను, మీసాల నవీన్ కుమార్,అరతి సాహు, సబ్బి సోనియా, పనస మణికంఠ,సప్ప సూరప్పుడు, రెడ్డి లక్ష్మణ రావు, రేగిడి వాసు, కోరాడ కోటేశ్వరరావు, మీసాల కాశి, పైల త్రినాధ్, బుంగ మహేష్, ఇల్లాపు ఆదిబాబు, మహంతి సూర్యారావు, అలమండ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పినవేమలిలో జగనే మా భవిష్యత్ కార్యక్రమం



**విజయనగరం రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** విజయనగరం మండలం పినవేమలి గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ పి.సాయి వెంకట సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. గృహ కన్వీనర్లు, గృహ సారథులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులతో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, పథకాలకు సంబంధించి కరపత్రాలు పంపిణీ చేశారు. మా భవిష్యత్ నువ్వే జగన్ కరపత్రాలను ప్రతీ ఇంటికి అతికించినట్లు సర్పంచ్ సాయి వెంకట్ సంతోష్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయం గృహ సారథులు అదిబాబు, అప్పారావు,ప్రసాదు,పడల సత్తిబాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జమ్ముపేటలో అక్రమ మద్యం పట్టివేత



**గుర్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** జమ్ముపేటగ్రామంలో అక్రమ బెల్ట్ నిర్వహిస్తున్న నిందితుడును 40 మద్యం సీసాలతో ఎస్ఐ హరిబాబు నాయుడు తమ సిబ్బందితో దాడి చేసి ఆదివారం రాత్రి పట్టుకున్నారు.స్థానికుల సమాచారం మేరకు ఎస్ఐ సిబ్బంది హుటాహుటీన మండలంలో జమ్ముపేట గ్రామంలో బీసీ కాలనీలో గల ఖాళీ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా, చట్టవిరుద్దంగా, అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్న కురిమినెల్లి రామునాయుడును అరెస్ట్ చేశారు. ఆయన వద్ద 40 మద్యం సేసాలను స్వాధీన చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడుపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ శ్రీహరిబాబునాయడు తెలిపారు.

## జయతి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు



**మెంటాడ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** మండలంలో జయతి గ్రామంలో నాల్గవ రోజు జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బెవర మహేశ్వరి, వైసీపీ నాయకులు పొట్టంగి అచ్యుతరావు, వైస్ సర్పంచ్ కలిశెట్టి నారాయణరావు, గ్రామ వాలంటీర్లు, గృహ సారధులతో కలిసి ఇంటింటికీ వెళ్లారు. జగనన్న పరిపాలన బాగుందా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు ఇంకా ఎవరికైనా అర్హత ఉండి అందలేదో వారిని గుర్తించి మాకు తెలియజేయాలని గృహసారథులకు వాలంటీర్లకు చెప్పారు. ప్రతి ఇంటికి జగనన్న మా నమ్మకం స్టిక్కర్ అంటించి 8296082960 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వండని తెలియజేశారు.

## ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తితో ఉన్నారు

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రజల వద్దకు వెళుతుంటే ప్రతి ఒక్కరు ప్రభుత్వపాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తుంటే, ప్రతిపక్షాలు మాత్రం రాజకీయ కక్షతో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత వ్యక్తమవుతుందని దుష్ప్రచారాన్ని చేస్తున్నారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం 20వ డివిజన్లో బుచ్చన్న కోనేరు, పైనల వీధి ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఆయన రాకను పురస్కరించుకుని స్థానికులు పూలమాలలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక తమకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయని, ప్రభుత్వ సేవలు అన్ని ఇంటిముంగిటికే వస్తున్నాయని పలువురు మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కోలగట్ల వీరభద్రస్వామి మీడియాతో మాట్లాడుతూ స్థానిక సమస్యలను తెలుసుకుని వెనువెంటనే పరిష్కరిస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందిస్తుండడం పట్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. బుచ్చన్న కోనేరు ప్రాంతం గతంలో దుర్గంధ భరితంగా, విషపూరితంగా ఉండేదని దానిని అధిక మొత్తంలో వెచ్చించి అభివృద్ధి చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి,స్థానిక కార్పొరేటర్ కంటుబుక్త తవిటిరాజు, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ అవనాపు లక్ష్మణరావు, పైడితల్లమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ నక్కాజ్యోతి, జోనల్ ఇన్చార్జ్ కాళ్ళ సూరిబాబు, డివిజన్ అధ్యక్షులు పచ్చిగుళ్ల కృష్ణమూర్తి, యువజన అధ్యక్షుడు సుధీర్, కనకల గిరి, గుండు విమల, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో అవినీతిమయమైన విద్యుత్ రంగం



**విజయనగరంటౌన్, ఏప్రిల్10 (ప్రభాత వార్త) :** వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ రంగంలో పూర్తి అవినీతిలో కూరుకుపోయిందని జిల్లా టిడిపి నాయకులు దుయ్యబట్టారు. విజయనగరం నియోజకవర్గం ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చింది. అందులో భాగంగా సోమవారం స్థానిక దాసన్నపేట విద్యుత్ భవన్ వద్ద విజయనగరం నియోజకవర్గం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను ఎండగట్టడం ద్వారా తెలుపుతున్నామన్నారు. పరిశ్రమలు వ్యవసాయ రంగం వినియోగదారులకు కోతలు లేకుండా కరెంటు ఇచ్చే ఘనత గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కరెంటు కోతలు అధికమయ్యాయన్నారు. పూర్తిగా వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. స్మార్ట్ స్మార్ట్ మీటర్ల పేరు చెప్పి 57 వేల కోట్ల రూపాయలు అవినీతిలో ఈ జగన్మోహన్ రెడ్డి ప్రబుత్వం కోల్పోయిందని తెలిపారు. గత తెలుగుదేశం హయాంలో ద్వారపూడిలో ఒక మెగా అవార్డు సోలార్ సిస్టం పవర్‌ను ఉత్పత్తి చేసే వ్యవస్థను ఏర్పాటు చేస్తే ఇప్పుడు దాన్ని ఈ ప్రబుత్వం ఫీజులు లేకుండానే కట్ చేసి పక్కన పెట్టేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి కార్యదర్శి ఐవిపి రాజు, టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, కార్యదర్శి బంగారు బాబు, విజయనగరం మండల టిడిపి అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, గంటా పోలి నాయుడు, కంది మురళి నాయుడు, వేచలపు శ్రీనివాసరావు, ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్‌చార్జీల పెంపుపై టీడీపీ నిరసనలు



**శృంగవరపుకోట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** విద్యుత్‌చార్జీల పెంపుపై టీడీపీ ఆధ్వర్యంలో సోమవారం ఎస్.కోటలో నిరసనలు వెల్లువెత్తాయి. ఎస్.కోటలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల పెంపుపై నిరసనలు వ్యక్తం చేశారు. పోతనాపల్లిలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ యువనేత గొంపక్రిష్ణ ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల పెంపుపై నిరసనలు వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో గడచిన నాలుగేళ్ళలో ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచడం వల్ల నిరుపేద, సామాన్యులకు సైతం నానా ఇబ్బందులు పడుతున్నారని కోళ్లలలిత కుమారి, గోంపక్రిష్ణలు తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోటార్లకు మీటర్లు రైతుల మెడకు సంకెళ్లు

### మాజీ మంత్రి కోండ్రు మురళి



**రాజాం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచినందుకు గాను రాజాం పట్టణంలో శ్రీకాకుళం రోడ్డులో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద తెలుగు దేశం పార్టీ మాజీ మంత్రి, టిడిపి ఇన్‌ఛార్జి కోండ్రు మురళీమోహన్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 200 యూనిట్లు ఉచితంగా ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు ఎటువంటి హామీలు నెరవేరలేదని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. టిడిపి ప్రభుత్వంలో యూనిట్ ధర 1.50 తక్కువగా ఉంటే ఇప్పుడున్న ప్రభుత్వం అంతకుమించి 5 రూపాయలు పెంచి ప్రజలపై భారం మోపిందని ప్రభుత్వంపై నిప్పులు గుప్పించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టి రైతుల మెడకు సంకెళ్లు వేశారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాజాం టౌన్ టిడిపి నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించేందుకే జగనన్నకు చెబుదాం



**తెర్లాం ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** సమస్యలు పరిష్కరించేందుకే జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంను ఆయన నిర్వహించారు. కార్యక్రమంలో వచ్చిన వినతలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, వచ్చిన వినతులు ఆర్జీలను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని తెలియజేస్తూ మండల ప్రజలు వ్యయ ప్రయాసలకు గురికాకుండా మండల పరిధిలో ఆర్జీని పరిష్కరించడం జరుగుతుందని ఆర్థికేతర వినతులు వెంటనే పరిష్కరించడం జరుగుతుందని, ఆర్థిక పరమైన అంశాలపై వచ్చిన వినతులు సంబంధిత శాఖ ఉన్నత అధికారుల చర్యల కొరకు సిఫార్సు చేసి పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖాధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీల పెంపుపై ధర్నా



**సంతకవిటి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పెంపుపై, రాష్ట్ర రైతాంగానికి ఉచిత విద్యుత్ అని చెప్పి వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్ పేరుతో దగా చేస్తున్న వైసీపీ ప్రభుత్వ ద్వంద వైఖరిని వ్యతిరేకిస్తూ సంతకవిటి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోండ్రు మురళీమోహన్, తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోళ్ల అప్పలనాయుడు ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గట్టి భాను ఆద్వర్యంలో సంతకవిటి బస్టాండ్ నుండి సంతకవిటి 33/11 కెవి సబ్‌స్టేషను వరకు నిరసన ర్యాలీ నిర్వహించి సబ్ స్టేషను వద్ద దర్నా చేయడం జరిగింది. అననంతరం ఇన్‌ఛార్జ్ ఎఇ కుమార్ మెమొరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు గట్టి భాను, రాజాం నియోజక వర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు వల్లూరి గణేష్, మండల తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాసరావు చల్లా శ్రీరాములు, బి నారన్నాయుడు, ఎం.రమేష్, వి మురళి బానోజీరావు, ఎ చిన్నంనాయుడు, రమణ రాజు, సత్యం, ఈశ్వరరావు, ఆనందరావు, రామకృష్ణ, అప్పలనాయుడు, పప్పల రామకృష్ణ, గోవింద రమేష్, సూరపనాయుడు, రమేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానమ్మకం నువ్వే జగన్‌కు పెరుగుతున్న ఆధరణ



**గుర్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో గడగడపకు ఆదరణ లభిస్తోంది. ప్రతీ గడపలో జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు అందుతున్నాయా ఇంటిఇంటికి వెళ్ళి అడిగే ప్రశ్నలకు అవును అనే సమాధానం చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం గుజ్జింగివలస గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ నమ్మకం నువ్వే జగన్ కార్యర్యక్రమంలో ఇంటింటా ప్రచారంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి సూర్యనారాయణ రాజు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ బంగారునాయుడు, ఎంపిపి ప్రతినిది పొట్నూరు సన్యాసినాయుడులు పాల్గొని ప్రచారం నిర్వహించి జగన్ స్టిక్కర్‌లను అతికించారు. ప్రతి గడపకి ఒక పెద్ద కొడుకులా ఉండి కష్టం రానీయకుండా చూస్తున్న మన ముఖ్యమంత్రికి మనమంతా రుణపడి ఉండాలని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత మన ముఖ్యమంత్రిదేనని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. అనంతరం గ్రామంలో ఉపాధి పనులను ప్రారంభించారు. వేతనదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రెడ్డి పద్మావతీ, మాజీ ఎంపిపి అట్టాడ రామకృష్ణ, మాజీ సర్పంచ్ వెంపడాపు సూర్య నారాయణ, సర్పంచ్ ప్రతినిది రెడ్డి అప్పల నరసయ్య, ఎంపిటిసి ప్రతినిది అట్టాడ అప్పలరాజు, రెడ్డి మురళీధరరావు, గృహసారథులు, కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

### – మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపిన టీడీపీ నేతలు



**బొబ్బిలి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించా లని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్‌వి ఎస్‌కెకె రంగారావు (బేబినాయన) ఆధ్వ ర్యంలో భారీ ర్యాలీతో విద్యుత్ డీఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్‌పై ప్రభుత్వం ప్రజలకు తెలియకుండా పన్నులు వసూలు చేస్తోందని దీనిపై సోమవారం పార్టీ కార్యాలయం నుంచి విద్యుత్ డివిజనల్ కార్యాలయం వరకు ర్యాలీ చేసి విద్యుత్ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సిఎం జగన్‌మోన్‌రెడ్డి అవినీతి దాహం వల్లే ప్రజలపై 17,093 కోట్ల రూపాయులు విద్యుత్ భారం పడిందన్నారు. విద్యుత్ ఎడిఈకి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రతీ గ్రామం నుంచి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అద్దె భవనాల్లో బీసీ మహిళ వసతి గృహాలు!



**రాజాం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** స్థానిక మాధవబజారులో ఉన్న, చాలా ఏళ్లుగా నుండి ఒక ప్రైవేట్ అద్దె భవనంలో కొనసాగుతున్న బిసి మహిళలు వసతి గృహం. ఇందులో సుమారుగా 200 మంది విద్యార్థులు ఉంటున్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఈ వసతి గృహంపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం విడ్డూరంగా మారింది. ఈ హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు భద్రత కరువైందని తల్లిదండ్రులు వాపోతున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇటువంటి వసతి గృహాలపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భవనంలోకి మార్చాల్సిందిగా తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు.

## చుక్కపేటలో కుటుంబ ఆరోగ్య సర్వే



**దత్తిరాజేరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** మండల పరిధిలో గల చుక్కపేట గ్రామంలో సిగ్మా రీసెర్చ్ కన్సల్టెన్సీ ఏజెన్సీ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే చేయడం జరుగుతుందని ఆరోగ్య వైద్యులు డాక్టర్ ఆనంద్ సతీష్ అన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సంస్థ ఐదేళ్లకు ఒక్కసారి నిర్వహిస్తారని చెప్పారు. ఈ సర్వే ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యలు గుర్తించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సిగ్మా సూపర్‌వైజర్ రవికుమార్ ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో

## డిప్యూటీ సీఎం రాజన్నదొరకు ఘన స్వాగతం



**సాలూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** సాలూరు మండలం కూర్మరాజుపేట పంచాయతీ పరిధిలో గల చంద్రంపేట పలు గ్రామంలో డిప్యూటీ సీఎం రాజన్నదొర జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొనగా ప్రజల ఘన స్వాగతం పలికారు. సోమవారం ఆయా గ్రామాల ప్రజలు రాష్ట్ర ఉపముఖ్య మంత్రి కి పోటీపడి దండలు వేసి పూలాభిషేకం చేశారు. అ నంతరం వైసీపీ నాయకులతో కలిసి రాజన్నదొర గ్రామా లలో ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి గత ప్రభుత్వానికి, నేటి జగనన్న ప్రభుత్వానికి మధ్య తేడాను వివరిస్తూ అభిప్రాయాలు సేకరణ నిర్వహించారు. ప్రజలను యోగక్షేమా లు తెలుసు కొని వారికి అందుతున్న సంక్షేమ పథకాల గురించి నేరుగా అడిగి తెలుసుకొన్నారు. సచివాల యం కన్వీనర్లు, వాలంటీర్స్, గృహ సారథులతో కలిసి జగనన్న డోర్ స్టిక్కర్స్ అతికించారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెడ్డి.పద్మావతి, వైస్ ఎంపీపీ రెడ్డి. సురేష్, మండల కన్వీనర్ కల్లెపల్లి.త్రినాధ్ ఎంపీటీసీ పల్లి సింహాద్రమ్మ, కిలపర్తి మన్మధరావు, సువ్వాడ భరత్, శ్రీనువాసరావు, బంకురు శంకర్రావు, కొర్రయి తవిటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీలు పెంపుపై టీడీపీ ఆందోళన



**కురుపాం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** కురుపాం మండల కేంద్రంలో పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా తెలుగుదేశం పార్టీ సోమవారం ఆందోళన చేశారు. కురుపాం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయం నుండి విద్యుత్ కార్యాలయం వరకు వినూత్న రీతిలో ర్యాలీ నిర్వహించారు. మెడకు ఉరుతాడు బిగించుకుని విద్యుత్ కార్యాలయం వద్ద టీడీపీ శ్రేణులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ పొలాలకు స్మార్ట్ మీటర్లు బిగించడం అంటే రైతులకు బిగించినట్టేనని, అలాగే విద్యుత్ చార్జీలు భారీగా పెంచారని. ఇది ఏడవ సారి పెంచడం అని దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్,మాజీ సర్పంచ్ కిమిడిరామరాజు,వెంపటాపుభారతి, కళావతి, చిలకల పల్లి వెంకటరావు, ఆకుల రమేష్, చంటి, బోటు గౌరి, అజిత్, సుభలక్ష్మి, దుర్గ, కలిసెట్టి శ్రీను, రామకృష్ణ, స్థానిక టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదలకు తలకు మించిన భారంగా విద్యుత్ ఛార్జీలు

### – టిడిపి నాయకులు ఆనంద్‌కుమార్, రవిశేఖర్ విమర్శ



**నెల్లిమర్ల,ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ చార్జీలు పేదలు, బడుగు, బలహీన వర్గాల వారికి తలకు మించిన భారంగా ఉన్నాయని టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ ఎద్దేవా చేశారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ స్తానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సోమవారం టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం జరిగింది. నెల్లిమర్ల – మొయిద రోడ్డులో విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా టిడిపి శ్రేణులు కొద్దిసేపు ఆందోళన చేసి ప్రభుత్వంపై నిరసన నినాదాలుచేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్, రవిశేఖర్ మాట్లాడుతూ జగనే మా నమ్మకం అంటూ వైసిపి నాయకులు బలవంతంగా గోడలపై స్టిక్కర్లు అంటిస్తున్నారని ఆరోపించారు. పోలవరం పై ఏదీ నమ్మకం? రాజధానిపై ఏదీ నమ్మకం? పట్టిసీమపై ఏదీ నమ్మకం? రైతులపై ఏదీ నమ్మకం? ప్రజల రక్షణపై ఏదీ నమ్మకం? అంటూ ఏద్దేవా చేశారు. ఈ సందర్భంగా పలు సమస్యల పరిష్కారాన్ని డిమాండ్‌చేస్తూ ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఎఇ కె.ఆనంద్‌కుమార్‌కు పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్‌కుమార్, రవిశేఖర్‌లతో పాటు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, నగర పంచాయితీ కమిటీ అధ్యక్షుడు బయిరెడ్డి లీలావత్తి, ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, రైతు విభాగం జిల్లా ప్రతినిధి తాడ్డి సత్యనారాయణ,గురాన అసిరినాయుడు, కాళ్ల రాజశేఖర్, నరవ రామలక్ష్మి, మంగం శ్రీనివాసరావు , పొడుగు కృష్ణవేణి, ఈపు మీనాక్షి తదితరులు తపాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి గడపగడపకు కార్యక్రమం



**గజపతినగరం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నర్సయ్య అన్నారు. సోమవారం సాయంత్రం విజయనగరం జిల్లా గజపతినగరం మండలంలోని కాలంరాజుపేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అప్పలనర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్ళి వివరిస్తున్నామన్నారు. ఇంకా సంక్షేమ పథకాలు అందని అర్హులు ఎవరైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న తనదృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పీటీసీ గార తవుడు, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, పల్లి సంజీవరావు, వైకాపా నాయకులు బెల్లాన త్రినాథరావు, మండల సురేష్, సామంతుల పైడిరాజు, గ్రామ సర్పంచ్ గేదెల ఈశ్వరరావు, స్థానిక నాయకులు జగదీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ భారాన్ని తక్షణమే తగ్గించాలి



**రామభద్రపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగేళ్ల కాలంలో ప్రజలపై మోపిన విద్యుత్ భారాన్ని తక్షణమే తగ్గించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కె.విజయ భాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా కొండ కెంగువ రోడ్‌లో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని తెలుగుదేశం నాయకులతో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ప్రజలపై ఎటువంటి భారాలు మోపనని వాగ్దానం ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి అన్ని రకాల వస్తువులపై పన్నుల రూపంలో చార్జీలు పెంచి ప్రజలు నడ్డి విరిశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడుసార్లు కరెంటు చార్జీలు పెంచడం మన ముఖ్యమంత్రికే చెల్లిందన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని ముఖ్యమంత్రిని గద్దె దింపే రోజులు దగ్గర పడ్డాయన్నారు. పెంచిన చార్జీలను తక్షణమే తగ్గించాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేయాల్సి వస్తోందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపిపార్టీ అధ్యక్షులు సిరిపురపు శ్రీనివాసరావు, తారాపురం సర్పంచ్ ప్రతినిధి బెవర సీతారాము, తెలుగు యువత అధ్యక్షులు ముల్లు రాంబాబు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం ఒకరు మృతి.. మరొకరికి గాయాలు



**మక్కువ, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త) :** మండలంలో ఎస్.ఆర్.పురం సమీపంలో సోమవారం రాత్రి శంబర మక్కువ రోడ్డులో ప్రమాదం జరిగింది. మృతుడు మక్కువ శుభ కార్యక్రమానికి వస్తుండగా సంఘటన జరిగింది. మృతుడు సాలూరు బంగారమ్మ కాలనీకి చెందిన నగరికటకం శివ అని స్థానికులు తెలిపారు. మరొక వ్యక్తి సబ్బవరపు శంకర్ తీవ్ర గాయాలతో పడి ఉండగా స్థానికులు మక్కువ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకుని వెళ్లారు. స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించడంతో 108 వాహనం వచ్చేసరికి వ్యక్తి మృతి చెందడంతో సిబ్బంది వెనుతిరిగారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాల్సి ఉంది.

## జోరుగా సాగుతున్న జగనన్న నువ్వే మా భవిష్యత్తు



**పాచిపెంట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పాచిపెంటలో సోమవారం వైఎస్సార్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డోల బాబ్జి ఆధ్వర్యంలో పోతులవీధి, ఇరుకువీధి, గాజుల వీధి, దన్నాన వీధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంలో నువ్వే మానమ్మకం జగన్ అనే కార్యక్రమంలో విస్తృతంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల సమస్యలకు అనుగుణంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించారని మరల వచ్చే ఎన్నికల్లో జగనన్న ఆదరించి తనకు మద్దతు పలకాలని ఆయన అదేవిధంగా ఇంటింటికి వెళ్లి జగనన్న ఫొటోస్ ను గోడలకు అతికించి జగనన్న ప్రజలకు అందించిన పథకాల వివరాలను తెలియజేశారు. ఈయన వెంట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఛైర్మెన్ పెనుమజ్జి శ్రీను, పాచిపెంట మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దన్నాన రామారావు, సాలాపు వీది ప్రాథమిక పాఠశాల వైస్ చైర్మన్ బేరి సింహాచలం, పాచిపెంట గ్రామ సచివాలయం కన్వీనర్ కోట ఏర్రయ్య, మజ్జి వెంకట్రావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గృహసారథులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### జమ్మాదేవిపేట డీలర్‌పై

## కేసు నమోదు చేసిన సివిల్ సప్లయి అధికారులు

**లక్కవరపుకోట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** మండలంలోని జమ్మాదేవిపే గ్రామ రేషన్ డీలర్‌పై అధికారులు సోమవారం కేసు నమోదు చేశారు. ఎల్.కోట తహశీల్దార్ కె.రామకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం సోమవారం మండల సివిల్ సప్లయి అధికారి ఎస్.వి.వి.ఎస్.మూర్తి మండలంలోని వివిధ రేషన్‌షాప్‌లను తనిఖీ చేశారు. జమ్మాదేవిపేట రేషన్‌షాప్‌ను తనిఖీ చేయగా స్టాక్ 550 కేజీలు తేడా రావడంతో షాప్‌డీలర్ మజ్జి లక్ష్మిపై సివిల్ సప్లయి చట్టం రపకారం కేసు నమోదు చేసి జమ్మాదేవిపేట షాప్ బాధ్యతలను మల్లివీడు రేషన్‌షాప్ డీలర్‌కి బాధ్యతలు అప్పగించారు. మజ్జిలక్ష్మిపై తదుపరి చర్యలు నిమిత్తం రిపోర్టు ఉన్నతాధి కారులకు పంపారని తహశీల్దార్ తెలిపారు.

## రేగులపాడు మాజీ సర్పంచ్ పెదప్పలనాయుడు మృతి



**వీరఘట్టం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** మండలంలోని రేగులపాడు గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్, మాజీ సర్పంచ్ మెరుగుల పెదఅప్పలనాయుడు సోమవారం ఆయన స్వ గృహంలో మృతి చెందారు. ఈయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఈయన సర్పంచ్ పదవీ కాలంలో రేగులపాడు గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. ఎంతో సామాన్యునిగా అందరితో కలిసిపోయే వ్యక్తిగా ఎంతో పేరు గాంచారు. ఈయన కోడలు మెరుగుల భవానీ ప్రస్తుతం రేగులపాడు వైకాపా సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. పెదప్పలనాయుడుకు భార్య యశోదతో పాటు కుమారులు ఉమామహేశ్వరరావు, చంద్రమౌళి, రమేష్‌లు ఉన్నారు. ఆయన మృతి పట్ల ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్, ఎంపిపి దమలపాటి వెంకటరమణనాయుడు, జెడ్పీటిసి జంపు కన్నతల్లితో పాటు మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ కార్యకర్తలు, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## జగనన్నా జగనన్నా ఉద్యోగాలు ఏవన్నా



**విజయనగరం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** పట్టణంలో భారతీయ జనతాపార్టీ యువ మోర్చా అధ్యక్షులు కాళ్ళ నారాయణ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్నా జగనన్నా ఉద్యోగాలు ఏవన్నా అనే నిరసన కార్యక్రమాన్ని ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర సోమ వారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు రెడ్డి పావనీ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామని అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ సిపి ప్రభుత్వం కేవలం ఒక్కసారి మాత్రమే కంటితుడుపు చర్యగా 10,143 లు ఉద్యోగాలు ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేసి వాటికి కూడా పూర్తి నోటిఫికేషన్ ఇవ్వకుండా యువతను మోసం చేసారన్నారు. అనేకమంది నిరుద్యోగులు డిఎస్సీ కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఇప్పటికైనా తక్షణమే ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చ అధ్యక్షుడు కాళ్ల నారాయణరావు, బిజెపి యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్ల నవీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తీగల హరనాథ్, కుసుమంచి సుబ్బారావు, శివ ప్రసాద్ రెడ్డి, ఇమంది సుధీర్, గిరిబాబు, కొండల శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ మజ్జి రామారావు, గ్రంధి కృష్ణమూర్తి, అప్పారావు దొరా, అబ్దుల్ ఆధిల్, లడ్డా రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## బావిలో పడి ఇద్దరు చిన్నారులు మృతి

**కురుపాం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** మండలంలో పెద్దగూడలో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. సోమవారం సాయంత్రం జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో నేలబావిలో ఆడుకుంటూ పడి మృతి ఊయన సందీప్ (5), ఆరిక సబ్‌స్టెన్ దనుంజరావు (4) మృతి చెందారు.

## ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇవ్వలేదని పిర్యాదు



**దత్తిరాజేరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం సచివాలయం చుట్టూ తిప్పుతున్నారని గడసాం గ్రామానికి చెందిన చందాపు లక్ష్మి సోమవారం స్పందనలో ఫిర్యాదు చేశారు. గడసాం సచివాలయంలో పనిచేస్తున్న గ్రేడ్ 5 కార్యదర్శి డిజిటల్ అసిస్టెంట్ ఇద్దరూ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఆన్‌లైన్ చేయకుండా తిప్పుతున్నారని ఫిర్యాదులో పేర్కొంది. మా అత్త,మామ మృతి చెంది పది సంవత్సరాలు కావస్తున్నా, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడం చాలా బాధాకరంగా ఉందన్నారు. స్పందన కొచ్చిన అర్జీలను అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తారని ఎంపీడీవో తెలిపారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘ జిల్లా కన్వీనర్‌గా బొద్దాన



**విజయనగరం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** జాతీయ బీసీ సంక్షేమ సంఘ విజయనగరం జిల్లా కన్వినర్‌గా బొద్దాన అప్పారావు యాదవ్ ని సోమవారం నియమించినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోను దుర్గ నరేష్ ప్రకటన ద్వారా తెలియజేసారు. అతి త్వరలో విజయనగరం జిల్లాలో పాత, కొత్త వారిని సంప్రదించి కొత్త కమిటీ వేసి బి.సి. సంఘాలను బలోపేతం చేసి ఈ రాష్ట్రము లో బిసిలకు న్యాయము జరిగే దిశగా ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో సంఘం పనిచేయడం చూస్తారని బొద్దాన అప్పారావు నాయకత్వంలో కొత్త కమిటీ వేస్తామన్నారు. జిల్లాలో మంచి కమిటీ వస్తుందన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితుడికి జైలు శిక్ష




**నెల్లిమర్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** మద్యం సేవించి ఆటో నడిపిన రామతీర్థం గ్రామానికి చెందిన తాడ్డి సతీష్‌కుమార్‌కు విజయనగరం సెకెండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సోమవారం ఐదు రోజుల జైలు శిక్షతో పాటు 500 రూపాయిల జరిమానా విధించినట్లు ఎస్ఐ పి.నారాయణరావు చెప్పారు. అలాగే దన్నాన పేటలో 70 సారా ప్యాకెట్లు కలిగి ఉన్న ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

## పేదలకు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకుంటున్న ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ఆపదలో ఉన్నవారికి సకాలంలో ఆదుకునే ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అని, వైస్సార్సీపీ కార్యకర్తలకు అండగా ఎమ్మెల్యే వాసుపల్లి సేవలు అమోఘం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకై పరితపించే నాయకుడు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి అని 33వ వార్డు నీలమ్మవేపచెట్టు ఎమ్‌జిఎమ్ స్కూల్ దగ్గరలో నివసించే వార్డు వైస్సార్సీపీ వార్డు ప్రెసిడెంట్ రంధి గోపి చిన్న కుమారుడు గిరీష్, కిడ్నీలో రాళ్లతో రాంనగర్ కేర్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ పొందుతున్నారని నాయకుల ద్వారా తెలియగానే వెంటనే స్పందించి తన సొంత నిధుల నుంచి 20వేల రూపాయలు, మెడికల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. 10వేల రూపాయలు జై గౌతమ్ అండ్ బాబా సేవా సంఘం డా .బిఆర్ అంబేద్కర్ సేవా సంఘం నాయకులుకు (ఐదు రెల్లి వీధిలు) ఈనెల 14న భారత రాజ్యాంగ ప్రధాత బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు సందర్భంగా సంఘ నాయకులు ఆర్థిక సహాయం చేయాలని కోరగా వెంటనే స్పందించి తన సొంత నిధుల నుంచి 10వేలు ఆర్థిక సహాయం చేశారు. ఆర్థిక సహాయం చేసినందుకు అక్కడున్న ప్రజలందరూ ఎమ్మెల్యే వాసుపల్లి ఆర్థిక సహాయం చేసినందుకు అక్కడున్న ప్రజలందరూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి జీవితాంతం రుణపడి ఉంటామని సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు 41వ వార్డు కార్పొరేటర్ భర్త కొడిగుడ్ల శ్రీధర్, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు జేసీఎస్ ఇంచార్జిలు దొడ్డి రామానంద్, కర్రి నీలకంఠం రెల్లి వీధి అంబేద్కర్ సంఘ పాలకవర్గ సభ్యులు 30వ వార్డు ప్రెసిడెంట్ దశమంతుల మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ పోర్టు ట్రస్ట్ నూతన చైర్మన్‌గా టికె రామచంద్రన్





విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ఏప్రిల్ 1వ తేదీ నుంచి విశాఖ పోర్టు ఆధారిటీ చైర్మన్‌గా అదనపు బాధ్యతలను టికె రామచంద్రన్ కు అపప్గఇస్తూ కేంద్ర పోర్టులు నౌకా, జలరావాణా మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు ఏప్రిల్ 1 నుకంచి అమలులోకి వచ్చాయి. ప్రస్తుతం ఆయన ట్యుటికోరిన్ లోని విఓ చిందంబరం పోర్టు చైర్మన్‌గా కొనసాగుతున్నారు. విశాఖ పోర్టు చైర్మన్ గానూతనంగా బాధ్యతలు స్వీకరించిన టి కె రామచంద్రన్ ఆదివారం విశాఖ చేరుకున్నారు. ఆయన పోర్టు అధికారులతో కలసి పోర్టు కార్యాకలాపాలను పరిశీలించారు. ఇక సోమవారం పోర్టు పరిపాలనా భవనంలోని బోర్డు రూంలో ఉన్నతాధికారులతో సమావేశమై పలు అంశాలపైన కూలంకషంగా చర్చించారు. ఈసమావేశంలో పోర్టు డిప్యూటీ చైర్మన్‌తో పాటు విభాగాధిపతులు హాజరయ్యారు. కె టి రామచంద్రన్ తమిళనాడు రాజధాని చెన్నైలో జన్మించారు. ఆయన విద్యాభ్యాసం చెన్నై నాగపూర్, ఢిల్లీలో సాగింది. ఆయన 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందినవారు. కెటి రామచంద్రన్ బ్యాచ్ లర్స్ డిగ్రీని ఐఐటీ కరఘపూర్‌లో కంప్యూటర్ సైన్స్ లో మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ (పిజి) ని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢిల్లీలోనూ చేశారు. పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీని అమెరికాలోని ప్రిన్సెటన్ యూనివర్సిటీలో పూర్తి చేశారు.ఇందులో ఆయన వరల్డ్ బ్యాంక్ రాబర్ట్ మెకానామారా ఫెలోషిప్‌ను అందుకున్నారు ఐఏఎస్ తమిళనాడు క్యాడర్ అధికారిగా రాష్ట్ర ప్రభుత్వంలో పలు కీలక బాధ్యతలను నిర్వర్తించారు. తమిళనాడులో హైవేస్ అండ్ మైనర్ పోర్టుల విభాగం పర్యాటకం,దేవాదాయ శాఖలకు కార్యదర్శి హోదాలో ఉన్నారు. రామనాథపురం, విల్లుపురం, జిల్లాలకు కలెక్టర్ గా వ్యవహరించారు చెన్నై కార్పొరేషన్‌లో డిప్యూటీ కమిషనర్ గా ఉన్నారు. తమిళనాడు న్యూస్ ప్రింట్ అండ్ పేపర్స్ లిమిటెడ్ ఎండీగా వ్యవహరించారు. తమిళనాడు ప్రభుత్వంలో ఇన్ఫర్ మేషన్ టెక్నాలజీ విభాగం కార్యదర్శిగా ఉన్నారు. ప్రస్తుతం ట్యుటికోరిన్ లోని విఓ చిదండబరం పోర్టు ఆధారిటీ చైర్మన్‌గా కేంద్ర పోర్టులు నైకా జలరవాణా మంత్రిత్వ శాఖలో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆర్థిక రంగం అభివృద్ధి స్థిరమైన అభివృద్ధి పర్యావరణం, మౌలిక వసతులు పట్టణాభివృద్ధి వ్యవస్థల నిర్వహణ, ఈ గవర్నెన్స్, ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య విధానాలు వంటి అంశాల్లో ఆయన ప్రావీణ్యులు, ఆయా విభాగాలలో ఆయన పలు పుస్తకాలను వ్రాశారు.

## పదో వార్డులో 'జగనన్నే మా భవిష్యత్తు'



ఆరిలోవ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

స్థానిక పదో వార్డు బిఎన్ఆర్ నగర్‌లో మాజీ కార్పొరేటర్, వార్డు ఇంచార్జ్ జక్కిశెట్టి జయఅప్పలరాజు ఆధ్వ ర్యంలో సోమవారం 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వ హించారు. ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కుటుంబంలో వివిధ వయస్సుల వారికి లభిస్తున్న పథకాలను వివరించారు. సమాజంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా, ఉన్నతంగా ఎదగాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కిలపర్తి గోవింద్, సచివాలయం వాలంటర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 37వ వార్డులో మా నమ్మకం నువ్వే జగనన్న



జగదాంబ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమాన్ని సోమవారం ఇంటింటా ప్రజామద్దతుతో భాగంగా దక్షిణ నియోజకవర్గం 37వ వార్డు కార్పొరేటర్ చెన్నాజానకీరామ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మెయిన్‌రోడ్‌పేట సచివాలయం 185 క్లస్టర్52 పరిధిలో కన్వీనర్లు, గృహసారథులు వాలంటీర్లతో 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమంలో ఏపి టూరిజం డైరెక్టర్, రెయ్యి రేవతి దేవిడ్‌రాజు, కారంమాహాలక్ష్మి, బి.రాజు, బుజ్జి, వాలంటీర్, నర్సింగ్, సాధూర్య తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్‌ను ఎదుర్కొనేందుకు వంద పడకలతో విమ్స్ సిద్ధం

### సాధారణ రోగులకు ఇబ్బందులు లేకుండా జ్వరాలకు ప్రత్యేక బ్లాక్

### కోవిడ్ ఏర్పాట్లపై మాక్ డ్రిల్ నిర్వహించిన డైరెక్టర్ కె. రాంబాబు



ఆరిలోవ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

కోవిడ్ ఎక్స్‌బిబి 1.16 భారత దేశంలో కూడా ప్రభావం చూపే అవకాశాలు ఉన్నట్టు నిపుణులు అంచనాలు వేస్తున్నారు. ఈ తరుణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోవిడ్‌ను ఎదుర్కొనేందుకు ఆసుపత్రులను సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా మొదటి రెండో వేవ్‌లలో డెడికేటెడ్ కోవిడ్ ఆసుపత్రిగా నిలిచిన విమ్స్‌ను 100 పడకలతో సిద్ధం చేశారు. ఇందుకు సంబంధించిన మాక్ డ్రిల్‌ను విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె. రాంబాబు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్‌ను విజయవంతంగా ఎదుర్కొనేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా కోవిడ్ రోగులకు అందించాల్సిన మందులు, ఆక్సిజన్ సరఫరా ఎటువంటి ఆటంకం కలగకుండా ముందస్తుగా నిల్వ చేసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం 100 పడకలను కేటాయించడం జరిగిందని అవసరం బట్టి వాటి సంఖ్యను 600 పడకల పెంచుకునేలా వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రతి పడకకు ఆక్సిజన్ సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 200 జనీయా పడకలకు అందుబాటులోకి తీసుకుని రాగల సామర్థ్యం విమ్స్ ఆసుపత్రికి ఉందన్నారు. విమ్స్‌లో అందుబాటులో ఉన్న రెండు ఆక్సిజన్ ట్యాంకులు, రెండు ఆక్సిజన్ ప్లాంట్లు పరిశీలించి పని తీరును గమనించడం జరిగిందన్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. కోవిడ్‌ను ఎదుర్కొనేందుకు ఎవరు ఎటువంటి విధులు నిర్వహించడానికి అవే కేటాయించడం జరిగిందని అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో రోగులకు ఉత్తమ వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

**సాధారణ రోగులకు ఇబ్బందులు లేకుండా జ్వరాలకు ప్రత్యేక బ్లాకు ..**

విమ్స్ ఆసుపత్రి ప్రస్తుతం సాధారణ రోగులకు ఉత్తమ వైద్యం అందించడంలో నిమగ్నమై ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా కోవిడ్ లక్షణాలు ఉన్నవారికి ప్రత్యేకంగా ఫీవర్ ఓపీను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అక్కడే రోగులకు పరీక్షించి కరోనా పాజిటివ్ అయితే కోవిడ్ వార్డుకు సాధారణ జ్వరం అయితే సాధారణ వార్డుకు తరలించడం జరుగుతుందన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు ప్రచార రథం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పేడాడ



విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

విశాఖ తాటిచెట్లపాలెం అభయ ఆంజనేయస్వామి ఆలయం దగ్గర ఆళ్ల శివ గణేష్, విశాఖ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు పేరిట యువరథం పెద్దలు టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమన్వయకర్తలు మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గం పరిశీలకులు, రాష్ట్ర జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మన్లు కార్పొరేటర్లు రాష్ట్ర జిల్లా డైరెక్టర్లు సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గుడివాడ అమర్నాథ్ అనకాపల్లికి పట్టిన ఖర్మ

### -కబ్జాదారులకు మంత్రి గుడివాడ అమర్నాథే గ్యాంగ్‌లీడర్

### -టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### - మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ఎన్‌రాజు




అనకాపల్లి, ఏప్రిల్ 11,ప్రభాతవార్త

13 వేల మంది రైతుల పొట్టకొడుతున్న ఘనత మంత్రి గుడివాడ అమర్నాథ్‌కే దక్కుతుందని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి నియోజకవర్గానికి పట్టిన ఖర్మ అని ప్రజలే అంటున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అని అన్నారు. సోమవారం అనకాపల్లిమండలం తుమ్మపాల మేజర్ పంచాయతీలో రెండో రోజు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి వైకాపా నిరంకుశ పాలనపై ముద్రించిన కరపత్రాలను పంపిణి చేసారు. వైకాపా పాలనలో తుమ్మపాల అంతా మురుగునీటి మయం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే తుమ్మపాలలో మురుగునీటి కాలువలు సమస్య పరిష్కరిస్తామని అన్నారు. వైకాపా పాలనతో అన్ని వర్గాల ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. విస్సన్నపేట భూములపై నేటికి కలెక్టర్ స్పందించపోవడం దారుణమన్నారు. 57 వేల కోట్ల రూపాయలను విద్యుత్ చార్జీలు పేరుతో ప్రజల వద్ద దోచేశారని ఆరోపించారు. అనకాపల్లి నియోజకవర్గంలో మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన అభివృద్ధి ఏమిటోచెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలందరూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, కర్రిబాచి, ఆడారిగోవిందరావు, నడిపల్లిగణేస్, రాపేటి రాంకుమార్, చదరంకాశీ, చినబాబు,జయరాజు, ఆకుల శ్రీను, గొర్లెశ్రీను, రమేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో 'మా నమ్మకం నువ్వే జగనన్న'



ఆరిలోవ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

జీవీయంసీ 13వ వార్డు పరిధిలోగల పాండురంగపురంలో 'మా నమ్మకం నువ్వే జగనన్న' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ హాజరై ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పదకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల సమాచారంతో ముద్రించిన కరపత్రాలు, కిట్లులో ఉన్న పుస్తకాల ప్రశ్నలు అడిగి సమాదానాలు రాసుకున్నారు. సీఎం పోటోతో ఉన్న స్టిక్కర్లు ఇంటి యజమాని అనుమతితో వాళ్ళ గోడలకు అంటించారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళా అధ్యక్షురాలు కె.శిరీషా, సచివాలయం కన్వీనర్లు బేతా దుర్గారావు, గృహ సారథులు, వాలంటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని టిడిపి ధర్నా



అగనంపూడి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ప్రభుత్వం పెంచిన విద్యుత్‌చార్జీలు తగ్గించాలని 85వ వార్డు అగనంపూడి ఆర్ఇసిఎస్ ఆఫీసు వద్ద 85వ వార్డుఅధ్యక్షులు కర్రిదశేంద్ర ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షుడు దశేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2019 తర్వాత ఎనిమిది సార్లువిద్యుత్‌చార్జీలు పెంచడం జరిగిందని,దీనివలన ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని, పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించకపోతే ప్రజల నుండి తీవ్ర ఉద్యమం ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం ఎఇకి వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో గంతకోరు అప్పారావు,మాడిశ వెంకటరావు,కత్తితిలక్, ముచ్చురాజు, దొడ్డి మాణిక్యం, గొర్లెవిల్లినూకరాజు, పలక అచ్యుత్, శీరందాసు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులు ఇతరులకు ఆదర్శంగా నిలవాలి



జగదాంబ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

విశాఖ నగర రామకృష్ణా బీచ్ దగ్గర జరిగిన గ్రేటర్ విశాఖ ఐక్య పునరుత్థాన వేడుక సభ కల్వరి బాప్టిస్ట్ చరి ్చట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్‌క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షతను కల్వరి సేవా రత్న రెవరెండ్ పివి ప్రసాద్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులంతా ఐకమత్యంతో కలసిమెలిసి ఉండి ఇతరులకు యేసుక్రీస్తు భోధనలను అందించేవిధంగా ఉండాలన్నారు. అనంతరం ముఖ్యఅతిధి బొల్లవరపుజాన్‌వెస్లీ మాట్లాడుతూ మనందరిపాపాలను ఆయన సిలువమీద మోసి మనందరినీ పాపవిముక్తులను చేయడం కోసం ఆయన మరణించి మూడోరోజున తిరిగి లేచారని అదే క్రీస్తు పునరుత్థానం అని వివరించారు. నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమించుము అనే యేసుక్రీస్తు చెప్పిన మాటలనుప్రతి క్రైస్తవుడు ఆచరించి ఇతరులకు మార్గదర్శకంగా నిలవాలన్నారు.రాష్ట్రముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహనరెడ్డి క్రైస్తవులపట్ల చేస్తున్న సేవలను జాన్‌వెస్లీ తెలియచేసారు.ఈ కార్యక్రమ ముఖ్య ప్రసంగీకులుగా హాజరైన ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ జాన్ వెస్లీ మాట్లాడుతూ క్రీస్త పుట్టుక తర్వాత ఆయన మరణం గురించిన విషయాలను తెలియచేస్తు మరణం జయించడమే క్రీస్తు యేసు విజయమని ఆయన మరణం ద్వారానే ఈ లోకానికి రక్షణ వచ్చిందని ఆ రక్షణ ద్వారానే మనందరం జీవంచగలుగుతున్నామన్నారు. ఈ సందర్భగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో దైవజనులు రోనాల్డ్ విలియమ్స్, మాథ్యుపీటర్, స్టీవెన్, విల్సన్‌బాబు, జేమ్స్ స్టీఫెన్, డికె దాన్‌కుమార్, కెపిజాన్సన్, నుదురుపాటి శ్రీనివాస్. ఎం.నారాయణరావు, సుమతిప్రసాద్, కల్వరి బాప్టిస్ట్‌చర్చి పాస్టర్లు జాన్‌పీటర్, వేదమణి, జోషఫ్‌రాజ్, సిబిసి కార్యవర్గ సభ్యులు, అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి రోబోటిక్ ప్రాసెస్

ఆరిలోవ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ఎడ్వెన్సాన్వ్ ఎంటర్ ప్రైజెస్ సి సంస్థ కెఎల్కె ఎలక్ట్రికల్ పిలిచేవారని, ఇది సాంకేతిక పరిష్కారాల ప్రదాతగా ఎడ్వెన్సాన్వ్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ మీడియా విభాగం ఒక ప్రకటనలో తెలిపింది. ఇది సాంకేతిక పరిష్కారాల ప్రదాత, వేగవంతమైన ప్రోటోటైపింగ్ ద్వారా కార్పొరేట్ ఆవిష్కరణలలో ప్రత్యేకత కలిగి ఉందన్నారు. స్కేల్ లో సాఫ్ట్వేర్ అప్లికేషన్లను రూపొందించడం ద్వారా వేగంగా విస్తరిం చడంలో వారికి సహాయపడుతుందని, కంపెనీ నూతన ప్రాజెక్ట్ రసీదును ప్రకటించిందన్నారు. యునైటెడ్ స్టేట్స్‌లోని దాని పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ఎడ్వెన్సాన్వ్ టెక్ ఇంక్ ద్వారా బిగోఫోర్ కన్సల్టింగ్ కంపెనీతో వ్యూహాత్మక రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ స్పేస్లో రోబోటిక్ ప్రాసెస్ పెంపొందించడం జరిగిందన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న వై.వి.సుబ్బారెడ్డి



విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా సోమవారం 45వవార్డు సచివాలయం పరిధి తారకరామనగర్‌లో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో వార్డు అధ్యక్షులు పైడి రమణ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడు జిల్లా ఇంచార్జి రీజనల్ ఓఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్లి జగనన్న పాలనలో జరుగుతున్న మంచి గురించి అడిగి తెలుసుకుని జగనన్న పాలనపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ప్రతిపక్షం చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరివెంటకుమారి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు కార్పొరేటర్లు సీనియర్ నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## జివిఎంసి మేయర్ హరి వెంకటకుమారి కామెంట్స్



జగదాంబ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

జి20 సదస్సులో భాగంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జివిఎంసి చేపట్టిందని, 83 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, రాష్ట్రప్రభుత్వం సహకారంతో ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేశామని జి.20 సదస్సులో భాగంగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలలో అవినీతికి పాల్పడ్డారని కొందరు ఆరోపణలు చేస్తున్నారని, అభివృద్ధి పనులలో ఎక్కడా అవకతవకలు జరగలేదని, ఆరోపణలు చేయడం మానుకోవాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి వివరించారు.

**జివిఎంసి డిప్యూటీ మేయర్ సతీష్ కామెంట్స్...**

సిఎం జగన్ ఆదేశాలు, సూచనలతో గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్, జి 20 సదస్సుల నేపథ్యంలో జివిఎంసి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులు అన్నీ పారదర్శకంగా జరిగాయన్నారు. కొంతమంది కార్పొరేటర్లు జి20 సదస్సు నేపథ్యంలో చేసిన పనులపై పలు ఆరోపణలు చేస్తున్నారని, జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. పనులు చేసే కాంట్రాక్టర్‌ను బెదిరించి డబ్బులు తీసుకున్న ప్రయత్నాలు చేస్తున్నారని అధికారులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు.ఒక విషయాన్ని తీసుకుని డబ్బులు డిమాండ్ చేయడం డబ్బులు ఇవ్వకపోతే కోర్టులో కేసులు వేయడం ఆయన పని అన్నారు. కార్పొరేటర్ పీతలమూర్తి యాదవ్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు దయచేసి మానుకోవాలన్నారు

**-పీతల మూర్తియాదవ్ ఒక ప్యాకేజి కార్పొరేటర్**

**-జివిఎంసి వైసిసి ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాస్ కామెంట్స్**

జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పీతల మూర్తియాదవ్‌ది క్రిమినల్ బ్రెయిన్‌గా వర్ణించారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఇలాంటి వ్యక్తిని ఎలా దగ్గర ఉంచుకుంటున్నారో అర్థం కావడం లేదని, జివిఎంసిలో ఉన్న జనసేన ముగ్గురు కార్పొరేటర్లు ఒకేసారి ప్రెస్‌మీట్ పెట్టిన దాఖలాలు లేవని విమర్శించారు.

## స్పందన దరఖాస్తులకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి

### జాయింట్ కలెక్టర్ కల్పనా కుమార్



అనకాపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

స్పందనలో వచ్చే అర్జీలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని జాయింట్‌కలెక్టర్ కల్పనాకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆమె ప్రజల నుండి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా రెవెన్యూ అధకారి పి.వెంకటరమణ, డిఆర్‌డిఎ పథకసంచాలకులు లక్ష్మీపతి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అందరు జిల్లా అధికారులు పాల్గొన్నారు. స్పందనలో మొత్తం 250 దరఖాస్తులు వచ్చాయి.

## అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీ స్పందనకు 32 ఫిర్యాదులు



అనకాపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

జిల్లా పోలీసు కార్యాలయంలో ఈనెల 10వ తేదీ సోమవార జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) కార్యాల యంలో టి.విజయభాస్కర్ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలను తెల్సుకుని సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి చట్టపరిధిలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీని ద్వారా వారికి న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదుల్లో ముఖ్యంగా భూ తగాదాలు, కుటుంబ కలహాలు, ఛీటింగ్, తదితర ఫిర్యాదులందాయి.

## మిషన్ వాత్సల్య పథక ఫలాలు అర్హులైన పిల్లలకు అందాలి




### ఎస్సీపిసిఆర్ సభ్యులు సీతారాం

జగదాంబ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

మిషన్ వాత్సల్య పథక ఫలాలు అర్హులైన 18ఏళ్ళలోపు నిర్భాగ్యులు, అనాథలైన పిల్లలందరికీ అందాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరోణ కమిషన్ (ఎస్సీపిసిఆర్) సభ్యుడు గొండు సీతారాం సూచించారు. ఇటీవల దేశ వ్యాప్తంగా రపవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకంపై స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ అధికారులు, వార్డుల సచిఆలయాల మహిళా సంరక్షణ కార్యదర్శులతో సోమవారం ఎవివిపి కాలనీ స్త్రీ, శిశుసంక్షేమ శాఖ కార్యాలయంలో ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి సారధ్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో పాల్గొన్న సీతరాం ఇప్పటి వరకు జిల్లావ్యాప్తంగా అందిన దరఖాస్తులు ఎన్ని పరిశీలన జరిపారు, జరపాల్సినవి ఎన్ని? అనాథ, నిర్భాగ్య పిల్లలు దరఖాస్తుతో జత చేయాల్సిన జనన ధృవీకరణ పత్రాలు అంజూరులో గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్పొరేషన్‌ల అధికారులు సహాయ సహకారాలు, విద్యార్హత పత్రాలు మంజూరులో మండల, జిల్లా విద్యాశాఖాధికారులు సమన్వయం, మండల తహశీల్దారుకుల, ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో ఆలస్యం, అలసత్వంప్రదర్శిస్తున్నారా, పిల్లలు పేరిట బ్యాంక్ అకౌంట్లు తెరవడంలో ఆయా బ్యాంకుల సిబ్బంది ఎంతవరకు సహకరిస్తున్నారు.ప్రతీ గడప గడపకు ఈ పథకం అమలుపైప్రచారం నిర్వహించడంలో చైల్డ్‌డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారులు, సూపర్‌వైజర్‌లు అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు పని తీరుపై అధికారులతో సమీక్షించారు. ఈనెల 15తో ముగియనున్న ఈ పథకంలో 18 ఏళ్లలోపు తల్లి లేదా తండ్రి లేదా ఇద్దరు కోల్పోయిన పిల్లల ఆర్థిక లేదా ఇతర అనగా పిల్లల విద్య వైద్య అభివృద్ధిఅవసరాలు నెరవేర్చడంలో కొంత సహకారిగా నిలవనున్న కేంద్ర, రాష్ట్రప్రాయోజిత పథకం మిషన్‌వాత్సల్య పథకంలో నెలకు నాలుగువేల రూపాయలు చొప్పు అర్హులైన కుటుంబంలో ఇద్దరు పిల్లలకు స్కాలర్షిప్ రూపంలో అందించనున్నామన్నారు. విశాఖ బాల సంక్షేమ సమితి చైర్‌ప్సన్ ఎంఆర్ఎల్ రాధ మాట్లాడుతూ బాల కార్మికులుగా గుర్తించబడ్డ పిల్లలు, అంగవైకల్యం గల పిల్లలు, ప్రకృతి వైపరీత్యానికి గురయ్యే పిల్లలతో పాటు ప్రభుత్వం పొందుపర్చిన మరింత మంది ఈ పథకంలో చేరేందుకు అర్హులన్నారు. ఈ సమీక్షలో జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యురాలు విజయ, బాలల సంరక్షణ అధికారి రమేష్, పిఒ ఐసి మమత, ఎల్‌సిపిఒ అనీజ కుమారి, సోషల్‌వర్కర్ ఆనంద్, సులేఖ, సత్యన్నారాయణ, రామలక్ష్మి, ఎఎస్సీర్‌జిల్లా సిఆర్పీఎఫ్ కన్వీనర్ డాక్టర్ బి.లవకుశ తదితరులు పాల్గొన్నారు.

## డా.బంగారయ్య ఉచిత వైద్య శిబిరానికి పెరుగుతున్న ఆదరణ




నక్కపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం అడ్డరోడ్డు కేంద్రంగా మాజీ కేజీహెచ్ ఆర్ఎంఓ డా.బంగారయ్య ప్రతి ఆదివారం పేదల కోసం ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక ఉచిత వైద్య శిబిరానికి ఆదరణ పెరుగుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్ఎంవోగా ఉన్నప్పుడు ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహించడంతోపాటు కేజీహెచ్ లోని ఇతర ఆసుపత్రిలో పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న వేలాది మందికి వైద్య సేవలను అందిస్తూ వచ్చేవారు ఉద్యోగం నుంచి బయటకు వచ్చిన ఆయన తనకున్న వైద్యులు సహాయంతో పేదలకు వైద్య సేవలు అందించేందుకు పెద్దఎత్తున ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగమే అడ్డరోడ్లో ప్రతి ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వందలాది మందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు ఇస్తున్నారు. ఈ విధంగా ఆదివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.

## ఆర్‌టిఐ నూతన కార్యవర్గంకు నియామక పత్రాల పంపిణీ




నక్కపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఎస్.రాయవరం తహశీల్దార్ కార్యాలయంలో రీ సర్వే డి.టి నారాయణరావు చేతుల మీదుగా సోమవారం ఉదయం యూ.ఎఫ్.ఆర్.టి.ఐ నూతన కార్యవర్గంకు నియామకపత్రంను అందజేశారు. అనకాపల్లి జిల్లా కన్వీనర్ బి.వి.వి సత్యనారాయణ, ముఖ్య సలహాదారులు దండు గణపతి రాజుల ఆధ్వర్యంలో ఈ పత్రాలు అందజేశారు.ఎస్.రాయవరం మండల కన్వీనర్ మైలపల్లి సత్తిరాజు, కో కన్వీనర్ వాకపల్లి గోవిందమ్మ, కో కన్వీనర్ గొలుసు శివలతో పాటు కమిటీ సభ్యులకు ఈ నియామక పత్రాలు అందజేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద యూ.ఎఫ్.ఆర్.టి.ఐ కార్యవర్గంతో కూడిన నియోజకవర్గ స్థాయి ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. సమాచార హక్కు చట్టం సామాన్యుడి హక్కు ప్రజా సమస్యల పరిష్కార వేదికగా అంటూ ఈ ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం విశేషం. అంతకుముందు కమిటీ సభ్యులు అందరూ కలిసి స్పందనలో ఆర్‌టిఐ దరఖాస్తు లపై అధికారులు సక్రమంగా పనిచేసేలా చూడాలని ఫిర్యాదు చేశారు. ప్రతీ ప్రభుత్వ కార్యాలయాల్లో సహ చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రతీ కార్యాలయంలోనూ 17 అంశాలకు సంబంధించి 4(1)బి ప్రకారం సమాచారం అడిగిన వెంటనే దరఖాస్తు చేసిన రోజునే సమాచారం ఇచ్చేలా అందుబాటులో ఉంచాలని మండల స్థాయి అధికారులు దిగువ స్థాయి అధికారులకు స.హా చట్టంపై అవగాహన కల్పించాలి. ప్రతీ కార్యాలయంలోనూ ప్రతీ మూడో శుక్రవారం స.హా చట్టం దినంగా ఉండడంతో ఆ నెలలో వచ్చిన ఆర్.టి.ఐ దరఖాస్తులు, ఫిర్యాదులను అదే రోజు పరిష్కరించాలి. ఆర్.టి.ఐ కార్యకర్తలపై జరుగుతున్న దాడులు తమ దృష్టికి వచ్చిన వెంటనే కార్యకర్తపై దాడి చేసిన వారిపై సుమోటోగా కేసు నమోదు చేయాలని పలు డిమాండ్లతో కూడిన ఫిర్యాదును అందజేశారు. జిల్లా కమిటీ మెంబర్ కోడ బంగార్రాజు, నక్కపల్లి మండల కన్వీనర్ పొలినాటి వీరబాబు, కోన బాబూరావు, సేనాపతి లోవరాజు, కోసూరు చిరంజీవి, తోట రాజు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలపై టిడిపి నిరసన

కోటవురట్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎలక్షన్ల ముందు పాదయాత్రలో, శాసనసభలో కూడా నేను అధికారంలోకి వస్తే పేదవాడి మీద విద్యుత్ చార్జీల భారం వేయనని దొంగ మాటలు చెప్పి నేను మడమ తిప్పను మాట తప్పను అని చెప్పి ఇప్పటికే 11 సార్లు కరెంటు చార్జీలు పెంచడం పేదవాడి మీద భారం వేయడం వంటి వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జానకి శ్రీను తెలిపారు. ఈరోజు రాష్ట్రం అధోగతి పాలు అయిపోయిందని పెంచిన చార్జీలన్నీ ఏమైపోతున్నాయో తెలియడం లేదని ఎక్కడో కంపెనీ కానీ ఒక ప్రాజెక్టు కానీ కట్టకుండా రాష్ట్రాన్నే దివాలా తీయించి చదువుకున్న పిల్లలకు కనీసం ఉద్యోగ అవకాశాలు లేకుండా పప్పు బెల్లాలు లాగా పంచి సొంత ఓటింగ్ పెంచుకోవడం కోసం వైసీపీ కార్యకర్తలకు దోచిపెడు తున్నారు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కరెంటు చార్జీలు తగ్గించకపోతే రాబోయే కాలంలో ఈ ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలరావు, బాబ్జి, శేఖరు, రమణ, శ్రీను, గోవిందు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు కొనసాగింపు జగనన్న పాలనతోనే సాధ్యం




నక్కపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

పేదలకు ప్రభుత్వం అందిస్తున్న పలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగింపు జగనన్న వల్లనే సాధ్యమవుతుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. సోమవారం ఉదయం మండలంలోని రామయ్యపట్నం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమం గొల్ల బాబురావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామంలో ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం నుండి అందుతున్న లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. అర్హులై వుండి పథకాలు అందని వారి వివరాలు అధికారులు పరిశీలించి సకాలంలో సమస్యలు పరిష్కరించి వెంటనే అందేలా చేయాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో మరల జగన్ అన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని గ్రామస్తులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలిశెట్టి పెదఈశ్వరావు, కొణతాల శ్రీనువాసరావు, అద్దేపల్లి నూకునాయుడు, కోర్ని రాజారమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన డిఎస్పీ కె.ప్రవీణ్ కుమార్




నక్కపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

మండలంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను నర్సీపట్నం డిఎస్పీ కె.ప్రవీణ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలైన దార్లపూడి, ధర్మవరం, కోరుప్రోలు, అడ్డురోడ్డు ఆదర్శ ప్రయివేట్ స్కూల్లో తనిఖీలు నిర్వహించారు. పరీక్షా కేంద్రాల్లో గల ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్రాల వద్ద పటిష్ట బందో బస్తుతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈయన వెంట సిఐ నారాయణరావు, ఎస్ఐ ప్రసాదరావు పాల్గొన్నారు.

## ఘనంగా ఇఫ్తార్ విందు.. సోదర భావానికి ప్రతీక రంజాన్

చింతపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



ముస్లింలు పవిత్ర మాసంగా భావించే రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు స్థానిక మసీద్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలన్నదే లక్ష్యంగా ముస్లిం యువత ఏర్పాటుచేసిన ఈ ఇఫ్తార్ విందుకు కుల, మతాలకతీతంగా ఆహ్వానించారు. గత నెలలో నెలవంక దర్శనంతో ప్రారంభమైన ఉపవాస (రోజా) దీక్షలు ప్రతిరోజు సూర్యోదయానికి ముందు సహరీతో ప్రారంభమై సాయంత్రం సూర్యాస్తమయ సమయంతో ఇఫ్తార్ తో ముగుస్తుంది. ఈ క్రమంలో సుమారు గడచిన 17 రోజులుగా జరుగుతున్న ఉపవాస దీక్షల్లో భాగంగా ముస్లిం యువత ఇతర మతాలకు చెందిన వారిని ఇఫ్తారుకు ఆహ్వానించాలని సంకల్పం చేశారు. దీంతో సుమారు 500 మందిని ఆహ్వానించి ఘనంగా ఇఫ్తారు విందును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత, స్థానిక ఎంపిటిసి సభ్యురాలు దాసరి ధారలక్ష్మి, తెదేపా అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, ఎస్సై అరుణ్ కిరణ్, కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షుడు వంతల సుబ్బారావు బృందం, స్థానిక వైద్యాధికారిణిలు, ముత్యాలమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్ష, కోశాధికారులు దురియా హేమంత్ కుమార్, పసుపులేటి వినాయకరావు, వర్తక సంఘం నాయకుడు పెద్దిరెడ్ల బేతాళుడు, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, పాత్రికేయులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలతో పేదవాడి బ్రతుకు మరింత భారం : మాజీ మంత్రి కిడారి



హుకుంపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

అధిక ధరలతో మధ్యతరగతి బ్రతుకు మీద భారం మోపిన వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు విద్యుత్ చార్జీలు పెంచి పేదవాడి బ్రతుకు మీద మరింత భారం పెట్టిందని అరకు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ అన్నారు. సోమవారం అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విద్యుత్ చార్జీల పెంపుపై నిరసనగా విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొర్ర తులసీరావు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగేళ్లలో 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలు నడ్డి విరిచిందన్నారు. తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి సిరగం సూర్యకాంతం, టిడిపి సీనియర్ నాయకుడు శెట్టి లక్ష్మణుడు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ సాగర సుబ్బారావు బాకురు సర్పంచ్ బి.వెంకటరమణ, సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, ఎంపిటిసి కొమరమ్మ, ఎంపీటీసీ మహేష్ శెట్టి, టిడిపి నాయకులు సాగర సత్యవతి, పీకామేశ్వరరావు, బొంజుబాబు, కొర్ర వాసుదేవ్ సర్పంచ్ సోమేలీ సత్యవతి, వార్డ్ మెంబర్లు నాగబాబు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ది దేశంలోనే ఆదర్శవంతమైన పాలన : పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి

చింతపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదర్శవంతమైన పాలన సాగిస్తున్నారని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. జగనన్నే మా భవిష్యత్..మా నమ్మకం నువ్వే జగన్.. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చింతపల్లి మండలం ఎర్ర బొమ్మల పంచాయితీలోని బోయలగూడెం సీతారాంపురం పెద్దురు, గానుగుల, రోలంగి గ్రామాల్లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్న ప్రతి లబ్ధిదారుల్ని కలుస్తూ ప్రభుత్వ పాలనపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వారేమనుకుంటున్నారన్న దానిపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. జగన్‌కు అండగా నిలిచి మళ్ళీ వచ్చే ఎన్నికల్లో గెలిపించుకోవలసిన అవసరం ఉందని ప్రజలే స్వయంగా చెబుతుండడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి, స్థానిక సర్పంచ్ లోతా పండయ్య ఎంపీటీసీ సెగ్గె సత్తిబాబు, వైస్ సర్పంచు సెగ్గే సోమ రాజు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దురియా పుష్పలత, మండల అధ్యక్షులు మోరి రవి, మండల కన్వీ నర్ కే.తిరుపతి అరకు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పి గుణబాబు సోషల్ మీడియా కో-కన్వీనర్ జయరవి సర్పంచులు సమిడి గోపాల్, పొట్టిక లోవరాజు, వార్డు సభ్యులు మర్రి చంటిబాబు, గెమ్మెలి బెస్తో, పాంగి రాజేష్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్రా రఘునాథ్, రావుల్ నూకరాజు, కొర్రా బాలరాజు, బాకూరు బాలరాజు, గెమ్మెలి సుబ్బారావు, బెలూసరి సింహాచలం, కూడా మల్లేశ్వరరావు, కూడా చిరంజీవి, మామిడి రాజుబాబు, బేరా రామారావు పడాల్, జర్రి బాలయ్య, బెలుసురి సతీష్ కుమార్, పెద్ద బరడ ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లలపాలెంలో జగనన్నే మా భవిష్యత్తు

మాడుగుల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



తాటిపర్తి పంచాయితీ శివారు బిల్లలపాలెం గ్రామంలో జగనన్నే మా నమ్మకం జగనన్నే మన భవిష్యత్తు అనే కార్యక్రమంలో తాటిపర్తి పంచాయితీ సర్పంచ్ అల్లంగి గౌరీదేవి, మాజీ సర్పంచ్ అల్లంగి సంజీవి ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికి వెళ్లి డోర్ స్టిక్కర్ అంటిస్తూ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు నెంబరు పాగి వరలక్ష్మి, వైఎస్ఆర్ పార్టీ గృహ సారథులు సిరగం దేవుడమ్మ, సాగిన వసంత కుమారి, పల్లేజి సింహాచలం, వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్లు వాలంటీర్లు, కార్యకర్తలు సాగిన బాలకృష్ణ, గూడెపు సన్యాసి దొర, సలగు శ్రీనివాస్, పాగి పోతురాజు, వంతల కృష్ణ, పాగి రాజ్ కుమార్, కొర్ర ప్రకాష్, పల్లేజి సతీష్, పాగి బాలరాజు, వంతల గంగరాజు, కప్పరామిరెడ్డి, సిరగం వెంకటరమణ, వంతల రమేష్, కొర్ర సోములు, మక్కా రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ తెలుగుదేశం ధర్నా



మాడుగుల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మాడుగుల మండల కేంద్రంలో నేదురుగా తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పివిజి కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, మండల కేంద్రంలో ఉన్న సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలిపి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పివిజి కుమార్ మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వం టారిఫ్‌ల కుదింపు, స్లాబుల మార్పు ఫిక్స్ చార్జీలు అదనపు డిపాజిట్లు రూపంలో 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెన్షన్ ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉందని చెప్పి అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన అధికారం చేపట్టిన తర్వాత దాదాపు 31 వేల కోట్ల డిస్కములకు బకాయిలు చెల్లించాలన్నారు. ఈ బకాయిలు వసూళ్లకు ట్రూ అప్ వర్తించదా? ప్రజలకేనా ట్రూ అప్ అని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇన్‌చార్జ్ పివిజి కుమార్ ప్రశ్నించారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ఒక్క యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచింది లేదన్నారు. కరెంటు కోతలు బాగా పెరిగాయని పరిశ్రమలకు పవర్ హాలిడే ప్రకటించిన దుర్మార్గపు ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అద్దేపల్లి జగ్గారావు, ప్రధాన కార్యదర్శి ఉండూరు దేముడు, అనకాపల్లి పార్లమెంట్ సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు కసిరెడ్డి అప్పలనాయుడు, నియోజవర్గం ఫోన్ మేనేజ్మెంట్ అధ్యక్షుడు జూరెడ్డి రాము, ఎక్స్ ఎంపీపీ సబ్బవరపు రామానాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జులు గొల్లవెల్లి శ్రీరామ్ మూర్తి, పుప్పాల రమేష్, పేరపు కొండబాబు, యూనిట్ ఇన్చార్జులు రంజిత్ వర్మ, కళ్యాణ్ చక్రవర్తి రాజు, సింహాచలం నాయుడు, అప్పాన రమణ, అప్పన భాస్కరరావు, జెల్లి సూర్య ప్రకాష్‌రావు, కాళ్ళ రాజు, మజ్జి బాబ్జి, ఏఎన్‌వి ప్రసాద్, జోగి నాయుడు, చిలకులు, ముకుందపురం ఉప సర్పంచ్ మాలీ బాబు, ముకుందపురం సన్నీ, శ్రీను, తనకాల శివ, శంకర్రావు, కే కోటపాడు పైలా గోపి, శంకర్, మల్లు నాయుడు, షేక్ గోవింద్, నాయుడు, అనపగడ్డ అప్పారావు, రాంబాబు, లోహిత్, రామనాయుడు, దేవుడు, అర్జున, రాంబాబు, శ్రీనివాసరావు, దాడి రామలక్ష్మణరావు, రమణ యల్లపు రాము, భాస్కరరావు, ఈశ్వరరావు, అప్పారావు, అర్జున, చినా అప్పారావు, సత్యరావు, రాము, సత్తిబాబు, మహేష్, రాజు, వంశీ, కొండబాబు, అప్పారావు పాల్గొన్నారు.

## సజావుగా సాగుతున్న పదవ తరగతి పరీక్షలు

చోడవరం /మాడుగుల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు చోడవరం మాడుగుల నియోజకవర్గంలో సజావుగా సాగుతున్నాయి. ఈనెల మూడో తేదీన ప్రారంభమైన ఈ పరీక్షలు ఈనెల 15వ తేదీతో ముగిస్తాయి. చోడవరంలో ఆరు పరీక్ష కేంద్రాల్లోనూ, మాడుగుల్లో ఐదు కేంద్రాల్లోనూ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆయా ఎంఈఓలు శ్రీనివాసరావు, దేవుడమ్మలు ఈ పరీక్షలను పర్యవేక్షిస్తున్నారు. ఈనెల 13న సైన్స్ పరీక్ష, 15న సోషల్ పరీక్షతో పరీక్షలు ముగుస్తాయని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎటువంటి ఇబ్బందులు ఎదురవలేదని, అని కేంద్ర వద్ద 144వ అమలు చేస్తున్నామని చోడవరం సిఐ బి.శ్రీనివాసరావు చెప్పారు. ఇప్పటికే డీఈవోతో పాటు పలువురు అధికారులు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు సనపల




మాధవధార, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

రానున్న ఎన్నికలకు పార్టీని బలోపేతం చేసేందుకు విశాఖపట్నం భారతీయ జనతా పార్టీ నిర్మాణాత్మక నిర్ణయాలు తీసుకుంటుందని అందులో భాగంగా మాధవ ధార బిజెపి మండల అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు సనపల రామకృష్ణను, అలాగే 50వ డివిజన్ అధ్యక్షుడి గా కూన వెంకట్రావును నియమించినట్టు విశాఖపట్నం జిల్లా బిజెపి అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర రెడ్డి వెల్లడించారు. వారివురికి నియామక పత్రాలు అందించారు.

## విశాఖ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



ద్విచక్ర వాహనంతో ప్రయాణిస్తూ, ప్రమాదవశాత్తు గాయపడి విశాఖ పినాకిల్ ఆసుపత్రిలో కొన్ని రోజులు కోమలో ఉంటూ ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్న అరకు వేలి మండల కొర్రగూడ గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అర్మ చంద్రమోహన్ దాస్ (53)ను సోమవారం అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పరామర్శించి ధైర్యం చెప్పారు. దీనిలో భాగంగా పినాకిల్ ఆసుపత్రిని ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న చంద్రమోహన్‌దాస్‌ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి ధైర్యం చెప్పారు. అలాగే గుండె (హృదయం)లో నీరు చేరి శస్త్ర చికిత్స నిమిత్తం కేజిహెచ్ ఆసుపత్రి పిల్లల వార్డులో ఉన్న ఫాంగి వర్షిత ఆపరేషన్ కొరకు ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, ఆపరేషన్ అనంతరం వారిఅవసరార్ధ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే చెట్టి పాల్గుణతో పాటు అరకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కిల్లో రాజా రమేష్, కుంతుర్ల గ్రామ పంచాయితీ సర్పంచ్ వంతాల చిన్నారావు, పెదబయలు మండల మాజీ వైస్ ఎంపీపీ వంతాల అప్పారావు, పెదబయలు మండల వైసీపీ నాయకుడు కొర్ర రాజారావు ఉన్నారు.

## సీతం కళాశాలలో గ్రామరథాన్ కార్యశాల




మాధవధార, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో గ్రామరథాన్ పేరుతో ఆంగ్ల వ్యాకరణంపై మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా విచ్చేసిన ఎల్.ఈ.డబ్ల్యూ.ఎఫ్. అధ్యక్షులు ఆర్.యు.నరసింహం మాట్లాడుతూ ఆంగ్ల వ్యాకరణం విషయాలను పంచుకోవడంలో సౌలభ్యాన్ని కలిగిస్తుందని, ఈ రోజుల్లో ఇతరులతో సంభాషించేటప్పుడు ఇబ్బందులు ఎదుర్కొనే విద్యార్థులకు ఇది ఐచ్ఛికం కాదని విద్యార్థులకు సూచించారు. అతను తన సెషన్ ప్రారంభానికి ముందు ప్రీ-టెస్ట్ నిర్వహించారు. విద్యార్థులను వ్యాకరణంలో ప్రాథమిక విషయా లను క్షుణ్ణంగా నేర్చుకోవాలని కోరారు. విద్యార్థులకు పోటీ పరీక్షలలో ఉపయోగపడే వ్యాకరణం, వాక్యాల నిర్మాణం, అధునాతన భావనలను వివరించారు. ఎల్.ఈ.డబ్ల్యూ.ఎఫ్ సభ్యుడు ఆర్.వి.జె. నాయుడు, మధ్యాహ్నం సెషన్లో పాల్గొని ఆంగ్ల పరిజ్ఞానం యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు తెలిపారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణ్‌రావు మాట్లాడుతూ గ్రామరథాన్ పేరుతో కార్యశాల నిర్వహించడం ద్వారా విద్యార్థులు తమ భాషా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని విద్యార్థులకు తెలిపారు. క్విజ్ విజేతలకు బహుమతులు అందించారు. మొదటి సంవత్సరం విభాగాధిపతి డా. కె.శ్రీలత, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.దామోదర్ నాయుడు, ఆంగ్లం ఉపాధ్యాయ బృందం, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ ఛార్జీల కోసం నిరసన కార్యక్రమం

దేవీపట్నం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ రంపచోడవరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ వంతల రాజేశ్వరి ఆదేశాల మేరకు దేవీపట్నం మండలం ఇందుకూరు పేట స్థానిక బస్సు స్టాండ్ సెంటర్ వద్ద పెంచిన విద్యుత్ ఛార్జిలకు నిరసన కార్యక్రమం దేవీపట్నం మండల అధ్యక్షులు మరిశెట్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చేశారు. విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించడం జరిగినది. అదేవిధంగా తెలుగుదేశం ప్రభుత్వంలో జాతీయ నాయకులు నారా చంద్రబాబునాయుడు గిరిజన ప్రాంతంలో 200 యూనిట్లు ఉన్న కుటుంబాలకు కరెంటు ఉచితంగా ఇవ్వడం జరిగిందని వ్యవసాయ దారులకు 24 ఉచితంగా కరెంటు ఇవ్వడం జరిగిందని వైసీపీ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల్లో ఆరు సార్లు విద్యుత్ రేట్లు పెంచడం అనైతిక పాలనకు నిదర్శనం అని మండల అధ్యక్షులు మరిశెట్ల వెంకటేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ మాగపు బాబురావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవలం శివ రామకృష్ణ, అరకు పార్లమెంట్ టిఎన్‌టియుసి కార్యదర్శి పుట్టపల్లి మల్లేష్, నియోజకవర్గం రైతు అధికారిక ప్రతినిధి దాకారపు సత్యనారాయణ, కారం పోచమ్మ, ఐటీడీపి మద్దేటి అంజిరెడ్డి, పాతాళ పండు, పేరుగని యేసు, మన్నెపల్లి శ్రీను, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆసరా కార్యక్రమం



దేవీపట్నం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజక వర్గంలో దేవీపట్నం మండలంలో స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళలకు అందిస్తున్న వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొన్నారు. మొత్తం రంపచోడవరం నియోజక వర్గంలో 4761 ఎస్‌హెచ్‌జిఎస్‌లో ఉన్న 44098 మంది పేద మహిళలకు గాను 3వ విడతగా రూ.19 కోట్ల 83 లక్షలు వైఎస్సార్ ఆసరాగా అందించడం జరుగుతుందని తద్వారా మొత్తం మూడు విడతలుగా కలిపి రంపచోడవరం నియోజక వర్గంలో రూ.59 కోట్ల 16 లక్షలు అందించడం జరిగిందని, దేవీపట్నం మండలంనకు సంబంధించి 321 ఎస్‌హెచ్‌జిఎస్‌లో ఉన్న 3114 మంది పేద మహిళలకు రూ.1కోటి 27లక్షలు మూడవ విడతగా అందించడం జరిగిందని తెలిపారు. జగనన్న ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్ష పాత ప్రభుత్వం అన్న విధంగా మహిళా సాధికారతే ధ్యేయంగా స్వయం సహాయక సంఘాలలో ఉన్న పేద మహిళలకు ఆర్థిక పురోగతికై ఈవైఎస్ఆర్ ఆసరా అందించడం జరిగుతుందని దేవీపట్నం మండల కన్వీనర్ ఎంపీపీ జడ్పిటిసి, వైస్ ఎంపీపీలు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైస్ సర్పంచులు, వార్డ్ నెంబర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు, కోఆప్షన్ మెంబర్, సొసైటీ ప్రెసిడెంట్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలు పాల్గొన్నారు.

## జమ్మాకు అభిరుచి అకాడమీ చేయూత

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



తన గ్రామానికి సొంత నిధులతో 3కిలోమీటర్ల పొడవైన రోడ్డును నిర్మిస్తున్న దొర జమ్మా, వెంకట్రావు దంతులిద్దరినీ వారి గ్రామం అయిన తోట గొడిపుట్‌లో సత్కరించి, రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని మాడుగులకు చెందిన అభిరుచి అకాడమీ అందించింది. ఆమెకు 22 ఏళ్ళు శ్రమించి, కొండను తొలిచి, తన గ్రామానికి రహదారి వేసిన బీహార్‌కు చెందిన దశరథ్ మాంఝి గురించి తెలియదు. 30 యేళ్లు కష్టపడి, కొండను తొలిచి, సొంత ఊరికి బాటను వేసిన ఒడిశాకు చెందిన అన్నదమ్ములు హరిహర బెహరా, కృష్ణచంద్ర బెహరాల గూర్చి అస్సలు తెలియదు. తన గ్రామానికి సొంత నిధులతోను, ఆపై ఫేస్ బుక్ పేజ్ ద్వారా సేకరించిన నిధులతోను 100 కిలోమీటర్ల రహదారిని వేయించిన మణిపూర్‌కు చెందిన యువ ఐఏఎస్ అధికారి ఆర్మ్‌స్ట్రాంగ్ గురించి కూడా తెలియదు. ఆమెకు తెలిసిందల్లా ఒకటే.... తన గ్రామానికి రోడ్డు లేకపోతే తమ కష్టాలకు పరిష్కారం దొరకదని.. అందరిలాగే ఆమె కూడా ఎవరో వస్తారని ఎదురు చూసింది. కానీ అది వెంటనే సాధ్యం కాదని తెలిశాక ఆమె తానే సొంత నిధులతో రోడ్డును నిర్మించటం ప్రారంభించింది. నిజానికి ఒక సామాజిక ఆరోగ్య కార్యకర్తగా ఆమెకు ఈ పని తలకు మించిన భారం.. అయినా ఆమె సంకల్పం ముందు ఈ ఆటంకాలు అన్నీ చిన్న బోయాయి. తన ఇంటిని కట్టుకోవటానికి దాచుకున్న రెండు లక్షల రూపాయలను అందుకై ఖర్చు పెట్టాలని భావించింది. అందుకు ఆమె భర్త వెంకట్రావు కూడా సమ్మతించి, ఆమెకు చేదోడుగా నిలిచాడు. ఇంకేముంది.... ఒక అద్భుతం సాకారం కావటం మొదలయ్యింది. ఇప్పటికే సగం రోడ్డు పూర్తి అయ్యింది. కానీ నిధుల కొరత కారణంగా పని నిలిచి పోయింది. అయితే.... ఈ అద్భుతం గురించి స్థానిక దిన పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రసారం చేయటం మొదలు పెట్టటంతో.... బాహ్య ప్రపంచానికి తెలిసింది. దాంతో.... ఆమెకు బయట నుంచి సహకారం ఇప్పుడిప్పుడే లభించటం ప్రారంభం అయ్యింది. అలా విజయనగరంకు చెందిన భూషణం, వెంకట్రావు మాస్టార్లు చెరో 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. దీంతో ఈ కార్యక్రమం ఊపు అందుకుంది. అదే బాటలో ఈ వార్తను బిబిసి న్యూస్ ద్వారా తెలుసుకున్న మాడుగులకు చెందిన అభిరుచి అకాడమీ ఆదివారం తోట గొడిపుట్టు గ్రామాన్ని సందర్శించి, దొర జమ్మాను, ఆమె భర్త వెంకట్రావును శాలువాతో సత్కరించి, తమ వంతుగా రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందచేసి, వారికి నైతిక మద్దతును అందచేశారు. అధ్యక్షులు వి.ఎన్.బి.దేవవర్మ, సభ్యులు దొర జగన్నాథరావులు పాల్గొన్నారు. ఆమె సంకల్పంనకు ఇతరులు కూడా సహకరించాలి అని కోరారు. ఈ రోడ్డు పూర్తి అయితే 4 కిలో మీటర్ల దూరంలో ఉన్న జోలాపుట్టుకు రవాణా సులువు అవుతుంది.

## పండుగలను గౌరవిద్దాం : దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి




ముంచంగిపుట్టు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం గిరిజన సాంప్రదాయ పండుగ అయిన ఇటుకల పండుగ సందర్భంగా సాంప్రదాయ బద్ధంగా మహిళలు గేట్లు వేసి సాంప్రదాయ పాటలు పాడుతూ తాన్చేరు అడుగుతారని గిరిజన సాంప్రదాయ పండుగలను గౌరవించి దారల సర్పంచ్ పొంగి పాండురంగ స్వామి తాంచెర్ ఇచ్చిన తర్వాత మాట్లాడుతూ ప్రాంతంలో సాంప్రదాయ పండుగలను ప్రతీ ఒక్కరు గౌరవించాలని ప్రతి గిరిజనుడు గిరిజన సాంప్రదాయాలు ఆచార వ్యవహారాల కోసం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని గిరిజన సాంప్రదాయ పండుగలు చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంటదని ప్రతి ఒక్కరూ గిరిజన పండుగలను గౌరవించాలని అన్నారు.

## జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం

గొలుగొండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



సచివాలయాల పరిధిలోగల జి.కొత్తూరు, గొలుగొండ, సిహెచ్.నాగాపురం గ్రామంలో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు ఇటువంటి మధ్యవర్తిత్వం లేకుండా లబ్ధిదారులకి అందేలా వైఎస్సార్ ప్రభుత్వం లక్ష్యమని జెడ్పిటిసి అన్నారు. ఎంపీపీ గజ్జలపు మణికుమార్ వైసిపి మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ మండల సచివాలయాల కన్వీనర్ పాణి శాంతారాం మాట్లాడుతూ ఇటువంటి సంక్షేమ పథకాలు అందిస్తున్న మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మీరంతా అండగా ఉండి 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపిస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి రఘురామచంద్రరావు, జాగు రామకృష్ణ, కాసిపల్లి అప్పారావు, వైసిపి నాయకులు గ్రామ సచివాలయ కన్వీనర్లు గృహ సారధులు వాలంటరీస్ పాల్గొన్నారు.

## గంభీరం రిజర్వాయర్‌లో బీటెక్ విద్యార్థి గల్లంతు

ఆనందపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ఆనందపురం మండలం గంభీరం రిజర్వాయర్లు సోమవారం మధ్యాహ్నం గీతం యూనివర్సిటీ చదువుతున్న బీటెక్ విద్యార్థి గల్లంతయ్యారు. పోలీసుల కథనం ప్రకారం సోమవారం మధ్యాహ్నం 3గం.కు గీతం యూనివర్సిటీలో కంప్యూటర్స్ సైన్స్ నాలుగవ సంవత్సరం చదువుతున్న 10 మంది అబ్బాయిలు 5గురు అమ్మాయిలు గంభీరం రిజర్వాయర్‌కు వచ్చారు. రిజర్వాయర్ పక్కన ఆడుకుంటూ బాలు రిజర్వాయర్లో పడ్డ బాల్ తీయడానికి నెల్లూరి తరుణ్ కుమార్ రిజర్వాయర్‌లోకి దిగాడు. ఈత రాకపోవడంతో రిజర్వాయర్లలో మునిగిపోయాడు. స్నేహితులు స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు గంభీరం గ్రామస్తులు గాలింపు చర్యలు చేపట్టిన తరుణ ఆచూకీ కనబడలేదు. గోపాలపట్నం, రాములు వీధి చెందిన తరుణ్ కుమార్ తండ్రి శివ ప్రసాద రావు ఫిర్యాదు మేరకు ఆనందపురం సిఐ రామచంద్ర ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు.

11-04Pg5:Layout 1 4/11/23 12:16 AM Page 1



# సిఎం అభ్యర్థిపై కాంగ్రెస్‌లో అంతర్గత పోరు!

**బెంగళూరు, ఏప్రిల్ 10:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ తేదీ సమీపిస్తున్నకొద్దీ ప్రధాన పార్టీల్లో రాజకీయాలు జోరందుకుంటున్నాయి. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్న అంశంపై ఇప్పటినుంచే కసరత్తులు మొదలయ్యాయి. అధికార బిజెపిలో ఈ పోటీ కొంత చాపకింద నీరులా కొనసాగుతున్నా ప్రతిపక్ష కాంగ్రెస్‌లో మాత్రం వేడందుకుంది. ముఖ్యమంత్రి రేసులో తానునాన్నని మాజీ సిఎం సిద్ధరామయ్య



ప్రకటించిన తర్వాత మరిన్నిపేర్లు ఇపుడు తెరపైకి వస్తున్నాయి. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేను కర్ణాటక ముఖ్యమంత్రి అభ్యర్థి రేసులోకి తీసుకువస్తున్నారు. పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ ఇందుకు సంబంధించిన చేపట్టిన కార్యాచరణ ఇపుడు పార్టీలో తీవ్రచర్చకు తెరలేపింది. కెపిసిసి చీఫ్ డికే సిద్ధరామయ్యను కట్టడిచేసేందుకే ఖర్గేను తెరపైకి తెస్తున్నారన్న వాదన వినిపిస్తోంది. అంతేకాకుండా మొదటిసారి దళిత సిఎంను కర్ణాటకకు నియమించాలన్న లక్ష్యం కూడా ఆయనలో కనిపిస్తుంది. అంతేకాకుండా ఇపుడు ముఖ్యమంత్రి అభ్యర్థిత్వం రేసులో వలసవాది, స్థిరనివాసి వాదాన్ని కూడా తెరపైకి తెచ్చారు. మల్లిఖార్జున్‌ఖర్గే ముఖ్యమంత్రి అయితే ఆయనతో కలిసి పనిచేసేందుకు ఎంతో ఇష్టపడతామని డీకే ఇటీవల చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. దళితనేత వృద్ధనేత అయిన ఆయనకు గతంనుంచి అన్యాయం జరుగుతోందని అయితే పార్టీనిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఆయన తెలిపారు. ఎఐసిసి అధ్యక్షుడు, సీనియర్ నాయకుడుగా ఖర్గే ఉన్నారు. ఆయన సిఎంపోస్టును ఎప్పుడూ అడగలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నదే ఆయన ఆకాంక్షగా పనిచేసారు. శృంగేరిలో మీడియాతోమాట్లాడిన డికెశివకుమార్ పార్టీనిర్ణయాన్ని శిరసావహిస్తామని, ఖర్గే పార్టీ హైకమాండ్‌అని తాను పార్టీనిర్ణయానికే వదిలివేస్తున్నట్లు తెలిపారు. డికెశివకుమార్; సిద్ధరామయ్య ఇద్దరూ కూడా ఇపుడు సీఎం రేసులో పోటీపడుతున్నారు. తరచూ ఒకరిపై ఒకరు ఆధిపత్యంకోసం పోటీపడుతున్నారు. ఖర్గేను సిఎం అభ్యర్థిగా ప్రకటిస్తే మీరు పనిచేస్తారా అన్న మీడియా ప్రశ్నపై ఆయన మాట్లాడుతూ ఆయన మానాయకుడు, ఎఐసిసి అధ్యక్షుడు, ఆయనకిందపనిచేసేందుకు తానెప్పుడూ ఇష్టపడతానని అన్నారు. ఆయన రాష్ట్రానికి, కేంద్రపార్టీకి ఒక ఆస్థి వంటివారన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, ఆయన నాకు 20 ఏళ్ల సీనియర్ అని చెపుతూ ఆయన ఆకాంక్షలకు కట్టుబడి ఉంటానన్నారు. ఖర్గేపరంగాచూస్తేముఖ్యమంత్రిరేసులో మూడు సార్లు భంగపడ్డారు. 1999లో ఎస్ఎం కృష్ణ, 2004లో ఎన్‌ధరమ్‌సింగ్, 2013లో సిద్ధరామయ్యల కారణంగా ఆయనకు సిఎంపదవి దక్కలేదు. అయితే రాష్ట్రారాజకీయాల్లోకి ఖర్గే రావడం అనేది ఉండకపోవచ్చని కొందరు చెపుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలపైనే ఖర్గే ఫోకస్ ఉన్నదని అందువల్ల రాష్ట్రరాజకీయాల్లోకి మళ్లీ రాకపోవచ్చునిచెపుతున్నారు. దళితనేత అయిన 80ఏళ్ల ఖర్గే ఒకప్పుడు దళిత సిఎం కావాలన్న నినాదానాన్ని కూడా తెచ్చారు. గతంలో జి పరమేశ్వర, కెహెచ్‌మునియప్పలు కూడా సిఎం రేసులోకి వచ్చి భంగపడ్డారు. కర్ణాటకలో ఇప్పటివరకూ దళితులు ఎవ్వరూ సిఎం కాలేదు. కాంగ్రెస్‌లోని ఒక వర్గంనుంచి ఇప్పటికీ ఆ డిమాండ్ ఉంది. ఈపదవికి రేసులో తానుకూడా ఉన్నానని పరమేశ్వర ఇటీవలే చెప్పారు. పరమేశ్వర కాంగ్రెస్‌జెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వంలో డిప్యూటి సిఎంగాపనిచేసారు. సుదీర్ఘకాంపాటు కెపిసిసి చీఫ్‌గా పనిచేసారు. మునియప్పకోలార్‌నుంచి ఏడుసార్లుఎంపిగా గెలిచారు. పార్టీలో సీనియర్‌నాయకుడు. 2013:18 కాలంలో సిద్ధరామయ్య సిఎంగాపనిచేసారు. 2006లో జెడిఎస్‌నుంచి బహిష్కరణకు గురయిన సిద్ధరామయ్య కాంగ్రెస్‌పార్టీలోచేరి అనంతరం సిఎం అయ్యారు.

# అరుణాచల్ ప్రదేశ్‌కు అమిత్‌షా

## చైనా అభ్యంతరం!



**చైనా, ఏప్రిల్ 10:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సోమవారం ఈశాన్య భారతంలోని కీలక రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటించనుండడంపై చైనా అసహనం వ్యక్తం చేసింది. అక్కడ అధికారిక కార్యక్రమాలు చేపట్టడం చైనా సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. సోమవారం అమిత్‌షా ఆ రాష్ట్రంలో చైనా సరిహద్దున ఉన్న కిబితూ గ్రామంలో వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రాం (వివిపి)ను ప్రారంభించనున్నారు. ఆయన ఇప్పటికే అస్సోంలోని దిబ్రూగడ్‌కు చేరుకొన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో రెండు రోజుల పాటు ఆయన పర్యటన కొనసాగనుంది. దీనిలో భాగంగా ఆయన ఐటిబిపి ప్రాజెక్లును ప్రారంభించనున్నారు. భారత్-చైనా మధ్య అరుణాచల్‌ప్రదేశ్‌పై మాటల యుద్ధం జరుగుతున్న సమయంలో షా ఆ రాష్ట్రంలో పర్యటించనుండడం విశేషం. ఏప్రిల్ 2వ తేదీన చైనా అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని 11 ప్రదేశాలకు మాండరీన్ పేర్లను పెట్టింది. ఈ విషయాన్ని చైనా పౌరవ్యవహారాల శాఖ ప్రకటించింది. ఈ మేరకు అరుణాచల్‌కు దక్షిణ టిబెట్‌గా చూపిస్తున్న మ్యాప్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో షా పర్యటనపై ఓ సంస్థ చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్‌ను ప్రశ్నించింది. దీనికి ఆయన స్పందిస్తూ జాంగ్‌నన్ చైనా భూభాగం. అక్కడ భారత అధికారులు పర్యటించడం మా భౌగోళిక సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమే. ఈ చర్య శాంతికి ఏ మాత్రం తోడ్పడదు అని పేర్కొన్నారు. అమిత్‌షా తన పర్యటనలో భాగంగా తొమ్మిది మైక్రో హైడల్ ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. దీంతోపాటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, కేంద్రపాలిత ప్రాంతమైన లడఖ్‌లలోని 19 జిల్లాలో 46 బ్లాక్స్‌లో 2,967 గ్రామాల్లో వివిపి పథకం కింద పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు.



## కారునంబరుకు రూ.132 కోట్లధర

## అబూదాబి వేలంలో రికార్డు ధర పలికిన నంబర్‌ప్లేట్

**దుబాయి, ఏప్రిల్ 10:** ఎమిరేట్స్‌లో వివిపి కారునెంబర్లకోసం జరిగిన వేలంలో పి:7 అనే నంబరుకు రికార్డుస్థాయిలో ధరపలికింది. ఇందుకోసం ఎమిరేట్స్ ఆక్షన్ ఎల్‌ఎల్‌సి నిర్వహించిన వేలంలో పి7 నెంబరుకు అక్షరాలా 123 కోట్లు ధరపలికింది. ఎమిరేట్స్ కరెన్సీలో అయితే 55 మిలియన్ దిర్హమ్‌స, డాలర్లలో అయితే 15 మిలియన్ డాలర్లు అని ఆక్షన్‌వేసిన సంస్థ ప్రకటించింది. కారు లైసెన్సు ప్లేట్ నంబరుకు ఇంత భారీ ధర పలకడం ఇదే మొదటిసారి. ఎమిరేట్స్ ఆక్షన్ ఎల్‌ఎల్‌సి ఈ నంబరును మొట్టమొదటిసారే ఇంతధరకు విక్రయించింది. ఏడు నంబరుకు సాదీలో ఎంతోప్రాధాన్యతనిస్తారు. ఈ వేలంద్వారా వచ్చిన మొత్తం దుబాయి రాజు షేక్‌మహ్మద్ బిన్ రషీద్ గ్లోబల్ ఫుడ్ ఇనీషియేటివ్‌కు చేరవేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సంస్థద్వారానే వన్‌బిలియన్ మీల్స్ విరాళం కార్యాచరణను కొనసాగిస్తున్నారు. సంపన్నులు వినియోగించే కార్లకు ఉపయోగించే హోదా కలిగిన నంబర్లకు వేలం వేయడం తరచూ జరుగు తుంటుంది. వారి హోదా, సంపదలను తెలియజేసేందుకు వీలుగా ఈనంబర్లను కూడా జోడించుకుంటారు. 2008లో కూడా సౌదీ వ్యాపారి సయీద్ అబ్దుల్ గఫార్ ఖౌరీ ఒక నంబర్‌వన్ అని ఉన్న కారుప్లేట్‌కోసం 52.2 మిలియన్ల దిర్హమ్‌లు చెల్లించాడు. మధ్యప్రాచ్యంలో నిర్వహించే వేలం పాటల్లో వానిటీ ప్లేట్లకు భారీ ధర పలుకుతుంది. సింగిల్ అక్షరం ఆర్‌ప్లేట్‌కు హాంకాంగ్‌లో ఈ ఏడాది తొలినాళ్లలోనే 25.5 మిలియన్ల హాంకాంగ్ డాలర్లు ధరపలికింది. అంటే అమెరికా డాలర్లలో 3.2 మిలియన్ డాలర్లకు సమానం. దుబాయిలో పన్నురహిత జీవనశైలి అమలులో ఉండటంతో తరచూ మెగా బిలియనీర్లు ఈతరహా వేలంపాటల్లోతమకు నచ్చినవి దక్కించుకుంటుంటారు. 2016లో బిజినెస్‌మాన్ బల్వీందర్ సింగ్ సాహ్ని డి5కు 33 మిలియన్ దిర్హమ్‌లు చెల్లించాడు.

## పాకిస్థాన్‌లో మరో సంక్షోభం

## నిరంతరం గ్యాస్ సరఫరా చేయలేమన్న పెట్రోలియం మంత్రి

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 10:** పాకిస్థాన్ ఇప్పటికే ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోవడం, కరెంట్ కోతలు లాంటి పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు తాజాగా పాకిస్థాన్ పెట్రోలియం శాఖ సహాయమంత్రి ముసాదిక్ మాలిక్ మరో షాకింగ్ విషయాన్ని ప్రకటించారు. దేశంలో 24 గంటలు గ్యాస్ సరఫరా అందించడం సాధ్యంకాదని పేర్కొన్నారు. గ్యాస్ నిల్వలు చాలా వరకు తగ్గిపోయాయని, సెహ్రీ, ఇఫ్తార్ సమయంలో గ్యాస్ లోడ్ షెడ్డింగ్ కూడా ముగుస్తుందని వెల్లడించారు. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న గ్యాస్ సరఫరా సమస్యను పరిష్కరించేందుకు తాను కరాచీకి వస్తానని తెలిపారు. గ్యాస్ బిల్లును కూడా పేద, ధనిక కుటుంబాలు వేరుగా ఉంటాయన్నారు. ధనికులు గ్యాస్ బిల్లులు ఎక్కువగా కట్టాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అయితే ఇటీవల గ్యాస్ సరఫరా అంశంపై పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రక్రియను పరిశీలించాలని, ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని తెలిపారు. అలాగే గ్యాస్ సరఫరాకు అంతరాయం కలకగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కానీ గత వారం గ్యాస్ తగ్గిపోవడం వల్ల పవర్ ప్లాంట్లకు, పరిశ్రమలకు గ్యాస్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు సుయి సౌతర్న్ గ్యాస్ కంపెనీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గ్యాస్ సరఫరా కొరతపై ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (కెసిసిఐ) స్పందించింది. దీనిపై వెంటనే ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని కోరింది. గ్యాస్ లేకుండా పరిశ్రమలు నడపలేమని బలవంతంగా వాటి ఉత్పత్తిని ఆపాల్సి వస్తుందని తెలిపింది. ప్రస్తుతం దేశంలో అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నప్పటికీ కరాచీ వ్యాపారాల వల్ల 54శాతం ఎగుమతి చేస్తున్నామని 68శాతం ఆదాయాన్ని అందిస్తున్నామని కెసిసిఐ అధ్యక్షుడు మహమ్మద్ తారిఖ్ యూసుఫ్ తెలిపారు.

## అమెరికాలో ముగ్గురి కాల్చివేత - పోలీసుల కాల్పుల్లో నిందితుడి హతం

**వాషింగ్టన్,ఏప్రిల్ 10:** అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలో ఘోరం జరిగింది. ఓ ఇంట్లో చిన్నారిసహా ముగ్గురిని ఓ దుండగుడు కాల్చి చంపాడు. వారిని కాపాడటానికి వచ్చిన పోలీసులపైనా కాల్పులు జరిపాడు. పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో ఆ దుండగుడు హతమయ్యాడు. ఓర్లాండో నగరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం రాత్రి 2..25 గంటల సమయంలో ఓ ఇంట్లో గొడవ జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఆ సమయంలో ఇంట్లో నుంచి కాల్పుల శబ్దం వచ్చింది. ఆ తర్వాత బయటకు వచ్చిన నిందితుడు పోలీసులపైనా కాల్పులు ప్రారంభించాడు. దాంతో, పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో అతడు మరణించాడు. మృతుల వివరాలను పోలీసులు వెల్లడించలేదు. మరోవైపు డెలావర్ రాష్ట్రంలోని క్రిష్టియానా మాల్‌లో ఓ వ్యక్తి జరిపిన కాల్పుల్లో ముగ్గురు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. వారిని ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. నిందితుడి కోసం గాలిస్తున్నామని తెలిపారు.

## జంషెడ్‌పూర్‌లో రెండు వర్గాల మధ్య ఘర్షణ

## 50మందికిపైగా అరెస్ట్, 144 సెక్షన్ విధింపు

**జంషెడ్‌పూర్,ఏప్రిల్ 10:** జార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్‌లో ఇరు వర్గాల మధ్య చెలరేగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి 50 మందికిపైగా నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయినవారిలో రాష్ట్ర బిజెపి నేత అభయ్ సింగ్ కూడా ఉన్నారని ఎస్ఎస్‌పి ప్రభాత్‌కుమార్ తెలిపారు. ఆదివారం జంషెడ్‌పూర్‌లోని శాస్త్రి నగర్‌లో రెండు వర్గాల మధ్య ఘర్షణలు జరిగాయి. ఆరుగురు గాయపడ్డారు. అల్లరి మూకలను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్ప వాయువు ప్రయోగించారు. నగరంలో 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించారు. జంషెడ్‌పూర్‌లో శనివారం రాత్రి హిందూ మతానికి చెందిన జెండాకు మాంసం ముక్క కట్టి ఉండటం కనిపించింది. దాంతో, ఆ మతానికి చెందినవారు తమకు అవమానం జరిగిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై శాస్త్రినగర్‌లో ఆదివారం సాయంత్రం రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఆందోళనకారులు పరస్పరం రాళ్లు, ఇటుకలు రువ్వుకున్నారు. రెండు దుకాణాలతో పాటు ఓ ఆటోరిక్షాకు నిప్పంటించారు. దాంతో, పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి ఆందోళనకారులను అదుపు చేశారు.

## అమృత్‌పాల్ సన్నిహితుడు పపల్‌ప్రీత్‌సింగ్ అరెస్ట్

## పక్కా సమాచారంతో వలవేసి పట్టుకున్న పోలీసులు

**చండీగఢ్, ఏప్రిల్ 10:** ఖలిస్థాన్ సానుభూతిపరుడు అమృత్‌పాల్‌సింగ్ అత్యంత సన్నిహితుడిగా భావిస్తున్న పపల్‌ప్రీత్‌సింగ్‌ను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. హోషియార్‌పూర్‌లో కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం, పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో అతడిని అదుపులోకి తీసుకున్నారు. అమృత్‌పాల్‌ను అరెస్ట్ చేయడానికి పంజాబ్ పోలీసులు మార్చి 18న చేపట్టిన ఆపరేషన్ విఫలమైన విషయం తెలిసిందే. ఆరోజు పోలీసుల కళ్లుకప్పి అమృత్‌పాల్ పారిపోయాడు. ఆ సమయంలో అతడి వెంట పపల్‌ప్రీత్ కూడా ఉన్నాడన్నది గమనార్హం. పరారీ తర్వాత పలు సిసిటివి ఫుటేజ్‌ల్లో వీరిద్దరూ కలిసి కనిపించారు. ఇటీవల వీరి ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ నేపథ్యంలో పపల్‌ప్రీత్



హోషియార్‌పూర్‌లో ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు వలవేసి పట్టుకున్నారు. అమృత్‌పాల్‌కు కుడిభుజంగా పపల్‌ప్రీత్‌కు పేరుంది. అమృత్‌పాల్‌ను పోలీసులకు చిక్కకుండా తప్పించడంలో పపల్‌ప్రీత్‌ది కీలక పాత్రగా గుర్తించారు. పపల్‌కు పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐతో సన్నిహిత సంబంధాలున్నాయని తెలుస్తోంది. పంజాబ్‌లో ఖలిస్థాన్ ఉద్యమాన్ని విస్తరించాలని ఐఎస్ఐ నుంచి ఎప్పటికపుడు అతడికి ఆదేశాలు అందుతున్నట్లు నిఘావర్గాలు గుర్తించాయి. ఇటీవల అమృత్‌పాల్‌కు సంబంధించిన ఓ వీడియో కూడా బయటకు వచ్చింది. తాను దేశం విడిచి పారిపోలేదని, త్వరలోనే ప్రపంచం ముందుకు మళ్లీ వస్తానని ఆ వీడియోలో అమృత్‌పాల్ పేర్కొన్నాడు. వైశాఖీ పర్వదినం సందర్భంగా పంజాబ్‌లో అల్లర్లు సృష్టించేందుకు అమృత్‌పాల్ వస్తాడనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దాంతో, ఆ రాష్ట్ర పోలీసులు అప్రమత్తమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. పోలీసులకు సెలవులు కూడా రద్దు చేశారు.

## ఐఎన్‌ఎస్ బ్రహ్మపుత్రలో ప్రమాదం

## ఓ యువ అధికారి మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** భారత నౌకాదళానికి చెందిన గైడెడ్ మిస్సైల్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ బ్రహ్మపుత్రలో ప్రమాదం జరిగిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ప్రమాదంలో 23 యేళ్ల యువ అధికారి మోహిత్ ప్రాణాలు కోల్పోయారు. ఈ నౌక తీరరక్షణ విధుల్లో ఉండగా, ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. దీనిపై నౌకాదళ సీనియర్ అధికారి మాట్లాడుతూ 'ఏప్రిల్ 8న ఐఎన్ఎస్ బ్రహ్మపుత్ర సముద్రంలో విధులు నిర్వహిస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మోహిత్ అనే హాల్ ఆర్టిఫిసియర్ 4 అధికారి తీవ్రంగా



గాయపడి ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదానికి కారణాలపై నౌకాదళం దర్యాప్తు చేపట్టింద్ని అని పేర్కొన్నారు. నౌకాదళంలో హాల్ ఆర్టిఫిసియర్ 4కు పెట్టీ ర్యాంక్ హోదా ఉంటుంది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మోహిత్‌కు నౌకాదళం నివాళి అర్పించింది.' నౌకాదళ చీఫ్ అడ్మిరల్ ఆర్.హరికుమార్, ఇండియన్ నేవీ సిబ్బంది మోహిత్‌కు నివాళి అర్పించారు. ఆ ధీశాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం అని నేవీ ట్వీట్ చేసింది. భారత నౌకాదళంలోని ఐఎన్ఎస్ రణ్‌వీర్ 2022 జనవరిలో ముంబయి తీరంలో ఉండగా పేలుడు జరిగి ముగ్గురు సిబ్బందితోపాటు 12మంది చనిపోయారు. 2021 అక్టోబర్‌లో ఐఎన్ఎస్ రణ్‌విజయ్ విశాఖపట్టణంలో ఉండగా జరిగిన అగ్ని ప్రమాదంలో నలుగురు మృతిచెందారు.

# బిల్లుల ఆమోదంపై కేంద్రం, రాష్ట్రపతికి తమిళనాడు అసెంబ్లీ తీర్మానం

- సిఎన్‌రవి వైఖరిపై ఫిర్యాదుల పరంపర
- తీర్మానం వెనువెంటనే ఆన్‌లైన్‌గేమింగ్ నిషేధ బిల్లుకు గవర్నర్ ఆమోదం

**చెన్నై, ఏప్రిల్ 10:** ఆన్‌లైన్ గేమ్‌లక్రమబద్దీకరణ, ఆన్‌లైన్‌గేమింగ్ వ్యవస్థలపై నిషేధం విధించే బిల్లుకు ఎట్టకేలకు తమిళనాడు గవర్నర్ సిఎన్‌రవి ఆమోదం తెలిపారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ప్రవేశపెట్టిన తీర్మానం వెనువెంటనే గవర్నర్ ఈ బిల్లులకు ఆమోదం తెలిపారు. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులకు నిర్దిష్ట కాలవ్యవధిలో గవర్నర్లు ఆమోదం తెలిపేవిదంగా చర్యలు తీసుకోవాలనికోరుతూ తమిళనాడు అసెంబ్లీ సోమవారం తీర్మానం ఆమోదించింది. అంతేకాకుండా త తీర్మానాన్ని కేంద్రం, రాష్ట్రపతికి కూడా పంపించాలనినిర్ణయించింది. గవర్నర్ గతనెలలోనే ఈ బిల్లును తిప్పిపంపించారు. 131రోజులపాటు ఈ బిల్లు గవర్నర్ వద్దనే పెండింగ్‌లో ఉందని తమిళనాడు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అసెంబ్లీలో రెండోసారి ఆమోదించి పంపించినా తిప్పిపంపించారని రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తోంది. అంతేకాకుండా సివిల్‌సర్వీస్ అభ్యర్థులతో మాట్లాడుతూ ఈ బిల్లులను ఒక స్వచ్ఛమైన విధానంలోనే తిరస్కరించామని, ఈ బిల్లులు డెడ్‌బిల్లులని ఆయన వ్యాఖ్యలు చేయడంపై తమిళనాడు డిఎంకెప్రభుత్వం మండిపడింది. ఆన్‌లైన్ గేమింగ్‌లో సుమారు 41 మంది చనిపోయారు. వీరంతా భారీ మొత్తాలు పోగొట్టుకోవడం వల్లనే ఆత్మహత్యలు పాలయ్యాని అందువల్లన ఈ బిల్లును తక్షణమే నిషేధించాలని కోరుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం లభించింది. ఎఐఎడిఎంకప్రభుత్వం కూడా ఇదేతరహా బిల్లును ఆమోదించింది. ఆన్‌లైన్‌గేమ్‌లను క్రమబద్ధీకరించాలని నిర్ణయించింది. కోర్టు ఉత్తర్వులు ఈ బిల్లును రద్దుచేసాయి. ఆ తర్వాత వచ్చిన డిఎంకెప్రభుత్వం ఈ బిల్లునురూపొందించి ప్రత్యేకించి జస్టిస్ కె చంద్రు అద్యక్షతన ఉన్న కమిటీ నివేదిక ఆధారంగా కొత్తబిల్లునురూపొందించి అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఆ తర్వాత గవర్నర్‌వద్దనే ఈ బిల్లులు ఆగిపోయాయి. రాష్ట్రగవర్నర్ నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచుతూ తమిళనాడుప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారన్నారు.



అంతేకాకుండా అసెంబ్లీ గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలుచేస్తున్నారని, శాసనవ్యవస్థ గొప్పతనాన్ని ఆయన తక్కువచేస్తున్నారని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యవ్యవస్థలో శాసనవ్యవస్థకు ఉన్న గొప్పదనం ఆయనకు తెలియందికాదని స్టాలిన్ అన్నారు. ఈ బిల్లుతోపాటే గవర్నర్ వద్ద 20కిపైగా ఇతర బిల్లులు కూడా పెండింగ్‌లోఉన్నాయి. వీటిలోనే యూనివర్సిటీలకు ఛాన్సలర్‌గా ఆయన్ను తొలగించే బిల్లుకూడా ఉంది. గతంలో ఈ వ్యవహారశైలిని ప్రశ్నించిన మీడియాకు గవర్నర్ సమాధానం చెపుతూ రాజ్యాంగం కల్పించిన అధికారాలప్రకారమే కొనసాగుతున్నట్లు వివరణ ఇచ్చారు. బిజెపి అధికారంలో లేని రాష్ట్రాల్లోకూడా ఇదే విధంగా గవర్నర్ వర్సెస్‌ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం అన్నట్లు నడుస్తున్నాయి. వీటిలో ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్, పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీలు కూడా ఇదేవిదమైన సవాళ్లు ఎదుర్కొంటున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోసేందుకు గవర్నర్లపై ఒత్తిడితెస్తున్నారని, కేంద్రం గవర్నర్లను తమ చెప్పుచేతల్లో ఉంచుకుంటున్నదని మండిపడుతున్నారు. నాగాలాండ్ గవర్నర్‌గా ఉన్న కాలంలో కూడా సిఎన్‌రవి విమర్శలు ఎదుర్కొన్నారు.



## 40యేళ్లు పదవులు అనుభవించి నెహ్రూగాంధీ కుటుంబంపై విమర్శలా?

## గులామ్‌నబీ ఆజాద్‌పై జమ్ముకాశ్మీర్‌నేతల ఆగ్రహం

**శ్రీనగర్, ఏప్రిల్ 10:** కాంగ్రెస్‌పార్టీపైనా, రాహుల్‌గాంధీపైని కేంద్ర మాజీ మంత్రి మాజీ కాంగ్రెస్‌నేత గులామ్‌నబీ ఆజాద్‌చేసిన వ్యాఖ్యలపై శ్రీనగర్ కాంగ్రెస్‌నేతలు మండిపడుతున్నారు. నాలుగుదశాబ్దాలపాటు నెహ్రూగాంధీ కుటుంబం భిక్షతో పలు పదవులు, హోదాను అనుభవించిన నాయకుడు ఇపుడు నాలుక తిప్పుకుని మాట్లాడుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఆజాద్ పార్టీపైనా, నెహ్రూగాంధీ కుటుంబంపైనా చేసిన విమర్శలు విద్రోహం కిందకే వస్తాయని ఆయన నెహ్రూగాంధీ కుటుంబ విదేయుడు అనడానికి ఎలాంటి అవకాశం లేదని పేర్కొన్నారు.

## ప్రపంచదేశాల్లో 65.78కోట్లకుపెరిగిన కేసులు

## 68.37 లక్షలకుచేరిన మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 10:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి మరింతగాపెరుగుతోంది. చిన్నచిన్న దేశాల్లో మరింత ఆందోళన వ్యక్తం అవుతోంది. సోమవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.49 కోట్లమందికికరోనా సోకి వారిలో 68.37 లక్షలమంది చనిపోయారు. మరో 39,687 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.78 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.81 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6419 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.47 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.58 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.24 లక్షలమంది చనిపోయారు. మరో 6973 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నట్లు తేలింది. ఆసియా దేశాల్లో మొత్తం 21.57 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.42 లక్షలమందిచనిపోయారు. మరో 15,504 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.41 కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణాఫ్రికా దేశాల్లో మొత్తం 6.84 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.53 లక్షలమందిచనిపోయారు. మరో 10,170 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.28 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,672 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,775 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లకు పైగాబాధితులు వెలుగులోకి రాగా వారిలో 26,792 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,50,279 మందిపరిస్థితి ఆందోళనకరంగామారింది.

## బాలుడితో అనుచిత ప్రవర్తన - దలైలామా క్షమాపణలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** బౌద్ధమత గురువు దలైలామా ఓ బాలుడి పెదాలపై ముద్దు పెట్టడం, తన నాలుకను నోటితో తాకాలని కోరడం తీవ్ర వివాదాస్పదమైంది. ఆయన తీరుపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమవడంతో దలైలామా స్పందించారు. ఆ బాలుడికి, అతడి కుటుంబానికి క్షమాపణలు తెలిపారు. ఈ మేరకు తన ట్విట్టర్ ఖాతాలో అధికారిక ప్రకటన విడుదల చేశారు. మిమ్మల్ని హగ్ చేసుకోవాలని ఉంది అని ఓ బాలుడు దలైలామాను కోరారు. ఆ సమయంలో వారి మధ్య జరిగిన సంభాషణకు సంబంధించిన విడియో క్లిప్ ఒకటి ప్రస్తుతం వైరల్ అవుతోంది. అందులో ఆయన చేసిన వ్యాఖ్యలు ఎవరినైనా తనను కలిసే వ్యక్తులు, ముఖ్యంగా చిన్నారులతో దలైలామా సరదాగా ఉంటారు. కొన్ని సార్లు వారిని ఆటపట్టిస్తుంటారు. బహిరంగ సభల్లో అయినా, కెమెరాల ముందైనా ఆయన అలాగే ఉంటారు. అయితే జరిగిన దాడికి ఆయన విచారం వ్యక్తం చేస్తున్నారు అని దలైలామా బృందం ఆ ప్రకటనలో వెల్లడించింది. తన వద్ద ఆశీర్వాదం తీసుకునేందుకు వచ్చిన ఓ భారతీయ బాలుడిని దగ్గరకు తీసుకొని అతడి



పెదవులపై దలైలామా ముద్దు పెట్టిన విడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ విడియోలో బౌద్ధ గురువు తన నాలుకను బయటపెట్టి,' నీ నోటితో నా నాలుకను తాకుతావా' అని అడగడం వినిపించింది. దీంతో ఆయన తీరుపై నెటిజన్లు తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటి ప్రవర్తనను సహించకూడదని పలువురు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు.

## పెళ్లివేడుకల్లో వధువు సెలబ్రిటీ ఫైరింగ్ - గాలిలోకి నాలుగురౌండ్ల కాల్పులు

**పోలీస్ కేసు నమోదు: విస్తృత దర్యాప్తు**

**లక్నో,ఏప్రిల్ 10:** ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో జరిగిన ఒక వివాహంలో వధువు రివాల్వర్ చేతబూని గాలిలోకి నాలుగు రౌండ్లు కాల్పులుజరపడంపై యుపి పోలీసులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. పెళ్లిలో వధువు వేదికపైనే రివాల్వర్‌ను తీసుకుని ఐదు సెకన్లపాటు గాలిల్లో నాలుగురౌండ్లు గాలిలోకి కాల్పులుజరిపింది. దీనిపై పోలీసులు దర్యాప్తుప్రారంబించడంతో ఇపుడు ఆ మహిళ పరారీలో ఉన్నట్లు తేలింది. ఇపుడు ఈ విడియోనెట్టింట వైరల్ కావడంతో ప్రభుత్వం కూడా తీవ్రంగా పరిగణించింది. ఈ విడియోలో ఒక వ్యక్తి వధువుకు లోడ్‌చేసిన రివాల్వర్ అందిస్తున్నాడు. వరుడు పక్కనే కూర్చుని ఈ వధువు వేడుకలకు చిహ్నంగా గాలిలోకి కాల్పులు జరిపింది. ఈమెకాల్పులపై వరుడు కూడా కొంతమేర భయకంపితుడయి కలవరపాటుకు గురయినట్లు కనిపించింది. ఆ తర్వాత రివాల్వర్‌ను ఆ వ్యక్తికి ఇచ్చేసింది. మరో వ్యక్తి వెనుకనిలుచుని నవ్వుతుండటం కనిపించింది. హత్రాస్ జంక్షన్ ప్రాంతంలోని సలేమ్‌పూర్‌గ్రామంలోని ఒక గెస్టు హౌస్‌లో ఈ వేడుకలు నిర్వహించారు. జైమాల్ వేడుక తర్వాతనే ఈ సంఘటన



జరిగింది. అక్కడ వధూవరులు ఇద్దరూ దండలు మార్చుకుని కూర్చున్నతర్వాత వారిని బంధువులు ఆశీర్వదించడం ప్రారంభించి ఫోటోలకు ఫోజులిచ్చారు. నల్లటి షర్టులో ఉన్న ఒక వ్యక్తి వధువు కుటుంబీకులనుంచి ముందుకువచ్చి వేదికపైకి రాగానే వధువు పక్కనే నిలుచున్నాడు. తనవద్దనున్న రివాల్వర్‌ను తీసి వధువుకు ఇచ్చాడు. వెనువెంటనే వధువు కాల్పులు జరిపింది. హత్రాస్ అదనపు ఎస్పి అశోక్ కుమార్‌సింగ్‌మాట్లాడుతూ ఇందుకు సంబంధించి విడియో ఆధారంగా కేసు నమోదు చేసామని, వధువు కుటుంబీకులను ఇంటారాగేట్‌చేస్తామన్నారు. అలాగే తుపాకి ఇచ్చిన వ్యక్తికోసం కూడా గాలిస్తున్నట్లు తెలిపారు. సెలబ్రిటీల వేడుకల్లో జరిగే ఈ కాల్పులకు తరచూ గాయపడుతున్న సంఘటనలు జరుగుతున్నాయి. చట్టప్రకారం వీటిపై నిషేధం ఉంది. సెలబ్రేటరీ ఫైరంగ్ చట్టవిరుద్ధమని లైసెన్సు ఉన్నా ఇలా చేసేందుకు వీలులేదన్నారు.



## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ..


'నటసింహ' నందమూరి బాలకృష్ణ హీరోగా, దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వీరసింహారెడ్డి', మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్‌లు సంయుక్తంగా నిర్మించిన ఈచిత్రం థియేటర్లలో విడుదల ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది.. ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లను రాబట్టిన చిత్రంగా నిలిచింది.. ఇపుడు ఈచిత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ అవుతోంది.. త్వరలో 'స్టార్‌మా'లో ఈచిత్రం వరల్డ్ టెలివిన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులను అలరించనుంది.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటించింది.. వరలక్ష్మీశరత్‌కుమార్, హనీరోజ్, దునియా విజయ్ కీలకపాత్రల్లో అలరించిన సంగతి తెలిసిందే. థమన్ సంగీతం అందించారు.

## 'కిసీకా భాయ్ కిసీకి జాన్'

బాలీవుడ్ స్టార్‌హీరో సల్మాన్‌ఖాన్‌తాజాగా ఈ ఈద్‌కు కిసీకా భాయ్ కిసీకి జాన్ అనే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులముందుకు రాబోతున్నారు. పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రం అజిత్ వీరమ్‌కి అధికారిక రీమేక్. తాజాగా సోమవారం చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. రామ్‌చరణ్‌తో సహా కొన్ని పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సల్మాన్‌తో మంచి బాండింగ్‌ను పంచుకున్న విక్టరీ వెంకటేష్ కీలకపాత్రలో నటించారు. ఫర్హాద్ సంజీ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సల్మాన్‌ఖాన్ ఫిల్మ్స్ బ్యానర్‌పై సల్మాన్‌ఖాన్ బిగ్గని నిర్మించారు. భూమిక, జగపతిబాబు, షెహనాజ్ గిల్, విజేందర్ సింగ్, పాలక్ తివారీ కీలకపాత్రలో నటించారు.



## 'వకీల్ సాబ్2' కన్ఫర్మ్!



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ తన కెరీర్‌లోనే భారీగ్యాప్ తీసుకుని మళ్లీ సినిమాల్లోకి బ్లాస్టింగ్ లాంటి రీ ఎంట్రీ ఇచ్చిన మూవీ 'వకీల్‌సాబ్‌న.. వేణు శ్రీరామ్ ఈచిత్రాన్ని తెరకెక్కించిన సంగతి తెలిసిందే.. ఈ సోషల్ డ్రామా పవన్ ఫ్యాన్స్‌కు కావాల్సినంత సాలిడ్ మూమెంట్స్, ఎక్కడా మిస్ కాకుండా వచ్చింది.. దీంతో వేణు శ్రీరామ్‌ను మాస్‌గాడ్‌గా అనుకుంటూ అప్పటి నుంచి అలా పిలవటం మొదలెట్టారు. అప్పట్లో ఈచిత్రం భారీ వసూళ్లనే రాబట్టింది. తాజాగా ఈచిత్రం రిలీజై రెండేళ్లు పూర్తిచేసుకుంది.. కాగా ఆయన అభిమానులు వేణు శ్రీరామ్‌తో ఓ ట్విట్టర్ స్పేస్ నిర్వహించుకోగా, అందులో వకీల్ సాబ్2 పై వేణు క్లారిటీ ఇవ్వటం ఇపుడు క్రేజీగా మారింది.. ఈసినిమాకు సీక్వెల్ ఉందని ప్రస్తుతం స్క్రిప్టు రాస్తున్నానని తెలిపారు. ఈమేరకు కన్ఫర్మ్ చేశారు. దీంతో వకీల్ సాబ్2 ట్యాగ్ ట్విట్టర్‌లో దేశవ్యాప్తంగా ట్రెండవుతోంది..



న్యూ ఫొటో లుక్: అనన్యా పాండే

## మహేష్ స్టైలిష్ లుక్ షేర్ చేసిన నమ్రత

సూపర్‌స్టార్ మహేష్‌బాబు 47 ఏళ్ల వయసులో కూడ సూపర్ యంగ్‌గా కన్పిస్తున్నారు. ఆయన గత కొన్నేళ్లుగా రివర్ ఏజింగ్‌లో ఉన్నట్టు కన్పిస్తున్నారు.. ఇపుడు మహేష్ భార్య, ఒకప్పటి నటి నమ్రతా శిరోద్కర్ సోమవారం ఉదయం ఆయన స్టైలిష్ పిక్‌ను చేశారు. బ్లూ సూట్‌లో ఉన్న మహేష్‌బాబు సూపర్‌స్టైలిష్‌గా ఉన్నారు. మహేష్ కొద్దిగా జుత్తుతో , తెల్లటి చొక్కాను ధరించి నెటిజన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. సూట్ గేమ్ అనన పాయింట్ ..అంటూ నమ్రత పేర్కొం ది. ఈ తాజా చిత్రం ఓ ప్రముఖ దుస్తుల బ్రాండ్ కోసం మహేష్ చేసిన ఇటీవల ప్రచార కార్యక్రమాల్లో ఒకటి.. తాజాగా విడుదల చేసిన ఈఫొటో లో మహేష్ అల్ట్రా స్టైలిష్ అవతార్‌లో కన్పింస్తున్నారు. కెరీర్‌గా పరంగా చూస్తే మహేష్ ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో తన 28వ చిత్రం చేస్తున్నారు.. ఈసినిమాపై ఇప్పటికే ప్రేక్షకులు, అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడిన విషయం



## 'విరూపాక్ష' ప్రీరిలీజ్ ఈవెంట్ సన్నాహాలు



మెగా హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా, దర్శకుడు కార్తీక్ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ థ్రిల్లర్ విరూపాక్ష... సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.. ఇప్పటికే ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చింది..తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌పై మేకర్స్ అధికారిక ప్రకటన చేయటం జరిగింది.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఏలూరులోని సిఆర్ రెడ్డి కళాశాల మైదానంలో ఏప్రిలన 16 నిర్వహించనున్నట్టు మేకర్స్ తెలిపారు. సాయంత్రం 4గంటల నుంచి ఈ వేడుక ప్రారంభం అవుతుందని అన్నారు.. శ్రీ వెంకటేశ్వర సినీచిత్రం పతాకంపై బివిఎస్ఎన్‌ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. ఏప్రిల్ 21న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## అల్లు అర్హ స్పెషల్ అట్రాక్షన్: సమంత

స్టార్ బ్యూటీ సమంత రూత్‌ప్రభు, మోహన్ హీరో హీరోయిన్లుగా గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ పాన్‌ఇండియా పౌరాణిక చిత్రం 'శాకుంతలం'.. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించారు. ఈమూవీలో శకుంతలగా సమంత నటించగా, దుష్యంతుడిగా దేవ్ మోహన్ కన్పించనున్నారు. అల్లు అర్జున్ కుమారెర్త అల్లు అర్హ బాల భరతుడు పాత్రలో నటించింది. శాకుంతలం ప్రమోషనర్లలో సమంత, ఈచిత్రంలో అల్లు అర్హ పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.. సమంత మాట్లాడుతూ, అల్లు అర్హ ఆలోచనా శక్తి అద్భుతం .. ఈ బాలికలకు మంచి భవిష్యత్తు ఉంటుంది.. అర్హ భవిష్యత్తు విషయంలో అల్లు అర్జున్ జోక్యం చేసుకోవాల్సి అవసరం ఉండకపోవచ్చు అని పేర్కొంది. ఆమె సొంతంగా నిర్ణయాలు తీసుకోగలదని, శాకుంతలంలో ఆమె పాత్ర నటన అద్భుతంగా చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయన్నారు. గుణటీమ్ వర్క్స్ , దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో సమంత గెటప్ అద్భుతంగా ఉండబోతోందని తెలుస్తోంది. సమంత నటిస్తున్న తొలి పౌరాణిక చిత్రం కావటంతో 'శాకుంతలం'పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.




## టిఎఫ్‌సిసి నంది అవార్డుల వేడుక

తెలంగాణ ప్రభుత్వ సహకారంతో తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్సు ఆధ్వర్యంలో టిఎఫ్‌సిసి నంది అవార్డులు సౌత్ ఇండియా–2023 వేడుకలు దుబాయ్‌లో ఘనంగా నిర్వహించేందుకు డాక్టర్ ప్రతాని రామకృష్ణగౌడ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను సోమవారం ఫిలింఛాంబర్‌లో ప్రముఖ రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్ చేతులమీదుగా ఆవిష్కరణ గావించారు.. కార్యక్రమంలో ఆర్‌ఆర్‌ఆర్ సినిమాటోగ్రాఫర్ కెకె సెంథిల్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు.. విజయేంద్రప్రాసద్, కెకె సెంథిల్‌కుమార్, టిఎఫ్ఐఐసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు, ప్రసన్నకుమార్, కెఎల్ఎన్‌ప్రసాద్, శంకర్ గౌడ్, అశోక్ గౌడ్,వంశీ శ్రీశైలం, నటి శుభశ్రీ తదితరులు పాల్గొన్నారు. విజయేంద్రప్రసాద్ మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా నిలిచిపోయిన నంది అవార్డులను మళ్లీ ప్రతాని గారుప్రభుత్వ సాయంతో ఇవ్వటం సంతోషదాయకం అన్నారు. అయితే తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తీసేచిత్రాలకు స్పెషల్‌గా నంది అవార్డులు కేటాయిస్తే బావుంటుందనేది తన ఆలోచనగా చెప్పారు.తెలంగాణలో అద్భుతమైన టూరింగ్ స్పార్ట్స్ ఉన్నాయన్నారు.వాటిని బేస్ చేసుకుని 90శాతం అక్కడే షూటింగ్ చేసే సినిమాలకు నందిఅవార్డులతోపాటు నగదు ప్రోత్సాహకాలిస్తే మరిన్ని చిత్రాలు రూపొందించటంతోపాటు తెలంగాణలోటూరిజమ్ పెరిగే అవకాశం ఉంటుందన్నారు.



## 'జవాన్'లో గెస్ట్ రోల్ షూట్ కంప్లీట్?!



బాలీవుడ్ స్టార్‌హీరో షారూఖ్‌ఖాన్ తాజా చిత్రం 'జవాన్'. ఈచిత్రంలో ముఖ్యమైన పాత్ర కోసం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను తీసుకుంటున్నారని అప్పట్లో వైరల్ అయ్యాయి.. అయితే ప్రస్తుతం అల్లు అర్జున్ జవాన్‌లో గెస్ట్‌రోల్‌కోసం ఇప్పటికేషూటింగ్ పూర్తిచేసినట్టు తెలిసింది.. బన్నీ 'జవాన్'లో తన పాత్రకు సంబంధించిన షూట్ కావటం మాత్రమే కాకుండా, త్వరలో విడుదల కానున్న ఈచిత్రం టీజర్‌లో కన్పించే అవకాశం ఉన్నట్టు తెలి సింది.. ఇది ప్రస్తుతానికి ఇది ఊహాగానం మాత్రమే అని తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది..

## 'ఆస్కార్' విజేతల సన్మానసభకు పిలుపులేవీ?

తెలుగు చిత్ర పరిశ్రమ తరపున ఆదివారం జరిగిన ఆస్కార్ విజేతల సన్మాన సభను మొక్కుబడిగా నిర్వహించినట్టుగా ఉందని ప్రముఖ నిర్మాత , డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటరన నట్టి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాకు అత్యంత ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డు లభించటం చాలా సంతోషం అన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమకు చాలా గర్వించదగ్గ అంశమన్నారు. ఈ తరుణంలో ఆస్కార్ విజేతలకు తెలుగు చిత్ర పరిశ్రమ సన్మానం జరిపిన తీరు మాత్రం విమర్శలకు తావిస్తోందన్నారు. తెలుగు ఫిలిం ఛాంబర్,తెలుగు నిర్మాతల మండలి వాళ్లు అంతా హడావుడిగా , మొక్కు బడిగా ఈ వేడుకను నిర్వహించాల్సి న అవసరం ఏమొచ్చిందని తాను ప్రశ్నిస్తున్నానని అన్నారు. చిత్ర పరిశ్రమలోని వివిధ శాఖల కు, వివిధ

### నట్టి కుమార్ ఆగ్రహం



అసోసియేషన్లకు, వివిధ ప్రము ఖులకు, సాంకేతిక నిపుణులకు పిలుపులు లేకుండా ఎవరో థర్డ్ పార్టీ ఆర్గనైజర్లకు వేడుక నిర్వహించమని చేతులు దులిపేసు కోవటం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. నిర్మా తల మండలిలో జాయింట్ సెక్రటరీగా ఉన్న తనకు ఆదివారం వేడుక అయితేశుక్రవారం మీటింగ్‌లో వేడుకకు రమ్మని బాధ్యతలు పంచుకోమని చెప్పారని,దీంతో వారి నిర్వహణ తీరు నచ్చక, నేను వేడుకకు అసలు పోదలచుకోలేదని అన్నారు. ఇతర నిర్మాతలను, ఇతర ప్రముఖు లను పిలకవపోవటం అటుంచి కనీసం ఆర్‌ఆర్‌ఆర్ హీరోలు కానీ నిర్మాత కానీ హాజరుకాలేదంటే, వారి వీలు చూసుకోకుండా అంత అర్జెంట్‌గా పెట్టాల్సి న అవసరం ఎందుకొచ్చిందన్నారు. అలాగే వేదికపై తెలంగాణ మంత్రులు, ఎఫ్‌డిసి చైర్మన్ వంటి ప్రముఖులు హాజరుకాటం సంతోషం అన్నారు. అయితే ఎపి ప్రభుత్వానికి సంబంధించిన మంత్రులు, ఎఫ్‌డిసి చైర్మన్, ఎలక్ట్రానిక్ మీడియా చైర్మన్ వంటి ప్రముఖులు ఎందుకు హాజరుకాలేదో చెప్పాల్సి న అవసరం ఉందన్నారు. ఇది ఓ రకంగా ఎపి ప్రభుత్వాన్ని అవమానించినట్టుగా తాను భావిస్తున్నానని అన్నారు.

## రింకూ సింగ్‌పై షారూక్ క్రేజీ పోస్ట్

మనదేశంలో సినిమాలు, క్రికెట్ మంచి ఎంటర్‌టైనర్స్‌ను అందిస్తున్నాయనే విషయం తెలిసిందే. ఒకవైపు సినిమాలు పాన్‌ఇండియాస్థాయిలో ప్రేక్షకులను అలరిస్తుంటే మరోవైపు క్రికెట్‌కూడ అంతే క్రేజ్ ఏర్పడింది. ఇక క్రికెట్‌లో ఐపిఎల్‌కు ఎనలేని అభిమానులున్నారు. ఐపిఎల్‌లో లాసన ఓవర్ అంటే ఎక్కడా లేని ఉత్కంఠ రేకెత్తిస్తుందనే సంగతి విదితమే. ఆ ఒక్క ఓవర్‌లోనే ఎన్నో విజయాలు మలుపు తిరిగిపోతుంటాయి.. తాజాగా గుజరాత్ టైటాన్స్ వర్సెస్ కోల్‌కతా టీం మ్యాచ్‌లో లాస్ట్ ఓవర్‌లో రింకూ సింగ్ అనే యువ ఆటగాడు ఏకంగా 5 సిక్సర్లు కొట్టి ఒక్కసారిగా ఓవర్ నైట్ హీరో అయ్యాడు. కోల్‌కతా టీం మ్యాచ్ ఆల్‌మోస్ట్ పోయిందనుకునే సమయంలో ఈ యువ ఆటగాడు ఇన్నింగ్స్ ఒక్కొక్కరికి మైండ్ బ్లాక్ చేసింది.. దీంతో తన టీం విజయంపై అసలు వదిలేసుకున్న షారూక్‌ఖాన్ కూడ ఆశ్చర్యపోయారు. దీంతో మ్యాచ్ అనంతరం రింకూ సింగ్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.అంతేకాదు సోషల్ మీడియాలో క్రేజీ పోస్ట్ కూడ పెట్టారా యన.. తన లేటెస్ట్ భారీ హిట్ 'పఠాన్' పోస్టర్‌లో రింకూ సింగ్‌ను మార్ఫ్‌చేసి చాలా పెద్ద థాంక్స్‌అని తెలిపారు. మరో ఇద్దరు ఆటగాళ్లు వెంకటేష్ అయ్యర్,నితీష్ రానాలకు కూడ షారూక్ థాంక్స్ తెలిపారు. ఈ సెన్సేషనల్ ఇన్నింగ్స్‌పై షారూక్ పెట్టిన పోస్ట్ ఇపుడు వైరల్‌గా మారింది,




## 'సీతారామం2' పై స్పందన

క్లాసిక్ ప్రేమకథా చిత్రంగా 'సీతారామం' నిలిచింది.. దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్ ప్రధానపాత్రల్లో నటించారు. ఈచిత్రం బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లను రాబట్టింది. క్లాస్ సినిమాలు బాగా తీస్తే మాస్ కూడ అదరిస్తారని ఈసినిమా మరోసారి నిరూపించింది.. వైజయంతీ మూవీస్ పతాకంపై అశ్వనీదత్ ఈచిత్రాన్ని నిర్మించారు. ఈచిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వంలో వహించారు. మృణాల్ ఈచిత్రంలో తన అందం, అభినయంతో ప్రేక్షకులకు మరింత చేరువైంది.. తాజాగా ఈ భామ తన ట్విట్టర్‌లో ప్రశ్నోత్తరాల సెషన్‌ను నిర్వహించింది.. ఈతరుణం లో ఒక అభిమాని సీతారామం–2 సాధ్యమేనా? అని ప్రశ్నించారు. అందుకు మృణాల్ స్పందిస్తూ.. 'నాకు నిజంగా ఆలోచన లేదు. కానీ నేను ఉండాలనుకుంటున్నాను.' అంటూ పేర్కొంది.. ఈ ఎపిక్ లవ్‌స్టోరీకి సీక్వెల్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది.. మృణాల్ చివరగా హిందీ చిత్రం 'గుమ్రా'లో కన్పించింది. ప్రస్తుతం నాని 30వ చిత్రంలో ఆమె లేడీ లీడ్‌రోల్‌లో నటిస్తోంది.



## తిరువీర్‌తో రవికుమార్ నిర్మాతగా చిత్రం

ఏషియన్ ఫిలిమ్స్ నారాయణదాస్ నారంగ్ సమర్పణలో ఒక పిరియడ్ ఫిల్మ్ రూపొం దుతోంది. రవి పనస ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై ప్రొడక్షన్‌నెం1గా రూపొందుతున్న ఈచిత్రాన్ని ప్రముఖ వ్యాపారవేత్త రవికుమార్ పనస అత్యున్నత సాంకేతిక విలువలతో నిర్మిస్తున్నారు. 'మసూద' వంటి సూపర్‌హిట్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు హీరోగా చేరు వైన తిరువీర్ ఈచిత్రంలో హీరోగా నటిస్తున్నారు. విభిన్న కథాంశంతో నూతన దర్శకుడు జిజి దర్శకత్వంలో రూపొందుతున్న ఈచిత్రానికి సంబంధించిన ప్రీప్రొడక్షన్ పనులు ప్రారంభమయ్యాయి.. ఇంకా టైటిల్ నిర్ణయించని ఈచిత్రాన్ని ప్రస్తుతానికి ప్రొడక్షన్ నెం1గా పరిగణిస్తున్నారు. ఎక్కడా రాజీపడకుండా మునుపెన్నడూ చూడని కథాంశంతో ప్రతిభావంతమైన నటులతో, దర్శకుడితో ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈచిత్రం ప్రేక్షకులను అలరిస్తుందని రవికుమార్ పనస తెలిపారు. ఏషియన్ ఫిలింస్ సమర్పణలో ఈ సినిమాను తీస్తుండటం మరింత సంతోషదాయకమని అన్నారు. ఇది ఒక పీరియడ్ యాక్షన్ డ్రామా జాన్‌లో రూపొందుతోందని తెలిపారు.





## పెంచిన విద్యుత్ చార్జీలపై మాజీ ఎమ్మెల్యే నిరసన

నరసన్నపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



నేటికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు 7సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై 57వేల కోట్ల విద్యుత్ చార్జీలు భారాలు మోపిన జగన్మోహన్‌రెడ్డిని ఎందుకు నమ్మాలి అని మోటార్లకు మీటర్లు, రైతు మెడకు ఉరి తాళ్లు అనే నినాదంతో స్థానికపార్టీ కార్యాలయం నుంచి మాజీ శాసనసభ్యులు, ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీగా పట్టణంలోని సబ్‌స్టేషన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన తెలుపుతూ అనంతరం మీడియా ముఖంగా ఖండించారు. బగ్గు రమణమూర్తి మరియు మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, మండల పట్టణ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దానం అభివృద్ధి వేదిక నిరంతర పోరాటం

మందస, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



ఉద్దానం ప్రాంతంలో పట్టి పీడిస్తున్న కిడ్నీ మహమ్మారిని తరిమి కొట్టాలని గత 8 సంవత్సరాల నుంచి ఉద్దానం అభివృద్ధి వేదిక పోరాటం ద్వారా నేడు 200 పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధించుకున్నామని వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ తెలిపారు. ఉద్దానం అభివృద్ధి వేదిక స్థానంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసిందని యూడిఎఫ్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంతో మంది కిడ్నీ రోగులకు డయాలసిస్ కేంద్రాన్ని హరిపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసినందుకు మంత్రి అప్పలరాజుకు యుడిఎఫ్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్‌తో పాటు దున్న హరికృష్ణ, యుడిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## తాతారావు పరామర్శ

మందస, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



మండలంలో బిడిమి గ్రామంలో జుత్తు తాతారావు ఆత్మీయ కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జుత్తు జగన్నాయకులు తమ్ముడు కృష్ణమూర్తి భార్య రూపావతి ఇటీవల కాలంలో మరణించారు. విషయం తెలుసుకున్న తాతారావు ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కృష్ణమూర్తి కుటుంబానికి ధైర్యాన్ని నింపారు. తాతారావుతో పాటు మత్స్యకార నాయకులు మరియు జేటిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభించిన మాజీ మంత్రి కృపారాణి

టెక్కలి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

టెక్కలి డిగ్రీ కళాశాలలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్‌ను సోమవారం కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ గోవిందమ్మ, ఎంపీపీ సరోజనమ్మ, తహశీల్దార్ కిషోర్, బ్యాంక్ అధికారులు, గుప్తా, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విశాఖలో బీసీల రాజ్యాధికార సదస్సు

టెక్కలి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ఈ నెల 11వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు విశాఖపట్నంలో గల సెంట్రల్ లైబ్రరీ బివికె కాలేజీలో ఆధునిక వైతాళికుడు మహాత్మా జ్యోతిరావుపూలే 196వ జయంతి మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని బీసీలకు రాజ్యాధికారం అనే అంశంపై బహుజన్ సమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించడం జరుగుతుందని శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్షులు బోకర నారాయణరావు తెలిపారు. కావున బీసీల రాజ్యాధికార సదస్సులో బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ ప్రజలు, మేధావులు, నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పెరుగుతున్న విద్యుత్ చార్జీలపై నిరసన తెలిపిన గౌతు శిరీష

పలాస, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



పెరుగుతున్న విద్యుత్ చార్జీలపై విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష నిరసన వ్యక్తం చేశారు. 2023 ఏప్రిల్ నెల నుంచి యూనిట్‌పై 40పైసలు విద్యుత్ చార్జీలు పెంచారని అన్నారు. గడచిన నాలుగేళ్లలో జగన్మోహన్‌రెడ్డి అదనపు విద్యుత్ సామర్థ్యం పెంచలేదని, పైగా విద్యుత్ కోతలు పెంచారని అన్నారు. ఈ ప్రభుత్వం సంస్థలలో విద్యుత్ ఉత్పత్తి చేయకుండా నిలిపివేసి కమీషన్ల కోసం ఒక యూనిట్ సరాసరి రూ.9లు పెట్టి బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేశారని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం మిగులు విద్యుత్ ఉత్పత్తి చేసి ఇతర రాష్ట్రాలకు అమ్మడం ద్వారా విద్యుత్ చార్జీలు పెంచలేదని రూ.61 వేలు విలువ చేసే ట్రాన్స్‌ఫార్మర్‌ను రూ.1.30లక్షలకు పెంచి జగన్ బినామీ కంపెనీ అయిన షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ వద్ద భారీ సంఖ్యలో కొనుగోలు చేశారని అన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు తెలంగాణతో పాటు దేశంలో పది రాష్ట్రాలకు పైగా వ్యతిరేకిస్తున్నాయని, మోటారుకు మీటర్లు పెట్టి రైతు మెడకు ఎందుకు ఉరి బిగిస్తున్నారని అన్నారు. విద్యుత్ సంస్థలకు ప్రభుత్వ బకాయిలు చెల్లించకుండా విద్యుత్ చార్జీలు పెంచుతున్నాడని అన్నారు. విద్యుత్ చార్జీలను భారీగా పెంచిన జగన్‌ను ఎందుకు ప్రజలు నమ్మాలని, మోటార్లకు మీటర్లు పెట్టి రైతు మెడకు ఉరి వేస్తున్న జగన్‌ను ఎందుకు నమ్మాలని, గృహాలకు స్మార్ట్ మీటర్లు పెడుతున్న జగన్‌ను నమ్మాలా? సైకో పోవాలి సైకిల్ రావాలి, విద్యుత్ చార్జీల భారాలకు అడ్డకట్ట పడాలని అన్నారు.

## పోరాటాలతోనే పోర్టు సాధ్యమైంది

సంతబొమ్మాళి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త





ఈ ప్రాంతంలో పోర్టు కోసం ఎన్నో దశాబ్దాల నుంచి పోరాటాలు చేస్తున్నాం. ఈ ప్రాంతం ప్రజలు త్యాగాలతోనే పోర్టు సాధ్యమైందని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. సంతబొమ్మాళి మండలం మూలపేటలో పోర్టు నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 19న శంకుస్థాపన చేయనున్న సందర్భంగా మంత్రి అమర్నాథ్, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికల్ వలవన్, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధికలతో సోమవారం ఆయన స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన భావనపాడు వద్ద పోర్టు నిర్మాణం వలన ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. పోర్టు నిర్మాణంతో శ్రీకాకుళం జిల్లాకు ఇబ్బందులు వెనుకబాటు తొలగిపోతుందని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు తరఫున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అయితే మంత్రి అమర్నాథ్‌కు పోర్టు బాధిత గ్రామస్తులు శంకుస్థాపనకు ముందే తమ ప్యాకేజీలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే శంకుస్థాపన, బహిరంగ సభ కూడా పోర్టు గ్రామాల పరిధిలో నిర్వహించాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి అమర్నాథ్ ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు ముందుగానే నిర్వాసితులకు ఉన్న సమస్యలను క్లియర్ చేస్తామన్నారు. అయితే భావనపాడు పోర్టుకు సంబంధించి గ్రామానికి వెళ్ళే రోడ్డు బాగా చిన్నది కావడంతో ముఖ్యమంత్రి బహిరంగ సభకు శంకుస్థాపనకు ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఎదుర్కోవాల్సి వస్తుందని జిల్లా ఎస్పీ రాధిక మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి కార్యాలయంతో మాట్లాడి నిర్ణయాన్ని వెల్లడిస్తామన్నారు. ఈ పర్యటనలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కాయల వెంకటరమణారెడ్డి, టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కెల్లి గోవింద్, వైస్ ఎంపీపీలు నక్క భీమారావు, పొందర రామకృష్ణ, సర్పంచ్ బాబూరావు, తహశీల్దార్ చలమయ్య, ప్రజాప్రతినిధులు, పోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యాకానుకపై జాగ్రత్తలు తప్పనిసరి

ఆమదాలవలస, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న బాల బాలికలకు అందిస్తున్న 4వ విడత జగనన్న విద్యాకానుక కిట్లు భద్రత, పంపిణీ, నిర్వహణపై పలు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని స్టేట్ అబ్జర్వర్ విజయభాస్కర్ తెలిపారు. ఆమదాలవలస మండల వనరుల కేంద్రం సమావేశ మందిరంలో మండల విద్యా సంక్షేమాధికారి కూర్మారావు అధ్యక్షతన జరిగిన సర్వశిక్ష అభియాన్ సిబ్బంది సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పిల్లలకు జూన్ 12వ తేదీన అర్హత బస్సుల ద్వారా స్కూళ్లకు పంపించి పంపిణీ చేయుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి సిబ్బందికి సూచించారు. వచ్చిన మెటీరియల్‌ను భద్రపర్చుటకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో పని చేస్తున్న సిఆర్‌పిలు, ఎమ్మార్సీ సిబ్బంది, మోనటరింగ్ అధికారి హరికృష్ణతో పాటు ఎంఐఎస్ కోఆర్డినేటర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురంలో జనం కోసం జనసేన

ఆమదాలవలస, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



ఆమదాలవలస నియోజకవర్గం పొందూరు మండలం నరసాపురం గ్రామంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహనరావు ఆధ్వర్యంలో ఇంటింటికి జనసేన పార్టీ సిద్ధాంతాలు, షణ్ముఖ వ్యూహం, అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ రైతులకి అండగా నిలబడిన విధానం మరియు నియోజకవర్గంలో రైతుల పక్షాన నిలబడి చేసే పనుల విధివిధానాలను కరపత్రం రూపంలో జనం కోసం జనసేన కార్యక్రమంలో వివరించి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయనతో పాటుగా మండల నాయకులు యలకల రమణ, బుడుమూరు లక్ష్మణ్, పిన్నింటి సురేష్, రమణ, గొర్లె వసంత్‌కుమార్, గణేష్, పొన్నాడ బాలు, లొట్టి సూరిబాబు, లొట్ల చైతన్య, రాంబాబు, దువ్వాడ సాగర్, హేమసుందర్ సింహాద్రి, మెండ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ల్యూబ్రికెంట్ తయారీ ప్లాంట్‌ని నిర్మించబోతున్న ఎక్సాన్ మొబిల్

ఎల్.ఎన్.పేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

రాయఘడ్‌లోని మహారాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు చెందిన ఇసాంబె ఇండస్ట్రియల్ ఏరియాలో ల్యూబ్రికెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌ను నిర్మించనున్నట్లు ఎక్సాన్ మొబిల్ దాదాపు రూ.900 కోట్లు (110 మిలియన్ డాలర్లు)పెట్టుబడి పెట్టనున్నట్లు తెలిపింది. ఈ ప్లాంట్ అందుబాటులోకి వస్తే తయారీ, ఉక్కు విద్యుత్, మైనింగ్, నిర్మాణం వంటి పారిశ్రామిక రంగాలతో పాటు ప్యాసింజర్, కమర్షియల్ వెహికల్ సెగ్మెంట్‌ల నుంచి పెరుగుతున్న దేశీయ డిమాండ్‌ను తీర్చడానికి ఏటా 1,59,000 కిలోలీటర్ల ఫినిష్డ్ ల్యూబ్రికెంట్ తయారు చేసే సామర్థ్యం ఉంటుంది. ఇది 2025 చివరి నాటికి తన కార్యకలాపాలను ప్రారంభిస్తుందని ఆశించబడుతుంది.

## ఆదిత్యుని దర్శించుకున్న పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్

శ్రీకాకుళం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



కలియుగ ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రధాత అరసవిల్లి శ్రీసూర్యనారాయణస్వామి వారిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం దర్శించుకున్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభం, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి బొడ్డేపల్లి శాంతి, తహశీల్దార్ కె.వెంకటరావు, ఆలయ పాలక మండలి సభ్యులు, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల నెత్తిన బాదుడే బాదుడు

కంచిలి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

వైఎస్సార్ పార్టీ అధికారంలో పేదప్రజల నెత్తిన బాదుడే బాదుడు జరుగుతుందని మండల తెలుగుదేశం నాయకులు అన్నారు. సోమవారం కంచిలి విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం కోసం పాదయాత్రలో అనేక హామీలు గుప్పించి అధికారం వచ్చిన తర్వాత హామీలు నెరవేర్చకుండా ఒక చేతిలో పథకాలంటూ మరో చేత పేదల నెత్తిన బాదుడు కార్యక్రమం చేపట్టారని అన్నారు. విద్యుత్ చార్జీలు మూడు సంవత్సరాల్లో ఏడుసార్లు పెంచడం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనకే చెల్లిందని అన్నారు. కార్యక్రమంలో మండల దేశం పార్టీ నాయకులు బుద్దెపు కామేష్‌రెడ్డి, టివిరమణ, జగదీష్ పట్నాయక్, బొడ్డ హరిబాబు, మురళీమోహన్ పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు

## పాలకొండలో తీవ్ర ఉద్రిక్తత

### ఎన్‌కె రాజపురం వ్యక్తి మృతిపై తీవ్ర ఆందోళన-సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట మృతదేహంతో ధర్నా-న్యాయం చేయాలంటూ రోడ్డెక్కిన బంధువులు

పాలకొండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త





పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం ఎన్‌కె రాజపురం వార్డులో జరిగిన కొట్లాటలో వ్యక్తి మృతిచెందిన ఘటన రోజురోజుకు తారాస్థాయికి చేరుకుంటోంది. మృతుని బంధువులతో పాటు, గ్రామస్తులు కోపోద్రిక్తులై సోమవారం కూడా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. దీంతో పాలకొండలో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎక్కడ తీవ్ర స్థాయికి చేరుకుంటుందోనన్న అనుమానంతో పోలీసులు బలగాలను దించారు. సోమవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట, మెయిన్ రోడ్డుపై మృతిచెందిన మృతదేహంతో రోడ్డుపై బైఠాయించి తమ నిరసన తెలిపారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ మృతికి కారణమైన ఏ ఒక్కరిని విడిచి పెట్టకుండా శిక్షించాలని డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెలితే ఈనెల 8వ తేదీ సాయంత్రం ఎన్‌కెరాజపురం గ్రామానికి చెందిన చందక శివశంకర్, ముడిదాన మోహనరావుల అనే ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ జరగడం, ఇది కుటుంబీకులకు వరకు వెల్లడంతో వారంతా మూకుమ్మడిగా దాడికి పాల్పడగా మోహనరావు తండ్రి ముడిదాన చంద్రరావు ఆదివారం మృతిచెందిన సంగతి విదితమే. దీంతో గ్రామస్తులంతా ఏకంగా పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా, నిరసనకు దిగారు. ఇదే ఘటనపై సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట మృతదేహంతో బైఠాయించారు. చంద్రరావు కుటుంబీకులు, గ్రామస్తులంతా సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి న్యాయం చేయాలని కోరారు. అయితే ఆ సమయంలో సబ్‌కలెక్టర్ కూడా లేకపోవడంతో సమాచారం అందుకున్న పాలకొండ డిఎస్‌పి జివి.క్రిష్ణారావు సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. వ్యక్తిగతంగా చంద్రరావు మంచివాడని అతని మృతికి కారణమైన వారిని విడిచిపెట్టవద్దని ధర్నా చేశారు. దీంతో డిఎస్‌పి జివి క్రిష్ణారావు పెద్దలతో మాట్లాడి మృతికి గల కారణాలను విచారణ చేపడతామని, ఇప్పటికే దాడికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్టు వెల్లడించారు. తప్పుచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ సంఘటనతో దాదాపు 3 గంటల పాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పాలకొండ నుండి శ్రీకాకుళం వైపు వెల్లే రహదారి పూర్తిగా దిగ్బంధం కాగా డిపో నుండి విశాఖ పట్నం, ఇతరత్రా ప్రాంతాలకు వెళ్లే బస్సులను పూర్తిగా నిలిపివేశారు.

### రాజకీయ ప్రమేయంపై అనుమానాలు

పాలకొండ పట్టణంలోని ఎన్‌కె రాజపురం కొట్లాట, మృతిచెందిన ఘటనపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇప్పటికే ఈ సంఘటనపై రాజకీయ దుమారాం రేపుతోంది. గ్రామంలో మృతుని కుటుంబం ఒంటరి కావడం ఒక కారణమైతే, దాడికి పాల్పడి మృతికి కారణమైన శివశంకర్ కుటుంబం కులపరంగా, ఆర్థికంగా పెద్దది కావడం, పలుకుబడి వున్న కుటుంబం కావడం మరో కారణం కావచ్చని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే రాజకీయ ప్రజాప్రతినిధులై పై స్థాయి వరకు ఈ విషయం చేరడం, మృతుని కుటుంబానికి న్యాయం జరిగే అవకాశాలు సన్నగిల్లుతున్నాయని ఆరోపణలు గ్రామస్తుల నుండి వినిపిస్తున్నాయి. ఎన్‌కె రాజపురం గత రెండు రోజులుగా దాడి సంఘటన జరిగినా, వ్యక్తి ప్రాణాపాయ స్థితికి చేరుకునో రిమ్స్‌కు తరలించి మృతి చెందిన వరకు పోలీసులు పెద్దగా పట్టించుకోలేదన్నది కుటుంబీకుల ఆరోపణ. పై స్థాయిలో పలుకుబడి కారణంగా మృతుని కుటుంబానికి న్యాయం చేయడంలో తాత్సారం జరుగుతోందన్నది మరో వాదన. ఏదిఏమైనా చట్టం, న్యాయం అంటూ ఒకటున్నాయని, వాటిని పేద, ధనిక అనే భేదం లేదని తమకు తప్పక న్యాయం జరుగుతుందని చంద్రరావు కుటుంబీకులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## అర్బన్ హెల్త్ సెంటర్‌ను పరిశీలించిన డిఎంఅండ్‌హెచ్‌ఓ

పాలకొండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



పాలకొండ పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బగాది జగన్నాథరావు పరిశీలించారు. ఈ ఆరోగ్యం కేంద్రం ద్వార ఎక్కువమంది రోగులు వైద్య తనిఖీలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం సరఫరా చేసిన అన్ని పరికరాలు సద్వినియోగం చేసి ప్రజలకు అన్ని పరీక్షలు నిర్వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లో కూడా మరింత వైద్యం అందించాలనే సదుద్దేశ్యంతోనే వైద్యకేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించి రోగులకు ఉన్నత సేవలందించాలని సూచించారు. ఆయన వెంట యోగేశ్వరరెడ్డి, సిబ్బంది వున్నారు.



## విద్యుత్ చార్జీలు తగ్గించాలి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

పెరిగిన విద్యుత్ చార్జీలు, కోతలు తగ్గించాలని టీడీపీ మండల శాఖ అధ్యక్షులు బోయిన రమేష్, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలు పెరిగిన నేపథ్యంలో స్థానిక తెలుగుదేశం కార్యాలయం నుంచి కార్యకర్తలంతా ర్యాలీగా వచ్చి సోమవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌నందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన నాలుగు సంవత్సరాల్లో పలుమార్లు విద్యుత్ చార్జీలు పెంచి పేద, మధ్యతరగతి కుటుంబాలపై జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం భారం మోపిందన్నారు. 57వేల కోట్ల రూపాయలు విద్యుత్ చార్జీలు ప్రజలపై భారాలు మోపిందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షుడు దల్లి నాగయ్యరెడ్డి, పట్ట సింహాచలం, గుండ లక్ష్మణరావు, గంగు సుదర్శనరావు, కోరాడ పెద్దగోవింద, చిన్న గోవింద, యువనాయకులు కోట సుధీర్‌కుమార్, హనుమంతు అప్పలరాజు, ఎస్.రాంకుమార్, కర్రి అప్పారావు దేవాది సింహాద్రి, బుయ్యాన రాములు, తదితరులు పాల్గొన్నారు.

## గూనభద్ర సర్పంచ్ ఆధ్వర్యంలో 'మా నమ్మకం నువ్వే జగనన్న'

కొత్తూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



కొత్తూరు మండలం గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో స్థానిక సర్పంచ్ పెద్దకోట సాధుబాబు ఆధ్వర్యంలో సోమవారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ మేరకు వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రానున్న కాలంలో రాష్ట్ర భవిష్యత్తుకు దిక్చూచి సిఎం జగనన్న మాత్రమేనన్న సంకేతాలను ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు, కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, మెట్టూరు బిట్2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, గ్రామస్తులు వైకాపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

బూర్జ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ఉపాధిహామీ పథకం పనుల్లో ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలను పాటించి ఎనిమిది గంటలు పని చేసినట్లయితే శ్రమకు తగ్గ వేతనం పొందగలరని ఎపిపేట సర్పంచ్ కొరికాన వెంకట శివసాయి సీతారాం రాజు అన్నారు. ఏపీపేట పంచాయతీ కెకె రాజపురం గ్రామానికి చెందిన మాదే చెరువులో సోమవారం ఆయన ఉపాధిహామీ పథకం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులు వేతనదారులకు ఎంతగానో ఉపకరిస్తున్నాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని ఆయన కోరారు. అలాగే అధికారులు కూడా వేతనదారులకు సకాలంలో శ్రమకు తగ్గ వేతనాలు చెల్లించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లు, వేతనదారులు ఉన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు

సోంపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



సోంపేట మండలం బారువ మేజర్ పంచాయతీ గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు మరియు మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదంతో బారువ మేజర్ పంచాయతీ గ్రామంలో ప్రతి ఇంటి దగ్గర పదినిమిషాలు ఉండి జగనన్న అందిస్తున్న నవరత్నాలు వివరిస్తున్న శ్రీకాకుళం జిల్లా చైర్‌పర్సన్ పిరియా విజయసాయిరాజ్, చీపురుపల్లి నియోజకవర్గం పరిశీలకులు మరియు సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు. ఈ కార్యక్రమంలో బారువ మేజర్‌పంచాయతీ సర్పంచ్ ఎర్ర రజిని తారకేశ్వరరావు, ఎంపీటిసి సభ్యులు గుర్రాల శ్రీను, తామాడ పద్మావతి, చంద్రశేఖరరావు, జెసిఎస్ ఇన్‌చార్జ్ మరియు బిఆర్‌సిపురం సర్పంచ్ ప్రతినిధి బుర్గాన శ్రీకృష్ణ, వైస్ సర్పంచ్ రాజు, భువనేశ్వర పాణిగ్రాహి, తిరుపతిరెడ్డి, వార్డు మెంబర్లు, వాలంటీర్లు, కన్వీనర్లు, గృహసారధులు, ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## పారాపురంలో వైకాపా నేతల ఆధ్వర్యంలో 'నువ్వే మా నమ్మకం జగనన్న'

కొత్తూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతి సూచనలతో కొత్తూరు మండలం పారాపురంలో సోమవారం వైకాపా నేత తోట కిరణ్‌కుమార్, ఎంపీటీసీ వనుము లక్ష్మినారాయణ, మాజీ సర్పంచ్ గర్భాక రామారావుల నేతృత్వంలో ముమ్మరంగా నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కలిసి వారితో మమేకమై వైకాపా ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందుతున్న పథకాలు గురించి వివరిస్తూ పథకాల పట్ల ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నట్లు స్థానిక విలేకర్లకు తెలిపారు. ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నట్లు మరో ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో వైకాపా ఆధ్యతోట కిరణ్‌కుమార్, ఎంపీటీసీ వనుము లక్ష్మినారాయణ, మాజీ సర్పంచ్ గర్భాక రామారావు సాయి గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## చెవిటమ్మ తల్లి సేవలో ఎమ్మెల్యే రెడ్డిశాంతి

హిరమండలం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



హిరమండలం గ్రామదేవత చెవిటమ్మతల్లి అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి అమ్మవారిని దర్శించుకున్నారు. చెవిటమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండేలా దీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేసే శక్తిని ప్రసాదించాలని కోరినట్లు వెల్లడించారు. తొలుత ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం మండలంలో నిర్వహిస్తున్న మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈమె వెంట మండల వైకాపా కన్వీనర్ మీసాల రామకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ ఎ.వి.సురేష్, వైకాపా నాయకులు యందవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే బీదల జీవితాల్లో వెలుగులు : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



మండలంలోని ధనుపురం, కల్లట, యం.అవలింగి, చొర్లంగి, గొట్ట గ్రామాల్లో మరియు మార్రిగూడ, కిరిడివలస గిరిజన గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంను సోమవారం పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామవాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులుతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి హిరమండలం మండల ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంను చేపట్టి మా నమ్మకం నువ్వే జగనన్న అంటూ ఇంటింటికి తిరుగుతూ మన జగనన్న పాలనలో జరుగుతున్న మంచి గురించి వివరిస్తూ గత ప్రభుత్వం పాలనకు మరియు ప్రస్తుత మన జగనన్న సంక్షేమ పాలనపై వ్యత్యాసంను తెలుపుతూ జగనన్న పాలనపై ప్రజాభిప్రాయాన్ని రెడ్డి శాంతి సేకరించారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు అందవరం వెంకట్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విధ్యుత్ చార్జీలు తక్షణమే తగ్గించాలి

కవిటి,ఏప్రెల్10ప్రభాతవార్త:



పెంచిన విధ్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలంటూ మాజీ జెడ్‌పిటిసి బెందాళం రమేష్‌తోపాటు పలువురు దేశంనేతలు ముక్తకంఠంతో పిలుపునిచ్చారు.ఈమేరకు సోమవారంనాడు రాజపురంలోగల విధ్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మాజీ జెడ్‌పిటిసి బెందాళం రమేష్,మండలపార్టీ అధ్యక్షులు మణిచంద్రప్రకాష్ అద వ్ర్యంలో ధర్మాను నిర్వహించి సంబందిత అధికారికి వినతిపత్రం అందించారు.ఈ సందర్భముగా ఇప్పటికే ప్రజలనెత్తిన విధ్యుత్ చార్జీలు గుదిబండగా మారిఉంటే నేడు మరలా యూనిట్0-40పైసలు చొప్పున పెంచి ప్రజల నెత్తిన అధిక ధరల శఠగోపం పెడుతున్నారని తక్షణమే పెంచిన విద్యుత చార్జీలు తగ్గించాలంటూ డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమములో మాజీ జిల్లాకోప్సన్ సదానందరౌళో,మాజీ జెడ్‌పిటిసి పొందల క్రిష్ణారావు,రాష్ట్ర బిసిసెల్ కన్వినర్ కొర్రాయి వాసుదేవరావు,ఎంపిటిసి ప్రతినిధి సంతోష్‌పట్నాయక్,జిల్లారైతుసంఘం ప్రతినిధి పుల్లట సంతోష్,మాజీ ఎంపిటిసిలు బెందాళం జయక్రిష్ణ,బత్తిన హేమాచలం,హరిక్రిష్ణబిసాయి,నేతలు బెందాళం సురేష్, బెందాళం అబ్బాయి,బీమారావు రౌళో,లక్ష్మిలతోపాటు పలువురు దేశంనేతలు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి జగనన్న భీమా

కవిటి,ఏప్రెల్10ప్రభాతవార్త:

మండలకేంద్రంలోగల పొల్లాయి ప్రకాష్ అనే వ్యక్తి రెండురోజుల క్రితం కిడ్నీ వ్యాధితో మృతి చెందాడు.సోమవారంనాడు ప్రభుత్వ యంత్రాంగం స్పందించి ఆ కుటుంబానికి జగనన్న బీమాను అందించే కార్యక్రమము చేపట్టింది.ఈమేరకు సోమవారంనాడు స్థానిక సర ్పంచ్ పూడి లక్ష్మణరావు అదేశాల మేరకు వెల్ఫేర్ అస్టెంట్ హరిప్రసాద్ అలానే వాలంటీరు నిర మ్మలలు బాధితరాలు పొల్లాయి నీలవేణి కుటుంబం వద్దకు వెల్లి జగనన్న భీమా తక్షణ సహాయాన్ని కులపెద్దలు పొల్లాయి లక్ష్మణమూర్తి,పొల్లాయి సింహాచలం,పొల్లాయి ఆనంద్,పొల్లాయి క్రిష్ణ,పొల్లాయి పాపారావు,దున్న పురుషోత్తం,పొల్లాయి డిల్లమ్మ చేతుల మీదుగా పదివేలరూపాయిల జగనన్న తక్షణ భీమా సహకారాన్ని అందించారు.ఈ కార్యక్రమములో పలువురు కులపెద్దలు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా హానీమాన్ జయంతి ఉత్సవాలు

కవిటి,ఏప్రెల్10ప్రభాతవార్త:



హోమియో వైద్య పితామహుడు హానీమాన్ జయంతి ఉత్సవాలును సోమవారంనాడు మండలం జగతి గ్రామములో ఘనంగా నిర్వహించారు.ఈ హానీమాన్ జయంతి సందర్భముగా జగతి గ్రామములో హోమియో ఆసుపత్రి ప్రాంగణంలో స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాద్ అద్వర్యోంలో జరిగిన జయంతి ఉత్సవాల్లో బాగంగా హానీమాన్ విగ్రహానికి సోంపేట ఎంపిపి డాక్టరు నిమ్మాన దాసు,అలానే కవిటి మండలపరిషత్ ఉపాధ్యక్షులు పూడి నేతాజి,డాక్టరు దుర్గాప్రసాద్ పట్నాయక్‌లు హానీమాన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు.ఈ సందర్భముగా డాక్టరు దుర్గాప్రసాద్‌తోపాటు ఎంపిపి దాసులు మాట్లాడుతూ అన్ని రోగాలకు హోమియో వైద్యం మంచి పలితాలను నిస్తుందని అందుకు కారకుడు హానీమాన్ అంటూ కొనియాడారు.ఈ కార్యక్రమములో గ్రామపెద్దలు బావన చంద్రశేఖర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే జగనన్న ప్రధాన ధ్యేయం

కవిటి,ఏప్రెల్10ప్రభాతవార్త:

ప్రజాసంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయం అంటూ స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు.ఈమేరకు సోమవారంనాడు మండలంకేంద్రంలోగల సచివాలయ ప్రాంగణంలో స్థానిక సర్పంచ్ అద్వర్యంలో వాలంటీర్లుకు గృహసారధులకు ప్రత్యేక సమావేశం జరిగింది.ఈ సందర్భముగా సర్పంచ్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాజకీయాలకతీతం ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే చెల్లిందని అయితే మనమంతా భవిష్యత్తు అంతా జగనన్నదే అని తెలపవలసిన మన భుజస్కందాలపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమములో ఎంపిటిసి పూడి నీలాచలం,మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్,నేతలు బెందాళం రమణమూర్తి,పిన్నింటి జైరామ్,జన్ని లోకనాధం,బర్ల నాగభూషణంలతోపాటు పలువురు ప్రతినిధులు,వాలంటీర్లు,గృహసారదులు పాల్గొన్నారు.

## రాష్ట్రషంపై విద్యుత్ భారం రూ.57వేల కోట్లు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



పెంచిన విద్యుత్ చార్జీలు డిస్కింలపై రాష్ట్ర ప్రజలపై 57వేల కోట్ల రూపాయలు భారం మోపారని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. బస్టాండ్ నుంచి విద్యుత్ ధరలకు నిరసనగా ధర్నా చేపట్టారు. దాసన్నపేట వరకు వెళ్లి అక్కడ నుంచి ర్యాలీగా ఎలక్ట్రికల్ కార్యాలయం వద్దకు వెళ్లి ఎఇ గోవిందరావుకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఏడు సార్లు విద్యుత్ చార్జీలుపెంచారని అన్నారు. స్మార్ట్ మీటర్లు పేరుతో దోపిడీ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, కాళ్ల జయదేవ్ యాదవ్, నందికి జాని, సాలిన ఢిల్లీ, ఆశి లీలారాణి, సాడి సహదేవరెడ్డి, కాళ్ల దిలీప్‌యాదవ్, పత్రి తవిటయ్య, సుభాష్ రౌళో, లోపింటి పద్మనాభం, గిరీష్, ఎండి జిలాని, కొండ శంకర్‌రెడ్డి, సాలిన జగదీష్, బుద్దాల అప్పారావు, లండ వెంకటరావు, జన్నెల సంతోష్‌యాదవ్, సంతోష్ రథో, కొత్త వల్లభరావు, రెయ్యి జానకిరావు, దక్కత విశ్వనాథరెడ్డి, బోర ప్రసాద్, కృష్ణయ్య, గణపతి, చంద్రశేఖర్‌రెడ్డి, సదానంద పండా, తదితరులు పాల్గొన్నారు.



## ఐపిఎల్ పాయింట్లపట్టికలో రాజస్థాన్ రాయల్స్ నంబర్‌వన్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌ప్రారంభం అయి పదిరోజులు గడిచింది. టోర్నీలోని పదిజట్లలో ఓ రెండు టీమ్స్ మినహాయిస్తే మిగిలిన జట్లన్నీ మూడేసి మ్యాచ్‌లు ఆడాయి. కానీ ఓరెండుజట్లు మాత్రం ఇంకా గెలుపు ప్రారంభించలేదు. పంజాబ్‌కింగ్స్‌పై గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలి విజయంతో పాయింట్ల పట్టికలో ఖాతా తెరిచి చిట్టచివరిస్థానంనుంచి 8వ స్థానానికి వచ్చింది. రాజస్థాన్ రాయల్స్ పట్టికలో నంబర్‌వన్ స్థానంలో నిలవగా టోర్నీలోని పది జట్లు కనీసం ఒక్క మ్యాచ్‌లోనయినా ఓటమిని ఎదుర్కొన్నాయి. దాంతో ఏటీమ్‌ని కూడా ఫేవరేట్‌గాపరిగణించేపరిస్థితి లేదు. ఐపిఎల్ పాయింట్లపట్టికలో తొలతి ఆరుస్థానాల్లో రాజస్థాన్ రాయల్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్, లక్నో సూపర్‌ఘెయింట్స్, గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్,పంజాబ్‌కింగ్స్ జట్లు మూడేసి మ్యాచ్‌లు ఆడి రెండు విజయాలు ఒక ఓటమితో నిలిచాయి. దాంతో ఈ ఆరుజట్లు నాలుగేసి పాయింట్లతోనిలిచినా నెట్‌రన్‌రేట్‌లో తేడాలకారణంగా టాప్ ఆరుస్థానాల్లో కొనసాగుతున్నాయి. ఇక రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు రెండుమ్యాచ్‌లు ఆడి ఒక విజయంతో ఏడోస్థానంలో నిలవగా సన్‌రైజర్స హైదరాబాద్‌మూడు మ్యాచ్‌లు ఆడి రెండు ఓటములతో ఎనిమిదోస్తానంలో ఉంది. ఐదుసార్లు టైటిల్ విజేతగా నిలిచిన ముంబయి ఇండియన్స్‌మాత్రం రెండు మ్యాచ్‌లు ఆడి రెండింటిలోనూ ఓడింది. దాంతో ఆజట్టు తొమ్మిదవ స్థానానికి పరిమితం కాగా ఢిల్లీక్యాపిటల్స్‌మూడు మ్యాచ్లఉ ఆడి మూడింటా ఓటమి పాలయింది. చివరిస్థానంలో నిలిచింది. మే 20 వరకూ ఐపిఎల్ 2023 సీజన్‌లీగ్‌దశమ్యాచ్‌లు జరుగుతాయి. అప్పటికి పాయింట్ల పట్టికలో టాప్‌ఫోర్‌లోనిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధిస్తాయి. మిగిలిన ఆరుజట్లు ఇంటిబాట పట్టకతప్పదు. వచ్చేనెల 28వ తేదీ ఫైనల్‌మ్యాచ్ జరుగుతుంది. గత ఏడాది గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్‌రాయల్స్ జట్లుమధ్య ఫైనల్‌మ్యాచ్ అహ్మదాబాద వేదికగా జరిగింది. గుజరాత్ విజేతగా నిలిచింది. 2019 తర్వాత అన్నిజట్లు తమ సొంతగడ్డపై ఏడుమ్యాచ్‌లు, ప్రత్యర్థి సొంతగడ్డపై మిగిలిన ఏడు మ్యాచ్‌లు ఆడుతున్నాయి. లీగ్‌దశలోప్రతిజట్టు 14 మ్యాచ్‌లను ఆడనున్నది.

## మైబేబీ రింకూసింగ్.. షారూక్ పొగడ్తలు





**ముంబయి:** కోల్‌కత్తానైట్‌రైడర్స్‌మ్యాచ్‌కు అనూహ్యరీతిలో విజయం తెచ్చిపెట్టిన రింకూసింగ్‌ను ఫ్రాంఛైజీ యజమాని బాలివుడ్ బాద్‌షా ప్రశంసలతో ముంచెత్తాడు. రింకూసింగ్‌తనకు కొడుకులాంటివాడని వ్యాఖ్యానించాడు. కెకెఆర్‌లో ఆతడు ప్రతి ఒక్కరికీ ఎంతో ఇష్టమైన ఆటగాడని ఎన్నో ఏళ్లుగా జట్టులో ఉన్నాడని, ప్రతి ఒక్కరూ ఆతడిని ఇష్టపడతారని అన్నాడు. తనకు ఇచ్చిన ఛాన్స్ సద్వినియోగంచేసుకునేందుకు తన ఒంట్లోనిప్రతి రక్తపు బొట్టును అణువణువులో దాడున్న శక్తిని వినియోగిస్తాడని ప్రశంసించాడు. టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్‌సింగ్ కోల్‌కత్తాజట్టుకు స్టార్‌రింకూసింగ్ అని ఆకాశానికి ఎత్తేసాడు. షారూక్‌ఖాన్ తన వ్యాఖ్యల్లో రింకూ మైబేబీ అంటూ ఆకాశానికి ఎత్తేశాడు. కెకెఆర్‌మాజీ ప్లేయర్‌కూడా రింకూ ఇన్నింగ్స్‌పై స్పందించి అంతటి ఒత్తిడిలో కూడా రింకూ వరుసగా ఐదు సిక్సర్లు బాదేశాడు. కఠిన పరిస్థితుల్లో ఇలాంటి ఇన్నింగ్స్ ఆడటం మామూలు విషయం కాదని, తను ఒక బంతిని మిస్‌చేసినా మ్యాచ్‌చేజారిపోయేది. కానీ తను అలా కానివ్వలేదని భజ్జీ ప్రశంసించాడు. దేశవాళి క్రికెట్‌లో సత్తాచాటిన లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటర్ రింకూను కెకెఆర్‌కొనుగోలుచేసిఐపిఎల్‌లో ఛాన్స్ ఇచ్చింది.



## విజయ్‌శంకర్‌కు వరల్డ్‌కప్‌ఛాన్స్?

### సోషల్ మీడియాలో ఫ్యాన్స్ డిమాండ్

కోల్‌కత్తా: ఐపిఎల్ సీజన్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఆల్ రౌండర్ విజయ్ శంకర్ బ్యాట్‌తో చెలరేగిపోయాడు. 18 ఓవర్లుముగిసేనాటికి 13 బంతుల్లో 22పరుగులతో క్రీజ్‌లో ఉన్న విజయ్‌శంకర్ చివరిరెండుఓవర్లలో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 19వ ఓవర్‌లో రెండుఫోర్లు, రెండు సిక్సులుబాదినశంకర్‌చివరిలో హ్యాట్రిక్‌సిక్స్‌లు బాదేసాడు. ఈక్రమంలో 21 బంతుల్లోనే అర్థశతకం పూర్తిచేసుకున్న విజయ్‌శంకర్ మ్యాచ్‌ముగిసే సమయానికి 24 బంతుల్లో 63 పరుగులతో విజేతగా నిలిచాడు. అంటే చివరి 11 బంతుల్లో ఆతడు 41 పరుగులుచేసాడు. దీనితో గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లుముగిసేసమయానికి నాలుగు వికెట్లనష్టానికి 204 పరుగులుచేసింది. విజయ్‌శంకర్ కొంతకాలంగా మంచి ఫామ్‌లో ఉన్నాడు. రంజీట్రోఫీలో తొమ్మిది ఇన్నింగ్స్‌లో మూడు సెంచరీలు, రెండు అర్థశతకాలు ఈ తమిళనాడు బ్యాటర్ బాదాడు. 483 పరుగులు చేసాడు.ఐపిఎల్‌లో ఇప్పటివరకూ మూడు ఇన్నింగ్స్‌లో 175 స్ట్రైకరేట్‌తో 119 పరుగులుతీసాడు. దీనితోప్రపంచకప్‌లో ఆతడు ఆడే ఛాన్స్ ఉందని ఫ్యాన్స్ మీమ్స్ ట్వీట్లు వెల్లువెత్తించారు. ఈ ఏడాది భారత గడ్డపైనే వరల్డ్‌కప్ జరుగుతుండటంతో టీమిండియాలో ఖాళీగా ఉన్న నాలుగోస్థానంపై విజయ్‌శంకర్‌ను తీసుకోవాలని డిమాండ్లు వస్తున్నాయి.



## ఆఫీస్‌బేరర్స్ భత్యాలు పెంచిన బిసిసిఐ

**న్యూఢిల్లీ:** బిసిసిఐలోపనిచేసే ఆఫీస్ బేరర్స్‌భత్యాల పరంగా సంస్థ కీలకనిర్ణయం తీసుకుంది. విదేశీ పర్యటనలకువెళ్లే ఆఫీస్ బేరర్స్ భత్యా లను ఎంచింది. అలాగే ఫస్ట్‌క్లాస్ టికెట్‌తోప్రయాణించేందుకు అనుమతి నిచ్చింది. రోజువారి అలవెన్స్‌ను వెయ్యిడాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. తాజాగా అపెక్స్ కౌన్సిల్ భేటీలో బిసిసిఐ ప్రతిపాదించినా ఇలాంటి సౌకర్యాలు గత ఏడాది అక్టోబరునుంచే అమలుకు తెచ్చింది. సుమారు ఏడేళ్ల తర్వాత రోజువారి అలవెన్స్‌ల్లో మార్పులుచేసింది. అంతకుముందు 750డార్లు ఉండే అలవెన్స్‌ను వెయ్యిడాలర్లకుపెంచింది. ఇక దేశంలో జరిగే సమావేశాలకు హాజరయ్యే బిసిసిఐ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి, సంయుక్తకార్యదర్శి సహా ఆఫీస్ బేరర్లకు రోజుకు రూ.40వేల అలవెన్స్‌ను బిసిసిఐ చెల్లిస్తోంది. బిజినెస్ క్లాస్ టికెట్‌ప్రయాణ సదుపాయం కల్పిస్తుంది. వర్క్‌ట్రావెల్‌కోసం రోజుకు 30వేలు, సూట్‌రూమ్ బుక్‌చేసుకునే వెసులుబాటు ఉంది. ఐపిఎల్ ఛైర్మన్‌కు కూడా ఆఫీస్‌బేరర్స్ కేటగిరీలో అలవెన్స్‌లు వర్తిస్తాయి. బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్, ఇండియన్‌క్రికెటర్స్ అసోసియేసన్ సభ్యులుకూడాత్రైమాసిక సమావేశాలకువెళితే రూ.40వేలు, విదేశీపర్యటనలకు వెళితే 500 డాలర్లను రోజువారి అలవెన్స్‌లుగా చెల్లిస్తుంది. ముగ్గురుసభ్యులున్న క్రికెట్ సలహా కమిటీ, పురుష మహిళా జట్లప్రధానకోచ్‌లు హాజరయ్యే ప్రతి సమావేశానికి రూ.3.5 లక్షలు ఇస్తుంది. సమావేశాలకోసం విదేశీ టూర్లు అవసరం లేనప్పటికీ ఒకవేళ వెళితే రోజుకు 400 డాలర్లుచెల్లిస్తారు. వీరంతా గౌరవ పదవుల్లో ఉండే ఆఫీస్ బేరర్ల కేటగిరీలోనికి వస్తున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. బిసిసిఐ సిఇఒకు విదేశీపర్యటనకువెళితే 650 డాలర్లు, స్వదేశంలో అయితే 15 వేలు భత్యంగా చెల్లిస్తారు.


## మళ్లీ లవ్ ఇన్నింగ్స్ షురూ చేసిన శిఖర్‌ధావన్

**ఛండీఘర్:** ఐపిఎల్ 2023సీజన్‌లో సన్‌రైజర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ఓటమి చవిచూసినా అజేయంగా 99 పరుగులుచేసి తన సత్తాచూపించి మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డును గెలిచిన శిఖర్‌ధావన్ మళ్లీప్రేమలో పడ్డాడు. తన వ్యక్తిగత జీవితానికి




సంబంధించిన ఈ కీలక అంశాన్ని ఎవరితోనో షేర్‌చేస్తూ కనిపించాడు. ప్రస్తుతం ఈ విడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. ధవన్ ఈ విడియోలో మాట్లాడుతూ ఢిల్లీలోని ఓఫామ్‌హౌస్ పార్టీలోఒక వ్యక్తిని కలిసానని, ఆమెను తొలిచూపులోనే ప్రేమించానని, ఆమెను చూడగానే తన జీవితంలో ఎన్నడూలేని క్లారిటీ వచ్చిందని, ఆమెను అలాగే చూస్తూ ఉండిపోయానని, ఆమె మాట్లాడుతుంటే వింటూ ఉండిపోయానని అన్నాడు. ఆ తర్వాత రెండురోజుల్లో తామిద్దరం కలిసి ఒకే ఇంట్లో ఉన్నామన్నాడు. ఓవ్యక్తితో సెట్ అవుతుందనిఅనిపిస్తే వెయిట్‌చేయడం దేనికి పాతవిషయాలు మర్చిపోయి కొత్తజీవితం ప్రారంభించడమేనన్నాడు. ధావన్ వ్యాఖ్యలను బట్టి ఆ మహిళ తెలియకపోయినా కొత్తజీవితంలోకి వచ్చిందని మాత్రం క్లియరయింది. ధావన్ కొత్త ఇన్నింగ్స్‌ప్రారంభించాడంటూ పోస్టులు వెల్లువెత్తాయి. ఎనిమిదేళ్ల వివాహ బంధం తర్వాత ధావన్ 2021లో భార్య ఆయేషా ముఖర్జీతో విడిపోయి ఒంటరిగానే కొనసాగుతున్నాడు.

## రింకూసింగ్ బ్యాట్ నాదే!: నితీష్‌రాణా



కోల్‌కత్తా: ఓటమినిరాశలో కూరుకుపోయిన సమయంలో సహచరుల్లో ఉత్తేజాన్ని పంచిన బ్యాట్‌కావడంతో చివరి ఐదు బంతులను గ్రౌండ్ వెలుపలకు పంపించిన యువబ్యాటర్‌చేతిలోని ఆస్త్రం ఎవరిది? రింకూసింగ్‌ది కాదా అంటే అవుననే సమాధానం వస్తోంది. రింకూసింగ్ ఆడిన బ్యాట్ ఆతడిది కాదట. బ్యాట్‌వెనుక ఉన్న రహస్యాన్ని కోల్‌కత్తా కెప్టెన్ నితీష్‌రాణా బయటపెట్టాడు. ఈ బ్యాట్ తనదేనని తొలుత ఇవ్వకూడదని అనుకున్నట్లు చెప్పాడు. ఈ సీజన్‌లో తొలిరెండు మ్యాచ్‌లను ఇదే బ్యాట్‌తో ఆడాను. ఇంతకుముందు సయ్యద్‌ముస్తాక్ ఆలీ టోర్నీలోను చాలా మ్యాచ్‌లు ఆడా. గత ఏడాది ఐపిఎల్‌లోనూ ఇదే బ్యాట్‌తో నాలుగైదు మ్యాచ్‌లను బ్యాటింగ్‌చేసా. గుజరాత్‌తోమ్యాచ్ సందర్భంగా రింకూసింగ్ నా బ్యాట్‌ను ఆడిగాడు. అయితే ఆతడికి ఇవ్వాలని అనుకోలేదు.డ్రెస్సింగ్‌రూమ్‌నుంచి ఎవరో దానిని రింకూసింగ్‌కు ఇచ్చారు. గుజరాత్‌మీద అదరగొట్టేశాడు. కాబటి ఈబ్యాట్ ఇకనుంచి రింకూదే అవుతుంది. ఆ లక్కీబ్యాట్‌ను ఆతడినుంచి నేను వెనక్కి తీసుకోబోనని నితీష్ వెల్లడిస్తూ రింకూసింగ్‌ను భుజాలపైకి ఎత్తుకుని అభినందనలతో ముంచెత్తాడు. మరోపక్క లార్డ్ రింకూసింగ్ అంటూ ఐదు సిక్సర్లు సాధించిన రింకూకు అభినందనలు వెల్లువెత్తాయి. అనన్యపాండే, ఐసిసి, మహ్మద్‌కైఫ్, శ్రేయస్ అయ్యర్, సచిన్ టెండూల్కర్ వంటి మహామహులు రింకూసింగ్ ఆటతీరును ఆకాశానికి ఎత్తేస్తూ అభినందించారు.

## వాణిజ్యం

## పావు గంటలో రూ.400కోట్లు సంపాదించిన రేఖా ఝున్‌ఝున్‌వాలా

**ముంబై, ఏప్రిల్ 10:** ప్రముఖ మహిళా వ్యాపారవేత్త రేఖా ఝున్‌ఝున్‌వాలా మరోసారి వార్తల్లో నిలిచారు. కేవలం 15 నిమిషాల్లో కోట్లాది రూపాయలను ఆర్జించారు. తన పోర్ట్ ఫోలియోలోని టాటా గ్రూపునకు చెందిన టైటాన్, టాటా మోటార్స్ షేర్ల లాభాలతో ఆమె మరింత ధనవంతురాలిగా మారిపోయారు. ఏకంగా 400 కోట్ల రూపాయలను తన నెట్ వర్త్‌కు జోడించుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యాపార వృద్ధి, ఇతర వ్యాపార అప్‌డేట్స్‌తో సోమవారం నాటి మార్కెట్‌లో టైటాన్, టాటా మోటార్స్ షేర్లలో భారీ కొనుగోళ్లు జరిగాయి. రేఖా పోర్ట్‌ఫోలియోలోని షేర్ల మార్కింగ్స్ డీల్స్‌తో ఆమె నికర విలువ ఆకాశానికి ఎగిసింది. ట్రేడింగ్ ఆరంభం 15 నిమిషాల్లోనే టైటాన్ షేరు ధర రూ.2,598.70 గరిష్టానికి చేరింది. క్రితం ముగింపుతో పోలిస్తే రూ.50కుపైనే పెరిగింది. అదేవిధంగా టాటా మోటార్స్ షేరు ధర రూ.32.75కి చేరింది. 2022 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి టైటాన్ కంపెనీ షేర్‌హోల్డింగ్ డేటా ప్రకారం, రేఖాకు 4,58,95,970 టైటాన్ షేర్లున్నాయి. ఇది కంపెనీ మొత్తం చెల్లించిన మూలధనంలో 5.17 శాతం. కాబట్టి సోమవారం సెషన్‌లో మొదటి 15 నిమిషాల్లో టైటాన్ షేరు ధర పెరిగిన తర్వాత రేఖా నికర విలువ దాదాపు రూ.230 కోట్లు పెరిగింది. అలాగే టాటా మోటార్స్ షేర్లు 5,22,56,000షేర్లు లేదా కంపెనీలో 1.57 శాతం వాటి. కాబట్టి రేఖా నికరవిలువలో మొత్తం పెరుగుదల దాదాపు రూ.170 కోట్లు. కాగా ప్రముఖ పెట్టుబడిదారుడు, దివంగత రాకేశ్ ఝున్‌ఝున్‌వాలా సతీమణి రేఖా ఝున్‌ఝున్‌వాలా.



## వడ్డీరేట్ల పెంపునకు ఆర్‌బిఐ బ్రేక్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మళ్లీ వడ్డీరేట్లను పెంచేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, ఏప్రిల్ సమావేశాల్లో వడ్డీరేట్ల పెంపు పాస్ చేసినట్లు వెల్లడించింది. అయితే చాలా మంది ఈ క్రమంలో 25 బేసిస్ పాయింట్ల రెపో రేటు పెంపును అంచనా వేశారు. ప్రపంచ వ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు కూడా రేట్ల పెంపుకు బ్రేకులు వేయాలని యోచిస్తున్నాయి. ఇండియాచాట్స్ డాట్ కామ్ వ్యవస్థాపకుడు శ్రీవాస్తవ అంచనాల ప్రకారం రిజర్వ్ బ్యాంకు దేశంలో వడ్డీ రేట్లను ప్రస్తుతం ఉన్న స్థాయిలోనే దీర్ఘకాలం కొనసాగించవచ్చని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ద్రవ్యోల్బణం పూర్తిగా తగ్గలేదని, ఈ అంశంలో జాగ్రత్తగా ఉండాలని వెల్లడించింది. ఇప్పటికే ఆస్ట్రేలియా, పోలాండ్ సెంట్రల్ బ్యాంకులు రేట్లపెంపును ఇప్పటికేనిలిపివేశాయి. యుఎస్ బ్యాంకింగ్ సంక్షోభం భయాలు ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాలకు తాకుతాయనే ఆందోళనల నేపథ్యంలో గందరగోళం ఏర్పడింది. ఈ క్రమంలో ఏప్రిల్ 6న నిర్వహించిన ద్రవ్య పరపతి సమీక్షా సమావేశంలో రెపో రేటును యథాతథంగా ఉంచాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. ఏప్రిల్5న పోలాండ్ సెంట్రల్ బ్యాంకు ప్రస్తుత వడ్డీరేట్లను 6.75 శాతం వద్ద కొనసాగించాలని నిర్ణయించింది. ఆర్‌బిఐ పాలసీ ప్రకటనపై భారతీయ బాండ్ ఈల్డ్ మార్కెట్ హర్షం వ్యక్తంచేసింది. ఈ క్రమంలో 10 సంవత్సరాల బాండ్ ఈల్డ్ మునుపటి ముగింపు 7.267శాతం నుంచి 6బిపిఎస్ తగ్గి 7.204 శాతానికి చేరుకుంది. 5 సంవత్సరాల బాండ్ ఈల్డ్ మునుపటి ముగింపు 7.142 శాతం నుంచి 13 బిపిఎస్ తగ్గి 7.008 శాతం వద్దకు చేరుకుంది. అయితే ఒక సంవత్సరం బాండ్ ఈల్డ్ 23 బేసిస్ పాయింట్లు కోల్పోయి 6.896శాతం వద్ద ముగిసింది.

## ఫ్యూచర్ రిటైల్ కోసం 49 కంపెనీల క్యూ..

**ముంబై, ఏప్రిల్ 10:** అప్పుల్లో కూరుకుపోయిన ఫ్యూచర్ రిటైల్ కంపెనీని సొంతం చేసుకోవాలని చాలా సంస్థలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో దాదాపు 49 సంస్థలు తమ ఆసక్తిని వ్యక్తీకరణలను సమర్పించాయి. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం రిలయన్స్ రిటైల్, డబ్ల్యూహెచ్‌ఎస్‌మిత్ ట్రావెల్ లిమిటెడ్, జిందాల్ పవర్ లిమిటెడ్, జెపి ఫ్లవర్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్, గోర్డాన్ బ్రదర్స్ నేతృత్వంలోని కన్సార్టియం, సహారా ఎంటర్‌ప్రైజెస్‌తో పాటు మరిన్ని కంపెనీలు ఫ్యూచర్ రిటైల్ కోసం తమ ఇఒఐలను సమర్పించిన 49 కంపెనీల్లో ఉన్నాయి. సోమవారం నాటి ట్రేడింగ్‌లో ఫ్యూచర్ రిటైల్ షేర్లు 4.17 శాతం పెరిగింది. గత నెలలో ఫ్యూచర్ రిటైల్ లిమిటెడ్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అండ్ డైరెక్టర్ పదవికి కిషోర్ బియానీ చేసిన రాజీనామాను ఉపసంహరించుకున్నారు. ప్రస్తుతం ఫ్యూచర్ రిటైల్ దివాలా ప్రక్రియలో ఉంది. రిజల్యూషన్ ప్రొఫెషనల్ లేఖలోని విషయాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. పైగా లేఖను రీకాల్ చేయమని అభ్యర్థించారు. దీనికి ముందు ఫ్యూచర్ రిటైల్ ఆస్తులను ముఖేష్ అంబానీ నేతృత్వంలోని దేశీయ రిటైల్ దిగ్గజం చేజిక్కించుకోవాలని ప్రయత్నించింది. అయితే అప్పట్లో ఫ్యూచర్ గ్రూప్ అమెజాన్ సంస్థలకు మధ్య ఉన్న గొడవల కారణంగా ఆ డీల్ కొలిక్కిరాలేదు. ఆ తర్వాత కంపెనీ మరిన్న ఇబ్బందులను ఎదుర్కొవాల్సి వచ్చిన విషయం విదితమే.




## గూగుల్ పేలో లోపం.. ఖాతాల్లోకి 80వేలు

**ముంబై, ఏప్రిల్ 10:** గూగుల్ పే యూజర్ల ఖాతాల్లోకి అకస్మాత్తుగా డబ్బులు వచ్చిపడుతున్నాయి. దీంతో చాలా మందికి అసలు ఏం జరుగుతుందో తెలియడం లేదు. చాలా మంది రెడ్డిట్ వినియోగదారులు తమఖాతాల్లో ఊహించనివిధంగా డబ్బు క్రెడిట్ అయిందని తెలిపారు. ఈ క్రమంలో కొంత మంది ఖాతాల్లో ఏకంగా 1,072 డాలర్లు అంటే భారత కరెన్సీ ప్రకారం దాదాపు రూ.80వేలు వచ్చాయి. అయితే కంపెనీ కొత్త ఫీచర్లను లాంచ్ చేయడానికి ముందు చేసిన పరీక్షల్లో భాగంగా ఇది జరిగిందని తెలుస్తోంది. సాంకతిక లోపం కారణంగా దీనికి కారణంగా గుర్తించారు. ఈ క్రమంలో గూగుల్ కంపెనీ నుంచి కొంత మందికి ఇప్పటికే ఇ-మెయిల్స్ వచ్చాయని వెల్లడైంది. ఇప్పటి వరకు ఎంత మంది వినియోగదారులు అనుకోకుండా డబ్బు క్రెడిట్‌లను అందుకున్నారనేది అస్పష్టంగా ఉందని తెలుస్తోంది. ఈ క్రమంలో కొంత మందికి చిన్న మొత్తంలో డబ్బు క్రెడిట్ కాగా మరికొందరికి మాత్రం 1000డాలర్ల కంటే ఎక్కువ మొత్తం వచ్చిచేరింది. అయితే ఈమొత్తాన్ని తిరిగి రివర్స్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు గూగుల్‌తెలిపింది. అయితే అలా చేయలేని పక్షంలో నగదును తమ వద్దేఉంచుకోవాలి. ప్రస్తుతం ఈతప్పిదంవల్లడబ్బు కేవలం గూగుల్ పిక్సెల్ యూజర్లకు మాత్రమే డబ్బు వెళ్లిందా అనే అండ్రాయిడ్ యూజర్లకు కూడా జరిగిందాఅనేది ఇప్పటి వరకు తెలియదు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. దీంతో వరుసగా ఆరో సెషన్‌లోనూ మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు నాలుగు వారాల గరిష్టం వద్ద స్థిరపడడం విశేషం. చివరికి సెన్సెక్స్ 13.54 పాయింట్ల స్వల్ప లాభంతో 59,846.51 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 24.90 పాయింట్ల లాభంతో 17,624.05 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా మోటార్స్, విప్రో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, టిసిఎస్, టైటాన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బిఐ, సన్‌ఫార్మా వంటి షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. యునైటెడ్‌బ్రూవరీస్ షేరు ఇంట్రాడేలో రూ.1,388.30 వద్ద యేడాది గరిష్టానికి చేరింది. కంపెనీ భవిష్యత్తు వృద్ధిపై ప్రతికూల అంచనాల నేపథ్యంలో గత మూడు నెలల్లో ఈ స్టాక్ 17 శాతం క్షీణించింది. చివరికి 0.80 శాతం క్షీణించి రూ.1,397.15 వద్ద నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా జాగ్వార్ ల్యాండ్‌రోవర్ సహా టాటా మోటార్స్ విక్రయాల్లో ఎనిమిది శాతం వృద్ధి నమోదైంది. దీంతో కంపెనీ షేరు సోమవారం ఇంట్రాడేలో 8శాతానికిపైగా పెరిగింది. చివరికి 5.31 శాతం లాభంతో రూ.460.90 వద్ద నిలిచింది.



## అదానీ గ్రూప్ షేర్ల ర్యాలీ




**ముంబై, ఏప్రిల్ 10:** గురువారం మార్కెట్ల ముగింపు ధరల కంటే అధిక రేట్లలో అదానీ గ్రూప్ షేర్లు ట్రేడవుతున్నాయి. సోమవారం మార్కెట్లో దాదాపు 10 అదానీ గ్రూప్ కంపెనీలు భారీ లాభాల్లో ట్రేడయ్యాయి. మూడు కంపెనీలు 5శాతం అప్పర్ సర్క్యూట్‌లో లాక్-ఇన్ కావడంతో బుల్స్ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ట్రాన్స్‌మిషన్ కంపెనీల షేర్లు ఎన్‌ఎస్‌ఇ, బిఎస్‌ఇలలో అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి. మిగిలిన ఏడు అదానీ షేర్లలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ధర 2.50శాతానికిపైగా పెరగ్గా, అదానీ పోర్ట్స్ 1.50శాతం, అదానీ పవర్ షేర్లు ఒక శాతం మేర పెరిగాయి. బంగ్లాదేశ్‌కు అదానీ పవర్ థర్మల్ విద్యుత్ సరఫరా వార్తల నేపథ్యంలో అదానీ పవర్ షేర్లు లాభపడ్డాయి. ఈ ప్రభావం అదానీ ట్రాన్స్‌మిషన్ షేర్లపై కూడా పడింది. భారత ప్రభుత్వం సిఎన్‌జి, పిఎన్‌జీ విషయంలో కొత్త ధరల లెక్కింపు ఫార్ములాను తీసుకొచ్చిన తరుణంలో అదానీ టోటల్ గ్యాస్ షేర్లు లాభపడ్డాయి. ప్రభుత్వం కొత్త విధానాన్ని ప్రారంభించగానే ఆ ప్రయోజనాలను ముందుగా కస్టమర్లకు అందించిన కంపెనీ అదానీ గ్రూప్ కావడం విశేషం. ఈ క్రమంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1,792 రూపాయలు, అదానీ గ్రీన్ ఎనర్జీ 899.15 రూపాయలు, అదానీ పోర్ట్స్ 649.2 రూపాయలు, అదానీ పవర్ 194.1రూపాయలు, అదానీ ట్రాన్స్‌మిషన్ 1,000.85రూపాయలు, అదానీ విల్మర్ 409.2రూపాయలు, అదానీ టోటల్ గ్యాస్ 906.15రూపాయలు, ఎన్‌డిటివి 195.65 రూపాయలు, ఎసిసి సిమెంట్స్ 1,738 రూపాయలు, అంబుజా సిమెంట్స్ 384.30 రూపాయల వద్ద ట్రేడవుతున్నాయి.

## ఎక్స్‌ఎల్6, సియజ్ కార్ల ధరలు పెంచిన మారుతి!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** దేశీయ అతిపెద్ద ప్యాసింజర్ వాహనాల తయారీ సంస్థ మారుతి సుజుకి తన ప్రీమియం మోడల్‌కార్లు ఎక్స్‌ఎల్6, సియాజ్ సెడాన్‌ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. ద్రవ్యోల్బణ పరిస్థితులు, నియంత్రణ అవసరాల కారణంగా పెరుగుతున్న వ్యయ ఒత్తిడి కారణంగా ఎక్స్‌ఎల్6 మోడల్ ధరలను అన్ని వేరియంట్లపై రూ.15వేలు, సియాజ్ ధరను రూ.11వేల వరకు పెంచినట్లు కంపెనీ తెలిపింది. ధరలను సవరించిన తర్వాత ఎక్స్‌ఎల్6 మోడల్ ప్రారంభ ధర రూ.11.56 లక్షల నుంచి మొదలవనుంది. ఇక సెడాన్ మోడల్‌లో బేసిక్ వేరియంట్‌పై రూ.10,500, మిడ్‌రేంజ్‌పై రూ,6,500, టాప్ మోడల్‌పై రూ.11వేలు పెరిగినట్లు కంపెనీ వివరించింది. ధరల పెంపు ప్రభావాన్ని వీలైనంత వరకు వినియోగదారులకు బదలీ కాకుండా అవసరమైన చర్యలను చేపడుతున్నామని, పెరుగుతున్న తయారీ ఖర్చులు, ముడిసరుకుల పెరుగుదల భారం మధ్య తప్పనిసరై కార్ల ధరలను పెంచామని కంపెనీ పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.